



వేదాంగాలు


వ్యాకరణం

అలంకార మంజరి









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010001479

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!



మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి.

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అలంకార మంజరి.

(కావ్య ప్రకాశానువాదము)

తొలిపలుకు

అలంకారశాస్త్ర మగాధము నపారమునై చెలంగును. సముద్రమునకుం బోలెనే దీనికింగూడ నొక యంచు నొక దరియుం గానరాదు. భరతమునిచంద్రుఁడు మొదలు జగన్నాథ పండితరాయలవరకు రమారమి ముప్పదిమందికి మించి యాలంకారికులు గ్రంథముల రచించిరి. మనకు దొరకని గ్రంథము లెన్నియో చెప్పనలవికాదు. ఇంక లభ్యములైనవన్నియు నొక మతమున నొక మార్గమున లేవు. అందుచేఁ బ్రాచీనమతములు నవీనమతములను పేర నవి పేరొందెను. రసాలంకార గుణరీతులను బ్రాచీనములనియు, ధ్వని వక్రోక్త్యనుమానౌచిత్యముల నవీనములనియు సంగ్రహముగా వచింతును. వీనిలో ధ్వని మతము సర్వతోముఖముగఁ బెంపొందెను. ధ్వని మతానుసారులు పెక్కండ్రు గలరు. వారువారు ప్రత్యేకగ్రంథముల రచించినను రసధ్వనుల నంగీకరించిరేకాని వానిని ని[illegible]చేను. కావ్యాత్మ నిర్ణయమునమాత్రము వివిధవి[illegible]రి. ఈ భేదములును నాయాగ్రంథసంగ్రహము[illegible]ంపఁబడిన "కావ్యాత్మ" యందుఁ గాంచఁగలరు.

ఇంక ధ్వని మతానుసారులలో మమ్మటాచార్యుని కావ్యప్రకాశము మిగుల వన్నెకెక్కెను. ఇతఁడు వాగ్దేవతావతారుఁడని ప్రసిద్ధిఁగాంచెను. కావ్య ప్రకాశమున

కెన్నియో వ్యాఖ్యానములు, టీకలును గలవు. "కావ్యప్రకాశస్యకృతా గృహేగృహే। టీకా తథాప్యేష తథైవ దుర్గమః" యనియు "కావ్యప్రకాశే టీకాః సహస్రం సంతి" యనియు "టీకాకావ్యప్రకాశస్య కాశు సంతు పరః శతాః" అనియు వచింపఁబడుటచే నీగ్రంథప్రాశస్త్యము సహృదయులకే విశదమగును. దీని కాంగ్లానువాదము రచింపఁబడి విదేశములం గూడ విఖ్యాతిఁ బొందెను. అట్టి సుప్రసిద్ధగ్రంథమునకు నాంధ్రానువాదము గాకున్న మానె, ఛాయామాత్రమైన లేకుంట చింతనీయము. సంస్కృత సాహిత్యాచార్యులకు మూలగ్రంథములే కరతలామలకములగుట వారీ ఛాయను దిలకింపరు. కళాశాలలయందు విమర్శనాగ్రంథములఁ జదివి విసివిన యాంగ్లభాషా పారీణులకీ ప్రసక్తియేలదు. అందుచే కావ్యాలంకార సంగ్రహము, కావ్యాలంకార చూడామణియును రెండు పుస్తకములతో నాంధ్రవిద్యార్థిలోక మానందింప వలసినదే.

ఆంధ్రమందున్న యలంకార గ్రంథద్వయము విద్యానాథుని ప్రతాపరుద్రీయాదుల ననుసరించి రచింపఁబడుట పండితుల కందరకును విదితమే. ఆపుస్తకములలో లక్ష్యలక్షణ సమన్వయము నెఱుంగుట కనువైన వృత్తి, వివరణ, వ్యాఖ్యానములు సంస్కృతగ్రంథములందున్న పగిదిఁ గానరావు. సంస్కృతమున కారికావృత్తులొకరిచేతను, లక్ష్యశ్లోకము లింకొకరిచేతను, వ్యాఖ్యానము మఱియొకరిచేతను రచింపఁబడును. అందును కావ్యప్రకాశిక కనేక టీకావ్యాఖ్యానము లున్నను గ్రంథసరణి దుర్గ్రాహ్యము, దురవగాహమునై చెలంగును.

మరియు మూల గ్రంథములఁ జదివి, వివిధమతముల నెఱింగుట కవకాశము లేని వారలకు వీలగునటుల భిన్నమతములగూడ నీ పుస్తకమున పొందుపఱుపవలెనను కోరిక నా డెందమున నుదయించెను. ఈ కారణములచేఁ గావ్యప్రకాశమందలి కారికల సూత్రప్రాయముగ ననువదించి, వృత్తిని వివరించి, లక్ష్య పద్యములు రచించి, లక్ష్యలక్షణములకు సమన్వయ మొనరించి 'అలంకారమంజరి' యని పేరిడితిని.

"అందమగువస్తు వానందమందిరంబు"

"A thing of Beauty is a joy for ever"

"సత్యమే యందమందమే సత్యమంచు।
నెఱుగుటయు దానినే మీర లెఱుగవలయు॥"

"Beauty is Truth, truth beauty" - that is all ye know on earth, and all ye need to know"

"మధురమైన వాచ్యశబ్దముల్ ముదమునించు।
మధురతరములు వ్యంగ్యముల్ మదిగరంచు"

"Heard melodies are sweet, but those unheard Are Sweeter"

అని పాశ్చాత్య కవీంద్రులును, "సత్యంశివం సుందరం" అని ప్రాచ్యసాహిత్యాచార్యులును వచించిరి. అందుచే నందమైనవస్తువె సత్యమైన యానందమునకు స్థానమని సహృదయావతంసులు సమ్మతింతురు. ఒకానొక వస్తువునందలి

యుండఁ జందములఁ గనులారఁ గాంచి, తనివిదీరఁ జవిగొనఁదలంచి నచో దాని సముదాయరూప సౌకుమార్యమును, ప్రత్యేకాంగరామణీయకమును రెంటినిగూడ జతపరచి పరికింపవలయు. అప్పుడే వస్తువునందలి సమగ్రసౌందర్య సర్వస్వమును స్వీకృతుక పూర్తిగ సహృదయ శిరోమణులు కొల్లలాడనోపుదురు. ఇట్టుల చక్కరసంపుసిరుల విరివిగా జుఱ్ఱుకొనినఁగాని సత్యమైన యానందము సరసులడెందములఁ గందళింపదు.

ఇది మొదలుల లభించునటినచో, నాంగ్ల భాషావిమర్శనా వివేకమునకు గీర్వాణ్వేషణ వాణీతత్త్వాన్వేషణ విజ్ఞానమును జోడింపవలయును. ఈ సాహిత్యద్వితయమునకు దాంపత్యసౌఖ్యము సంభవించినపుడే, యాంధ్రసారస్వత సుధాంశువదన షోడశ కళావిలాస వికాసములను రసికశేఖరులు నయనానంద ముగ వీక్షించి హృదయాహ్లాదకరముగ భావించి రససుధా సాగరధ్వని తరంగసంచయముల దేలియాడుదురు.

ఇందులకు చేయూతగనే 'యలంకారమంజరి' యందు ప్రాచీన నవీనాలంకారికుల సాంప్రదాయముల ననుసరించి రస, వస్త్వలంకారాది వ్యంగ్యముల తత్త్వమును నా యోపినంత ప్రదర్శించితిని. ఈ విషయమున కావ్యప్రకాశాది గ్రంథముల లోని శ్లోకములలో కొన్నిటి నాలేఖ్యప్రాయములుగను, మరి కొన్నిటి బింబప్రతిబింబ భావములుగను, వేరొక కొన్నిటిని కేవల ఛాయారూపకములుగను, గైకొని తేటతెలుంగున పద్యములుగా రచించితిని. ఈ యనువాదానుకరణముల

పట్టున, శబ్దశక్తి నలం గలిగిన పద్యములలో, విరోధము చే నను ప్రాణితములై చెలంగు శ్లోకములకును, శ్లేషమూలమున నవజీవితములై మెలంగు లక్ష్యములకును, సమాసోక్త్యాదుల మహిమవలన స్వతఃప్రకాశితములై వెలుంగు పద్యములకును, వానివానికిఁగల చమత్కార ప్రాధాన్యమును బాటించి యాయా పదములనే, యలంకారంబు ననుసరించియు, నర్థంబు నవలోకించియు, ఔచిత్యంబు నాదరించియు, నేను ప్రయోగింప ప్రయత్నించితిని.

ఈపద్యములలోని ప్రతీయమానార్థ విశేషములఁ జదువరులు సులభముగ నెఱుంగుట కాయాపద్యములఁ గొన్నిటికి విపులముగను, మఱికొన్నింటికి విరళముగను, వ్యాఖ్యాతల మతానుసారముగానే, గురులఘు టీకల రచించితిని. అందుచే చిత్రవర్ణ రచనా విన్యాసమునంగాంచి కందోయికి విందుఘటింప నభిలషించు చతురభృంగ సంఘమునకును, కేసిర రజోధూసర మిళిత పరిమళసమితిఁ దార్కొని, మూర్కొని, హర్షాఘుం కలితస్వకీయ మధురగీతికాను రణనముల శ్రవణపేయముగ విన నుంకించు రసికద్విరేఫ సంతానములకును మకరందబిందువుఁ గుత్తుకబంటిగాఁ దావి మైమఱచి సంచరింప దలచు సరస చంచరీక సంచయంబునకును, తదీయ ధారాపారముల దలమున్కలుగాఁ దేలియాడి డెందమును బరమానంద వివశము గావింప భావించు సహృదయ మిళిందబృందమునకును, సకలేంద్రియ సౌఖ్యమును ప్రసాదించి, అలంకారమంజరి తనుపనోపునని నా చిరతరాశయమై చెలువొందు

చున్నది. దీని చరితార్థతను జర్చింప సహృదయ హృదయులే సాక్షులనినచో నత్యుక్తి దూషణము గానేరదు.

ఇంక నీ పుస్తకమునందలి యలంకార ప్రకరణమునందు మమ్మటాచార్యుని మతమే పాటింపబడెను. కొన్నిచోట్లనితర మతములఁగూడ తిజ్ఞ్మాత్రము చర్చించితిమి. ఇంక కేవలాలంకారముల గురించియు, వానివానికిఁగల ప్రత్యేక వ్యక్తిత్వములఁగూర్చియు, వానిలోని భేద విభేదములను వివరింపఁబూనినచో నొకపుస్తకము పట్టును. దాని నెఱుంగఁగోరువారు నాచే రచింపఁబడిన 'అలంకార చంద్రిక' యందు ప్రత్యేకాలంకారముల సంపూర్ణచరిత్రమును దిలకింపఁగలరు.

'అలంకారమంజరి' లోని అభిధా, లక్షణా, వృత్తులును, భట్ట, లొల్లట, శ్రీశంకుక, భట్టనాయక, అభినవగుప్త పాదాచార్యుల రసమత విచారములును దుఃఖావగాహములుగనున్నవని మిత్రులుకొందరు వచించుటచే గ్రంథాంతమున ననుబంధముల విధించి వానిని సాధ్యమైనంతవరకు సుగమములుగా రచించితిని. మరియు చదువరుల యుపయోగమునకై యితర మతములఁగూడ వివరించితిని.

ఈపుస్తకమునందలి గుణదోషముల నారసి, గుణగ్రహణ పారీణులు దోషముల సూచించి, వాని నాకెఱుకపరచినచో ముందు ముద్రణమున సవరించుకొందును.

అలంకారమంజరి నామూలముగ పఠించి, స్ఖాలిత్యముల నెన్నిటినో సరిజేసిన నామిత్రులు ఉభయభాషా ప్రవీణు

లైన బ్రహ్మశ్రీ శిష్టా లక్ష్మీకాంత శాస్త్రిగారి కెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఈగ్రంథమును ముద్రించుట కెంతయు నాకును త్సాహము గలిగించి ప్రూఫుల నన్నిటి నత్యంత శ్రద్ధతో సరిజూచిన సౌభాగ్య ముద్రాశాలాధికారులు డి. సూర్యనారాయణగారి కెంతయు కృతజ్ఞుఁడను.

శ్రీముఖనామసంవత్సర
మార్గశీర్ష శుద్ధ తదియ
భానువాసరము,
విజయవాడ.

ఇట్లు,
సహృదయవిధేయుఁడు,
గ్రంథకర్త.
శే॥ వేం॥ రాఘవయ్యంగారు

అలంకారమంజరి.

ప్రథమసుమము.

ధర్మార్థ కామ మోక్ష ఫలప్రదమై కావ్యము వెలుంగును.

అనఁగాఁ గాళిదాసాదులకువలెఁ గీర్తినిఁ జేకూర్చి, శ్రీహర్షాదులకుఁబోలె ధనమును సంపాదించి, మయూరాదులరీతి దుఃఖములఁబోఁదోలి, విగళిత వేద్యాంతరము సకలప్రయోజనమౌళిభూతము, పరబ్రహ్మాస్వాద సబ్రహ్మచారియునైన రసాస్వాదానందమును సత్కావ్యము సమకూర్చునని కావ్యతత్త్వవిదులు వచింతురు. ఇట్టి చతుర్వర్గఫలసంపాదకమైన సరసకావ్యము, వేదపురాణేతిహాసాదులకన్న విలక్షణమై ప్రకాశించుచుండును. శబ్దప్రధానములయిన వేదములు ప్రభుసమ్మితములుగను, నర్థతాత్పర్య ప్రధానములైన పురాణేతిహాసములు మిత్రసమ్మితములుగను వెలుంగుచుండును. ఇంక కావ్యములన్నచో శబ్దార్థగుణభావసముపేతములై రసాంగభూత వ్యాపార ప్రవణములై లోకోత్తర వర్ణనానిపుణ కవివ్యాపారాశ్రయములయి కాంతామణి కైవడి సరసతాపాదకములై, చదువరుల నభిముఖులుగా నొనరించి రామాదులవలె వర్తింపవలయు ననియు, రావణాదుల

పగిదిఁ జరింపరాదనియు, బోధించి సన్మార్గవర్తులఁ గావించి వారికపరిమితానందము నొదవించును.

ఇంక నిట్టికావ్యముల రచించువారలకు, లోకవ్యవహారము, శాస్త్రజ్ఞానము, కావ్యచింతనము, కావ్యాభ్యాసకౌశలము, విమర్శనావివేకము, ప్రతిభావికాసము మొదలైనవి సాధనములై క్రాలుచుండును. 2

ఈహేతువు మూలముననే దోషరహితము, గుణసహితము, కొన్నివేళల నలంకారదూరమునైన శబ్దార్థసముపేతమైన కావ్యముల రచించుటకుఁ దగిన శక్తి లభించునందురు. 3

అలంకారదూరమనినదో నలంకారము స్ఫుటముగాఁ గానరాకుండుటయే. ఇచట నలంకారభూషితముగాకున్నను గావ్యమున కెట్టిలోటును సంభవింపదనియే మన మెఱుఁగవలయును.

ఇందులకు నుదాహరణము.

సీ॥ ఆకారరేఖాదు లరయంగఁ గౌమార
హారుఁడెవ్వఁ డాతఁడే వరుఁడు సుమ్ము
అయ్యవియేకూడ నరవిచ్చుపూచిన
మాలతీ సురభిసంపదలు సుమ్ము
ప్రౌఢకదంబానిలంబులుం నవియె ను
న్మత్తయ్యాపిగనే చైత్రయామినులును
నేనుగూడను నాపెనే యాదునైనను
సుఖపరంపరమేను సొమ్మసిలదు

గీ॥ మనసు రేవానదీ తీరమునఁ జెలంగు
వేతసీ వృక్షతలమున వివిధలీలఁ
జరుపు సురతపు వ్యాపార చర్యలందు
మానసము సముత్కంఠతఁ బూనుచుండె

ఇచట నేయలంకారమును స్ఫుటముగాఁ గన్పట్టదు. ఇచట రసము ప్రధానమేకాని, యలంకారమునకు ప్రాముఖ్యత లేదు. కొందరీపద్యమున విశేషోక్త్యలంకారమనియు, మఱికొందరిందు రసవదలంకారమనియు వచింతురు. ఈ యలంకారము లస్ఫుటములై ప్రకాశించుటవలన వీనికి ప్రాధాన్యము గానరాదు. ఇంక నీపద్యమున స్ఫుటముగా రసధ్వని కానవచ్చును. అందుచేతనే దీని నుత్తమ కావ్యమునకు లక్ష్యముగా సహృదయశిరోమణు లంగీకరించిరి. ఇందు రసముచిందుచున్నను నది వ్యంగ్యమూలకమై యందములొలుకుచుఁ జదువరులడెందముల నానందమును బెంపొందించుచున్నది. ఈ పద్యమున ధ్వనియే కావ్యాత్మగా బరిగణింపఁబడెను.

మఱియుఁ గొందరీపద్యమునుగూడ నుత్తమకావ్యముగ నంగీకరింతురు.

చ, చనుమొనపైని చందనము జారెను; కాటుకమాసె కన్నులం
దున; నధరంబునం దెరువుతోపదు; నీనును మేనుపుల్కరిం
చెను; నన్నృశోదరి ! చెలులచెట్టఁదలంపనిదాన ! దూతికా !
కొనకొనిబావికేగితివొకో ? యధమాధము చెంతకేగకన్॥ 2

ఇచట 'నీవు వానితోడ రమించుటకేగితివ' ని 'యధమాధమశబ్దము' సూచించుచున్నది.

ఎచట శబ్దార్థయుగళము గప్పఁబడి దానిమూలమున నతిశయానందసంధాయకంబైన విశేషార్థము చదువరులకు స్ఫురించుచుండునో, యచట ధ్వనియని బుద్ధిమంతులు పలుకుదురు.

దీనినే ధ్వన్యర్థము, వ్యంగ్యార్థ మని బుధులు వ్యవహరింతురు. ఈధ్వని ముఖ్యముగ మూఁడువిధములు. రసధ్వని, వస్తుధ్వని, యలంకారధ్వని యని. ఈమూఁటిలో రసధ్వని యుత్తమోత్తమమై భాసిల్లును. అందువలననే పై పద్య ముత్తమకావ్యముగా నెన్నఁబడెను.

ఇంక గుణీభూతవ్యంగ్యమును మధ్యమకావ్యముగాఁ జెప్పెదరు వ్యంగ్యమెచటప్రధానముగాక వాచ్యముతో సమప్రాధాన్యమును వహించునో లేక దానికి వన్నెకూర్చునో దానినే గుణీభూతవ్యంగ్యమందురు. 5

ఎట్లనః—

గీ॥ నవ్యవంజుల మంజరీ సాధకరుని
గ్రామ తరుణావతంసునిఁ గాంచినంత
తరుణరమణీముఖచ్ఛాయ తనసఁదానె
మాటిమాటికిఁ గళబాసి మలినమయ్యె 3

ఈ పద్యమున వాచ్యమే ముఖ్యమై చెలంగుచున్నది. వ్యంగ్యార్థము వాచ్యార్థమునఁ గలసిపోయెను. ఇచట 'వంజుల

లతానికుంజము.'నః సంకేతముగ నేర్పరచి నీవచటకు రాకుంటి వను వ్యంగ్యార్థము (ముఖచ్ఛాయ తెసకుండానె మాటిమాటికిఁ గళబాసి మలినమయ్యె' నను వాచ్యముపై నాధారపడి యున్నది. అందుచే దీనిని గుణీభూత వ్యంగ్య మనియు, నా కారణమున నిది మధ్యమకావ్య మనియుఁ గావ్యతత్వ కోవిదులు కొనియాడుదురు.

ఇంక శబ్దచిత్రము, వాచ్యచిత్రములఁ జెలంగుచు ప్రతీయమానార్థ రహితమై మెలంగుదానినే యవర మందురు. 6

అవరకావ్యమనఁగా నధమకావ్యమని యర్థము. ఈ యప్రసిద్ధకావ్యమునకు నుదాహరణమును జదువరులు స్వయముగ నూహింపఁగలరు. ఎట్లన-

గీ॥ ఏడ దార లుదారలో యాడఁ జూడఁ
గాంతు లెన్నంగఁ గాంతులు గారనుమ్మ
ఏడ కాంతులు కాంతులో యాడఁ జూడ
దారలరయ నుదారలు గారుచుమ్మ 4

మరియు,

గీ॥ బాలమలయానిల మిలనోల్బణములైన
లలిత కలకంఠ కలకలాలాపములను
మధురమధువిధురాలస మధుపసంత
తులను మాధవుఁడీ ధరవలపుఁగులుకు. 5

ద్వితీయ సుమము

కావ్యమునందు వాచకము, లాక్షణికము, వ్యంజకము లన శబ్దములు మూడు విధములఁ వెలుఁగొందును. 1

వాచకాదుల యర్థము వాచ్యము, లక్ష్యము, వ్యంగ్యమనఁ బడును. కొందరిమతమున తాత్పర్యార్థముకూడ వచింపఁబడెను. వక్ష్యమాణస్వరూపములైన పదార్థములకు పరస్పరసమన్వయమున, నాకాంక్ష, సన్నిధి, యోగ్యతా వశమున నపదార్థమైనను వాక్యార్థము తాత్పర్యార్థమనుపేర విశేషాకృతిని విలసిల్లుచుండునని యభిహితాన్వయ వాదులమతము. ఇఁక నన్వితాభిధానులన్నచో వాచ్యమే వాక్యార్థమని వాదింతురు.

ఇచట మొదటిది వైశేషికమతము లేక భాట్టన్యాయమని పేరొందెను. రెండవది మీమాంసమతము లేక ప్రాభాకర మతమని పిలువఁబడును. భాట్టన్యాయమునఁ దొలుత సామాన్యార్థ ప్రతీతికలుగును. పిదప నన్వయసందర్భమునం బదార్థములకు విశిష్టార్థప్రతీతి సంభవించును. పదములు తమతమ యర్థమును వచించి నివృత్త వ్యాపారములగును; ఈ యవగతార్థము పిదప నర్థాంతరమును బోధించునని భాట్టమతము లేక యభిహితాన్వయవాదిమతము. ఇంక ప్రాభాకరపక్షమున నాకాంక్షాది వశమున నొండొంటితో సామాన్యముగ నన్వితములైన పదములే ప్రధానగుణత్వమున ననుగతపద సమూహరూపమై విశేషా

కృతిని వాక్యార్థమును బలుకుటంజేసి వాచ్యమే వాక్యార్థమని ప్రఖ్యాతివహించెను. ఇదియే యన్వితాభిధానవాది మతముగా గణనకెక్కెను. ప్రాయికముగ నర్థముల కన్నింటికిని వ్యంజకత్వము సంభవించును.

గీ॥ అమ్మరో! నీవు సాధించినట్టి యింటి
వంటకంబులు చెల్లెను; నాకిప్పు
డేమి చేయంగవలయునో యెఱుగఁ జెపుమ
నీడఁ జూచినచోఁ బ్రొద్దునిడుపు లేదు॥

ఇచట వాచ్యమునకు వ్యంజకత్వము లభించుచున్నది. ఈపద్యమున వక్త్రీవైశిష్ట్యమున స్వైరవిహారార్థిత్వమును; గృహోపకరణత్వమున నవశ్యవిధేయకత్వమును వ్యంగ్యమగుచున్నది.

గీ॥ లలన! నామీరు సాంత్వనాలాపములను
సుందరాకారువకుఁజేసి సొలసితకట
నిజము; సద్భావవృత్తియు స్నేహగుణము
చేయుకార్యము లిత్తరిఁజేయఁబడియె॥

ఈ పద్యమునందు లక్ష్యమునకు వ్యంజకత్వము గలుగుచున్నది. ఇచట నాప్రియునిఁగూడి నాకు శత్రుత్వ మాచరించితి వని లక్ష్యార్థము. దీనివలన గాముకవిషయ సాపరాధత్వప్రకాశనము వ్యంగ్యమగుచున్నది.

గీ॥ కనుము! నిశ్చలనిష్పందకలితమతినిఁ
గ్రాలెడిబలాక మబ్జపత్రంబునందు
సురుచిరాకార మరకతహారితపాత్ర
దాపఁబడినట్టి శంఖ ముత్యంబులీల

ఇందు వ్యంగ్యమునకు వ్యంజకత్వము సంభవించుచున్నది. ఈపద్యమున నిష్పందత్వమనుటచే నాశ్వస్తత్వము లేక భయరాహిత్యమును, దానివలన జనరహితత్వమును, సూచించును. కావున సంకేతస్థానమిదియని యొకానొక నాయిక నాయకునితోఁ బలుకుచున్నది. అట్లు కానిచో 'నీవుబోంకెదవుటె నచటకు నీవురాలే' దను వ్యంగ్యార్థము స్ఫురించును.

ఏశబ్దము సాక్షాత్సంకేతితార్థమును వ్యవహరించునో యదివాచకము. 2

ఇచట నగృహీతసంకేతములైన శబ్దములకు, నర్థప్రతీతి సంభవింపదు; కావున సంకేత సహాయమువననే శబ్దములర్థవిశేషమును ప్రతిపాదించును. అందుచే నెచట నవ్యవధానమున సంకేతము గృహీతమో దానినే వాచకమందురు.

సంకేతము చతుర్విధము; జాత్యాదుల వలన నదికలుగునందురు. కొందరు జాతిమూలమున నే లభించు నందురు. 3

ప్రవృత్తి నివృత్తి యోగ్యమై వ్యక్తియే యర్థక్రియాకారియై విలసిల్లును. అయిన నానంత్యము, వ్యభిచారములను దోషములవలన సంకేతము విధించుటకు శక్యముగాదు. మఱియుఁ "గట్టి యావు పోవుచున్నది బుట్టి" యను వాక్యములకు విషయవిభాగమొనరించుటకు వీలుకాదు. అందుచే వాని యుపాధుల యందే సంకేతము సంభవించును.

ఇంక నుపాధి ద్వివిధము. వస్తుధర్మము; వక్తృయదృచ్ఛాసన్నివేశితము, నన జెలంగును. వస్తుధర్మము, సిద్ధము సాధ్యమన రెండు తెరంగులు. పదార్థమునకుఁ బ్రాణప్రదము, విశేషాధానహేతు వన సిద్ధము ద్వివిధము. ఇందు మొదటిదే జాతి నాఁబడును. ఆవు స్వరూపముచే నావు కాదు. ఆవుకాకపోదు. గోత్వాభిసంబంధముననే గోవుగాఁ జెలంగు నని వాక్యపదీయమునఁ జెప్పఁబడెను. ఇంక రెండవది గుణమనఁబడును. కట్టి మొదలైనవి లబ్ధసత్తాకమై వస్తువుకన్న వేరుగానుండును. పూర్వాపరీభూతావయవ క్రియారూపమే సాధ్యమనఁబడును. బుట్టి మొదలైన శబ్దములలో నంత్యబుద్ధి నిర్గ్రాహ్యము. సంహృతక్రమ స్వరూపమై వక్తృయదృచ్ఛచే బుట్టి మొదలైన యర్థములందుపాధిత్వమున సన్నివేశితమైన నదియే యదృచ్ఛాత్మక సంజ్ఞారూపమనఁ జెలువొందును.

"కట్టి యావు పోవుచున్నది బుట్టి" యను దాని యందు శబ్దప్రవృత్తి చతుష్టయమని మహాభాష్యకారుఁడు వచించె. పరమాణ్వాదులకన్నచో గుణమధ్యపాతమువలన

గుణత్వము పారిభాషికము. గుణక్రియా యదృచ్ఛములకు సామాన్యముగ నేకరూపమైనను నాశ్రయ భేదమున భేదమున్నట్లే కనపట్టును. ఎట్లన ఖడ్గ ముకుర తైలాద్యాలంబనభేదమువలన ముఖమొకటియే యైనను భేదము గానవచ్చును. హిమ పయశ్శంఖాద్యాశ్రయములందుఁబరమార్థము నకుఁ దెల్లఁదనము వేర్వేరైనను, దేనివలనఁ దెలుపు తెలుపనఁ బేరున సామాన్యముగఁ బలుకఁబడునో యారీతినే జాతియని వ్యవహరింపఁబడును. ఇటులే గుడతండులపాకాదులయందుఁ గూడ పాకత్వాది వ్యవహారము లభించును. బాలవృద్ధ శుకాదు లుచ్చరించిన బుట్టి మొదలైన పదములు ప్రతి క్షణమున భేదించుచున్నను- ఏట్లన ‹‹బుట్టి” యను పేరును వేరొక నిముషమున మఱియొక వస్తువునకు పెట్టవచ్చును- బుట్టి యను పేరు లేక దాని యర్థ మావస్తువునందు వర్తించును. కావుననే శబ్దములన్నింటను జాతియే ప్రవృత్తి నిమిత్తమని యన్యులు లేక మీమాంసకు లందురు.

జాతి మఱి వ్యక్తియే శబ్దార్థమని వైశేషిక మతము. మఱియునపోహయే శబ్దార్థమను బౌద్ధసిద్ధాంతము. ఈ మతములు ప్రకృతానుపయోగము లగుటను, గ్రంథగౌరవ భయమునను వివరింపఁబడ లేదు.

ఈ సాక్షాత్సంకేతితార్థమే ముఖ్యార్థము. దీనినిబోధించు వ్యాపారమే యభిధావ్యాపార మనఁబడును.

ఈ వాచ్యాపగమన శక్తిని నభిధాశక్తి యందురు.

> ముఖ్యార్థమునకు బాధకలుగఁగా, దాని వెను
> వెంటనే రూఢిలేక ప్రయోజనాపరముగ వేరొక
> యర్థము కలుగుచో నదియే లక్ష్యార్థ మనఁ
> బడును. దీనినే యారోపితక్రియాలక్షణ యని
> పేర్కొందురు. 5

"పనియందుకుశలుఁడు,, ,,గంగయందు గొల్లపల్లె" యను వాక్యముల, దర్భగ్రహణాద్యయోగము వలనను, గంగాదుల ఘోషాద్యాధారత్వాసంభవమునను, ముఖ్యార్థమునకు నన్వయానుపపత్తి కలుగుచున్నది. ఇంక మొదటి వాక్యమున వివేచకత్వమునకును, రెండవ వాక్యమున సామీప్యమునకును సంబంధము సుప్రసిద్ధము. మొదటి వాక్యమున లక్ష్యార్థము రూఢిమూలము. ఇంక గంగయొడ్డున గొల్లపల్లె యను వాక్యము ప్రయోగింపఁబడినచో గంగయందు గొల్లపల్లె యను దాని యందువలెఁ బావనత్వాది ధర్మములకుఁ బ్రతీతి సంభవింపదు. అందుచే నిందు లక్ష్యార్థము ప్రయోజనామూలము. ఇచట ముఖ్యార్థమున నముఖ్యార్థము లక్షితమగుచున్నది. ఇచట నారోపితమైన శబ్దవ్యాపారము, సాంతరార్థనిష్ఠ మగుటచే లక్షణ యనుపేరఁ బరగుచున్నది. ఇంక నిరంతరార్థనిష్ఠశబ్ద వ్యాపార మభిధ యనఁ జెలంగును.

స్వసిద్ధికొఱకు పరాక్షేపము సంభవించినచో
నుపాదానయనియు, పరార్థమునకై స్వసమర్ప
ణముచేసికొనినచో లక్షణయనియు, శుద్ధలక్షణ
రెండుతెరంగులఁ జెలంగును. 6

„ఈబల్లెలుప్రవేశించుచున్నవి” „కట్టెలువచ్చుచున్నవి” యనునప్పుడు ఈబల్లెలు మొదలైనవి తమకుఁతాము రానేరవు కాన, నవివచ్చుటకై వానిని ధరించిన పురుషులను గూడ గ్రహించుటంజేసి దీనినే „యుపాదానలక్షణ”యందురు.

„ఈయావు చంపఁబడవలె” ననుచో శ్రుతిచోదితమైన యనుబంధ మెట్లుకలుగవలెనను ప్రశ్నముదయించును. జాతిచే వ్యక్తియే గృహీతమగునుగాని శబ్దమున నాక్షేప్యముకానేరదు. „విశేషణము క్షీణశక్తిగలదగుటచే విశేష్యమభిధనుపొంద” దనున్యాయము ననుసరించి యిచట నుపాదానలక్షణ యనుటకు వీలులేదు, ఇచటఁ బ్రయోజనము గానరాదు. ఇంక నిట రూఢి లేదు. వ్యక్తి యవినాభావిత్వము గలదగుట జాతిచే వ్యక్తి యాక్షిప్యమగును. ఎట్లన „చేయఁబడుఁగాక” యనుచోఁ గర్తయుఁ; “జేయుము” అనుచోఁ గర్మయుఁ „దినుము”అనుటచే నన్నమును, „రమ్ము”అనుటచే నింటిలోనికనియు మనము గ్రహించుచున్నాము. ఉపాదానలక్షణను నజహల్లక్షణ యనియు; లక్షణ లక్షణను జహల్లక్షణ యనియుఁగూడ పలింతురు.

"బలిసిన దేవదత్తుఁడు పవలు భుజింపఁడ" నుచో రాత్రి భుజించుట లక్షితముకాదు. ఇంకనది శ్రుతార్థాపత్తి లేక యర్థాపత్తి మూలకమును సంభవించును

"గంగయందు గొల్లపల్లె" యనుచోట గొల్లపల్లె యొడ్డున నుండుటఁజేసి గంగా శబ్దము స్వార్థము నర్పించుచున్నది. దీనినే లక్షణామూలకమైన లక్షణగా భావింతురు.

ఈ రెండు రూపములు శుద్ధ లక్షణ చెలంగును. ఇది యుపచారమునఁనే యమిశ్రితత్వమై సంభవించును. అనఁగా స్వభేదప్రతిపత్తి పూర్వకముగ నభేదము గలదు. ఇచట లక్ష్య లక్షకములకుఁగల భేదరూపము తాటస్థ్యముకాదు. గంగాది శబ్దములకు తటాది ప్రతిపాదనము తత్ప్రతిపత్తిప్రయోజనాది సాధ్యసిద్ధి కొఱకే సంభవించును. ఇంక గంగా సంబంధమాత్ర ప్రతీతి కొఱకుగానే భావింతుమేని "గంగ యొడ్డున గొల్లపల్లె" యను ముఖ్య శబ్దాభిధానమునకును లక్షణకును భేదమేమికలదు?

ఎచట విషయీ విషయములు చెప్పఁబడునో
దానిని సారోప లక్షణయని పేర్కొందురు. 7

ఆరోప్యమాణమును నారోప విషయమును గూడ ననపహ్నుత భేదములై సామానాధికరణ్యమున నిర్దేశింపఁబడునో దానినే సారోపలక్షణయందురు. ఈలక్షణనే యుపచారమిశ్రము లేక గౌణ మని వచింతురు. గవాదులు విషయి వాహీకాదులు విషయము.

విషయియందు మఱొకటి యంతర్నిగీర్ణమైనచో
దానినీ సాధ్యవసాన లక్షణయందురు. 8

ఆరోప్యమాణమునందు నారోప్యవిషయము నిగీర్ణమైనచో దానినే సాధ్యవసానమందురు. ఇచట విషయి మాత్రమే నిర్దేశింపఁబడును. విషయము తిరోభావము సెంది యుండును. ఇట భేద మనుపస్థితము.

ఈభేదములు సాదృశ్యాత్మకములు, సంబంధాం
తరములు నై సంభవించును. సాదృశ్యాత్మక
ములు గౌణము లనియు సంబంధాంతరములు
శుద్ధములనియుఁ దెలియవలయును. 9

ఇచట నారోపాధ్యవసాన రూపలక్షణలు సాదృశ్య హేతుక భేదములు ,,ఎద్దేబండి వాఁడు" ,,ఎద్దేవీఁడుసుమా" యనునవి వీనికి నుదాహరణములు. ఇచట నర్థసహచారిణు లయిన గుణములు జాడ్యమాంద్యాదులు (చండితనమును, మొద్దుతనము మొదలయినవి) కన్పట్టుచున్నను ననఁగా లక్ష్యమాణములగుచున్నను నెద్దనుమాట పరార్థాభిధానమునందు ననఁగా బండివానివిషయమున ప్రవృత్తినిమిత్తత్వమును బొందుచున్నదని కొందరిమతము. స్వార్థసహచారి గుణాభేదము నందే పరార్థగత గుణములే లక్షితములు కాని పరార్థాభిధానములేదని మఱి కొందరందురు. ఇట్లు కాక సాధారణ గుణాశ్రయముచేఁ బరార్థమే లక్షితమని యపర మతము. ఇదియే మమ్మటాచార్య మత మందురు.

అవినాభూత ప్రతీత్యభిధేయమే లక్షణగా వచింపఁబడును. లక్ష్యమాణ గుణయోగము వలనఁగలుగు వృత్తియే గౌణమనఁబడు ననితంత్రవార్తికమునఁ జెప్పఁబడెను.

ఇచట నవినాభావము సంబంధమాత్రమేకాని నాంతరీయకత్వము గాదు. రెండవ పక్షమున ననఁగా నాంతరీయకమైనచో "మంచెలు ప్రోయుచున్న" వనుచోట లక్షణకానేరదు. ఇట్టిచో నవినాభావ మపేక్షా మూలము ననే సిద్ధించుటం జేసి లక్షణవలన నుపయోగము లేకుండును.

"ఆయువేఘృతము" "ఆయువదియే సుమా" యను వాక్యములలో నాదృశ్యమునకన్న వేరైన కార్యకారణభావాది సంబంధాంతరము గలదు. ఇట్టిచోట్ల కార్య కారణ భావాది లక్షణ పూర్వమైన యారోపాధ్యవసానములుండును. అభేదమైనను గౌణ భేదములఁ దాద్రూప్య ప్రతీతి యున్నటుల నభేదాగమనమును ప్రయోజనమై కానవచ్చును. ఇంక శుద్ధభేదములలో నన్యవైలక్షణ్యమునను నవ్యభిచారమునను గార్యకారిత్వాది ప్రయోజనము సంభవించును. కొన్నియెడలఁ దాదర్థ్యమున నపచారము - ఎట్లన "నింద్రార్థము స్థూణము; ఇంద్రుడు" కొన్నిటస్వస్వామిభావమున-ఎట్లన "రాజుయొక్క మనిషి; రాజు" కొన్నిచోట్ల నవయవావయవిభావమువలన; నెట్లన "ముంజేయి" యనుచో ముందున్న యవయవమైన చేయియనియర్థము. కొన్నిపట్టులఁ దాత్కర్మ్యమువలన; నెట్లన "వడ్రింగి" యనఁగా వడ్రింగికానివాఁడనఁగా గొల్లవాడు మొదలయినవారని భావము.

ఈవిధమున లక్షణ యాఱుప్రకారములఁ జెలంగును

తొలుత లక్షణ శుద్ధము గౌణమని ద్వివిధము. అందు శుద్ధ ముపాదానలక్షణ లక్షణలక్షణ యని రెండు తెరంగులు. ఇవి రెండును ప్రత్యేకముగ సారోప సాధ్యవసానమను పేరుల శుద్ధలక్షణాభేదము నాలుగుప్రకారములు. ఇంక గౌణలక్షణ సారోప సాధ్యవసాన మన ద్వివిధము. ఇవియన్నియుఁ గలసి లక్షణషడ్విధములు. ఇది సంక్షేపముగ లక్షణావిచారము.

రూఢిమూలక మైనచో వ్యంగ్య రహితమై
ప్రయోజనామూలకమైనచో వ్యంగ్యసహితమై
వెలుంగును. 10

వ్యంజనవ్యాపారగమ్యమై ప్రయోజనము వెలుఁగును.

అది గూఢము లేక యగూఢమునయి కాన
వచ్చును. 11

అది యనఁగా వ్యంగ్యము. కావ్యభావనా పరిపక్వ బుద్ధులే సహృదయులు. వారికిమాత్రమే తెలియునది గూఢము. ఇతరుల కందఱకును దెలియునది యగూఢమనఁబడును.

గూఢము.

9 చ॥ కలికి మెఱుంగు వాల్గనులు, కైవశమున్ బొనరించు రూపముల్
గులుకు బెడంగు పోకడలు, కొంచెముకాని పిఱుందు చందముల్

మొలకకుచంబు సొంపులను మోహము మోదముఁగూర్చు మేలు పొం
దళుకులనీను జవ్వనము తేఁపురసాననమెంత బాపురే!

అగూఢము

గీ॥ జడులు నైతము శ్రీపరిచయముచేత
గురుతెయుండుదురు విదగ్ధ సంపదలను
దలఁపఁగా యౌవనమదంబె లలితములను
గామినుల కుపదేశించుఁగాదె సతము.

ఇచట నుపదేశించు ననుటచే ననాయాసముగ శిక్షాదానము వాచ్యమూలకమనునది స్ఫుటముగాఁ జదువరులకుఁ బ్రతీతమగును.

ఇది యవ్యంగ్యము, గూఢవ్యంగ్య మగూఢవ్యంగ్య మని మూఁడువిధముల (గధితము). దాని కాశ్రయమైన శబ్దమే లాక్షణికము. అచట వ్యాపారము వ్యంజనాత్మకము. ఎట్లనిన

శబ్దైక గమ్యమై లక్షణాసముపాస్యమై ఫలము
నకుఁ బ్రతీతికల్గునపుడు వ్యంజనమునకన్న వేరు
వ్యాపార ముండదు. 12

అనఁగా లక్షణాశ్రయ శబ్దప్రయోగ మూలముననే దానిప్రయోజనము ప్రతిపాదిత మగునుగాని వేరొండుక్రియచేఁ

గా నేరదని భావము. కావున వ్యంజనకన్న భిన్నమైన వ్యాపారములేదు.

సముదాయాభావము కతమున నిది యభిధవలన
సంభవింపదు 13

,,గంగయందు గొల్లపల్లె" మొదలైన వాక్యములం బావనత్వాదులైన ధర్మములు తటాదులం బ్రతీతమగుచున్నట్లు గంగాదిశబ్దముల సంకేతితముగాదు.

హేత్వభావమున లక్షణకాదు. 14

ముఖ్యార్థబాధాదిత్రయ హేతువు ముఖ్యార్థమునకు ననుపపత్తి, రూఢి, ప్రయోజనము, నీమూడును లేనిచో లక్షణ వర్తింపదు. ఏలయనఁగా

లక్ష్యము ముఖ్యము కాదు; అచటబాధయు,
ఫలయోగమునులేదు. ప్రయోజనము గూడకాన
రాదు; మఱియుశబ్దమునకు స్ఖలద్గతిలేదు. 15

ఎట్లన, గంగయనుపదము నదికిఁ జెప్పినచో బాధకలదు. కాన యొడ్డునుఁ దెలియఁజేయును. మఱియు నొడ్డునకుఁగూడ చెప్పుటకు వీలులేకుండుటవలన దానిప్రయోజనమునుఁ దెలియఁ జేయును. మఱియు నిచట నొడ్డు ముఖ్యార్థముకాదు. అచట

బాధలేదు. గంగాశబ్దమునకు ఘోషమునకును పావనత్వాదిలక్షణా సంబంధము కానరాదు. తుదకు ప్రయోజనమును దెలియఁజేయునని తలంచుటకు నుంతయుఁ బ్రయోజనములేదు. మఱియు గంగాశబ్దము తటమును దెలియఁజేయునట్లు ప్రయోజనమును ప్రతిపాదించుటకు సమర్థముకాదు.

ఇట్టులైనచో, మూలక్షయకారిణి యగు
ననవస్థ సంభవించును. 16

అనఁగాఁ బ్రయోజనముకూడ లక్షితమైనచో, దానికి వేరొకప్రయోజనమును, మఱల దానికింకొక ప్రయోజనాంతరము నీరీతిఁ బ్రయోజనము లనంతములగును. ఇదియే ప్రకృతమునకు నప్రతీతిఁ గలిగించు ననవస్థగాఁ జెలంగును.

అట్లైనచోఁ బావనత్వాది ధర్మయుక్తముగనే తటము లక్షితము. ,,గంగయొద్దున గొల్లపల్లె" యనుదానికన్న నధికార్థమునకుఁ బ్రతిపత్తియే ప్రయోజనమన్నచో లక్షణవిశిష్టాత్మకము. కావున వ్యంజనను సమ్మతింపనేల యనినచో

ప్రయోజనసహితముగ, లక్షణీయ ముపయో
గింపఁబడదు. 17

ఎందువలన ననఁగా

జ్ఞానవిషయ మస్త్రముగను ఫల మస్త్యముగను
నుదాహృతము. 18

నీలాదులు ప్రత్యక్షాది విషయము ప్రకటతయు, సేక సంవిత్తియు దానిఫలము; ఇచట ప్రకటత్వ మనఁగా వస్తుధర్మము; భాట్టమతము. సంవిత్తి యనఁగా నాత్మధర్మము; ప్రాభాకరమతము.

కావున లక్షణ విశిష్టాత్మకము కాదు. ఇంక విశేష
ములు లక్షితములు. 19

లక్షితములైన తటాదుల పావనత్వాది విశేషము లభిధా తాత్పర్య లక్షణా వ్యాపారాంతరమున నే గమ్యములు. అందువలన వ్యంజన ధ్వనన ద్యోతనాది శబ్దవాచ్య వ్యాపారము నవశ్యముగ నమ్మతింపవలయును. ఇటుల లక్షణామూల వ్యంజకత్వము విలసిల్లును. ఇంక నభిధామూల మెట్లనఁగా.

శబ్దముయొక్క వాచకత్వము నందనేకార్థ
ములు నియంత్రితము లగుచుండ, సంయోగా
దులచే నవాచ్యార్థధీకృతము లగుచో వ్యం
జనము చెలువారును. 20

1 సంయోగము
2 విప్రయోగము
3 సాహచర్యము
4 విరోధము
5 అర్థప్రయోజనము
6 ప్రకరణము

7 లింగము	11 దేశము
8 అన్యశబ్దసాన్నిధ్యము	12 కాలము
9 సామర్థ్యము	13 వ్యక్తి
10 ఔచిత్యము	14 స్వరాదులు.

ఇవి యన్నియు శబ్దార్థము సందిగ్ధముగా నున్నపుడు విశేషస్మృతిహేతువులని పండితులందురు. ఎట్లనగా 1 ,,సశంఖ చక్రుఁడు హరి" 2 ,,అశంఖచక్రుఁడు హరి" యనుచో మొదటివాక్యమున సంయోగ మనఁగా శంఖచక్రములతోఁ గూడియుండుటయు; రెండవవాక్యమున విప్రయోగమనఁగా శంఖచక్రములు లేకుండుటయు హరికివిశేషణముగా వచింపఁ బడెను. 3 ,,రామ లక్ష్మణు" లనుచో సాహచర్యమున దశరథునికుమారులని యర్థము 4 ,,వారిది రామార్జునుల వైఖరి సుమా" యనుచో విరోధ కారణమునఁ బరశురామ కార్తవీర్యార్జునులని భావము; 5 ,,భవచ్ఛేదమునకై స్థాణువును భజింపు" మనునపు డర్థప్రయోజనము ననుసరించి స్థాణు వనఁగా శివుఁడని భావము; 6 ,,సర్వము నెఱుంగుదువు దేవ యనుచోఁ బ్రకరణమువలన దేవ యనుపదమునకు ,,నీవ" ని యర్థము వచ్చును. 7 ,,మకర ధ్వజుఁడు కుపితుఁడ"ను వాక్యమున లింగ బలిమిచే మకర ధ్వజుఁ డనునపుడు మన్మథుఁడని తలంప వలయును. 8 ,,దేవతలలోఁ బురారాతి" యనుచోఁ బురారాతియను నన్యశబ్దసాన్నిధ్యమున శంభుఁడని చెప్పవలయును. 9 ,,మధుమహిమఁ గోకిలము మైమరచె" ననునపుడు సామర్థ్యము వలన మధు శబ్దమునకు వసంతుఁడని యర్థము;

10 "ప్రేయసీ ముఖముఁ గాపాడుఁగాత;" మిచట నౌచితి ననుసరించి ప్రసాదసాముఖ్య మని కాపాడుటకు నర్థము గ్రహింపవలయు; 11 ,,పరమేశ్వరుఁడటఁ బ్రకాశించుచున్నాడ"ను వాక్యమున దేశాను కూలముగ ననఁగా రాజధానిలో నుండుటంజేసి మొదటి పదమునకు రాజని యర్థము చెప్పనగును; 12 ,,చిత్రభానుఁడు భాసించుచున్నాఁడు" ఇచట పగటివేళ సూర్యుఁడనియు, రాత్రి సమయమున వహ్ని యనియుఁ గాలమునను సరించి భావమువచ్చును; 13 ,,మిత్రము వెలింగె" ననుచో నపుంసకమగుట స్నేహితుఁడనియు; ,,మిత్రుఁడు వెలింగె" ననుచోఁ బుంలింగమగుట, సూర్యుఁడనియు నర్థము స్వీకరింపనగును. 14 ,,ఇంద్రశత్రువ" నుచో స్వరభేదము వేదమునందే; ఇంక కావ్యమున స్వరము విశేష ప్రతీతినిఁ గలిగింపదు. ఇచట స్వరాదు లనునవు డాదిపదమునకు నభినయము మొదలైనవి గ్రహింప వలయును. ఎట్లన,

|| ౭ కం. తలిరుఁబొడుములు వలఁదగుటకే
జెలియా! కడుదూరమేఁగ సిద్ధపడెదు నీ
యలికుల కోకిలలలితం
బులగు కటా! సురభిసమయములకున్ రాదా!

గీ|| ఇంతమాత్రమె యున్నవా యింతిచనులు
నింతమాత్రమె యున్నవా యింతికనులు
నింతమాత్రంపు స్థితిని వా యింతియుండె
నిన్నిదినముల కౌయింతి యిట్టులయ్యె.

ఇచట మొదటిపద్యమునఁ గాకుస్వర మూలమునను రెండవపద్యమునఁ జేష్టాభినయ విశేషమునను వ్యంగ్యమునకుఁ బ్రతీతి కలుగుచున్నది. „భిన్నకంఠధ్వనియే కాకువని ధీరు లందురు" ఎట్లన „నేటా! సురభిసమయములకుఁ రాడా" యను వాక్యము నగల యుచ్చారణా వైచిత్ర్యము లవలన „సురభి సమయము లకుఁ దప్పకవచ్చు" నను విశేషార్థము వెలువడును. ఇంక రెండవపద్యమున చేతిసంజ్ఞలవలనను వ్రేళ్లుచూపుట వలనను సమయపరిమాణము దివససంఖ్యావిశేషమును నభినయమూలమున వ్యంగ్యమగును.

ఇటుల నర్థాంతరాభిధాయకత్వమునందు, శబ్దముల ననే కార్థములు సంయోగాదుల వలన నివారితములగుచుండఁ గొంచెమో గొప్పయో చేకూరు నర్థాంతరప్రతిపాదన మభిధ వలన సంభవింపదు; ఏలయన నది నియతమయ్యెను. ముఖ్యార్థ బాధాద్యభావము వలన నది లక్షణామూలముకాదు. కావున నింక వ్యంజనావ్యాపరము నంగీకరింపక తప్పదు. ఎట్లనఁగా

గీ॥ దురధిరోహశరీరము; వరవిశాల
వంశము; కృతశిలీముఖ పరిచయమ్ము
విమలగతుల; భద్రాత్మతో వేల్గిదాన
ధార పరవారణకరంబు దనరుసతము. ౹ 3

ఈపద్యమునఁ బ్రకరణమున భద్రాత్మమొదలైన పదములవలన రాజవృత్తాంతము వాచ్యము. ఇచట గజ

వృత్తాంతము వ్యంగ్యము. ఇది యభిధామూల వస్తుధ్వనికి లక్ష్యము.

> వ్యంజనముతోఁగూడినదే వ్యంజక శబ్దము. ఇది
> యర్థాంతర సహితము. మఱియు సహకారిత్వ
> మున నర్థముగూడ వ్యంజకమై వెలుంగును. 21

తృతీయకుసుమము.

> అభిధ లక్షణ వ్యంజన యని శబ్దము మూఁడు విధ
> ములుగ విభజింపఁ బడినట్లే యర్థము కూడ
> వాచ్యము, లక్ష్యము, వ్యంగ్యమని మూఁడు తెఁర
> గులఁ బిలువఁబడుచున్నది. 1

ఇంక నీవ్యంగ్యార్థము వివిధభంగులఁ జెలువారుచుండును. చెప్పువారి యొక్కయు, వినెడు వారియొక్కయుఁ బలుకుబడి లేక నుడికారము ననుసరించియు, నన్గా కాకుస్వరమువలన బ్రస్తావము లేక ప్రకరణము, దేశము, కాలము మొదలైన విశేషములపై నీప్రతీయమాన మాధారపడి యుండును. వీనిలో గొన్నిటి నిట వివరింతును.

గీ॥ అతిపృథులమైన జలకుంభ మక్కటకట!
సఖియరో! తాల్చివచ్చితి సత్వరముగ
శ్రమను స్వేదాంబుపూగ నిశ్వాసచయము
నిస్సహంబాయె క్షణమిట నిలచిపొమ్ము.

ఇచటఁ జౌర్యరతగోపనము గమ్యమగును. ఒకానొక కాముకురా లొనరించిన పరపురుషసంగమమును, జెలికత్తె యొకతె కాయగతవికార విశేషమునుఁ గప్పిపెట్టి కాంచువారి మానసముల మొలకలెత్తు సంశయాంకురంబుల నూడఁబెరుకు చున్నది. కావున నీపద్యమునందు నపహ్నవమూలకమై వ్యంగ్యము వెలుంగును.

గీ॥ సఖియరో! నిద్రలేమి, నిశ్వాసభార
దుర్బలవిచారములఁ జాలఁ దూలిపోతి
మందభాగినినైన నామాఱునీవు
పంపఁగాఁబడి పీడింపఁ బడితివకట!

ఇచట నాయకుని బిలువఁగాఁబోయిన దూతిక కానిత వలనఁగలిగిన సురతవిశేషము, నాయికామణి పలుకు నుడి కారము చేత వినువారికిఁ దెలియవచ్చును. ప్రకృతార్థము ననుసరించి స్వరము కావ్యమున కుపయోగింపకున్నను బ్రతీయమానార్థము నపేక్షించి లక్ష్యానుసారముగఁ గాకువు కావ్యోపయోగమై చెలువారుచుండును.

౧౬ గీ॥ అటులనాగండపాళి నీవనఘ! యేల
లీనమగుచూపు మరలింప లేకపోతి?
తెలిసె; నా మెఱుగనుఁ గొను తెఱఁగు కాని
నాకపోలములం గాంచు నడత కాద.

ఇందు నాయికాలలామము 'నాకపోలతలమునఁ బ్రతిఫలించిన నీప్రియురాలిని రెప్పవాల్పక కాంచుచుంటి'వని పలుకుటవలన 'నీప్రచ్ఛన్న కాముకత్వమును నే గురుతించితి' ననువాక్య విశేషము వ్యంగ్యమగుచున్నది.

౧౭ గీ॥ అకరుణ మనంబుతోడ మాయత్త నాకు
సకలగృహకార్య భరము వశంబు చేసె
సంజవేళను క్షణము విశ్రాంతి కలుఁగు
నొకట నదియునుగూడ లేకుంటఁ గలదు.

ఇచట సత్తగారి యెదురనే తటస్థుఁడై నిలచియున్న మేలుకానికిఁ దెలియునటులఁ గోడలు సంకేతకాలమును సూచించుచున్నది. 'సాయంకాలము సుంత తీరిక దొరకు' ననుటచే మనమత్తరిఁ గలసిమెలసి చరింపవచ్చునను నన్యసన్నిధి వ్యంగ్యము ప్రకాశించును.

గీ॥ ఇప్పుడొకజాములోన నోయింతి! నీదు
ప్రియుఁడు చనుదెంచునను మాట వింటివొక్కొ?
యేల వేలవై యీరీతి నూరకుండు
వశ్యాకరణీయములను నా మత్త పఱచు.

ఇదికూడ నన్యసన్నిధి వ్యంగ్యమే. నీటుకానికూటమికై వడివడిఁ బోవుచున్న కాముకురాలినిఁ గాంచి దానిమేలుఁ గోరిన చెలికత్తె యీమెపోకడ నాపుటకై కనువారికిని వినువారికి ననుమానము పుట్టకుండునటు లీరీతిగా వారికట్టెదుటనే పలుకుచున్నది.

గీ॥ ఏనిచటఁ గోతు! వేఱొక యెడకు నేగి
సఖియరో! నీవు కుసుమాపచయము సలుపు;
చాలదూరము త్రిమ్మరఁజాల; నీకు
నంజలి రచించెదఁ; బ్రసన్నురాలవగుము;

ఈ ప్రదేశ మేకాంతమున ననుకూలముగా నున్నది. నా వలపుగాఁడు నాతోడి కూటమిఁ గోరి యీ చోటికి వచ్చును, గాన 'నీవు వేఱొక దూరదేశమున కరుగు' మని విశ్వాసపాత్రురాలైన సఖీమణిని నాయిక చాల బ్రతిమాలుచున్నది. కాన నీపద్యము దేశవిశేషధ్వనిని వెలిబుచ్చును.

గీ॥ అల్పభాగ్యను నాతోడ నకట! యేమి
పలుకఁబోయెదు గురుజన పరవశుండ!
యిత్తెఱి ప్రవాసమున కేగుదేని పొమ్ము
ప్రియుఁడ! కరణీయమును నీవె వినఁగఁగలవు॥ ౨౧

ఇచట "నిత్తఱి ప్రవాసమున కేగుదేని పొమ్ము" ననుటచేఁ గాలము మధుమాసమనియు, 'నీవు ప్రియుఁడవగుటచే నీయెడబాటు నాకు సైప శక్యముగాదనియు, పాపము! నీవేమి చేయఁగలవు నీవు తలిదండ్రులమాట జవదాటనివాఁడ వగుటచేఁ

బోవుచుంటివికాని వేరొండుకాదు. ఇంక జరుగునది నీవే యెఱుంగఁగలవనుటచే, 'నేను నిజముగఁ బ్రతుకఁజాలనను' ధ్వన్యర్థము కాలవిశేషము నాశ్రయించి చదువరుల మదికిఁ దోచును.

ఇంతవఱకు నొసంగిన లక్ష్యము లన్నియుఁ గొన్నిచోట్లఁ బలుకువారి వాక్యముల వలనను, మఱికొన్నిచోట్లఁ బలుకబడినవారి భావనావిశేషమువలనను, నింకనొక కొన్నిపట్టుల వినువారి యర్థకల్పనా చమత్కారము ననుసరించియు, నీరీతిగా నేదియో యొకానొక విధమైన ప్రతీయమానార్థ రామణీయకము చదువరుల డెందములకుఁ దగిలి ముదము నొదవించును.

ఇంక నొకేపద్యమున రెండు మూఁడు తెరఁగుల ధ్వన్యర్థము చెప్పువారికి, వినువారికి, దటస్థులైన వారలకుఁగూడ స్ఫురింపవచ్చును. దీనినే ద్వికభేదము, త్రికభేద మని పండితులు వచింతురు.

అందు రెండురకముల ధ్వని యెట్లన,

గీ॥ అచట నాయత్త నిద్రించు; నిచట నేను;
దివసకంబుననే నీవు తేరిచూడు;
పాన్పుజేర; రేఁ జీకటి బాటసారి!
వలదు నాశయ్య మున్గిపోఁగలవుచుమ్మ॥

ఈ పద్యమునందలి ప్రతి పదమును వింత వింత భావముల వెదజల్లుచునే యున్నది. దీనినే వక్తృబోద్ధవ్య వ్యంగ్య

మందురు. ఇట లక్షణా మూలక మనఁగా నభిధా పుచ్ఛభూతమై ధ్వన్యర్థము వెలుంగుచున్నది. ఇచట పైపైన నిషేధము నియతమై కన్పట్టుచున్నను, లోలోన విధిరూపమై వ్యంగ్యము ప్రకాశించుచున్నది. ఈ పద్యము వస్తుమాత్ర ధ్వనికిని, శృంగారాభాసమునకును లక్ష్యమై చెలఁగును. ఇచటఁ బ్రోషితపతికయైన నాయిక స్వయందూతికయై తన మనములోని కోరికను దానే వెలిఁబుచ్చెను. ఈమెపై మేలుపడిన యొకానొక పారుగువాఁడు, బాటసారి రూపమున వచ్చి తాను రేయిఁ బరుండుటకుఁ దావొసంగమని వేఁడుకొనును. అత్తరి నా నెరజాణ, యత్తచిత్తమునకు ననుమానము దాఁకనిరీతి, మేలుగానికి బుద్ధులు గరపును. ఇటులనే శబ్దార్థ మర్థాంతరమునకు సహకారత మొనరించునని శబ్దప్రమాణవేదులైన వైయాకరణులు వచింతురు.

తురీయ సుమము

ధ్వనికావ్య ముత్తమమనియు, గుణీభూత వ్యంగ్యము మధ్యమకావ్యమనియు, వాచ్యార్థమునకన్న మిన్నయై వ్యంగ్యార్థము వన్నెలొలుకుచుండుటచే దానినే యుత్తమముగా సహృదయులు వచింతురనియు మున్ను పేర్కొంటిమి.

ఇంక మహోత్తమముగా గణింపఁబడిన ధ్వని
కావ్య మనేక భేద విభేదములఁ జెలువారు

చున్నది. అందు స్థూలదృష్టిని ధ్వని కావ్యమే
బదియాఱు ప్రభేదములుగఁ బరిగణింపఁ
బడెను. 1

అదియెట్లన. మొట్టమొదట ధ్వని లక్షణామూలమున నవివక్షిత వాచ్యమనియు, నభిధామూలమున వివక్షితాన్య పరవాచ్యమనియు రెండు విధముల వచింపఁ బడెను.

ఈ రెంటిలో మొదటి భేదమైన యవివక్షితవాచ్యము, మఱల నర్థాంతరసంక్రమితము, నత్యంతతిరస్కృత మని రెండురీతుల నిరూపింపఁ బడెను ఇవి రెండును బదగతము, వాక్యగతమని మఱల రెండు తెరఁగుల విభజింపఁ బడి తుదకు నాల్గు విధములయ్యెను.

ఇంక రెండవభేదమైన వివక్షితాన్యపరవాచ్య మని నచో నది, సంలక్ష్య క్రమవ్యంగ్యమనియు, నసంలక్ష్య క్రమఁ వ్యంగ్యమనియు రెండువిధముల భాగింపఁ బడెను.

ఈ రెంటిలో సంలక్ష్యక్రమము శబ్ద శక్తి మూల మునఁ జెలంగుచు, నది వస్త్వలంకార భేదముల రెండు విధ ములై, మఱల వాక్యగత పదగత భేదముల నాల్గు తీరుల మెలంగును.

ఈ సంలక్ష్యక్రమవ్యంగ్యము మఱల నర్థశక్తిమూల మున దీపించును. ఈఅర్థము స్వతస్సంభవ మనియు, కవిప్రౌ

ఢోక్తిసిద్ధమనియు, కవినిబద్ధ వక్తృప్రౌఢోక్తిసిద్ధమనియు మూఁడు రీతుల విలసిల్లును. ఈమూఁడుభేదములును దిరుగ వస్త్వలంకారభేదముల నాఁడు తెరఁగులఁ జెలంగును. ఈ యారు విభాగములును వ్యంగ్యమూలకము, వ్యంజకమూలకమై మొత్తము పదియురెండు విధముల వెలుఁ గొందును. ఈపండ్రెండు రకముల సంలక్ష్యక్రమవ్యంగ్యము ప్రబంధగతము, వాక్యగతము, పదగతము లను మూఁడువిధములై తుదకు ముప్పదియారు ప్రకారముల నర్థశక్తిమూలమై యనుస్వానోపమవ్యంగ్యము లేక యనురణనరూపధ్వని ప్రకాశించుచుండును.

ఇంక శబ్దార్థోభయశక్తిమూలమైన ధ్వని కేవలము వాక్యగతమై, యొకవిధముననే లభించును. పైవిధములన్నియుఁ గలిపినచో సంలక్ష్యక్రమవ్యంగ్యము మొత్తమున నలువదియొక్క తెరఁగులఁ జెలఁగునందురు. [4 శబ్దశక్తి; 36 యర్థశక్తి; 1 యుభయము. 41]

కడపటి భేదమైన యసంలక్ష్యక్రమమును రసాదిధ్వని యనివచింతురు. ఇది ప్రబంధగతము, వాక్యగతము, పదగతము, పదైకదేశము, రచనాగతము, వర్ణగతము అని ఆరువిధములఁ జెలువారును. ఇటుల వివక్షితాన్యపరవాచ్యధ్వని నలువదియేడు తెరఁగుల మెలంగును. మొదటి యవివక్షితవాచ్యధ్వనిభేదములనాలుగింటినిఁగూడఁ గలిపినచో మొత్తమున ధ్వని ప్రభేదము లేబదియొక్క ప్రకారముల, బ్రకాశించుచుండు నని కావ్యార్థతత్త్వజ్ఞులు విధించిరి. ఈ ధ్వనిప్రభేదములకుఁ

గల విభేదములఁ చదువరు లెఱుంగుటకై వీనిలోఁ గొన్నిటికి లక్ష్యముల నీక్రిందఁ బొందుపరతును.

అవివక్షితవాచ్యధ్వని, అర్థాంతర సంక్రమితము అత్యంత తిరస్కృతము.

అర్థాంతర సంక్రమిత వాచ్యము. పునరుక్తి మూలకము పదగతము.

ఉదా. గీ॥ ఎపుడు సుహృదులచేత గ్రహింపఁబడునో
గుణములప్పుడు పెంపొంది ఘనతఁ గాంచుఁ
బృథివి రవి కిరణాను గృహీతములయి
కమలములు కమలంబులై గణుతికెక్కు.

ఇచట రెండవ కమలశబ్దము సౌరభాది గుణగణములఁ దెలియఁ జేయును.

అత్యంత తిరస్కృతవాచ్యము. వాక్యగతము.

గీ॥ పేరుకొననేల నీ యుపకారములను
మించి వర్ణింపవచ్చె నీ మంచితనము
ఇట్టిపనులను గలకాల మీవొనర్చి
మిత్రరత్నమ! నూరేండ్లు మేలుగనుము.

దీనిని జహత్స్వార్థలక్షణ లేక లక్షణలక్షణ యని వచింతురు. ఇచట వ్యంగ్యము వాక్యగతమై గూఢముగఁ జెలంగు

చున్నది. ఇచట ధ్వని విపరీతలక్షణామూలకమై భాసిల్లును. ఎదుటివాఁడు తన కొనరించిన యపకారములు లెక్కకు మించి పోయి నోట వచించుటకుఁ దగనివై యున్నను నేనుమాత్రము నీకు సర్వకాలములందును మేలునే కోరుచుందునను భావ మీ పద్యము చదువరుల కొదవించును. నీకు నేను మేలే తలంతునను టచేఁ బలుకువానియొక్క మంచితనమును వినువాని చెడు బుద్ధియు బయలుపడుచున్నది.

వివక్షితాన్యపరవాచ్యధ్వని; లక్ష్యక్రమము, నలక్ష్య క్రమము.

లక్ష్యక్రమము- వస్తురూపశబ్దశక్త్యుద్భవధ్వని - అనురణన రూపవ్యంగ్యము, వాక్యగతము.

గీ॥ ఓయి పాంథుఁడ! ప్రస్తరయుతము గ్రామ
మిచట ప్రస్తరమించుకంతేనిలేదు
ఉన్నత పయోధరంబుల యుబ్బుఁ గాంచి
యుండఁగోరిన నీవిట నుంట మేలు ప్రా॥

ఇచటఁ "ప్రస్తరయుతము గ్రామ"మనుటయు, "ప్రస్తర మించుకంతేనిలే" దనుటయు, "నున్నతపయోధరంబుల యుబ్బుఁగాంచు" మనుటయు శ్లేషమూలకమై చెలంగును. ఇచట ప్రస్తర ప్రస్తర పయోధరము, లను శబ్దముల శక్తి వలన "నాతో భోగించుటకు నీకు సామర్థ్యమున్నచో నీవిచట నాగు

మ”ను వ్యంగ్యార్థమువచ్చును. మఱియు వస్తుధ్వనికి వేరొక యుదాహరణము.

౩౬ గీ॥ ఏరిఁ గోపింతువో రాజ! వారినెల్ల
శనియు నశనియునై వేగ జంపుచుందు
వేరిఁ బ్రేమింతువో వారలెల్ల ధరను
దారల నుదారులై సిరుల్ చూరగొంద్రు.

ఇచట “శనియునశనియునై” చంపుచుందువనునపుడీ రెండువాచకములలోఁగల విరోధము నశించి నీయనువర్తనార్థమిూశనియు నశనియు నేకకార్య మొనరించుటకు సిద్ధమగుచుందురను భావము గలుగుచున్నది. ఇది విరోధవాచకమూలకమైన శబ్దశక్తివలనఁ గలుగు వ్యంగ్యార్థము.

ఇఁక నర్థశక్తివలనఁ జనించు ధ్వని స్వతస్సంభవమనియుఁ బ్రౌఢోక్తి మాత్ర సిద్ధమనియుఁ గవిప్రతిభోత్థాపిత మనియు మూఁడువిధములఁ దనరారును.

ఇందు మొదటిది కేవల భణితిమాత్ర నిష్పన్నము కాదు. ఇందు వ్యంగ్య మౌచిత్యయోగముననే స్వయముగ సంభవించుచుండును. ఇంక రెండవది నిజమునకు లేకున్నను గవిప్రతిభాప్రభావమునఁ గల్పింపఁబడును. కడపటి విభాగమునందుఁ గవికౌశలమువలననే వ్యంగ్యార్థము నాయకాది వక్తృప్రౌఢోక్తిసిద్ధమై చెలువ మలరుచుండును. నవీనులలోఁ గొందరు రెండు

మూఁడు విభాగముల విభేదము నంతగా లెక్కింపక యీయర్థశక్తి మూలధ్వనిని స్వతస్సంభవము కవిప్రౌఢోక్తి సిద్ధ మని రెండుప్రకారములుగనే స్వీకరించిరి.

అర్థశక్త్యుద్భవధ్వనికి నుదాహరణములఁ గ్రమముగ వివరింతును.

స్వతస్సంభవధ్వనికి లక్ష్యములు-వాక్యగతము.

గీ॥ ‚‚ఈతఁ డలస శిరోమణి, యితఁడు ధూర్త
జనములం దగ్రగణ్యుఁడో సరసిజాక్షి
యితఁడు ధనవంతుఁడ'' నుమాట లెల్ల వినఁగఁ
జాన వినతాంగి పుల్లలోచనయునయ్యె.

ఇచట నలసుఁడనుటవలన వేరొకపనిమీఁద నిల్లువిడిచి పోఁజాలఁడనియు, ధూర్తుఁడనుటచే రతాసక్తుఁడనియు, ధనవంతుఁడనుటచే నాహార విహారముల కనుకూలించునంత విత్తమును వెచ్చింపనచ్చునని యు నదికాక నాయకుఁడు కృపణుఁడనియు, నందువలన నితరుల చిత్తము నాకర్షింపనేరఁడనియుఁ గావున నీచేత నీతఁ డుపభోగ్యుఁడనియు వ్యంగ్యాత్మకమై పుల్లలోచనాది పదములం దర్థశక్తిచే వస్తువు స్వతస్సంభవముగ వ్యక్తమగును. మఱియు,

సీ॥ తరుణీమణీ! వీధితలుపోరవైచితిఁ
బరులెవ్వరైనను వత్తురేమొ

కావున నాయందుఁ గాసంత దయఁబూని
కడకంటవాకిటఁ గాంచుమమ్మ
బావినీళులు నవి గావంచు బిడ్డని
తండ్రిగారిట వానిఁ ద్రావకుంట
దారితెన్నులులేక దట్టంబుగా ముండ్ల
పాదలెల్ల నలుదెసఁ బొదలియున్న
గీ॥ మేనఁ గుచ్చిన గ్రుచ్చిన యేని మఱియు
నక్కటా! యొంటికత్తియనైన నేని
నేను సెలయేటినీటిని నింపుకొంచుఁ
బరుగు పరుగున నింటికి వత్తునమ్మ॥

ఈపద్యమునఁ గూడ స్వతస్సంభవముగనే వస్తువువలన మాటలాడు బోటికి సెలయేటి యొడ్డున నీటుకానితోఁ గలుగనున్న కూటమి వలని పలుగాటులను గోటిపోటులను గప్పిపెట్టుటకుఁ దగినవస్తువు సూచింపఁ బడుచున్నది.

౭౩ గీ॥ ధన్యురాలవు! ప్రియరతాంతరమునందుఁ
గూడ నెన్నియో ముచ్చట లాడుచుందు
చెలువుఁ డీపికి సఖులార! చేయిసాచ
మేనెఱుగనంచు నేనానఁ బూనుదాన॥

ఇచట నాయిక స్మరాంధయు, స్వల్ప వ్రీడాకులయు నై విలసిల్లును. ఇందు వాచ్యము 'నీవు ధన్యురాలవుకావు; నేనే ధన్యురాలను సుమా' యనుభావమును వ్యతిరేకాలంకార మూలకమునఁ దెలియఁ జేయును. ఒకానొకతె 'ప్రియునితో రతికేళిలో సరసల్లాపములాడి నేను సుఖింతు'నని ప్రగల్భములు

ప్రచరింప, వేఱొకతె యామెను ‘నీవు సరసురాలవుకావు’ ని గేలి సేయుచు ‘వలపుచెలికాఁడు పోకముడి సడలించుటకుఁ గేలు దమ్మినిసాచినంతటనే, నేను మైమఱచి సంతోష సాగరమున నీదులాడెదను; కాన నేనే భాగ్యవంతురాలను; నీవుగావ’ ని పలుకును. మఱియు నీపద్యమున రెండవసగమున ‘సఖియరో?’ యనుటకు మాఱుగ ‘సఖులార!’ యనిబహువచన ముపయోగించుటచే వలపుకాని సంగతిఁ దలచినంత మాత్రముననే నాకిపుడుకూడ మేనుపరవశ మగుచున్నద’ నుతాత్పర్యము చదువరులకుఁ గలుగును. ఈబహువచనప్రయోగ ‘మింకనీవేరీతిఁ బ్రియునితోరతికేళిఁ దేలువేళఁగూడ వాచాలతఁజూపనోపఁగలవు ప్రియునికూటమి మఱపెములకన్న మాటలముచ్చటలు నీకెక్కువగానున్నచో నీవేపగిది ధన్యురాలవు కాఁగల’? వను విశేషార్థమును సూచించును. కావున నీపద్యమున స్వతస్సంభవమై వస్తుమూలకమైన యలంకారధ్వని కానవచ్చును.

గీ॥ సమర తలమునఁ గోపభారమున నాథ
రాజలమహేంద్రుఁడు నిజాధరంబుగఱువ
నరివధూవిద్రు మాధర దళనగాథ
కాంతదంతక్షతార్తి సంకటము దొలఁగె.

ఇచట విరోధాలంకారము ‘ఈరాజరాజు కినుకచే తన పెదవులఁ గొఱుకఁబూనినపుడే వైరివధూజనముల మధురాధర దళ దశన పీడనము తొలంగె’ ననుటచే ‘శత్రురాజులు చంపఁబడిరి; వారికులకాంతలు పతివిహీనలైరె’ యనుతాత్ప

ర్యము నొసంగును. ఇందుఁ గారణకార్యములు పౌర్వాపర్య భావమును బొందినవి. అనఁగాఁ గారణమునకును గార్యమునకును గలుగుచున్న ముందువెనుకలు తారుమారై చెలంగుటచే నతిశయోక్తియు సముచ్చయమును సంభవించుచున్నవి. మఱియు నిట భూపాలుని కినుకయు, శత్రువుల మరణమును సమకాలముననే చేకూరుటచేఁ గొందరుదీనిఁ దుల్యయోగితాలంకారముందురు. ఇదికాక రాజు పెదవిఁగఱచినంత నితరుల పెదవుల కరుపులు తొలఁగె ననుటచే నిట నుత్ప్రేక్షాలంకారముగూడ కలదు. ఇందు నలంకారమూలమైన యలంకారధ్వని కావచ్చును. ఈపై నుదాహృతములన్నియు స్వతస్సంభవ వ్యంజకములై వెలుఁగొందును.

కవిప్రౌఢోక్తి సిద్ధవ్యంజకము- వాక్యగతము.

ప్ర॥ గీ॥ ఎటుల సమరాన జయరమా కటీకుంత
లములు రాజుచే బల్మినీడ్వంగఁబడియె
నటుల శత్రులు పర్వత కటకతటుల
బిగ్గకౌగిటఁ జేరిచి వివశులైరి.

ఈపద్యమునఁ గొందఱిమతమున నుత్ప్రేక్షయుఁ గావ్యహేతువు, నపహ్నవము నను మూఁడలంకారములు గన్పట్టుచున్నవి. మఱికొందఱిందు సమాసోక్త్యలంకారము చెలంగునందురు. ఇచట జయలక్ష్మియొక్క వస్త్రవక్రాలకముల రాజు బలాత్కారముగ నాకర్షించుటను గనులారఁ గాంచుట

వలన నాతని ప్రత్యర్థుల కీదృశ్యము మదనోద్దీపకమై వారు గిరికందరముల గాఢాలింగన మొనరించిరనుటచే నుత్ప్రేక్షా లంకారధ్వనిఁ గవిప్రౌఢోక్తి సిద్ధమైన యీ వాక్యార్థము స్ఫురింపఁజేయును. ఇచట వైరిరాజులు పరాజితులై పర్వత ప్రదేశముల నివాసములుగా నొనరించుకొనిరనుటచేఁ గావ్య లింగాలంకారము ప్రతీతమగును. లేదా శత్రువులు సంగర మందోడి పారిపోలేదు; వెంటనేవారు పరాభవమును శంకించి గిరిగుహాసీమలఁ జెట్టబట్టిరని తలంచినచో నపహ్నవాలంకా రము గానవచ్చును. ఇచట రాజు నాయకుఁడును శత్రువులు ప్రతినాయకులునై జయశ్రీ పర్వతకందరములు నాయికా ప్రతినాయికలుగా వర్ణింపఁ బడుటవలన సమాసోక్త్యలంకా రము దీపించును. కావున నీపద్యమునఁ గవిప్రౌఢోక్తి వలన వస్త్వలంకారమును బ్రకాశింపఁ జేయుచున్నది.

క॥ ప్రౌఢాంగనామనంబుల
గూఢముగా రగులు మానకోపము దయితా
గాఢాలింగన ఘట్టన
పిడన భీతయగునట్లు వెడలెడుఁ గనుమా.

ప్రియుని బిగికౌగిలివలనఁ గలిగిన యదరిపాటునకు బెదరి వలపుటలుక మెల్లమెల్లగ జనుపునడల జారుచుండెనని యుత్ప్రేక్షింపఁబడుటచే నెఱజాణల మానసముల నెలకొని యున్న కినుకవలనఁ గలకపోయి నాయికానాయకులు తమి రేచి కళలుదేర నొండొరుల బిగియార సందిటబట్టి చిరునవ్వు

వెన్నెలల నొక్కరొక్కరపై వెలయించి కొంతసేక పచ్చవిల్తుని ముచ్చటల ముద్దుగుఱిపెములు దీరఁ గొసరికొని తామనుభవింప మొదలిడిరని చెప్పనక్కఱలేకయే సహృదయు లూహింపగలరు. అందుచే నిం దుత్ప్రేక్షాలంకార మూలకమై కవిప్రౌఢోక్తి కారణమున న వస్తువు సూచింపఁబడెను.

ఉదా. గీ॥ ఎవతె ముదుసలివని పతినిపిహాసించి
సుకవివదనాంబురుహ బద్ధ సుస్థితిఁగొని
భువనమండల మన్యంబుపోలెఁ జూపు
నట్టిభారతి సతము జయంబుగాంచు.

ఇచట నుత్ప్రేక్షచే నజడమై నవనవచమత్కారైక కారణసంపన్నమై ప్రకాశించు జగము సృజింపఁబడెనను వ్యతిరేక ముద్యోతకమగుచున్నది. జడుఁడైన జలజాసనుండు చమత్కారదూరమైన పురాణజగమును నిర్మించెను. ఇంక భారతియో సచేతనమైన కవి వదనారవిందాసీనయై యపూర్వానందానుసంధాయకంబైన నవీనప్రపంచమును నేత్రపర్వముగ సృష్టించుచున్నదను భావము కవిప్రౌఢోక్తి మాత్రనిష్పన్నమై సంభవించును. ఇందుల కాధారముగా 'ముదుసలివని పతినిపిహాసించి' 'సుకవి వదనాంబురుహాబద్ధ సుస్థితిఁగొని' 'భువనమండల మన్యంబుపోలెఁ జూపు' అను వాక్యములు వెలుంగుచు వీనిలో నుత్ప్రేక్షయే బ్రహ్మసృష్టికిని భారతి నిర్మాణమునకును గల వ్యతిరేకమును సూచించుచున్నది.

పై ప్రాచీనపద్యమునందలి భావమునే యొకానొక విపశ్చిద్వతంసుఁడును నవీనాలంకారిక శిరోమణియు నగు వాగ్దేవతాపరావతారుఁడని ప్రఖ్యాతిగాంచిన సహృదయ చక్రవర్తి తానీక్రింది చందమునఁ బొందుపఱచెను.

గీ॥ అరయఁగా నియతి కృత నియమ రహిత మ
నన్యపరతంత్ర మెంచ హ్లాదైకమయము
నవరస రుచిర నిర్మితిని వెలుఁగొంది
స్రష్టనుహసించు కవివాణి జయమునొందు.

ఇచటఁ బైపద్యమునఁ గల యుత్ప్రేక్ష లేదు; మఱియు వ్యతిరేకముగూడ నంత స్ఫుటముగఁ గానరాదు. ఈపద్యమున స్రష్ట సృష్టికిని కవివాణి నిర్మాణమునకును గలవిభేదము వ్యంగ్యరూపమున వెలుఁగొందుచున్నది. ఈ యచేతనప్రపంచమంతయు నియతికృతమైన నియమముతోఁగూడి సుఖదుఃఖమోహామయమును షడ్రసరుచిరమునై చెలఁగుచున్నది. ఇంకఁ గవివాణి సృజించిన జగమనినచో ననన్యపరతంత్రముగాక కేవలానంద స్వరూపమై నవరసభావ భాసురమై ప్రకాశించుచున్నది. కాన నిజము నాలోచించినచో బ్రహ్మ సృష్టికన్న కవిసృష్టియే మిన్నయై వన్నెలొలుకుచున్నదని సహృదయులు సమ్మతింపకతప్పరు.

ఇంక నియతిరూపమై నియమసహితమైన పితామహుని సృష్టిగలదనినచోఁ గమలాదుల సృజింపఁ దలచినచో జలము

గలచోటనేకాని వేరుచోటఁ బుట్టించుటకు బ్రహ్మకువీలులేదు. ఇట్టి నియతికృతమైన నియమముచేఁ గవి కట్టుపడఁడు. అతఁడు కాంతామణీముఖము నొకక్షణములోఁ గమలముగాఁ గల్పింపఁ గలఁడు. ఆకామినీ వదనారవిందమున కసూనవికాససంపదల నాపాదింపనోపును. ఈమోముఁదమ్మిలో నల్లకలువలజంటను వెనువెంటనే పుట్టింపఁ గవికిఁ గౌశలముగలదు. ఇట్టి విపరీత ప్రపంచనిర్మాణ మొనరించుటకుఁ బ్రజాపతికిఁ బ్రతిభ చాలదు.

తరువాత విధాతసృష్టియంతయు సుఖదుఃఖ మోహ స్వభావమై చెలంగును. ఎట్లన- ప్రాకృతజగమున నొకానొక సుందరీమణి నవయౌవనసంపన్నయై వస్త్రాలంకార భూషితమై ప్రక్చందనాది సంశోభితమై, పతిసేవ చేయఁబోవుచున్న దను కొనుఁడు. ఆమె రూపవిలాసములఁ గాంచినంతనే భర్తకు మోదమొదవును. ఆయొయ్యారియొక్క యంద చందములఁ గాంచఁగనే యామెసవతికి ఖేదముజనించును. ఆయందకత్తె యొక్క నీటులొలుకు నడకలఁగనుఁగొని వలపుఁదెలుపు నుడుల వినఁగోరి కళలఁజిందు పొందుసవిచూడనెంచు వేరొక తరుణ శేఖరునకుఁ జిత్తమునమోహము చిగురించును. ఇటులనేబ్రహ్మ సృష్టి సర్వమును ఖేద మోద మోహపరీతమై మెలంగును. కవిప్రపంచ మీరీతిగాఁ గాక కనువారికిని వినువారికిఁ జదువు వారలకు నందఱికిఁ గూడ నొకేపగిది డెందముల నానందము కందళింపఁజేయును. అందువలననే కావ్యమానందైక మయ మని సరసులు గొనియాడుదురు.

పిదప మనలోకమంతయుఁ బరమాణువు మొదలైన వాని సమవాయిసంబంధముచే ననఁగా సహకారి కారణాధీనమై సమకూరుచుండును. ఇంకఁ గవిజగము సమవాయి యసమవాయి నిమిత్తకారణములన్నిటి యొక్క కూటమివలన సంభవించును. మఱియు మధు రామ్ల లవణ కటు కషాయ తిక్తములను షడ్రసములచే మనజగము నిండియుండును. ఈ రసముల వేర్వేరఁ జవిగొనుటవలన సంతసము గలుగనేరదు. దీనికన్న విలక్షణముగఁ గవిలోక మలౌకిక సుఖజనకమై చెలంగు శృంగారాది నవరసములచే వ్యాప్తినొందును. ఈ రసములు నొంటిగానున్నను జంటగానున్ననుగూడ నందరకును ముదము నొదవించును.

ఇట్టి విశేషభేదములు బ్రహ్మసృష్టికిఁ గవివాణి నిర్మాణమునకును గలుగుటచేతనే కవిసృష్టి యనన్యపరతంత్రము నానందైకమయమని వినుతిఁగాంచెను. అందువలననే కవివాణి స్రష్టను హసింపఁ గలిగెను. కావున నామె 'జయము నొందు'నని కవియే వచించెను.

ఈ పై వేర్కొనఁబడినవి కవిప్రౌఢోక్తి మాత్రనిష్పన్న వ్యంజకములు.

కవినిబద్ధవక్తృ ప్రౌఢోక్తిమాత్ర సిద్ధవ్యంజకము. వాక్యగతము.

సీ॥ లంకాగిరీమేఖ లాకూటకోటి సంసర్గంబుచే నతిస్ఖలితములయి
పలుమాఱురతికేళిఁ బైకొన్న బడలిక నలసియు సొలసిన చిలువచెలులు

వెడగలై విరివిగా విప్పినపడగల సందులఁబడి చాల సన్నగిలుచు
నిజచ్ఛేదశోకమున నిలువఁజాలకయున్న మలయానిలంబులు మఱలనివిగో

గీ॥ తా మిప్డు శిశుత్వంబునఁ వనరుచున్న
నచిరకాలంబు నందవి ప్రచురరుచుల
విరహిణీజననిశ్వాస పరిచయమున
బహుళతారుణ్యపూర్ణసంపదలఁ బొదలు

ఇచట నిట్టూర్పులవలన నడుమంత్రపుఁ గల్మిగల్గిన చల్లని పిల్లగాలులింకేమేమి చేయఁజాలవను వస్తువు సూచింపఁబడుచున్నది. ఇందుఁబిల్లగాలికిఁ జల్లన మెల్లన కమ్మన యను మూఁడు మంచిగుణములను గవి కల్పించెను. మలయవాయువులనుగురించి పలుకునప్పుడు వానికి శైత్యము, మాంద్యము, సౌగంధ్యముల నెలకొలుపవలెనని కవి సాంప్రదాయము. వలపుఁజెలులకు వలుదపిఱుఁదులనాఁటిన వెంటనే జారుపాటులు సాజము. అంతటితోఁగాక మందమారుతములు చిలువపడంతుల వెడఁదపడగల సందులఁ దగుల్కొనెను. ఇట్టుల పంతగించిన నెలంతల దొంతరరతములఁ జిక్కుకొనిన చిన్నిమల యానిలుఁడేరీతి చిక్కిపోకుండును? మెలతల మేలికూటములరాటువలన మేని దిటముసెడి నిలువలేకున్న పవమానకుమారునకు, విరహిణీ లలనాజనలలామల నిశ్వాసానిల పరిచయలాభము సంభవించెను. ఇంక నాతని బహుళతారుణ్యపూర్ణసంపదల కేమి సందియము చదువరుల మదుల నుదయింపఁగలదు? ఈపద్యమునఁ 'జిలువచెలు' లనుటచే వనితల కాహారము రెండింతలనియు విహార మెనిమిదిరెట్లనియు.

'వెడదలై విరివిగా విప్పినపడగ' లనుటవలన వానియూరువులు నిట్టూర్పులు వేడినిట్టూర్పులునై చెలంగెననియు 'లంకాగిరి' యనుటచే సువేలాపర్వతము పైనుండి సముద్రమును దాటుట వలన సవి చల్లని మలయానిలములనియు మలయసంబంధమున నవి కమ్మతెమ్మెరలనియు, 'సన్నగిలుచు నిరుపేదతికమున నిలువజాలకయున్న' వనుటచే. జిక్కి స్రుక్కి సొమ్మసిల్లి మెల్లమెల్లగ పైపైనొలయు పిల్లగాలులనియు విశేషార్థము సహృదయుల మానసముల మొలకలెత్తును. ఈవస్తువంతయు మొదటినుండి తుదివరకుఁ గవిచే నిబద్ధమై వక్తృప్రౌఢోక్తి మాత్రసిద్ధమైన వస్తురూపమున విలసిల్లుచున్నది.

గీ॥ ప్రియుని సందర్శ నోత్సవ వేళ మనసు
గళిత శృంఖలయౌచు విహ్వలతఁ జెందఁ
దెలివిఁ విడకుండ నాకష్ట ధీరమతిని
సఖియ! విరచించు మానసాశ్వాస మీవు　　క్షే౯

ఇచటఁబ్రియుఁడు నాయికామణికిఁగల కినుకఁ బోఁదోల కున్నను, మనసు కలకతేరుననినచో విభావనా లంకారము; లేదా పలవుకానిమోము గనుఁగొనినంతనే చిత్తము తత్తర పాటు నొందు నందుచే కోప మాపఁజాలనని తలంచినచో నుత్ప్రేక్షాలంకారము. ఈరెంటిలో నెటులనెంచినను పద్యము నందలి వస్తు వలంకారమును స్ఫురింపఁజేయును.

గీ॥ లీలనార్ద్రార్ద్ర నఖదంత రేఖలెల్ల
స్నేహసంపదఁ జూపనా నేత్రములకు

దివ్యరక్తాంశుకము ప్రసాదించెనిప్పు
డంతియేకాని కోపసంక్రాంతికాదు

ఈపద్యమునఁ 'గనుగొలకులఁ గెంపుకదుర కినుక ననుఁ గనెదవేల?' యని మోసకాఁడొకఁడు తనముద్దుటిల్లాలినిఁ బలుకరింప నానెఱజాణ పతికిఁ బ్రతివచనమిచ్చెను. 'నాకనుల తుదలు వలపుటలుకఁ జిలుకుటలేదు; నీమేనఁగానవచ్చు మఱి వెచ్చని నెత్తురుగ్రమ్మ వాడిగోటిపోటులును, పంటికాటులును దమనెయ్యంపుఁ దయ్యఁదనము నెఱయ మెఱయ నెచ్చెలి నైన నాకుఁ గెంజాయజీరసంపకము సేసె' నని ధూర్తుఁడైన నాయకునకుఁ బ్రౌఢయైన నాయిక సమాధానముసంగెను. ఇచటఁ జెలికానిప్రశ్నకు వలపుకత్తియ యొసంగిన ప్రత్యుత్తరము 'నీప్రియురాలితోడఁ జాటుకూటములవలనఁ గలిగిన గురుతుల నీవుగప్పఁజాలవు నేను నీదయ కింతమాత్రమే పాత్రురాల నైతినిగా!' యనుభావమును జాణలైనవారికి వెలిసేయును. ఇచటఁ జెలంగు నుత్తరాలంకారము పైవస్తువును బయలుపఱచును. కాన నిది యలంకారమూలకమైన వస్తువున కుదాహరణము.

కం॥ యువతీ సహస్ర భరితము
భవదీయమనంబు; నిలువ వలను పడమిచే
ధవళాక్షి తన కృశాంగము
నవమన్మథ! దినదినంబు నవయఁగఁ జేయున్

ఒకానొక దూతిక నాయకునకు నాయికయొక్క విరహార్తినిఁ దెలుపుచున్నది. 'వేలకొలది జవరాండ్రచే నిండియుండిన నీడెందమున నీ తన్వీలలామమునకుఁ దావులేకున్న' దనుటచే నిచట హేత్వలంకారము గాననగును. మఱియుఁ 'గృశాంగియైనను నా సఖీమణికి నీమనమున నునికిఁగాంచుటకు నెలవుదొరకకుంటచే నింక కొంచెము సన్నముగానున్న-చో నిలచుటకు నుంత వీలుకలుగునేమోయని తలంచి యొకనాటికన్న నింకొకనాటికి మఱియు మఱియుఁ జిక్కుచున్న' దనుటచే విశేషోక్త్యలంకారము వెలుఁగుచున్నది. ఇచటఁ గవి నిబద్ధవక్తృ ప్రౌఢోక్తిసిద్ధమైన యలంకారమూలకమైన యలంకారధ్వని ప్రకాశించుచున్నది. ఇవి సంలక్ష్యక్రమ వ్యంగ్యమున నర్థశక్త్యుద్భవ ధ్వనికి లక్ష్యములు. ఇంక నుభయశక్త్యుద్భవ ధ్వని యొక్క ప్రకారముననే చెలంగునని చెప్పితిమి. అదియెట్లన-

కం. అరయఁగ నతంద్రచంద్రా
భరణయు, సందీప్తపంచబాణోదయయున్
దరళాతారక యాశ్యా
మరమింపఁజాలదేరి మానససీమన్. 38

ఈపద్యమందు శ్యామారూపమైన కామినీవిశేషమునకును నిశీథినికిని నుపమానము వ్యంగ్యమగుచున్నది. ఇచట మాటలకూర్పు సుంతయు మార్పునుసైపదు. 'అతంద్రచంద్రాది' శబ్దము లేకార్థానేకార్థములతో విరాజిల్లుచున్నవి. కాన శబ్దశక్తియు, 'సందీప్త పంచబాణోదయయు' ననుటచే

నర్థశక్తియుఁ బూవుదావులవలెఁ గలసిమెలసి చరించుటవలన నిచట నుభయశక్తిమయమై లక్ష్యము సెలువారును. ఇటఁ బ్రకృతమున రాత్రివర్ణనమును నప్రకృతమునఁ బ్రియురాలి చక్కఁదనపుఁ బొగడ్తయుఁ గలదు. ఎట్లనఁగా- 'నతంద్రి చంద్రాభరణ' యనగా మబ్బులచేఁ గప్పఁబడని చంద్రుఁడు వెలుంగురాత్రియనియు, 'సందీప్త పంచబాణోదయ' యనఁగా నట్టివెన్నెలల వానలుగురియు రేయి కాముకులమానసములఁ గోరిక లీరిక లెత్త జేయునదియుఁ 'దరళాతారక' యనఁగా మినుకుమినుకుమని మెఱయు నక్షత్రముల కాంతులనియు, 'శ్యామ' యనఁగా రాత్రి పరమైన యర్థము. ఇట్టి ప్రకృతి సౌందర్య మెట్టివారల మానసములనైనఁ గరిగింపకుండునా? ఇంకనీపద్యమున 'శ్యామ' యనఁగా వలపుసిగ్గుల తూగు టుయ్యేలలనూగు పదియునారు, పదియునేను వసంతములు గడచనిన ముద్దరాలని గాని లేక లీలాకేళీ విలాసవిభ్రమము నర్మమర్మముల నించుమించుగ నారితేరిఁ జవ్వనపుఁ గ్రొవ్వున నివ్వటిల్లు నెఱనీటులొలుకు మిటారికత్తె యని కాని తలంప వలయును. అపు 'డతంద్రి' యనఁగా నాలస్యమెఱుఁగనిదని భావము. 'చంద్ర' పదము సువర్ణము, కర్పూరము, శిరోభూషణ విశేషమునకును గూడ వర్తించును. సామాన్యముగ స్త్రీలు సువర్ణాలంకారములను కర్పూరహారములను, శిరోభూషణములను గైసేసి కొనుట స్వభావసిద్ధమనినచో నింక సొగసుకత్తియల మాటఁ దడవనేల? ఇట్టిజవరాండ్రు జాణల మనముల నుఱ్ఱూతలూపకుందురా! ఇంకవారివలపు నిగ్గులుదేరి తళతళ

లాడు కనుపాపల పెంపుసొంపులు కొమరు బ్రాయఁపువారి బువ్వీలుఁ కాని తహతహలఁ గాల్చి సీరుసేయ కుంకునా? ఈరీతిగాఁ బ్రియురాలిపక్షమున దర్థము సిద్ధించును. ఈ కారణముననే దీనిని శబ్దార్థోభయ శక్తిమూలకమైన ధ్వనికి దృష్టాంతముగా సహృదయశేఖరులు సమ్మతించిరి.

ఇంతవరకు వివక్షితాన్యపరవాచ్యధ్వనిలోని మొదటి భేదమైన సంలక్ష్యక్రమ వ్యంగ్యముసందలి ఉపభేదములయిన స్వతస్సంభవము కవిప్రౌఢోక్తి సిద్ధము కవి నిబద్ధవక్తృ ప్రౌఢోక్తి సిద్ధములగల వస్తువు నలంకారము లను ప్రభేదము లకు వాక్యగతములై వెలుఁగొందువానిలో పెక్కింటికి నుదాహరణము లొసంగఁబడెను.

ఇంకముందు వీని భేదోపభేదములలోఁ గొన్నింటికిఁ బదగతములై చెలువొందు లక్ష్యముల నిరూపింతుము.

అవివక్షిత వాచ్యభేదమైన యర్థాంతరసంక్రమిత వాచ్యము—

గీ॥ మిత్రులెవనికి మిత్రులో, శత్రులెల్ల
శత్రులో, యనుకంపార్హ జనము లెల్ల
రమర ననుకంప నార్హులో, క్షితితలమున
నతనిదే జన్మ మతఁడె జీవితుఁడునుమ్మ. 34

ఇచట రెండవతడవ నుపయోగింపఁబడిన మిత్రాది శబ్దములు వాచ్యమర్థాంతరమందు సంక్రమించెనని మనకుఁ

తెలియఁజేయును. అనఁగాఁ గేవలపదమునకుఁగల యర్థమే కాదనియు నాపదము దానికున్న యర్థమును మించి వన్నెలొలుకు వింతమైన యర్థమును గలిగించుననియుఁ దాత్పర్యము. కావుననే దీనికి నర్థాంతర సంక్రమిత వాచ్యమను పేరొసఁగఁబడెను. ఇంక నీపద్యమున మఱల నెలకొలుపఁబడిన 'మిత్రు' డను మాటకు నమ్మఁదగిన వాఁడనియును గాన మనమున దాచియుంచిన గుట్టుమట్టుల నెల్ల నాతనికిఁ జెప్పవచ్చుననియు, 'శత్రుడ' నుపదమునకుఁ జంపఁదగిన వాఁడనియుఁ గాన వానికొలము వారినందరఁ జిందర వందర కావించి చెక్కు చెండాడి కూకటివేరుతోఁ గూడ నూడ పెరికి తుదకు పసిపాపనినైనఁ గొనయూపిరితోనైన మననీయరాదనియు 'ననుకంపనార్హుఁ' డనుశబ్దమునకు దయ తలఁచవలసిన వాఁడనియుఁ గాన తనకుఁగల సిరిసంపదల నెల్లఁ జిత్తమున నించుకేనియు ననుమానము నూనక చేతి కెముక లేని చెలువునఁ జెలికానిని గొల్లగొనసీయఁ దగినవాఁడనియు నందుచే నాతనితోఁ గొంకుజంకును బొరపొచ్చెమును లేక కూరిమి నొనరింపవలయుననియు భావము. పుట్టినదిమొదలు గిట్టునంతదనుక నిటుల మనినవాఁడే మహాత్ముఁడను వ్యంగ్యమును పద్యములోని పదములు గుదురుకొలుపుచున్నవి.

అత్యంత తిరస్కృత వాచ్యము.

౪౦ గీ॥ ఖలుల వ్యవహారములనెందుఁ గాంతు మేని
దారుణంబు లారీతినే ధీరవరుల

పూనికలు ప్రాణమిత్త్రాను మోదితములు
వీరి వ్యవసాయముల కెందు విసుగులేదు.

ఇచట 'ధీరవరుల వ్యవసాయముల కెందు విసుగులే దని పలుకుటవలనఁ జేతనధర్మమైన 'విసుగు' నచేతనమైన 'వ్యవసాయములకుఁ' గల్పింపఁబడెను. అందుచే 'ధీరులు బుద్ధి విహన్యమానులగుచు ధృత్యున్న తోత్సాహులై ప్రారబ్ధార్థము లుజ్జగింపరుసుమా' యనుభావము చదువరులకుఁ గలుగును. అందువలన నీపద్యమున గౌణీ లక్షణామూలకమైన యత్యంత తిరస్కృత వాచ్యము భాసించును. ఇచట మనుజుల గుణమైన విసుగు లేకుంట జడములైన వ్యవసాయములకు ననఁగాఁ బ్రయత్నములకు నుపయోగింపఁబడెను. ఇటులనే ఖలులపక్షమునఁగూడ సిద్ధించును.

వివక్షితాన్య పరవాచ్యభేదమైన యలక్ష్యక్రమవ్యంగ్యము.

కం॥ ఆలావణ్యరసంబును
నాలలిత వచఃక్రమంబు నారూపము నుఁ
బాలికను సుధాస్పద మీ
వేళ జ్వరార్తని ఘటించె విధి నేమందున్.

విరహాభరమున వాడి వత్తియై వెన్నవలెఁ గరుగనున్న బాలిక వర్ణన మీపద్యము దెల్పును. ఆముద్దరాలి యొడలి తళుకులు నుడుల సొబగులుఁ గనులకింపునునింపు మేనిబింకము పొంకములును నెవరిమటుకు వారిమనములకు తట్టవలయునే

కాని యది యిట్టిదట్టిదని విప్పిచెప్పుటకు వశముగాదనియు నాయొయ్యారములన్నియు వన్నెకానితో నున్నపుడు తియ్యఁదనమున కునికిపట్టై యాచక్కఁదనము లన్నియు సరసుని సరసభాసిన వెనువెంటనే వగలసెగలకుఁ దావులైన సైపఁజాలనిజ్వరమును సమకూర్చెననియు నీపద్యమునఁ గవిచే నుపయోగింపఁబడిన 'యా'యనునక్షరము లెక్కింప నలవిలేనివలపుఁ వలపుల జదువరుల కొదవించును. ఇచటఁ గూటమివేళను నెడబాసినపుడును బాలికలకుఁ దారసిల్లునట్టియు ననుభవము వలననే తెలియఁదగినట్టియు వన్నెచిన్నెలు సన్నసన్నముగ సూచింపఁబడెను.

లక్ష్యక్రమవ్యంగ్యప్రభేదమైన శబ్దశక్తిమూలధ్వని- వస్తువ్యక్తి-

42. గీ॥ తివిరియేకాంతమున సమాదేశనంపు
తత్పరుని, భుక్తిముక్తిప్రదాయకుని స
దాగమంబున నెవ్వారి కాత్మలోఁ గ
నంగనానంద నిస్యందనంబు గాదు?

ఈపద్యమునందు జవరాలొకతె పరులయెదుటనే, తన చేటితో వేదముల వినుతించు నెపంబున సొగసుకానియందుఁ దనకుఁగల కూరిమిని మాటలనేరుపున వెలిఁబుచ్చుచున్నది. ఇచట 'సదాగమ'మను పదమును గదపినచో వ్యంగ్యార్థముభంగపడును. ఈపదము నుపయోగించుటచేఁ బ్రస్తుతమున వలపుకాని ప్రశంసయు నప్రస్తుతమై వేదముల స్తుతియుఁ గానవచ్చును.

రెండర్థములకును శబ్దమేప్రధానమగుట నిచటశబ్దశక్తి చేత ముఖ్యవృత్తిమూలమున ననఁగా నభిధావృత్తి వలన నాయికా మణి వలపుకానిరాకను పొగడుచున్నది. వేదములఁగాంచినంతనే మోదరస మెవరి మానసముల నుప్పొంగి పొరలకుండును? ఆ వేదము లెట్టివనినచో భుక్తిముక్తుల దయచేయఁజాలునవి యని విశేషణము సేర్పఁబడెను. కావున వేదములు కర్మకాండను, వేదాంతవిజ్ఞానమునుగూడ నెఱుకపఱచి యిహపర లోకముల రెంటియందును సౌఖ్యమును సమకూర్చునని భావము. ఇంక దాని నెఱుంగుటకు సమయ మెప్పుడనినచో నొంటరిగా నుండి నియమముతోఁగూడి హితోపదేశమున కనుకూలమై మానసమున్నప్పుడే యని తాత్పర్యము. ఇంకఁ బ్రియుని పక్షమున 'సదాగమ'మనఁగా సొగసుకానిరాక యనియు నది భోగమును విరహదుఃఖమునకు విముక్తియును గలిగింపఁ గలదనియు దానికిఁ దగినకాల మెప్పుడనినచో మున్నేర్పరచుకొనిన యొంటరిచోటున కోటలేక వచ్చినప్పుడే యనియు వస్తువ్యంగ్యము నీపద్యమునఁ గల 'సదాగమ' శబ్దము గలిగించును.

అర్థశక్తిమూలధ్వని-స్వతస్సంభవివ్యంజకము. అలంకారద్యోతకము.

గీ॥ అతని వియోగమనెడి దుఃఖాతిశయము
చే నశేషపాతకము విలీనమైన
నతనిచింతన మను మహాహ్లాదమునను

బుణ్యసంఘము క్షీణత పొంద నమల
సచ్చిదానందరూపుని, సర్వమయుని
జగదుదయ హేతుభూతుని సంస్మరించి
తనదుమహిమ నిరుచ్ఛ్వాసతం జెలంగి
పుడమి నొక గోపకన్యక ముక్తిఁ గాంచె.

ఈ పద్యయుగ్మక మొక గోపకన్యక యొక్క విరహ వేదనను దెలియఁజేయును. ఇచట, వేలకొలఁది పుట్టువు ననుభవించినను దరుగని పాపపుణ్యములన్నియు వియో దుఃఖమునను జింతనాసుఖమునను నొకానొక గోపికాంగనా మణి యనుభవించినటుల వర్ణింపఁబడెను. ఇటుల దుష్కృత సుకృతరాశి ఫలరూపమున భగవద్వియోగ దుఃఖ చింతాహ్లా ములు ప్రతీతము లగుటవలన నసంబంధమునందు సంబంధ రూపమైన యతిశయోక్త్యలంకారము సెలంగును. మఱియు నీపద్యమున నొకటి కప్పఁబడి యదియే వేరొకటిగాఁ జెప్ప బడెను. అందుచే నిందు 'నిగీర్యాధ్యవసానరూపమైన యతి శయోక్తి ద్వయమును' 'నశేష పాతకము, పుణ్యసంఘము లను వానిలోని 'యశేష సంఘము' లను పదములు తెలియ జేయును. పుణ్యపాపములు రెండును క్షీణమైనచో ము కలుగుట శాస్త్రసమ్మతము. అందుచే గోపకన్యక సచ్చిదానం రూపుని సర్వమయుని సంస్మరించి నిరుచ్ఛ్వాసతం జెఁ ముక్తినొందెనని కవి వచించెను.

అలంకారమూలమైన వస్తుధ్వని.

గీ॥ వన మవనమౌను వ్యసన మవ్యసనమగును
క్షణద మక్షణదంబగు మనుజనాథ!
నీవరింపరాఙ్ముఖుండవై నిలుతువేని
సర్వము పరాఙ్ముఖంబయి చనునుగాద.

ఇది పరవీర భయంకరుండైన యొకానొక వసుమతీతలనాథునివర్ణనము. ఈపద్యమున పైసగమున విరోధాలంకారమునుగ్రిందిసగమునందు నర్థాంతరన్యాసాలంకారమునుఁబొందుపరుపఁబడెను. నీవు మారుమోము వెట్టినచో ననఁగానీవుప్రతికూలభావముం జూపినచో నీశత్రురాజులకన్నియుఁదారుమారై చెలంగును. అనఁగా వారికన్నియు విపరీతములుగా నుండునని తాత్పర్యము. ఇచట 'సర్వము పరాఙ్ముఖంబయి చను' ననుచో 'సర్వ'మ నుదానివలన విధియుఁగూడ నీవైరుల విడచి నిన్నే వెంబడించుచున్నాడని భావము. కాన నీశబ్దము వలననే యర్థాంతన్యాసాలంకార మూలకమైన వస్తువు వ్యక్తమగుచున్నది. ఈ యర్థాంతరము విరోధప్రాణితమై ప్రకాశించును. అదెట్లన- 'వన మవనము; వ్యసన మవ్యసనము; క్షణద మక్షణద'మనివిరోధము నెలకొలుపఁబడెను. ఇచట శబ్దములకుఁగల విరోధమచ్చొత్తినట్లు కన్నులకుఁ గట్టుచునే యున్నది. ఇంక నీ విరోధమునకుఁ బరిహార మేరీతిగా సంభవించునని తలంచినచో 'వనము అవన'మనఁగా 'వనము రక్షక'మనియు; 'వ్యసనము అవ్యసనమ'నఁగా 'పొట్టేళ్ళ పురికొల్పుటయే వ్యసన'మనియు 'క్షణదము అక్షణదమ'నఁగా 'రాత్రి యుత్సవగాన'మనియు నర్థము సేకూరును. అందుచే వీని వ్యతిరేకము

దోలంగును. ఇచట వనము వనభిన్నమను మొదలుగాఁగల శబ్దముల విరోధముచే నసజ్జీవితమైన సర్వము పరాఙ్ముఖంబగు ననుదానిలో నర్థాంతరన్యాసాలంకార మూలమునవస్తువు ధ్వనన మగును.

అలంకారమున నలంకారధ్వని.

గీ! వల్లభునియధరంబు పరిభాతమునకు
మ్లాన కమలదళంబాయె మగువ! కొంచు
మంచుఁ బలికెడి చెలిమాట వించుఁ దోన
నవ వధువు భూమిదెస వదనంబువంచె.

ఇచట 'నధరము మ్లాన కమలదళమాయె' ననుట రూపకాలంకారమును నునుకెంపు సొంపులం దులకించు కెమ్మోవి పలపల వేగునంతకే కారణమున వాడి కెంజాయవీడి తెలతెల్లనై వన్నెవాసి గోల్పోయె ననినచో, రేయి నాలుగు జాములును దనివితీరని ముద్దుల మురిపెముల మునుఁగుచుఁ దేలుచు నుంటచేఁ గానోపు ననుభావము వచ్చుటఁ గావ్యలింగమను నలంకారమును 'మ్లాన' మను విశేషణము దెలియఁజేయును. ఇటులఁ జెలికత్తియ సూటిపోటుమాటలు సెవిఁజొచ్చిన వెంటనే కడచిననాటిరాత్రి తనకుఁ జేపడిన ముచ్చటల నెఱుకపఱచు గురుతులగుంపును మాటుపఱచుటకును, నెచ్చెలిపలికిన నెఱనుడుల కతమున నడంచినకొలందియు లోనిలువక వెలికి వెడలివచ్చుటకుఁ దొరకులాడుచున్న చిరునవ్వు దొంతరలఁ గప్పిపుచ్చుటకును, మనమునఁ దలంచి

క్రొత్తక్రోడలు తిననెమ్మోము నొకించుకవంచి నేలచెసఁ గాంచెనను వ్యంగ్యార్థ పరంపరకుఁ బ్రతీతి సంభవించుచున్నది. ఈ విశేషార్థమంతయు రూపక రూపమునఁ గావ్యలింగా లంకార ముగాఁ బ్రతిఫలించుచున్నది.

కవిప్రౌఢోక్తిమాత్రనిష్పన్నశరీరవ్యంగ్యము వస్తుమూలకధ్వని

గీ॥ అబల! చెవియొగ్గి నాపల్కు లాలకించు
చంద్రధవళిత రాత్రుల స్మరనృపుండు
లలిత చాపమాస్ఫాలన సలిపి భువన
రాజ్య మేకాతపత్రయై క్రాలఁ జేయు. 46

ఇందు వెన్నెలలచే వెల్లనై వెలుంగు రేలఁ దళుకు లొలుకు విల్లెక్కువెట్టి మీటుచు, ముల్లోకములందు నొకేచంద మున నేలుబడి సాగించుచు వలరేడు సొంపొందు చున్నాడను భావ మిమిడియున్నది. ఈపద్యమునందలి ‹లలితచాపము› ‹భువనరాజ్య మేకాతపత్ర› మనుటవలన ‹సుకుమార మనో హరమేకాని పురాణచాపము గాదనియు నొకభువనమేకాదు త్రిభువనములనియుఁ ద్రిభువనములేకావు, చతుర్దశలోకము లనియుఁ జతుర్దశ లోకములే కావష్టాదశ ద్వీపములనియు నున్నగాఁగల జగమంతయు ననియు; నిందు స్మరసార్వ భౌముని పరిపాలన మేమూలనుగూడ మొక్కవోని తెరంగున నందరిచే ననఁగా సురాసుర నర కిన్నర ఖగ మృగాదుల నెల్ల రిచే నొదలముత్యాల సేసవోలెఁ దాల్పఁబడుచున్న దనియుఁ

దాత్పర్యము. కాన తుంటవింటి దొరయానతిఁ గుంటువడఁ జేసినచో నడిగ్రాయుఁపు ననబోఁడుల కీ నడుకేయి గడపుట కడుంగిడు కష్టమును వస్తువీ పద్యమునఁగల పైపదములవలనఁ గవిప్రౌఢోక్తిమాత్ర సిద్ధమై చెలువొందును.

వస్తుమూలకమైన యలంకారధ్వని.

గీ॥ నిశితశరబుద్ధి నుద్భటుల నేత్రములఁ గ
రాశివయసున మరుఁడు బలఁబు నొసఁగ
నెచటనయ్యావి పడుచుండు నచటనెల్ల
వ్యతికరంపు సముస్మిహా వస్థగలుగు.

పండువంటిజవ్వనము మెయినిండ మెండుకొని వచ్చి నంతనే తళుకుబెళుకుల మున్మరమ్ముగఁ గ్రుమ్మరించు వాల్గంటుల కందోయి చందంబుగాంచి తనతూపులకన్న వారి చూపులే వాడివేడిమిఁ బోడిమిఁ బొలుపారుచున్నవని తలంచి మరుఁడు తన కరకుటమ్ములు చురుకుఁదనమును గూడ వానికిఁ జేదోడొసంగెను. అంతనుండియుఁ జెలువల వలపులొలుకు వాల్జూపు లెవరిపై వ్రాలుచుండునో వారికి వలవంతలు చేకూరుచుండెను. అనఁగా నీటుకత్తెల మిటారపుఁ జూపులు నాటిన నెఱజాణ లొకవేళ సాటిలేని చిరునగవులఁ జిందు లాడుచు నొకపరి మొదలుం దుదియులేని వగల సెగలఁ బొగులుచు వేరొకసారి పట్టువిడుపులేని మైమఱపుల మునుఁగుచు నీరీతి దొంతరవంతలఁ దేలుచు నీదుచుందురని భావము.

ఇచట 'వ్యతిరేకంపు సమున్మిషావస్థగలుగు' ననుటవలన, వస్తురూపమున నొండొంటికి నంటువడని దశలైన మోద ఖేదోన్మాదములు పెలరేగుచున్నవన్న విరోధాలంకారము వ్యక్తమగును.

అలంకారమూలమైన వస్తువ్యంగ్యము.

గీ॥ అహహ! సంతాప పీడితంబైన హృదయ
మెన్నిమార్లు వారించినఁ నించుకేని
హారము విశుద్ధ జాతిత్వ మందియుంట
స్తనభర వయస్యు విడనాడఁ జాలదయ్యె. గీ॥

ఇచట 'సంతాపపీడితంబైన హృదయ' మనుటచే నెడ తెగని వేడినిట్టూర్పులతోఁ దూగులాడుచున్న పేరురంబనియు 'స్తనభరవయస్యు విడనాడఁజాలద' నుటవలన 'నాతోఁటపాటు మేటిచింతల వంతలంజిచికి నీవేల సిగ్గఱెదవు? ననుఁవదలి వేరొక చోటికేఁ బొమ్మని చెవినిల్లుగట్టుకొని పోరి బోధించినను విన నొల్లక చెన్నుతొరఁగియున్న చెలికానిచెంతఁ బాయక వాని వనటల పగపాలు పంచుకొనుచుండె' ననియు, హారమీరీతి నిడుమలఁ బడనేల యనినచో దానికారణము 'విశుద్ధజాతి త్వమే' యనియుఁ దెలియవచ్చును. దీనివలన మంచికొలమునఁ బుట్టువొందిన గుణమణులైన నెచ్చెలులు పెక్కులిక్కట్టు లొకే పరి నలుదెసలఁ జుట్టుముట్టినను దమ నెయ్యురనెడఁబాసి స్వసౌఖ్యమును మాత్రమే లెక్కింపరనియు వారి సరసఁ

జరించుట వలనఁ దమకుఁ దాఁసిలు తులలేని దుఃఖములే నెఁలేని సుఖములై విలసిల్లుననియుఁ దాత్పర్యము. కావుననే యోఁశిముత్తెముల హారము కూరిమిఁ గుచభారమునకు దూరము కాఁజాలదయ్యెను. ఇటుఁ బలుకుటచే హేత్వలంకార మూలకమైన వస్తువు 'విశుద్ధజాతిత్వ'ము 'విడనాడఁజాల' దను పదములవలన బయల్పడుచున్నది.

అలంకార మూలమైన యలంకార ధ్వననము.

గీ॥ సుందరశ్యామ లాంగంబు శోభవెలుఁగు
లలిత నిజదేహ ధమ్మిల్ల కలితమైన
స్కంధబల సంపదలఁగొని స్మరుఁడు సురత
సంగరంబున సంపూర్ణ జయమునొందు.

ఇచట 'సురతసంగరము ధమ్మిల్లము స్మరుఁ' డను రూపకములవలన నల్లనై నిడుపై దట్టమై చెన్నలరుఁ గ్రొమ్ముడి వదలి చెదరి చిక్కుజీరుగా వెన్నున వ్రేలాడుచు పన్నెగులుకుచున్న కొలందియుఁ గూటమి తమకము డిందుచున్నను గాటఁపుకూరిమిఁ కోరికలు వలపుకానికిఁ బెంపొందుచున్న దనుభావము నీపద్యమందలి 'స్కంధబలసంపద'లను పదము వ్యక్తపఱచును. స్కంధమనఁగా మూలబలమనియు నంసదేశమనియు రెండర్థములు. మొదటిది స్మరుని పరమును రెండవది రమణీ పరమునై చెలంగును. సామాన్యముగ సమరతలమున సైన్యములు క్షీణతంజెందిన వెనువెంటనే

స్కంధావారమున లేక సేనానివేశమునఁ దాచియుంచిన మూలబలమును రప్పించి పోరాడి జయమును గాంతురు. అటులనే సురతసంగరముకూడఁ జెలంగెనను‌టచే విభావనాలంకారము. ఇచట ధమ్మిల్లమునకు [కేశపాశమునకు] స్కంధ సంబంధము (అంసనీమానివేశము) కలుగుటవలన శోభాతిశయ లాభము సంభవించెను. అందుచే రూపకాలంకార మూలమున విభావనాలంకారమిందు దీపించుచున్నది.

కవినిబద్ధవక్తృప్రౌఢోక్తి మాత్రనిష్పన్నశరీర వ్యంజకము.
వస్తువ్యక్తి

గీ॥ క్రొత్తపున్నమఁగల మృగాంకునకు సుభగ
నీవు నేమగుదో? నాకు నిజము సెపుమ
వనిత యొవతె నను గ్రసౌభాగ్యయై చె
లంగె? నిపుడు ప్రదోషంపు రజనిసరణి. 50

ఇచటఁ గ్రొత్తపున్నమ యనుటచే నవుడవుడె పుట్టువొందినట్టి మృగాంకుఁడనఁగాఁ గళంకముతోఁ గూడిన చంద్రుఁడని భావము. పున్నమదినమున నిండుజాబిల్లి యందలికందు మరింత పెద్దగాను నల్లగాను గానవచ్చును. అట్టి చందమామకును నీకును గల చుట్టఱికమెట్టిదో చెప్పుమని యందగాని నొక సుందరీమణి ప్రశ్నించెను. అనఁగా నీవాచంద్రునకు నన్నవా లేక తమ్ముఁడవా యని తాత్పర్యము. ఇట్టి చుట్టఱికమే లేనిచో నను నిముసమాత్రముననే మఱచి నీవు వేరొక

వగలాడిపై నెట్లు తగులూనితివనియుఁ జంద్రినకుఁ బ్రదోష రజని చాయ నీ కేలీవర కత్తియతోటి తరితీపు తగులాటను ద్వార కెననియు నాయికారత్నము పలుకు ములుకుల నాయకుని పైపైఁ బరపుచున్నది. ఈపద్యమునఁ 'గొత్త' యనుటచేఁ గొత్త యొకవింతయుఁ బాత యొకరోత యనియు నందుచే నీవలపు నిముసమునకన్న నెక్కువకాలము నిలుచునది కాద నియు 'మృగాంకుఁ' డనుటచే వేరొక వన్నెలాడికై వెదకు చుండువాఁడనియుఁ 'బ్రదోషరజని' యనుటచేఁ బెనుపాపముల మానసమున నించుకేనియు లెక్కింపక కంటికింపైన మక్కువకానినే మగనిగా నిచ్చగించి వానితో నచ్చట ముచ్చటల విచ్చలవిడి ననుభవించు మదవతీ శిరోమణి యనియుఁ గవినిబద్ధమై ప్రౌఢోక్తి సంసిద్ధమై చెలంగువస్తువు వక్తృవచనముల మూలమున వ్యక్తమగుచున్నది.

వస్తువువలన నలంకారవ్యక్తి.

గీ॥ సఖియరో! నవనిధు వన సమరమందు
నిబిడపరిరంభణంబా మె నేస్తమయ్యెఁ
జలిత మౌక్తికహారము దళితమయ్యె
నెట్టి ప్రౌఢిమ! యహాహా! యింకెట్టి రతము?

ఇందు సఖీమణి యొకతె తన నెయ్యపుఁ జెలియైన క్రొత్తపెండ్లికూతురి పడకగదిలోఁ గడచినరేయి నడచిన వింతల నింకొక స్నేహితురాలితోఁ జెప్పుచున్నది. బిగికవుంగిలి

వలని పెనకువలచేఁ జీటికిమాటికిఁ జిందులుద్రొక్కి చిక్కవడు ముత్యాలపేరులు తుత్తినియలై మిన్నకుండెనని నవ్వోఢా జాణతనమును గూటమి బింకమును నేమని చెప్పవచ్చునని పద్యములోని భావము. ఇచట వస్తువు 'నిధువనసమర'మనుచో రూపకాలంకారమును సూచించును. హారచ్ఛేదానంతరము ప్రౌఢాంగనా రతమునకన్న విలక్షణమై నవోఢాసంగమము సెలరేగె. 'ఎట్టి ప్రౌఢిను!.యహహా!యింకెట్టిరత'మనుదానిలోని యాశ్చర్యద్యోతక ప్రశ్నార్థక పదములచే 'నామెకూటమి సామాన్యకూటమియే యైనను సామాన్యకూటముల కన్న మేటియై వెలుగొందెను. అది యిట్టిదట్టిదని నే నుడువఁగలనా? 'నిక్కముగ నుడువలే'నను వ్యతిరేకాలంకారము ప్రకాశించును. కాన నీపద్యము వస్తుమూలకాలంకార వ్యంగ్యము.

అలంకారమువలన వస్తువ్యక్తి.

గీ॥ చెలియరో! గృహద్వారంబుచేరవేళఁ
దెరువునంబోవు పాంథునిఁ దేరిచూచి
మూపుమీదను జలపూర్ణముగఁ జెలంగు
కుండవిచ్చె నటం చేల గోలసేతు? 52

ఇచటఁ 'గుండవిచ్చె నటంచేల గోలసేతు' వనుటచే 'సంకేతనికేతనమునకుఁ జనుచున్న సరసుని పిరుందనే నీవును బోవుట కిచ్చగించినచో వేరొకకుండను జేతఁబూని వెనువెంటనే పొ'మ్మని దూతిక నాయికామణిని హెచ్చరించు

చున్నది-కాన నీపద్యమున 'గుండపగిలెనని నీవేల గోలసేయుదు' వను హేత్వలంకారముచే నైన బేర్కొనిన వస్తువు వ్యంగ్యమగును. దీనికే భంగ్యంతరమున నుదాహరణము.

గీ॥ వలపు చెలియరో! నీవిశ్శృంఖలమనంబు
చంచలతమంపు జూపులఁ గాంచి ఘటము
తనస్వరూపమె వినుతి పాత్రింబటంచు
ద్వార సంస్పర్శమిషచేత వ్రక్కలయ్యె.

ఇచటఁ గూడఁ నైపద్యమునందువలెనే యొకానొక త్రిప్పలాడి నీరను నింపుకొని కుండ నూపుపై నిడుకొని తానింటి గుమ్మమునదరికి వచ్చుసరికి నేటియొడ్డున పొదరింటి మాటున తాటముగనై గురుతు పలుకుకొనిన నెఱనీటుకాఁడు వడివడిగ నాచోటికిఁ బోవుటఁగాంచి వానిని వెంబడింపనెంచి గుమ్మము తగిలెనను వంక నాకుండను పగులఁగొట్టెను. దీనినంతయుఁ దిలకించిన దూతిక నాయికతోఁ నై తెఱంగున వచించెను. దూతిక నాయిక నొకింత నోదార్చి 'నీకోరికలు కొనలుసాగ నదీకూలమునకు వేరొకఘటమును గైకొనిచనుము. నేను నీయత్తతో నిజముఁ గప్పిపెట్టి యామెకు నమ్మకము పుట్టు నట్టులఁ దగుపగిది నేర్పుమెయి గుట్టు బయటకు రాకుండ సమర్థించెద నను వస్తువు ప్రతీయమాన మగుచున్నది. ఇందుఁ గలతంబొందిన నీమనంబును దానిచే నిలుకడలేని నీచూపులను గనుఁగొని ఘటము తానుబరువుగా నుంటచే 'నబలనైన నీకు పెక్కు లిక్కట్టులు ఘటించితినిగా

పరులకు బాధగలిగించి నేనేలమనవలెను? నా నిజస్వరూప మును బొందుటయే మేలుగా యని తలపోసి గుమ్మము తాకె నను మిషచేఁ దన తొలిరూపమైన కపాలదశ ననఁగాఁ జిన్న చిన్న పెంకులై క్రమముగా మంటిలోఁ గలయుటకు వీలైన స్థితినిఁ గాంచెనను వ్యంగ్యార్థము దీపించు చున్నది. ఈపద్య మున 'ద్వారసంస్పర్శ మిషచేత విశకలమ్యౌ' ననుటచే యథార్థస్థితి గప్పఁబడి వేరొకభంగి వచింపఁబడెను. అందుచే నిది యపహ్నవాలంకార మూలమైన వస్తుధ్వనిగాఁ జెలంగును. మొదటిపద్యము స్వతస్సంభవ వ్యంగ్యమగును. రెండవది కవి ప్రౌఢోక్తి కల్పిత వ్యంగ్యమునై భాసించుచున్నది.

అలంకారమువలన నలంకారవ్యక్తి.

గీ॥ మధుగసముచేత జ్యోత్స్నచే మత్తుఁగమ్మఁ
బరవధూ వృద్ధయుంగూడ బాలలీల
మాన్యుఁడా! సురతోత్సుక మగ్నమైన
నీమదిఁ గరగించె; నహహా! నిన్నేమనందు. 54

ఈపద్యమున 'నామె మగనాలగుట వలననే నీకామె యందు మక్కువగలిగెను. ఆమె నీమదిఁ గలంచి కరగించె ననుటచేఁ గావ్యలింగారలంకారము సెలంగును. తరువాత 'ముదుసలి పడంతియైనను బరకాంతకై ప్రాకులాడితివి. నీ నడతనుగుఱించి నుడువఁ దరముగా' దను భావమును వెలి పుచ్చుచు నాయికామణి నాథుని యాక్షేపము చేయుటచే

నిం దాక్షేపాలంకారము గానవచ్చును. ఈయాక్షేపాలంకార ధ్వని 'పరవధూ వృద్ధయుంగూడ' యనుదానిచే ప్రధానముగఁ బ్రకాశించుచున్నది. ఇచటఁ గొందరు తియ్యని పూదేనెఁ గ్రోలుటవలనఁ గలిగిన మైమఱపును జిక్కని పండువెన్నెలలు గాయుటవలనఁ గలిగిన చిత్తవికారమును గారణములుగాఁ గైకొని కావ్యలింగాలంకారముగ వచింతురు. ఎటులఁ దలంచినను నిచట నలంకార మూలమై యలంకారము వ్యంగ్యమగుచున్నది.

పంచమసుమము.

ఇంకఁ గడపటి విభేదమైన యసంలక్ష్యక్రమ వ్యంగ్యమునకు లక్ష్యముల నిరూపింప వలయును. ఈ యసంలక్ష్యక్రమముననే రసాదిధ్వనియని వ్యవహరింతురు. రసాది వ్యంగ్యమునందు దాని క్రమము మనకు లెస్సగాఁ గానరాక పోవుటవలన దీనిని నసంలక్ష్య క్రమము లేక యలక్ష్యక్రమమని యలంకారికులు పేరుపెట్టిరి. ఈ రసాదిధ్వని నారు విభాగములని వెనుకఁ జెప్పఁబడెను. ఇంక రసాదులనఁగా రసము భావము రసాభాసము భావాభాసము భావోదయము భావశాంతి భావసంధి భావశబలత లను నెనిమిదివిధములు. ఇచట విభావాదుల కూటమి వలననే రసము పుట్టుచుండుట చేతను వాని కలయిక యెడతెరపిలేక కలుగుటచేతను రసమును వేర్వేరు విభాగములుగఁ జీలదీయుటకు వీలుదొరకమి

దానికి భావమునకుఁ బోలె శాంత్యాదుల వివరింపలేదు. కావున రసము ప్రధానముగా నున్నచోట ధ్వనియనియు నప్రధానమై వెలంగినచోట నలంకారమనియుఁ జదువరు లెఱుంగవలయును. అందుచే రస మెచట నంగియై వెలుంగునో యచట నుత్తమ కావ్యమనియు నెచట రస మంగభూతమై వెలంగునో యచట గుణీభూత వ్యంగ్యరూపమైన మధ్యమ కావ్యమనియు నలంకార శిరోమణులు నిరూపించిరి. ఈ మధ్యమ కావ్యముననే రసవత్ప్రేయో ర్జస్వి సమాహితాదులను రసభావ తదాభాస శాంత్యాది మూలములై యలంకారములుఁ గాఁ దెలుచుండును.

రసధ్వని భేదములకు దృష్టాంతములఁ దిలకించుటకు మున్ను రసరూపమును జదువరు లోకింత యెఱుంగవలయును. ఇచట రసమననేమి? దాని యాకారమెట్టిది? అది యెటులపుట్టును? ఎచట నుండు? నను సందియములు చదువరుల మనముల జనింపవచ్చును. ఈసందర్భమున భరతముని చంద్రుఁడు విభావానుభావ వ్యభిచారిభావముల సంయోగమువలన రసోదయమగునని వచించెను. రసమునకుఁ బుట్టువు కల్పించి దిట్టపఱచు కారణములనే యాలంబ నోద్దీపన విభావములందురు. మొదటిదానికి సీత, శకుంతలాదులును రెండవదానికి చంద్రోదయ వసంతాదులును నుదాహరణములు. ఈ విభావములే రాముఁడు దుష్యంతుఁడు మొదలయినవారిలోఁ దొలుతొలుత నష్టవిధము లైన సాత్త్వికాను భావములలో

నొకటియో లేక పెక్కింటినో కలిగించును. ఇవి స్వతఃసిద్ధము లయిన శారీర సంబంధమును గలిగి విలసిల్లును; వీనితోపాటుగా మానసికము లయిన చిత్తవృత్తివిశేషములు గొన్ని నాయకాదులకు సంభవించును. ఈ రెండవ తరగతి భావములనే స్థాయిభావములని వచింతురు. స్థాయిభావము లెనిమిదనియు గొందరు తొమ్మిదనియు విధించిరి. వీనితోఁ గలిసిమెలసి మెఱుపులవలె నిలుకడ నెఱుఁగక యిటునటు వశీవడిఁ దిరుగు భావములు మఱికొన్ని కలవు. ఇవియే వ్యభిచారి లేక సంచారి భావములు. వీనిసంఖ్య ముప్పదిమూఁడుగా నిశ్చయింపఁబడెను. ఈ యనుభావములు స్థాయిభావములు సంచారిభావములు గలసి మొత్తము నలువదితొమ్మిది లేక యేబదిభావము లయ్యెను. రామాదులయందు గాని యాయా పాత్రల ధరించు నటులయందుగాని పైన నుడివిన యాయా భావములు గుమిగూడి వారినిఁ గనుఁగొను సభ్యుల మానసముల నాయా తొమ్మిది రసముల నుదయింపఁజేసి చెప్పనలవికాని సంతోషమును గలిగించును. ఉన్నదో లేదో తెలియరాక మన మనముల నడఁగినుడఁగియున్న భావములను విభావములు చిం చుకించుక మొలకలెత్తు నట్లొనరించును. ఇంచుకించుక మొలకలెత్తినవాని ననుభావములు కన్నులకుఁ గట్టినట్లుగ మొగ్గదొడుగఁ జేయును. కన్నులకుఁ గట్టినట్లుగ మొగ్గవొడిగిన వానిని వ్యభిచారిభావములు డెందము గందళింప నందమునఁ బూవులు పూచి ఫలింపఁ జేయును. అంత సహృదయులకు నాలౌకిక రసాస్వాద సౌఖ్యము సంభవించును. ఇదియే చదు

వరులకుఁ జవులూర రసఫలము పంపుటకై విభావాదు లొనరించు దోహద విశేషమై విలసిల్లును.

ఇక 'విభావానుభావ వ్యభిచారిసంయోగాత్ రసనిష్పత్తి' యను భరతుని సూత్రమునకు నాయా శాస్త్ర సంప్రదాయ ముల ననుసరించి వేర్వేరువిధముల వివరణములు వెలసెను. ఇచట సంయోగమనఁగా విభావముల యుత్పాద్యోత్పాదక రూపసంబంధము ననుభావముల గమ్యగమక భావరూప సంబంధము వ్యభిచారిభావముల పోష్యపోషక భావరూప సంబంధము వలనను రసనిష్పత్తి యనగా విభావములవలన నుత్పత్తియు ననుభావములవలన నభివ్యక్తియు వ్యభిచారిభావము వలనఁ బుష్టియుఁ గలిగి స్థాయిభావము రసమై చెలంగునని భట్ట లొల్లటాదులు వచించిరి. ఈ నిర్వచనమును సమ్మతింపక విభావాదుల సంయోగమనఁగా గమ్యగమక భావరూపము వలనను ననుమాప్యానుమాపక భావరూపము వలనను గలిగిన సంబంధము వలన రసనిష్పత్తి యనఁగా రసమునకు ననుమితి సంభవించునని శ్రీశంకుకుఁడు సిద్ధాంత మొనరించెను. దీనిని పూర్వపక్ష మొనరించి విభావాదుల సంయోగమనఁగా భోజ్యభోజక రూపసంబంధము వలన రసనిష్పత్తి యనఁగా రసమునకు భుక్తి చేకూరునని భట్టనాయకుఁడు ప్రతిపాదించెను. పయివారి మూఁడుమతముల ఖండించి స్థాయిభావములకు విభావాదులకు సముచితమైన సంయోగము వలన ననఁగా వ్యంగ్యవ్యంజక భావరూప సంబంధము వలనను లేక విభా

వాదుల పరస్పరమైన సంయోగమువలన ననఁగా మేళనము వలనను రసనిష్పత్తి యనఁగా రసమునకు నభివ్యక్తి కలుగునని శ్రీమదాచార్య అభినవ గుప్తాదులు విధించిరి. వీసల్లోఁ గడపటిదే సర్వాలంకారిక సమ్మతిం గాంచి వెలుఁగుచుంతను. దీనివలన రసమునకు నభివ్యక్తియే కాని యుత్పత్త్యాదులు సంభవింపవని తేటపడెను. అందుచే నేర్పరియైన నటుని యొక్క కన్నుసన్నలును జేతిత్రిప్పులును సామాజికులు సహృదయు లైనప్పుడే యనఁగా వారికి వాసనా విశేషమున పూర్వానుభవ మున్నప్పుడే రసోదయ మొదవించునని తాత్పర్యము. ఈపక్షము ననుసరించి రసము సామాజక నిష్ఠమే కాని నటనిష్ఠము గాదని భావము.

ఇటుల విభావాదులు కూడికవలన సూచింపఁబడినరసము జాణలైనవారి మానసముల నానందమందిరములుగ నవలీల మార్చివైచును. అట్టితరి వారి డెందములు నిండియుండిన యానందము సత్యస్వరూపము స్వతఃప్రకాశము సహృదయైకసంవేద్యమునై చెలంగునని పండితులు వచింతురు. ఈ పరమానందమును బరబ్రహ్మా నందముతో నుపమింతురు. ఇందుల కాధారముగా "సుఖమాత్యంతికం య త్తద్బుద్ధి గ్రాహ్యమతీంద్రియ" మ్మను గీతావాక్యమును "రసోవైసః రసంహ్యేవాయంలబ్ధ్వా ఆనందీభవతి" యను శ్రుతిప్రమాణమును గలదు. ఇట్టి యలౌకికమైన రసచర్వణసౌఖ్యము రసాస్వాదానందమెటులఁ జేకూరు ననినచో నది పూర్వపుణ్య పరిపాకముననే లభించునని చెప్ప

దురు. ఇందుకు దృష్టాంతముగా "పుణ్యవంతః ప్రమిణ్వంతి యోగివత్ రససంతతి" మ్మను వచనముగలదు. కాన ప్రాక్తన జన్మవాసనా వశమువనే యోగీంద్రులంబోలెనే పుణ్యవంతులు రససంతతి సౌఖ్యమును జూరగొందురని తాత్పర్యము.

ఇట్టి పరమానంద సంధాయకంబైన రసములు తొమ్మి దిగలవు. ఇవి శృంగారము హాస్యము కరుణము రౌద్రము వీర ము భయానకము బీభత్సము అద్భుతములను పేరులంగలిగి యెనిమిది నాట్యరసములు సెలంగునని మొదట భరతుడు నుడి వెను. వీనికి శాంతమునుగూడ చేర్చి నవరసములని నవీనులు నిర్ణయించిరి. ఈ రసములు తొమ్మిదింటికిని వేరువేరుగ స్థాయి భావములు నిశ్చయింపబడెను.

1 ఆలుమగల కొంకోరులపై నంటియుండు వలపు నాబడు మనమునందలి మక్కువనే 'రతి' యందురు.

2 పలుకు మేను మొదలైనవానిలోఁ గల మార్పును గనుటవలన నెదుటివారలకుఁ గలుగు మనములోని విరియుబా టునే 'హాస' మందురు.

3 కొమరులు కూరిమిచెలులు మొదలైనవారి యెడ బాటు మరణము మొదలైనవానివలన డెందమునఁగలుగు కలత వలని కుందుబాటులనే 'శోక' మందురు.

4 గురువులను బంధువులను నితరులవలనఁ దొరకొనిన పెక్కు చిక్కులు దుండగపుచేతల కతమున డెందమునఁగలుగు పెనుమంటనే ‹క్రోధ' మందురు.

5 పెరవారి సాహసము దానము మొదలైనవానిఁ బలుమరు తలంచుటవలన మదిలోన నొదవు గొప్పదనమునే ‹ఉత్సాహ' మందురు.

6 పెద్దపులి మొదలైనవానిఁ గాంచుటవలన మేటిదొసగులకెల్ల నెల్లయై మదిలోనఁ దొడరువందురుపాటునే ‹భయ' మందురు.

7 తల కంటగింపఁజేయు వస్తువులఁ జూచుటవలన నెడదఁబుట్టువొందు రోతనే ‹జుగుప్స' యందురు.

8 మును కనివిని యెఱుంగని వింతవస్తువుల గనుటఁ వలన మనంబునఁ బొంగిపొరలు నబ్బురపాటునే ‹విస్మయ' మందురు.

9 మహాత్ముల నుడుల చెవియొగ్గి విని వారు చెప్పిన తెరఁగునఁ జరించుటవలన మనకుఁ గట్టెదురఁ గానవచ్చునవి యెల్ల నిలుకడలేనివని మానసమున పుట్టినట్టి గట్టినమ్మకమునే ‹శమ' మందురు. ఇచట శమమునకు మారుగాఁ గొందరు నిర్వేదమును శాంతరసమునకు స్థాయిభావముగా రచించిరి.

ఈనిర్వేదము వ్యభిచారిభావములలో నెన్నఁబడుటవలన నది స్థాయిభావముగా నుండుట సమంజసముకాదని నవీనులు శమమును శాంతమునకు స్థాయిభావముగా నిరూపించిరి.

పైన వివరించిన నాట్యరసములకు సాత్త్వికభావములు లేక యనుభావము లెనిమిది గాఁ జెప్పఁబడెను. అవి యేవనఁగా స్తంభము ప్రళయము రోమాంచము స్వేదము వైవర్ణ్యము వేపధువు నశ్రువు వైస్వర్యమును. వీని లక్షణములను గ్రంథవిస్తరభయమున నచటఁ బ్రదర్శింపలేదు.

వీని వెనువెంటనంటి నలుదెరఁగులఁ జరించు భావములు కొన్ని గలవు. వీనినే వ్యభిచారి లేక సంచారిభావములని పేర్కొందురు. నిర్వేదము గ్లాని శంక యసూయ మదము శ్రమము నాలస్యము దైన్యము చింత మోహము స్మృతి ధృతి వ్రీడ చపలత హర్షము నావేగము జడత గర్వము విషాదము నౌత్సుక్యము నిద్ర విస్మృతి త్రాసము వితర్కము స్వప్నము విబోధము నమర్షము నవహిత్థము నుగ్రత మతి వ్యాధి యున్మాదము మరణము నన ముప్పదిమూడు వ్యభిచారిభావములు రూపింపఁబడెను.

ఇంకపైన రసాదులలోఁ గొన్నింటికి నుదాహరణముల రచింతును.

శృంగారము రెండు తెరంగులఁ జెలంగును. సంభోగము విప్రలంభము.

55 గీ॥ ఒడలికియమ యమృతంపు జడినుఖంబు
కన్నులకు పచ్చకపురపుఁ గణికతునక
యెదకు నెమ్మనః కోర్కెలకెల్లయగుచుఁ
గట్టెదుర జీవితేశ్వరి గానవచ్చె॥

ఁనా ప్రాణేశ్వరి నా కనులకెదురుగాఁ గానవచ్చె' నను టచే నాకోరిక లీడేర నేసీమెను గవగూడి సుఖింపవచ్చునను భావమీ పద్యమునఁగలదు. ఇది నాయికా రూపాలంబన విభావప్రకాశమై చెలంగుటచే సంభోగశృంగారము.

గీ॥ విధివశంబున నిపుడేను వెకలినగుచుఁ
జంచలాయత నయనఁ ద్యజించిపాడ
నవిరలవిలోల నవజలదాగమంబు
నలుదెసలయందు నల్లదే కలయఁ బర్వె॥

ప్రియురాలి నెడబాసి విదేశవాస మొనరించు నొక యువకుఁడు వలపుటిల్లాలి నెదనెంచి యీరీతి వాపోవును. ఈ పద్యమున మేఘరూపోద్దీపన విభావవర్ణన ముండుటచే నిందు విప్రలంభ శృంగారము.

గీ॥ అవిమలిన నీరదావృతమయ్యె నభము
అలి పికారవవ్యాప్తములయ్యె దిశలు

పంచమసు మనమోదు సంక్షిప్తి.

నభినవాంకురాంక విటంకమయ్యె ధరణి
మోహనాకారు మన్నింపు ముద్దరాల॥

ఈ పై పద్యమునఁ బ్రవాసగతుఁడైన నాయకుఁడు తన ప్రియురాలిఁ దలంచి విలపించెను. ఇంక నీపద్యమునందు వలపు టలుకచే మోము ముడుచుకొని చెలువునిపై కినుకనూనిన ముద్దరాలి మనములోని కలకఁదేర్పుటకై దూతిక మానభంగ బీజమును నాటుచున్నది. ఇందు వలపుకాఁడు మోహనాకారుఁ డగుటచేఁ గినుక దిగద్రావుటయే మేలని సూచన గలదు. మఱియు మింట కారుమబ్బులు దట్టముగా వలముకొనియె నను టవలన నెడతెరపిలేక వాన గురియునని భావము. ఇంతియేకాక తుమ్మెదగములును కోకిలపిండులును దలదిమ్మ ఘటింప నెఱిం గించుచున్నవనుటచే నెఱనీటుకాని విడనాడి నిముసమేనియు నిలువఁజాలవుసుమా యని బుద్ధిఁగఱపుచున్నది. ఇచట నాయి కామణి ముద్దరాలనుటవలన నామెను జడిపించుటకై దూతిక కోకిలపిండులను గండుతుమ్మెదలతో జతపఱచెనేకాని వానకా లమునఁ గోకిలలు గానరావు. ఒకవేళ నున్నను గూయవని కవి సంప్రదాయము. ఇట్లుకాక 'అళి పికారవవ్యాప్త' మను దానిని రూపకాలంకారముగా భావించినచో వసంతమునందు కోకిలా లాపమువోలె వర్షాకాలమునందు మధుపారవము మనోహర మును మానినీమణులకు మర్మభేదనమునై మెలంగునని తాత్ప ర్యమువచ్చును. మఱియు 'నభినవాంకురాంక విటంకమయ్యె ధరణి' యనుటవలనఁ బలుగురాళ్లుగూడ పగిలి వానిలోనుండి క్రొంగ్రొత్త మొలకలు తలలెత్తుచున్న వనియుఁ గావునఁ గఱకు

రాలచందము నెందిన వియోగుల డెందములమాటఁ జెప్పనేల యనియు విశేషార్థము గలుగుచున్నది. ఈ వర్ణనముచే నీవెటు చూచిననావంక నెల్ల ననఁగా భూమిపై నాకసమున దిక్కులందుఁ గ్రిందను బైనను బ్రక్కనుంగూడ నీకు వనటఁగలిగించు వస్తువులే కానవచ్చును. కాన నీప్రియునిపై నీకుఁ గలిగిన నెయ్యపుఁ గయ్యమును గట్టిపెట్టి వెంటనే వలపుకానిపై నవ్వుబువ్వుల వానలఁ గురియింపుమని దూతిక హితముపదేశించుచున్నది. అందుచే నిది ప్రణయకోపమువలని విప్రలంభము.

ఇంక నీసంయోగ వియోగ శృంగారములజంటయందు సంభోగము పలుదెరంగుల విలసిల్లుచున్నను ననఁగా నీవు జోడై సొగసువగలఁ జెలంగు మగువమగలు తామొకరి నొకరు గనుట తాకుట మొదలుగాఁగల ముద్దుమురిపెములఁ గుఱియుచు ముదము సొంపుల మున్గుచు వెలుంగుచున్నను నొక్కవిధముననే లెక్కింపఁబడును. ఎచట మక్కువ పెంపెక్కుచున్నను మనము నందలి కోరిక లీడేరకుండునో యచట విప్రలంభమని పలుకుదురు. వీని రెంటిలో సంయోగము రతము విపరీత మనఁగా సరసుఁడు మొదలువెట్టునదియు సరసురాలు మొదలు పెట్టునదియు నని రెండురకముల నుండును. ఇంక వియోగమును గొందరు నాలుగు విధములుగను మఱికొందఱు దు రీతులుగను వచించిరి. పూర్వరాగము మానము ప్రవాసము కరుణ యనియు, లేదా యభిలాషము విరహము

నీర్ష్యప్రవాసము శాపహేతుకములనియు రూపింపఁబడెను. వీనికి లక్ష్యముల వివరింతుము.

౬౧ గీ॥ లికుచ కుచముల లీల మర్దించి; గోటి
పోటుల నలంకరించి; కెమ్మోవిరుచుల
నాని కొనపంటికాటుల నూని; బిగ్గ
కౌగిళులఁజేర్చి; ముద్దుల కరవుదీర్చి.

ఇంత దొంతర రతములఁ గొంతదేల్చి
యెండనొడిలిన సునుపూలదండ వోలెఁ
దమ్మెరలఁదూలు తమలపుఁ దీవచాయఁ
బూలపాన్పునఁ దొలిసేత వ్రాలెబాల.

ఇదిసంభోగము. నాయకునిచేఁ బ్రారంభింపఁ బడెను.

గీ॥ కనుల నరమోడ్పు, పెదవి మెల్లనగదుల్పు,
మొగము చెమ్మట ముత్యాల ముద్దుపొల్పు,
కదలు నడుమును, గదలియుఁ గదలకున్న
ప్రాయఁపు బెడంగుఁ గుల్కు చందోయిసొంపు

వదలు క్రొమ్ముడి, వదలియు వదలకున్న
సిరుల మురిపెఁబులంజూపు సిగ్గుపెంపు,
నగముగట్టిన పుట్టంపు సొగసువగలఁ
బూలపాన్పున మగసేత వ్రాలెజాణ.

ఇచట సంభోగము నాయికచేఁ బ్రారంభింపఁబడెను.

౬౨ గీ॥ మొదల జారిన నీవికై వెదకులాడు
వలపుఁ జెలికాని యింత చేతలనుగాంచి

యెలనగవు తోడ వానిని నేనె నిందు
కౌగిటంజేర్చి నాసిగ్గుఁ గాచుకొంటి.

ఇదియును సంభోగమే. ఇచట నిరువురును గవఁగూడిరి.

౬౩ గీ॥ అరయ నన్యోన్య సందర్శనాను రాగ
వర్ధమాన కౌతూహల భాగ్యము తల
స నసమాప్త మనోరథ బహుళదుఃఖ
మిలను మిథునమ్ములకు నిదే నిలచె సుమ్ము.

ఇది విప్రలంభము. ఇందు నాయికా నాయకులకు నభిలాషగలదు కాని వారి యభిమతము సిద్ధిపొందలేదు. ఇచట విరహము సమాగమమునకుఁ బూర్వకాలమునఁ గలుగుటచే పూర్వానురాగము.

గీ॥ చాన నెమ్మోము పున్నమ చంద్రుఁ బోలుఁ
గొమ్మ కెమ్మోవిరస మమృతమ్ముబోలు
బాల సకచగ్రహా రభసోద్వేల చుంబ
నంబునకు సాటిలేదు జగంబులోన.

ఇచట నభీష్టము నెరవేరెను గాని వెంటనే విరహము సంభవించెను.

గీ॥ కదలు పెదవియు ముడివడు కనుబొమలును
గొంచె మెరుపగు చెక్కుల కొనలుఁగలిగి

కినుకఁ జిలుకుచు నన్నంటఁజన దటంచుఁ
బలుకుచుంబోవు ప్రియురాలిఁ దలచువాడ.

ఇచటఁగూడ నభిలాషయే; కాని దీన జెరకుపానకమున మిరియఁపుఁగారము పగిది కినుకగూడ కలసిమెలసి యున్నది. ఈపైపద్యములలో నాయికామణిపై నాయకునకుఁ గల మక్కువయే కానవచ్చుచున్నది. లోకమున కాంతలకుఁగూడ కాంతులపైఁ బ్రేమ జనించుట కలదు.

గీ॥ ఎదుగఁ జనుదేరఁ దలవంచియేగి పిదప
వెనుమరలి మాటలాడుచుఁ జనుచు నన్ను
వఱపు వాసన అలతిగ వెలికిఁజిమ్మ
చిరునగవు కన్నుగొలకులఁ దరుణి చూచె.

ఈపద్యమునఁ గామినీమణికి సుందరాకారునిపైఁ గలప్రేమ గానవచ్చును.

కం॥ తరుణీ! నిద్దురచొక్కన
పిరిబాష్పనఁ బ్రియుఁడు లేని వేదన మొకమా
రెతెఁగినఁ జూపంగలవే
గురుమానావేశజనిత కోపము నాపైఁ 67

ఇచట ననుకూల నాయకుఁడు మానినీమణికిఁ బ్రేమ దండనమును విధింతునని బెదరించుచు నామెనుఁ బ్రసన్నురాలనుగా నొనరించును. పూానము నాయికామణికే భూష

ణముగాఁ జెలంగుటచేఁ గావ్యములఁ దరుచుగా స్త్రీ పరము గానే కన్పట్టును.

౬౭ గీ॥ మారుమోమయి పొలయల్క జారిపోవ
నిదురఁ బాన్పున నిటునటు కదలువంక
కఠిన వక్షోజ కలశ సంఘట్టనములఁ
గలుగఁజేసిన సుఖకేళిఁ దలచునాఁడ.

ఇందు నాయికకుఁగల మానమును లఘుమానమందురు. అందుచే వలపుకాడు పలుమరు బ్రతిమాల నక్కర లేకయే ప్రియురాలు ప్రసన్నయై యాతనికి సుఖకేళి గలిగించెను. మరునాడు వరువాతి నా నాగరికుఁడు నాయికానురాగమును స్వసౌభాగ్యమును సూచించుచుఁ జెలికానితోఁ బలుకును.

కం॥ అరికట్టిన నిట్టూర్పులఁ
బరఁపడి వినఁ జెవులనొగ్గి ప్రియ కుపితులై
విరసతఁ గదలక మెదలక
ధరియించిరి కపటనిద్ర ధర్మంబగునే?

ఈపద్యమునను బైపద్యమునందును నాయికా నాయకుల పరస్పర మానము ప్రకటిత మగుచున్నది. కాని పైదాని వలెఁగాక యిచట మానము చాల కాలమనఁగా రేయి నాలుగు జాములును వ్యాపించి యుండుటచే దీనిని దీర్ఘ మాన మందురు.

ఈ మూఁడుపద్యములందును గల మానమును, బ్రియమాన మనఁగా నెయ్యపుఁగయ్యము, లేక వలపుటలుకగాఁ జెప్పెదరు. ఇది కారణము లేకయే మానినీజనముల మానసముల నిల్లుగట్టుకొని కాపురముండును. ఇది యెందకత్తెల కొకానొక విధమైన తియ్యఁదనమును జేకూర్చును. ఇదికాక మనమున బుట్టి రోసముఁ బొంగి పొరలిపారు పేరలుకగూడ నెలజాణల కప్పుడప్పుడు కలుగును. దీని నీర్ష్యా మానమందురు. దీనికిఁ గారణములు మూఁడు కలవు. వేరొక వగలాడి తగులాటముల వలసిపోయిన వలపుకాఁడు మైమరచి పన్నుండుటయు, వన్నెలాడి బిగికవుంగిళులపులు మొనపంటి నొక్కులు బటువుగుబ్బల క్రుమ్ములంబు మొదలైన చిన్నెలు వలపుకాని మేనఁ గానవచ్చుటయు నిమురుచుండఁగ నడి గుదురుచెదరి సొగసులాఁడి పేరును వలపుకాఁడు బలుకుటయు నీపేరలుకకు నీర్ష్యామానమునకుఁ గారణములని చెప్పుదురు.

కం॥ ప్రియతము విరహంబును న
ప్రియ దర్శనమునెఁడు రెండు చెనువంతలనా
పయిఁడిన కాలీనతతుల్
బ్రియమున నంజలిఘటింతు రేపున్ మాపున్

ఇచట నాత్మానురాగమును కులీనతానమస్కారచ్ఛలమున నాయిక ప్రకటించుచున్నది. ఇందు 'అప్రియదర్శన' మనఁగా సవతిమొగమును గాంచుటయు 'ప్రియతమవిరహ' మనఁగా వలపుకాఁడు తను జూడరాకుంటయుఁ దెలియవచ్చును. ఇచట

నాయిక ప్రతిదినమును ప్రత్యక్షముగ సపత్నిని సందర్శించుటచే నీర్ష్యాపూర్వకమైన మానము లేశముగ సూచింపఁబడుచున్నది.

కం॥ ఆశాబంధ బలంబున
వేసైపఁగవచ్చుఁ బ్రియుని విరహము తల్లీ
యీనున నేకగ్రామ ని
వాసము మరణంబుమించి వంతలముంచుక్.

ఈపద్యమునందు విదేశవాసమునకు నేకగ్రామనివాసమునకుఁ గలభేదము వివరింపఁబడినది. మొదటివానిని భరించుటకు నాశాబంధము బల మొసఁగును. ఇంక రెండవది మరణమునకన్నఁ గష్టతర మనుటచే మరణమే శ్రేయస్కరమని భావము. ఏల మృతియే మేలనినచో నపుడు సవతిపోరు తీరును. ఇటులఁ బ్రతికియుండి సవతిపెంపును నేను సైపఁజాలనుసుమా యని యీర్ష్యాకులచిత్తయైన నాయిక దూతికతోఁ బలుకుచున్నది. అందుచే నీర్ష్యామానమిందు స్పష్టముగాఁ గానవచ్చుచున్నది.

గీ॥ వదన సరసిజ మారుత వశత నీవు
రాధికా గోరజంబు దూరంబుసేయ
వల్లవీపల్లవా! గోపబాలికాళి
గౌరవాతిశయంబు భంగంబునొందె.

ఇచట రాధికా గోరజంబును వదన సరసిజ మారుతమున కృష్ణుఁడు దూరంబుసేసె ననుటచే వల్లవీవల్లవాధర

తెల్లవారి సమక్షమునను రాధిక కన్నులలోఁ బడిన దుమ్ము నలకలను బయటకు వచ్చుటకై కృష్ణుడు నోటితో నూదెనని భావము. ఇటుల నూదుటయను నెపంబున నామె కందోయిని ముద్దుగొనెను. ఆకారణముననే వారి గౌరవాతిశయంబు భంగమయ్యెను. ఈపద్యమున సవతులకబ్బెదురనే వెన్నుఁడు రాధికావధూమణియెడ మన్ననఁజూపెను. ఈదృశ్యము తక్కుంగల గోపికలకెల్లఁ గోపతాపంబులం గూర్చుటచే నందొకతె కృష్ణునిగూర్చి పైచందమున పలికెను. ఇచట నీర్ష్యామానము కృష్ణుని ధౌర్త్యమువలనఁ జేకూరెను.

గీ॥ ఆటసేరుపు మెచ్చెడు వ్యాజమునను
సరస నిలిచిన గోపికా చతురయొకతె
ప్రీతిఫలించిన కృష్ణునిఁ బడయొకతన
ముద్దుగొనె సాటిచెలి చెక్కుటద్దములను.

పైపద్యమునందుఁ జుంబనకార్యము వ్యంగ్యమూలమునఁ బ్రకాశించుచున్నది. ఇంక నిచట నది వాచ్యరూపముననే ప్రకటితమగుచున్నది. పైదానియందు నాయకకృతమును దీనియందు నాయికాకృతమునునై చుంబనము తన్మూలమై యీర్ష్యామానమును జెలంగుచున్నది.

కం॥ రతిసేయువేళఁ గాంతుఁడు
మతిలోఁ దలపోయు నితర మహిళామణులన్
అతివా! తుల్యగుణంబుల
నతులితమాగుణము లతిశయంబు వహించున్. 74

ఇచట నాయకుని పరకాంతాసక్తి నిసిందించునాయికతో దూతిక దానికిఁ దగిన సమాధానము నిచ్చుచున్నది. ఇచట కాంతుఁ డింత మహిమాభావమును ... తెలిపోయినను నటుచే సవతులపేరుల మాటిమాటికి నుచ్చరించుట మొదలైనయీర్ష్యాదాయకములైన కార్యముల నాచరించునని తాత్పర్యము.

ఇటుల మానినీమణుల ... ములు నెలకొనిన ఈర్ష్యాదోషముల సామము, భేదము, దానము, నతి, యుపేక్ష, రసాంతరము నంగాఁ బ్రసిద్ధము లగు నారువిధము లగు నుపాయములచే దక్షిణనాయకులు పోఁద్రోలుదురు.

కం॥ తుంటవిలుకాని కోలలఁ
దూటులుపడియున్నమనసు తొయ్యలికుంటన్
మాటికిమాటికి జారున్
బోటులు వాటముగఁ జేయు బోధన లకటా!

ఇచట బోటులు మాటిమాటికిని బోధించినను బాలాలలామకు నాపైఁగినుక నిలువదని వలపుకాఁడు పలుకుటవలన నాపె కోపము సామోపాయముననే చక్కఁబడునని భావము.

కం॥ నాసఖులచే మనంబున
వీసము దోసమ్ము నప్రవేశితముగ పెన్
రోసము వల్లభ! నినుఁ గనఁ
గాసింజెందెడిని చోరకాముకు కరణిన్॥

ఈ పద్యమున వల్లభుని వదనారవింద సందర్శన లాభమున నే మానసమునందలి కోపము మటుమాయ మయ్యెనని

నాయికామణియే ప్రియునితోఁ బలుకుచున్నది. అందుచే నిచియు సామోపాయమునఁ జక్కఁగను కోపమేకాని వేఱొండు కాదు. పైపద్యమునఁ జెప్పిన ప్రియాలాపశ్రవణమునను, నిందు వల్లభుని ప్రసన్నాననసమాలోకమునను, బాలికామణికి మానోపశమనము సంభవించెను. పై పద్యమునఁ బలుకువాఁడు నాయకుఁడును, నిచట నాయికయునై యుండుటయే వీనిలోని భేదము.

గీ॥ వలపుఁ జెలికాఁడు తియ్యగాఁ బలికినంత
చంచలంబైన ప్రేమ నటించు నమ్మ
వట్టికట్టెయై చెట్టు గప్పట్టుచున్న
నెల్లెడల దాని నునుఁదీగ లల్లుకొనవె?

ఇచటఁగూడ సామోపాయముననే మానభంగము గలుగుచున్నది. మొదటి పద్యమున నాయకుఁడు నాయికామణి చెలికత్తియలతోఁ బలుకును. రెండవ పద్యమున నాయిక నాయకునితో వచించును. ఇక మూఁడవదానియందు నాయిక సఖీమణులతోఁ దన మానభంగమును సమర్థించి చెప్పును. ఇదియే వీనిలోని విశేషము.

గీ॥ జవ్వనంబు నదీపూరసదృశ మకట
పుత్రికా! దివసము లతిప్రోషితములు
రాత్రు లనివృత్తములును; దుర్వారదగ్ధ
మాన మింకేల నీమది మానవైతి॥ ౪౬

ఇచట దూతిక నాయికతో జవ్వనము నిలుకడలేనిదని యు, దివసములు నిడుపులనియు, రాత్రులు పైపఁజాలనివని యు

జడుపునుడులఁ బచరించి బాలికామణి మనములోని కినుకను వెడలనడచుచున్నది. ఇటుల బెదరింపుమాటలాడుట వలనఁ గలిగించు మానభంగమును భేదోపాయమూలకమందురు.

౭౯ గీ॥ ఎవని నెడబాసి జీవింపవీవు వానిఁ
దప్పొనర్చిన నైపంగఁ దగును సుమ్ము
ఊరుగాల్చిన యేని నెవ్వారి కగ్ని
హితుఁడు గాకుండునో చెప్పు మిప్పు డబల!

ఇచటఁ బై పద్యమునందువలెఁ గడుంగడు ముద్దరాలికిఁ గాక కొంచెమూరి తేరి లోకవృత్తంబు నెఱింగిన మానినీ మణితో సఖీరత్నము సాంత్వనము లాడుచున్నది. ఊరుగాల్చి నంతమాత్రమున నగ్ని హోత్రుని కేవలము పరిత్యజించు వార లుందురా? యని ప్రశ్నించుటవలన నో బేలా! నీవొకింత శాంతముదాల్చి, జాగరూకతఁగలిగి కాంతు నేలుకొన వలెనే కాని వాని నిరాకరించినచోఁ దుదకు నీవే వనటల పాలగుదువను బెదరింపు పలుకు లీపద్యమందిమిడియున్నవి. అందుచే నిట భేద రూపమున రోషభంగము గానవచ్చును.

౮౦ గీ॥ బాలికామణి! ఛండాలవాటిలోను
యజ్ఞవాటికలోఁ గూడ నగ్ని వెలుఁగు
విధివశంబునఁ బురుషుండు విషమదశను
దగులువడినంత మాత్రాన దగదు విడువ.

ఇచటఁగూడ భంగ్యంతరమున భేదరూపమున మానచ్ఛేదము దీపించుచున్నది.

కం॥ ఒకచేయి కిసుకఁజూపఁగ
ముఖమారుత వీజనమున మోహితగాఁదాఁ
బకపకనవ్వుచు, వెస వే
రొకచే మెడఁ గౌఁగలించె నుత్సుకమతియై

ఇచట మానదుఃఖమును సహింప శక్యముఁగాక నాయకుఁడు వచ్చినంతనే ప్రియురాలతని లీలాకమలముచేఁ గొట్టుటకై చేతిని పైకెత్తెను. వెంటనే యావగకాఁడామెకు చుంబనదానమొనరించెను. అంతనామె మోహాతిరేకమున మైమఱచి, పైకెత్తిన కేలారీతి నిలచియుండఁగనే వేరు కేలితో నాతని కంఠమును గౌఁగలించెను. ఈపద్యమున 'ముఖమారుత వీజనమున మోహిత' యయ్యె ననుటచే వలపుకాఁడు ముద్దుగొని మోవి చవులానె ననుభావము సూచింపఁబడుచున్నది. అందువలననే కామినీమణి మానముపశమించుటయు వానిచుంబనదానమున కామె కంఠాలింగన దానము ప్రసాదించుటయుఁ గలిగెను. ఈపద్యమున దానపూర్వకమై మానభంగము రాణించును. ఇచట దానమన భూషాములనుటచేఁ గామినీమణులకుఁ గేవలాలంకారముల కన్న గాఢాలింగనాదులే మిన్నలై వన్నెలొల్కును.

గీ॥ చెవినిడిన కల్వ పుష్పాడి చిందినట్టి
కనుల నూఁదెడి వంకచేఁ గరవుదీర

ముద్దుగొంటివి బళిర! నీ పుణ్య మెన్న
దేవతలకన్న మిన్నవు గావె నీవు.

ఈపద్యమునఁ గూడ దానోపాయమున నేకోపోపశమనము చేకూరుచున్నది. పైపద్యమునను నాయిక ప్రౌఢయై వెలంగును. ఇంక నీపద్యమునందు నాయిక బాలయై మెలంగుటవలన నామె తటస్థగా నిలుచుండెను. పైపద్యమునఁ జుంబనదాన మాస్పష్టముగ నుండక నిచట నది స్ఫుటమై భాసిల్లుచున్నది. అందు చుంబనము వ్యంగ్యరూపమున వెలుఁగుటచే నదియొట్టి చుంబన విశేషమో తెలియరాక చదువరుల నాగరికతా ముద్రపై నాధారపడియున్నది. ఇందుకు భిన్నమై యీ పద్యమున నది నయనచుంబనమని స్పష్టముగఁ దెలియుచున్నది. నాయకుని మానభంగోపాయమును ద్వారము నందుండి పరికించి పరిహాసశీలుఁడైన యా తరుణశేఖరుని కృతార్థత నభినందించుచున్నాఁడు. 'నీవు దేవతలకన్న మిన్నవు గావె?' యని ప్రశ్నించుట 'సత్యముగ నతఁడే ధన్యుఁ'డని సమాధానము వచ్చును. ఎట్లతఁడు ధన్యుఁ డగునని ప్రశ్నము సందియ మందినచో దేవతలు రెప్పపాటులేని వారగుటవలన వారికి నయనచుంబన లాభము కలనేనియుఁ గలుగఁబోదు. అనిమిషుల కలభ్యమైన నయనచుంబన మీ యువపురుషుఁడు లభించుటచే నిక్కువముగ నీతఁడు వారికన్న నెక్కువ వాఁడని తాత్పర్యము. పైపద్యమునందలి భావమిందు భంగ్యంతరమున వచింపఁబడెను.

గీ॥ లలితలావణ్య కలశముల్; సవతిసతుల
కోపసీమలు; స్మరగజ కుంభయుగము;
పురుష శతహృదయ ధృతమై, పొగరుమిగులు
చున్నకుచముల నెటుమోయుచుంటి వబల!

వెనుకటి పద్యములందు మానభంగకారణమైన దానము క్రియారూపమునఁ జెలంగ, నీపద్యమునఁ బ్రశంసారూపమై నాయకుని వాఞ్ఛాతిశయము ప్రకాశించుచున్నది. అందుచే నిందు స్తుతి దానము గానవచ్చును. ఇచటఁ బ్రియురాలిలావణ్య తారుణ్యముల వర్ణనములచేఁ బెంపొందుచున్న ప్రశ్నము 'పొగరుమిగులుచున్న కుచముల నెటుమోయుచుంటి వబల?' యనుట వలన 'ఓయబలామణీ! నాకు నీ కుచోపగూహనము దయసేయు' మను తాత్పర్యమును జదువరులకు స్ఫురింపఁజేయును.

గీ॥ పాదములఁ వ్రాల నూపురపంక్తిలోను
జిక్కువడిపట్టి వల్లభు చికురభరము
తోడ, పెంపాఱు మానంబుగూడ, సూడ
బెరుకుమంచును, మానస మెరుక పఱచు॥

ఈపద్యమున నతిరూపకమైన మానభంగోపాయము చెలువారుచున్నది. వలపుకత్తెల నెయ్యంపుఁగినుకల దూరమొనరించు వేళల సొగసుకాండ్రు సలుపు వింతచేతల గురుతింపలేని మొఱకు వానికొకనికి దూతిక పైపద్యమున హితముఁ గరపుచున్నది. నీవు నతిసేసినపుడా మానినీమణి పాదనూపురములఁ జిక్కువడిన నీ చికురనికరమును సడలించిన సమయమునందే సర

సుఁడవైనచో నీవా మదవతీమణికి సరభసాలింగనమునుగూడఁ బ్రసాదించి యుందువు. గాఢ పరీరంభణమును గాంక్షించిన కామినీమణి వాంఛితమును భంగపఱచితివే కాని, నీవామె మానరోషమును ముగ్ధశిరోమణివగుటచే భగ్న మొనరింప లేక పోతివను భావము నీపద్యము వెలిపుచ్చును.

౮౫ గీ॥ కాలికెలన మ్రొక్కుచునున్నఁ గఠినురాల!
మేలు చెలికానిఁ బాలింపవేల బేల?
యిదియె తుదిమెట్టుగాఁగ నెమ్మదిఁ దలంచి
దూరదూరముగాఁ బ్రేమ తొలగిచనును.

ఇచటఁగూడ నతిరూపకమైన సాంత్వనమే కాన నచ్చును. పైపద్యమునందువలెనే యిచటఁగూడ దూతిక హితము శోధించును. మొదటిపద్యము ముగ్ధుఁడైన నాయకు నకును రెండవది ముగ్ధయైన నాయికకును సమయోచిత కృత్య ముపదేశించును.

గీ॥ ఆమెమోమున నీమోము నీమెుగంబు
నాదుపాదము చెంత ఖిన్నతవహించె
నకట! యాచేయి నాచేయి నంటుకొంట
తిలకమా! నీకు నీదురదృష్టమచ్చె.

ఈపద్యమునందు నన్యాపదేశమున ననఁగాఁ దిలకము యొక్క దురదృష్టమునకు విచారము ప్రచురించుభంగి మానిని తన మనోనాథుని ధూర్తవర్తనమును గురించి విషా దము ప్రకటించుచున్నది. ‘ఆమె మోమున నీమోము తాకు

టచే నామె వదనమునందలి కస్తూరితిలకము, సురతాయాస భరమునఁ గలిగిన స్వేదాంబుధారలఁ గరగి నీమోము నలంక రించెను; నీవిప్పుడు నాప్రణయ కలహమును బాపుటకు నాపాద ముల వ్రాలినంతనే పాపమా యొయ్యారి మోమునందలి బొట్టు నాచరణముల శరణుచొచ్చెను. అనఁగా నాకాలి కంటుకొనియెను; కటకటా! యీబొట్టునకెట్టి చెట్ట చేకూరె' నను వ్యంగ్యార్థ మీపద్యమునందు సూచితమగు చున్నది. ఇచటఁ జెమటపట్టి బొట్టు కరిగెనను టవలన నామిటారిచే కూటమినీటు ప్రకటించెనని భావము వచ్చుటవలనఁ బురుషా యితమని తేటపడుచున్నది. అందుచే నీపద్యమునందు నతి రూపకమైన మానభంగమును నాయికామణుల నెఱజాణ తనము చదువరులకుఁ గానవచ్చును.

కం। చరణంబులకుఁ మ్రొక్కిన
తరి పాదాంగుష్ఠ వేష్టిత కచంబుల నే
నురువడి లాగంగలిగిన
పరమానందంబు మదిని భావింతుసదా

ఈపద్యమునందలి నాయిక నూనశరాగ మోపనిష త్సముదాయమును సాంగోపాంగముగ నభ్యసించి చరితార్థత్వ మునుగాంచిన శ్యామాలలామచందమునఁ జదువరులకుఁ బొడ కట్టును. ఇచటఁగూడఁ బైపద్యమునందుఁబోలెనే నతిరూపక సాంత్వనము గన్పట్టును. చరణానతి సమయమునఁ బ్రియుని కేశపాశము పాదాంగుష్ఠమును బంధించెను; నేనా బంధవిమో

చనమునకై పాదాంగుష్ఠమును సరభసముగ నాకర్షణ మొన రించితిని. ఆసరభసాకర్షణము వలన నాకు సమకూరిన పర మానందమును సర్వదా స్మరింతు నని పలుకుటవలనఁ గేశ పాశ దృఢబంధన పీడనముల కలిమి నీకామినీమణికిఁ గళాస్థానము చెదరి చిందుటచే వాచామగోచరమైన సౌఖ్యము సంభవించె నను మర్మమును మదన మంత్రితంత్రికులఁ బూర్ణదీక్షాపరు లైన మహనీయులు గురుతింతురు. ఆకారణమున నీ నెఱ జాణకు 'ననవిలుశాస్త్రంపుమిసుకులావర్తించు పని వెన్న తోడఁ బెట్టినదియె' విలసిల్లు చున్నదని చెప్పినచో సత్యదూ రము గానేరదు. అందుచే నీమె తన యపూర్వవైదగ్ధ్య మత్యంత ప్రౌఢిమ మపారచిత్రరతాభిలాషములచే నాయికా మణులకెల్ల శిరోమణియై చెలువొందు ననినచో స్వభావోక్తి యేకాని యతిశయోక్తి కాదు.

ఇటుల పైనవివరించిన సామ భేద దాన నతులను చతు ర్విధోపాయముల చతురతవలన వలపుఁగినుకదొలఁగనిచో నుపేక్ష రసాంతరములను ద్వివిధోపాయముల నుపయోగించి మానవతుల మానకోపమును దక్షిణనాయక కాగ్రేసరులు పోఁద్రోలుదురు.

88 గీ॥ అగణితాశేష యువమదవగు కుమార!
రహి నతిక్రాంత లోకమర్యాదయై ది
శాముఖ ప్రసారిత సారసాక్షియై జ
రించు దశ కింతి దెచ్చి వంచించఁ దగునె?

ఈ పద్యములో నిభావ మొక తరుణవయస్కుఁ డొక రమణీమణికి మరులుగొలిపి పిదప నామె నుపేక్షించెనని తెలు

వుచున్నది. ఈ యుదాసీనత లేక యుపేక్షాభావమునకుఁ గారణ మాతని పరకాంతాసక్తియో లేక యీ కామినీమణికి మానోపశమనమునకై తానుదాల్చిన కపటమానమో యైయుండును. రెండవపక్షము నంగీకరించినచో నుపేక్షామూలకమై మానకోపోపశాంతి యీపద్యమునఁ గానవచ్చును.

గీ॥ మంచిగుణముల మక్కువమాని జడులు
వట్టి పైపై మెఱుంగుల వలతు రకట!
ముత్తెములమాని గురివింద పూసపేర్ల
మేన బోయలు దాల్చుట కానలేద?

పైపద్యమునందు దూతిక యుపేక్షవహించిన నాయకునిఁ బ్రోత్సహించుచున్నది. ఇంక నీపద్యమునందు నుపేక్షితురాలయిన నాయికకు దుఃఖోపశమనము సేయుచున్నది. అందుచే నీరెంటియందు నుపేక్షయే ముఖ్యము.

కం॥ మెలమెల్లఁ బోవఁగదవే!
బలితముగా లాగుకొన్న పయ్యెదదానా!
తలపోయుము కుచభారము
వలనం జేకూరు మధ్యభంగం బైనన్

పై నుదాహరించిన రెండుపద్యములందును నాయకుఁడు నాయికామణిపై నుపేక్షభావమును సూచించెను. ఇంక నీపద్యమున నాయిక ప్రియుని సాంత్వనాలాపముల నెల్లఁ బెడచెవింబెట్టి వడివడిఁ బైటచెంగును విదలించుకొని పారిపోవుచున్నది. అప్పుడు సరసుఁ డామెను మెలమెల్లఁ

బొమ్మని మంచిమాట లాడుచున్నారు. ఇచట నీవు కుచ భారమువలనఁ జేకూరు మధ్యభంగమును దలంపక వడివడిగా నడచుచుంటివి; యింక నిప్పుడైన నీ నడకవలన నడుము నకుఁ దొడరు దొసగునయినఁ దలపోయుమని పలవుకాంతు హితము గరపుచుండెను. తలపోయుము మధ్యభంగంబైన' ననుటచే నీవు నాప్రణయభంగమును దలంపవైతివిగదా! యను సూచనకలదు. అందుచే నిందూ నాయిక యుపేక్ష దాల్చుచున్నది.

౧॥ క౦॥ అనునయ దూరీకృతమై
మనమునఁ గల మానశేష మహిమంబును దా
వినయావలంబనంబునఁ
గనబఱచును విజనసీమఁ గనుగొంటెచెలీ!

ఇచట నీటుకాని మాటల నేరుపుకతమునైనను ముద్దరాలి మానసమునఁగల కలత దొలఁగిపోలేదు. అందు వలన నామె దిగులు దెలుపు మొగము క్రిందకువ్రాల్చి మూగవలె మిన్నకుండెను. అప్పుడు సఖీశిరోమణి యొకతె యామెకు హితోపదేశము సేయుచున్నది. ఓ వెఱ్ఱిదానా! నీమొగమిటుల ముటముటఁ జెందినంతనే నీమనములోని కటకటలు నీవగకానికిఁ దెలియవు. నీవీరీతిఁ గురులసరసఁ జెలుల యెదుట నీవలపుకానిపైఁ గినుకనూనినపగిది మిన్నవై యుపేక్షదాల్చుట దగదు. చూడుము! నీతోడి ప్రౌఢచేడియ బానేమిచేసెనో- ఆమె చిరునగవు మొగమునఁ దొంగలింపఁ

గినుక లోలోనడంచుకొని పైకి ప్రేమనటించుచుఁ జరించి సతీపతులొంటిగా రేకాంతమున నున్నతఱిని వినయభావమును వెలిఁబుచ్చుచుఁ గదలక మెదలక కట్టెవలెనే నిలచెను. ఇటుల మానముని వగకానియెడ నుపేక్ష వహించుటవలన వానితప్పునకుఁ దగిన దండనము సమకూడెను. అటులనే నీవునుఁ బతితో నొంటిగా నున్నవుడు పేక్షాభావమును గనఁబఱచు'మని చెలికత్తె బుద్ధిగరపుట వలన నాయికామణి యుపేక్ష నూనెనని తెలియును.

గీ॥ ఘనతరంబయిన మన్యుదుఃఖమునఁ జేసి
మానమౌనము నూనిన యేనిఁ దాను
పవలు వంటింటి పను లెల్లఁ బాగొనర్చి
కాలికెలన పన్నుండిన కాంతఁ దలఁతు

పైపద్యమునందలి హితోపదేశ మీపద్యమునఁ గ్రియారూపమునఁ బరిణమించెను. అందువలన నిచట మానినీమణి యేకాంతవేళ ప్రియునితోనున్నపుడు వినయవినమితగాత్రియై కొంతవడి నిలచి పిదప వలపుకాని మది జాలిగొలుప నేలపైఁబడి నిదురసెందుటచే నుపేక్ష కానవచ్చును

గీ॥ మేనుచిక్కంగఁ జేసిన మేలుకాడ!
చాలనేడ్పెడివారల పాలియముఁడ!
మంచినడతను బాపిన చెంచురేడ!
వలదు చనిపోవు నటుసేయ వలదు, వలదు.

ఇచట నాయకుఁడు పూర్తిగ నాయికామణియెడలనౌదాసీన్యము వహించెనని 'యముఁడ' 'చెంచురేడ' యను

సంబోధనములవలన స్పష్టపడుచున్నది. మఱియుఁ జనిపోవు నటు సేయవలదు; వలదు వలద'ని ముమ్మారు నొక్కి వక్కాణించుటవలన నాయిక చిక్కి శల్యమై ప్రాణావశిష్టయై మెలంగుచున్నదని తెల్లమగును. దీనికిఁ గారణము నాయకుని యుపేక్షయేయని చెప్పనక్కరలేకయే తెలియుచున్నది

గీ॥ సుందరాకార! బాలయల్క సొబగువలనఁ
గలుగు ప్రాణసంహరణంబు వలదువలదు
మనను నీపయినిడి చావు గనెదనేని
ముందు పుట్టువఁ గూడ నీపొందెకలుగు

పైపద్యమును దూతిక నాయకునితోఁ బలికెను. ఇక నీపద్యమును నాయికయే నాయకునితో వచించెను. 'బాలయల్కసొబగువలనఁ గలుగు ప్రాణసంహరణంబు వలదు వలద' నుటచే నింతతో నాపై దయనుంచి నీయుపేక్షను గట్టిపెట్టుమని భావము. ఇచట పద్యమునందలి రెండవ సగమున 'యాంతే మతిః సా గతి' యను వచనము ప్రతిధ్వనించుచున్నది.

గీ॥ ప్రణయ కలహాద్రిమ పరుష పవనమగుచుఁ
దరుణ పర్వాంగ నిర్వృతి కరమునగుచు
రతివిలాస నాటక పూర్వ రంగమైన
కౌగలింతలు చేపారుఁ గాత! బాల

ఈపద్యమున నుపేక్షారూపమున నెలకొనియున్న మానకోపమును వారించుటకై సంభ్రమాలింగనమే తరుణోపాయమని దూతిక బోధించుచున్నది.

అందుచే నిందు రసాంతరము సూచితమగుచున్నది.

గీ॥ సగసశేఖర! సురభి నిశ్వసిత పరిమ
ళానిబద్ధ మండలమై యిలాతలమునఁ
జంద్రపరిభవ మెఱుగని జలజమాట
భ్రమరక మనోహరంబయ్యె బాలమోము.

ఇచట నాయికా ముఖసౌరభమును నుతించి నాయకుని మానసమందలి యౌదాసీన్యము నత్యంతాతిశయముగ మార్చుటకై దూతిక పాటుపడుటచే నీపద్యమునఁ గూడ రసాంతరము సూచింపఁ బడుచున్నది.

గీ॥ అకట! లంకాలయానములై వసంత
మాసలబ్ధ ప్రసరములై మహితగతుల
సతత మాపీత లోహిత చ్ఛాయ నీప
లాశ సంఘము జనముఁ గలంచుచుండె.

ఈపద్యమునందలి వసంత వర్ణనమునఁ బొందుపరుపఁ బడిన శ్లేషమూలకములైన ‘లంకాలయానములై’ ‘సతత మాపీతలోహితచ్ఛాయ నీపలాశసంఘము’ లను పదములు నాయికా నాయకులకు భయము నొదవించి హృదయములోని మానమును ఛేదించుటకుఁ దోడ్పడును. లేదా వసంతాగమ ప్రభావముననే తరుణరమణు లెండొరులకు తమక మతిశయించును. అందుచే నిదియు రసాంతరమునకే లక్ష్యము.

౧౫ గీ॥ సత్యము వచింతు వినుము వసంతమాస
మందు నో బాలకా యశక్యంబు లేదు
కురవక సుగంధములచేతఁ దరుణికిపుడు
నంతయేని సతీత్వంపు సొగసు చెడదు.

పైపద్యమున కన్న నీపద్యమునందలి భావకాంచన మింకొక వన్నె మిన్నయై చెన్నుమీరుచున్నది. పైపద్యము చివరఁ గొలుపుచున్నచో నియ్యది బెంగఁ గలుగఁ జేయుచున్నది. ఇచట 'బాలకా' యన నేర్పుకల వాఁడవు కావని తాత్పర్యము. ఇప్పటిదనుక నీవామె నుపేక్షించుచున్నను పాపమా తరుణీమణి నినువలచి సలుకడకల్గి వేఁగుచున్నది. ఇచట నీవు బాలకుఁడవు; ఆమె తరుణి యనుటచే వీరిరువురి భావములకునుగల విశేషభేదము చదువరులకుఁ జక్కఁగ తెలియవచ్చును. దీనికిఁ దోడుగాఁ గాలము మధుమాసము; మఱియుఁ గురవక పరిమళ భరితమై మలయమారుతము పైపై వీచుచున్నదని భావము. ఇట్టి సందర్భమున నీకామెపై మక్కువ లెక్కువగా నున్నచో సరసు లెవరయినఁ గూరిమి భారము నాపైపై మోపుదురు సుమా! కావున వెంటనే కనుగలిగి వర్తింపుము. వెనుక జింతించుటెల్ల వెఱ్ఱితనము. అనుటచే నామె నుపేక్షించినందులకు నిన్ను నీవే నిందించుకొనవలయుఁ గాని యామెను దూరఁ బనిలేదు సుమా! యను నిందాలాపము లెన్నియో యీపద్యమునందలి మొదటి సగమున నిమిడియున్నవి. ఇదియు రసాంతరమే.

గీ॥ అనునయాలాపములఁ బల్కఁ జనినవేళ
నీదు తప్పుల లెక్కింపగాఁ దలంచి
కేలఁగల వ్రేళులన్నియుఁ జాలకున్న
వెక్కి వెక్కేడ్చె నామ్రోల విద్రుమోష్ఠి.

ఇచట దూతిక పలుకుల వలన నా బాలామణి యొక్క బేలతనమును వినువారి మనము నీరై వెంటనే జాలి కలుగును. అంత కరుణా తరంగితాంత రంగులై యుదాసీన భావమును దిగనాడుదురు. అందుచే దూతిక పలుకులు కరుణా రసమును బురికొల్పుచున్నవి.

గీ॥ అనవరత బాష్ప జలభృతమైన నయన
కలశములఁ గోమల కపోల తలమునందుఁ
గానబడు చందురునిఁ గలంకంబునెల్లఁ
గడగుచున్నట్టి మానినిఁ గాంచు మనఘ. ౧౦౦

పై పద్యమునందలి భావమిట భంగ్యంతరమునఁ బొందింపబడినది. ఇచటఁగూడ దూతికయే నాయికామణి శోకార్తిని సరసులు కన్నులకుఁ గట్టినట్లు సహృదయుల మనములకు నచ్చొత్తినట్లు విస్ఫుట వర్ణముల లిఖించి ప్రదర్శించెను. 'ఎడతెగని కాటుక కంటి నీటిచే నీఁబోటి తన చెక్కుటద్దములఁ బ్రతిఫలించిన పున్నచందురు నందలి కందును గడుగు చున్నద' ని నేరుపుమీర చేటి చిత్రించిన పటము నందలి సొంపును మనోనేత్రమునఁ దిలకించి నంతనే 'వజ్ర పంజర నిభంబైన' ధూర్తనాయకుని యుదాసీన భావము

క్రమక్రమముగా "లోహమై గ్రావమై, దృఢదారువై, తరుణవృక్షంబై, ఫలప్రియమై, పూవై, తన్మకరందమై కరగు పో పో నీళ్లక్షం బల్పనై" యని వచించిన కవివాక్యప్రౌఢోక్తి కాఁజాలదు. అందుచే నీపద్యముగూడ రసాంతరమునకే దృష్టాంతము.

కం॥ తరుణికి కోపము పోవఁగ
చరణద్వయమునకు నేను సాగిలి మ్రొక్కన్
దరితో ఘన గర్జనం
బర ముపకారంబు సేసె భాగ్యం బదిరా!

పై నుదాహరించిన పద్యములన్నియు దూతికాముఖము నందుండి వెలువడినవియే. ఇంక నీపద్య మట్లుగాక నాయకుని వదన నిర్గతమై ప్రకాశించుచున్నది. ఇచట నతిరూపక మైన సాంత్వనోపాయముతోఁ గలసి మెలసి రసాంతరమూలక మైన మానభంగ విధానముగూడ కానవచ్చును. నాయకుని నమస్కారబాణమునకుఁ జెక్కు చెదరని మానినీ మాన మహీధ్రము పిడుగుపడిన వెనువెంటనే తుత్తుమురై దూది పింజలవలె పైకెగిరి కానరాకపోయె. ఆ యురుములు మెఱుపులు మొదలైన వానిని మదిఁ దలంచి నంతనే తరుణీమణికి గుండెచెదరి బెదురు గమురుకొనుటచే నిట రసాంతరము దీపించును.

కం॥ వనముల మొలచిన పచ్చిక
వనముల సెలయేటి నీటి వలనఁ బెరిగినన్

జనిపోవు నంతదనుక౯
వనితా! జింకలును లేళ్ళు వలచుఁగాదే?

వాడిసూదులపోలెఁ దాకి చెఱువుని చెవులు చిల్లులు వోవ రమణీలలాపు మీసరణి నన్యాపదేశముగ సఖీ మణితో వచించుచున్నది. ఇచట వనమృగముల యవ్యాజ ప్రేమమును వినుతించు నెపంబున నాగరిక శిరోమణుల కైతవప్రేమమును గర్హ్యము నింద్యము వేయేల యనా స్వాభావిక మను భావమును నాయిక సూచించుచున్నది. మఱియు వ్యాజరహిత ప్రేమవర్షమును బ్రసాదింపలేనివారు వనమృగములకన్న నధములని తేటపఱచుచున్నది.

గీ॥ పెచ్చుపెరుగు పేరాకటి చిచ్చుకతనఁ
గలఁగియుఁ బ్రియురాలి మొగంబుదలచి
నంత గబళింపగా నెత్తినట్టి లేత
తూడదే! యేన్గతొండాన వాడుచుండె ॥10॥

పై పద్యము నాయకుని పరోక్షమున సఖీమణితోఁ బలుకఁబడెను. ఇంక నీపద్యమును నాయికామణి నాయకుని ప్రత్యక్షముననే పలుకుచున్నది. అదివనమృగ సామాన్యమునకు వర్తించును; ఇది కనులకెదుటఁ గానఁబడు మదగజ రాజమునకు సంబంధించును. ఇచట నొక విశేషమున్నది. యాహారము విహారమున కాధారమై విలసిల్లును. అట్టిచో నీభద్రకుంజరము ప్రేయసీమణిని- వీక్షించినంతఁ గాదు- మఱి స్మరించినంత మాత్రముననే సరస బిస లతాంకురమును

గబళించుట కట్టిపెట్టి హృదయవీథి లీలాకృతిఁ గానవచ్చు హృదయేశ్వరినిఁ గాంచుచు పరమానంద వారిధి నీదులాడు చున్నది. ఇంక నీవనిన వో నీతోఁ గూడి మాఁడి చరించుచు నవ్వుఱువ్వులఁ బఱపించుచు మురిపెంబున దిరుగు సరసురాలి నుపేక్షించుచున్నావు. కాన నిప్పుడైన నోసాగసుకాడా! నీమాతంగ పుంగవునిఁ గన్నిమైన మందాదరుడవు కాక చెలఁగుమా' యని సూచింపుచు నిసర్గస్నేహామాహా త్మ్యము నీపద్యము హృద్యముగా బోధించుచున్నది.

గీ॥ జీవితములు శాశ్వతములు గావునుమ్మ!
యౌవనంబులు పోయెనా రావుమరల!
యకట! యీపాడులోకంబునందుఁ బ్రీతి
నంబుఁ దలపోయ సరిసమానంబుగాదు.

ఈపద్యమునందు జీవితము క్షణభంగురము; యౌవ నము స్వప్నప్రాయమని వచింపఁబడుటచే 'దీపముండగనే యిల్లు చక్కబెట్టుకొను' మను భావము వచ్చుచున్నది. 'జగము సర్వము చంచలము; కాన జవ్వనము సఫల మొనరించు కొను' డని సఖీలలామము నాయికా నాయకు లిరువురకును బోధించుచున్నది. ఇచట శాంతము శృంగార దీపకమగుటచే గసాంతరము గానవచ్చును.

ఇంతవరకు విపులముగ వివరింపఁబడిన మానభంగ హేతుకములైన దృష్టాంతములఁ బరికించినవో వీరవిహార మొనరింపఁ దలంపుగొను నారీశిరోమణులకుఁ జేతోడు

వాత్సోకముగాఁ జెలంగెఁ గూరిమి పోరాటములే గెంటని బంటు లని సరసమతు లూహింపక మానరు. మఱియు మదవతీ మణుల బింబాధరముల చవులకన్న మానినీమణుల సూటి పోటి మాటల రుచులే మధురతరమని సహృదయ సమ్మతము. ఇంతియేకాదు మానినీ కాముకుల మధ్యఁ జెలరేగు చెఱకు విలుకాని దురమునఁ జిలుకలకొలుకుల పలుకు ములు కులకు సరిలేని కఱకు చురుకు తియ్యందనముల నించి, లలనా జనలలాములకుఁ దులలేని జయమును జేకూర్చి వెలలేని వలరాచ వానికిఁ బట్టాభిషేకము గట్టుటకు, నెయ్యపుం గయ్యములే సాటిలేని మేటిసాధనలై రాణఁజెందునని జాణల గట్టి నమ్మకము. అందుచే మానినీమణుల కోపోపశమనము గావించుటకై నాగరిక శిరోమణు లనేకగతులఁ బ్రియత్నింతురు. ఈ విషయమునందు కుట్టిదియే కుసుమ శర సమరము నంగల గుట్టుమట్టుల నెల్ల నెఱింగి వ్యూహ ప్రతివ్యూహ ములఁ బన్నియు విప్పియు జయమును సంపాదించుటకు మంత్రియై సేనానియై మన్ననఁ గాంచును. ఇందు నాయికా నాయకులే ప్రత్యర్థులై వన్నెకాంతురు. కాని వీరిరువురిలో దూతిక తా నెవరిచెంతఁ జేరి మంతనములాడుచుఁ బ్రోడ తనము నెఱపునో వారికి జయము కరతలామలకమై క్రాలు చుండును. అందుమూలముననే కావ్యోలు- నాయికానాయ కులు సఖీమణి దూతికలు మొదలుగాఁగల వారెల్లరు ను బలు తెరంగుల మానభంగమునకై పాటుబడుటయు కవికుల తిలకులు వివిధభంగుల దానినే వక్రోక్తి వైచిత్ర్యము

భణితిప్రకారములు నెఱయ వర్ణించుటయు సంభవించుచున్నది. ఈమానమునే ప్రాచీనులు కొందరు విరహము నీర్ష్య యని వేరొనరించుటచే విప్రలంభము లేక వియోగమైదు తెరంగులయ్యెను. రెండు విభాగములకును వీలుగా నుండునటులనే పైన లక్ష్యము లొసంగఁబడెను.

౧౦౫ కం॥ వరునెడబాయ నశోకము
విరహానలమున విదగ్ధఁ బీడించుఁజుమీ
చరణప్రహారముం గుఱు
తెఱఁగిన నెవ్వాఁడు మదిసహించుఁ జెపుమా॥

ఇచట వసంతసమయము సమీపించుచుండఁగా గురుపరతంత్రుఁడును కార్యభార వివశుఁడునైన యొకానొక తరుణశేఖరుఁడు ప్రియురాలి సరసఁబాసి ప్రవాసమున కేగ నుద్యుక్తుఁడై యున్నాఁడు. అట్టితరి నాతని ప్రయాణము నరికట్ట దూతిక స్వముఖమున నన్యాపదేశముగ నాయికామణి వాంఛితమును వలపుకాని కెఱుకపఱచుచున్నది. ఇచట నశోక వృత్తాంతమును వచించుచు చరణప్రహారమును స్మరణకుం దెచ్చుటవలన 'నీ ప్రియురా లుత్తమనాయికా లలామమనియు నందుచే నామె కాలితన్నులవలనఁ జేకూడిన పరమానందకరమైన దోహదవిశేషమున నచేతనమైన వృక్షముంగూడ నవ్వుబువ్వులనించె" నని భావము స్ఫురించును. అట్టి శ్యామాశిరోమణిని వీడి విదేశమున కేగినచో నమయమున నెదురుచూచుచున్న యశోక మామెను సత్యముగ

సశోకురాలుగా నొనరించును. అందుచే నో సరసుఁడా! ప్రవాసవాసమును జాలించుమని యాశయము.

గీ॥ పోవవలసినఁ గాంతుఁడా! పొమ్ము పొమ్ము
అనఘ! దారి శుభప్రదంబగును గాత
ఎచట నీవు వసించెద వచటనాకు
జన్మమున్ గులవేలు పొసంగు గాత.

ఈ పద్యముగూడ కార్యార్థియై కడు దూరదేశమునకు బోవనెంచుచున్న పరువపుంబ్రాయమందున్న ప్రాణేశ్వరునకుఁ బ్రయాణత్వరను మందగింపుమని నాయికయే స్వయముగ విన్నవించుచున్నది. ఇచట దూతికకు మారుగా వలపుకత్తెయే ప్రతిమాలుటవలన సతీపతుల కిరువురకుంగల పరిచయము చదువరులకు విశదమగును. పోవవలసిన కాంతుఁడా పొమ్ము పొమ్మ' నుట వలన విధిలేక ప్రియుఁడు విదేశమేగుచున్నాఁడనియు నందుచే నీ నాయికామణి వల్లభుని వాల్లభ్యమున కింతదనుకఁ బాత్రురాలయ్యెననియుఁ దోచుచున్నది. ఇందుఁ 'గాంతుఁడా!' యనుటచే నాయకుఁడు 'సుందరీమణుల మరులుకొలిపి వలవని వలవంతల ముంచఁ గలిగిన యందకాఁడనియు నట్టి మనోహరుఁడైన సరసశేఖరుఁ బాయుట ప్రాణములఁ బాయుటయే కాని వేరుకాదనియుఁ' దాత్పర్యము వచ్చుచున్నది. దీనికిఁ బ్రమాణముగ నీ పద్యమునందలి రెండవసగము చెలువారుచున్నది. 'ఎచట నీవు వసించెద వచటనాకు జన్మము కులవేలుపొసంగుఁగాత!'

మని వేడికో లొనరించుటవలన 'నాయిలవేల్పులై పొలుపొసంగు నీవు తప్పనిపనియై ననువీడినవెంటనే నే నుసురుసుపీడుమనుగాని మనలేననియు ముందు పుట్టువునందుఁ గూడ నీ పొందుఁగాంచునటులఁ గులదేవతలు నన్ననుగ్రహింతురుగాక' యనియు భావము సూచింపఁ బడుచున్నది. అందుచే నీ పద్యము 'పొదలోన పొంచియున్న జోడు పులుగులకన్న చేతఁ బట్టువడిన యొంటిపిట్టయే చాల మేలను సామెతను స్మరణకుం దెచ్చి కలుగునో కలుగదో చెప్ప నలవిగాని ముందు రాఁబోవు ముచ్చటలకై వెఱ్ఱిపడక యరచేతిలోని నిమ్మపండువలె నందము జిందు ప్రియురాలి పొందు చెందుటకై సొగసుకానిఁ బురికొల్పును.

గీ॥ ప్రియుని ప్రస్థానకలశంబు పయనఁగలుగు
తియ్యమామిడిగున్నపైఁ దీటుకొనిన
లేజివురుటాకు జొంపము ప్రయాణ
వాంఛను హరించు రోదింప వలవదమ్మ.

ఇచట వాగ్రూపమునఁగాక క్రియారూపముననే ప్రియుని భావిప్రవాసము వారింపఁ బడుచున్నది. కులబాలికామణి మనములోని లజ్జాప్రేమముల నెఱింగి దూతిక ప్రస్థానకలశము నాయత్తపఱచు మిషచే 'తియ్యమామిడిగున్న పూచిన లేజివురటాకుల జొంపములచే' నాయకుని ప్రయాణకలశము నలంకరించెను. ఇచటఁ బ్రయాణము చేయఁబోవు వారలకు శుభసూచకముగఁ బ్రస్థానకలశమును మంగళద్రవ్యములతో నింపుదురు. అందుచే దేశాచారము

ననుసరించి దూతిక పచ్చని చిగుళ్ల నాపాత్రిపైనుంచెను. ఇట్టు లొనరించుటవలన రసికవతంసమైన నాయకుఁడు బాల రసాల సాల నవపల్లవముల నవలోకించి నంతనే వసంతాగమ మును గురుతించి తన దూరదేశ గమనమును గట్టిపెట్టునని దూతిక యుద్దేశము. కావున నీరీతి నాయకుని ప్రయాణ మునకు భంగముంగలిగించి యా శుభవర్తమానమును దూతిక నాయికామణికిఁ దెలిపి యామె దుఃఖము నణఁచు చున్నది.

గీ॥ నవ వినీలాభ్రి సందర్శనంబు కతనఁ
గంఠగతజీవిఁ గోడలింగాంచి యత్త
సుతుని సంజీవ నౌషధీ లతిక వోలెఁ
బేర్మిఁ బాలించు పనులెల్ల విడచివచ్చె.

ఇచటఁ బ్రవాస వాసియైన కుమారరత్నము కార్య భారమున నింటికి వర్షాకాలమునకైన రాకుంటచే సంసారసాగ రమున నీదులాడు చతురురాలైన యత్త ముద్దుకోడలి చిత్తము నఁగల యుత్తలపాటును గమనించి పనులెల్లమాని కంటికి రెప్పవోలె నామెను గాపాడుచుండె ననుటచే నిట నాయికా నాయకుల ప్రవాస వాసక్లేశము సూచింపఁ బడుచున్నది.

గీ। గుమ్మమున మాధవీలతా కుంజపుంజ
మల్లిబిల్లిగ నల్లెడ నల్లుకొంట

దారిఁబోయెడివారలఁ దేరిచూచు
పున్నెమది గతపతికకు సున్నయయ్యె.

ఈపద్యమున 'మాధవీలతాకుంజ పుంజ మల్లిబిల్లిగ నెల్లెడ నల్లుకొనియె' ననుటవలన జడములైన చెట్లు చేమలు గూడ బిగికవుంగిలింతల గిలిగింతల సుఖమును జూరగొనుచుఁడెనని భావము. ఈదృశ్యము 'గతపతిక' యనుటచే భర్త నెడబాసి వసించు బాలామణికి మదనాగ్ని సందీప్తమయ్యె నని సూచించును. పోనీ ప్రియునిరాక కెదురుచూచుచుఁ గాలము గడుపవచ్చు ననుకొన్నచో మాధవీలతాకుంజ పుంజ మెల్లెడ నల్లుకొని గుమ్మము నావరించియుండెను. అందుచే దారిపోవువారలఁ జేరిచూచిననేకాని తన ప్రియునిరాకను గుర్తించుటకు వీలుకలుగదు. అందుచే నాభాగ్యముకూడ నీమెకు సున్నయయ్యెను. కావున నీపద్యము ప్రవాస వాస ఖిన్నతను సమగ్రముగ వచించును.

110 గీ॥ కారుచిచ్చుల మనులచేఁ గానుపించు
వేసవిని నల్లనగుచు నీవింధ్యశిఖరి
వంతలుడుగుము ప్రోషితపతిక! మదిని
గ్రొత్తతొలకరి మబ్బుల గుంపుకాదు.

చిరప్రవాసియైన నాయకుఁ డింకను రాకుండుటచేఁ బ్రావృడాగమ ప్రారంభముంగని వాపోవు ప్రోషితపతికం

గాంచి ప్రౌఢసఖీమణి యో ,బేలా!యివి తొలకరిమబ్బులు గావు; కారుచిచ్చుల మసులుసుమా' యని యోదార్చుచున్నది. అందుచే నిటఁగూడ ప్రవాసమే.

కం॥ ధవు నెడబాయుట మదిలో
దవిలిన రతిసుఖము లొకటఁ దలపునకుఁ రా
నవనీల నీరదంబుల
రవమెంతయు పథ్యపటహారావము వోలుఁ॥

పై పద్యమునందు సఖీమణి నాయికారత్నమున కనునయాలాపము లాడుచుండ నీపద్యమునందు నాయికావతంసము సఖీలలామకు దన మనమునంగల మదనసంతాపమును వెలిఁబుచ్చుచున్నది. అందువలన నిచటఁగూడ ప్రోషిత భర్తృక ప్రవాసశ్రమము గాననగును.

గీ॥ చూతముం గంటి; మద్య మాఘ్రాతమయ్యె
మలయమారుతము లిటు మీఁదఁ బొలయుచుండె
నకట! కార్యముల్ భారంబులయ్యె వదిన!
యెవతెకాతఁడు వల్లభుండవునొ చెపుమ॥ ||2

పై నుదాహరించిన వానిలో వర్షాగమమువలనఁ బ్రవాసము దుఃఖదాయకమయ్యెను. ఇంక నిచట వసంతాగమమువలనఁ బ్రవాసము సంతాపకరమయ్యెను. ఇచట నాయిక ప్రవాసఫలితమైన భావి మరణమును నాయకుని సోదరితోనే ప్రసంగించుచున్నదని ,వదిన! యెవతె కాతఁడు వల్ల

భుండవునో చెప్పుము' యను ప్రశ్నమువలనఁ జదువరు లూహింపఁగలరు. కావునఁ బ్రవాసము మరణకారణ మయ్యెను.

గీ॥ విరివిగా నెల్లదిశల వ్యాపించు కొఱకు
కటకతటుల నన్యోన్య లగ్నంబులగుచు
విడిసియున్న మేఘంబుల వింధ్యశిఖరి
వల్కలముపోలె మెల్లగా వదలుచుండె॥

కార్యాంతరాధీన మానసుండైన యొకనితో నాతనితోటి బాటసారి వర్షాగమమును సూచించి స్వదేశగమనమునకై త్వరపెట్టును.

కం॥ గిరిశిఖరంబుల నిలఁబడి
కరముల ధనువుల్ ధరించి కాంతుపుళిందుల్
పరువెత్తెడు సేనుంగుల
కరణిఁ వింధ్యాద్రిఁజేరు కాలాభ్రములన్॥

పై భావమే వేరొక తెరంగున నిట వర్ణింపఁబడెను.

115 గీ॥ ప్రియుఁడ! యుత్ప్రేక్షచేత లభించినట్టి
నీదు మొగమును జూచినమీద జీవి
తమ్ముపై నాసపుట్టి దుఃఖమ్ములెల్ల
విడచి రోజుల నీరీతిఁ గడపుచుంటి॥

పై రెండుపద్యములలోఁ దోటి చెలికాఁడు ప్రవాసియైన వేరొకని మనగామమునకుఁ బోదమని తొందరపెట్టుచున్నాడు. ఇంక నిచట నాయికామణి స్వయముగ నాయ

కునకు సఖీముఖముననో లేక దూతికా పరముననో తన ప్రేమ సందేశమును బంపుటచే నాతని స్వగృహాభిముఖునిగా నొనరించుచున్నది.

గీ॥ చానరో! విను తెలవారు జామునందు
వలపు చెలికత్తె నెవ్వఁడో తలచిపాడు
పాట పూవిల్తు కోలల పోటుగంట్ల
నెడద నునుపచ్చిచేయగాఁదొడగె నకట"

ఈపద్యమునందుఁ బ్రవాసధర్మమున వలవంత వేగు నొక తరుణుఁడు ప్రియురాలిఁ దలచి వేగుజామున విరహగీతము లాలపించును ఆపాట చెవిఁబడినంతనే నీటుకాని కూటమికిం దూరమైన బోటికొక తెకు చిత్తమున తత్తర పాటు చేకూరెను. అనఁగా నాపాట యామె మనమున నడఁగి మడగియున్నతమి రేచెను. అందుచేఁ "దగిలిన కాలే తగులును, నొగిలినమనమే నొగులు' ననిన సామెతగఁ గఁది కుందిన విరహిణీ మానసము మరల పచ్చియై ముల్లుపుచ్చి కొట్టడచిన చందమాయెను. పైపద్యములలో మధుమాసము నీలాభ్రములు, ప్రియాసందేశము మొదలగునవి విరహస్మారకములై ప్రవాసక్లేశమును దుస్సహమొనరింప నీ పద్యమునందు మధురగానమే మదనోద్దీపనమై చెలంగెను.

గీ॥ సరవి నిను బాసి నన్నాళ్లు చంద్రవదన
చంద్రధవళము; దీర్ఘాక్షి! చాలదీర్ఘ

పై చతుర్యామములు శతయామములుగఁ
గామినీమణి! యామినుల్ గడపినాఁడ॥

చిరప్రవాసాగతుఁడైన నాయకుఁడు నాయికతోఁ దా ననుభవించిన విదేశవాస క్లేశమును వివరించి యామెను బ్రసన్నురాలనుగాఁ జేయును.

119 గీ॥ కట్టు! ఓరోరి! దుష్కరకారకుండ!
నీదుగమనంబు మరల చింతింపఁజేయు
వేణిబంధ తరంగిణీ వేల్లితములు
చికురములు సరళంబులై చెలగవింక॥

ప్రవాసమునుండి మరలివచ్చిన ప్రియుఁడు రెండు మూఁడు దినముల తరువాత ముద్దరాలికి బెదురుదయింపులకై 'మాపో రేపో మఱల బ్రయాణము రానున్నదినుమా' యని యామె సఖీమణితోఁ బ్రసంగవశమునఁ బలికెను. ఆమాట వినిన వెంటనే చతురురాలైన యామె పై పద్యమును జదివి 'నిన్న మొన్నదనుక నీ ప్రియురాలు ప్రవాసవాస దీక్ష నత్యంత సమర్థముగ జరిపెను. ఇంక మరల నామె కాభరమును గల్పింప నెంచకు' మను భావమును వెలిఁబుచ్చెను. ఇచట 'వేణిబంధ తరంగిణీ వేల్లితములు చికురములు సరళంబులై చెలఁగ' ననుటవలన నాయికామణి ప్రియుఁడు విదేశవాసిగా నున్నపు డేకవేణీ పరిధానములతోఁ గాలముఁ గడపెనను సంగతిఁ దెలియవచ్చును. అలకలు దువ్వుట సగసాన్నముల భుజించుట

మైకలపములద్దుట తిలకంబు రకంబుగ దిద్దుట సొమ్ములు గై సేయుట సుమాదుల ధరించుట మొదలైన భోగసంపదల నాథుఁడు చెంగటలేనివేళల సాధ్వి శిరోమణు లనుభవింప రాదనియు, నిట్టుల సంచరించినపుడే ప్రవాసదీక్ష పరిపాలింపఁ బడుననియు శాస్త్రసమ్మతము. ఈపరిమాణము ననుసరించి పైపద్యమునందలి నాయిక చరించెనని ‘తరంగిణీ వేల్లితములు చికురములు పరశము లింకను గాకున్న’ వను పదములు దృఢపఱచును. చిరపరివాసము గానిచోఁ బరివాసదీక్షను బాలింపనిచోఁ జికురములు తరంగిణీ వేల్లితములుగాక సరళములుగానే చెలంగును. నూనెరాచి దినదినమును నున్నగ దువ్వుచున్నచోఁ గెరటములవలెఁ గురులు వంకర టింకరలుగ దిరుగక నిడుపులై దట్టములై నిగనిగలాడుచునే యుండును. అట్లుండక వంకరలు తిరిగియుండుటచే నీ నాయికామణి పరివాసవాస క్లేశము నత్యంతముగ ననుభవించె ననియే చెప్ప నొప్పును.

> ఇటులఁ బరివాసము భావి వర్తమాన భూత ము లను దశలఁ బెంపొందుచు ననేకవిధముల విలసిల్లును. ఇంక విప్రలంభ శృంగారమునకు శాపహేతుకము లేక కరుణమను కడపటి విభాగ మొందుకలదు.

కవికుల చక్రవర్తియైన కాళిదాసుఁడు శాపహేతుకవిప్రలంభమునుసూచించుటకై మేఘసందేశమను ఖండకావ్యమును

విక్రమోర్వశీయమను నాటకమును రచించి యుండనోపు. వీనిలో మొదటిదానియందు యుత్కునకును రెండవదానియందు నూర్వశికిని శాపరూపమున వియోగము సంభవించెను.

> యువకు లిరువురిలో నొకరు లోకాంతరమునకు విధివశమునఁ బోయినపుడు మిగిలినవారు విమనస్కులైనచో దాని గూడ కరుణవిప్రలంభ మందురు. కాని కొందరిచట నొకనియమము నేర్పరచిరి. అదియేదనగా:- వారలొండొరులు మఱలఁ గలసుకొననిచో, నొకవేళ శరీరాంతర మున సమాగమము చేకూరినచో, నపుడుకరుణ రసమేకాని కరుణవిప్రలంభము గాదందురు. ఈ నియమము ననుసరించినచో రతీవిలాపాదులు కరుణరసముగానే పరిణమించును గాని విప్ర లంభశృంగారము గానేరదు.

ఇంక నిచట కరుణరసము, కరుణ విప్రలంభాదులకుఁ గల విభేదమును విమర్శించుటకుఁ బూనక మిగిలిన రసము లలోఁ గొన్నిటికి సంక్షేపముగ లక్ష్యముల నొసంగుదుము.

కం॥ మనను నపుంసక మంచున్
వనజాక్షినిఁ దోడి తేర బంపితి; నట దా
ననయము రమించు నకటా!
వనటల పాలైతి నేనుఁ బాణిని కతనన్

ఈపద్యమునందొక వైయాకరణ శిరోమణియొక్క నపుంసక శృంగారము వివరింపఁబడెను. పాప మతఁడు పాణినీయ వ్యాకరణమునందలి సూత్రముల నన్నిటిని వల్లె వేసిన గ్రంథకీటకము. అందుచేఁ దానుఁ బాణిని రచించిన ప్రకారము నపుంసక లింగమైన మనస్సును బ్రియురాలి కడకుఁ బంపినచో నెట్టిమోసమును జరుగదుకదా యని తలంచెను. అంతియేకాని తృతీయ పురుషార్థ రహస్యముల నించుకయు నెఱుంగఁడు. ఎఱింగినచో నిట్లు పాణిని తన కొంపఁ గూలద్రోసెనని విలపింపఁడు. ఈతని విరహ విలాపము వినువారికడుపు వ్రక్కలగునట్లు నవ్వు పుట్టించుటచే నిట హాస్యరసము.

౧౩౦ గీ॥ కలువరేని విశాఖల కలయికలను
లెక్కలను వేసి సరిచూచి లెక్కవెట్టు
గాని రతికేళి విటకోటిఁ గలయఁజూచు
గృహిణి తలపోతలను జోస్యుఁ డెఱుఁగలేఁడు.

ఈపద్యమునందు దైవజ్ఞుని గృహిణీవృత్తాంతము తేటపరుపఁబడెను.

గీ॥ చేటిగాఁదొల్త; తరువాతఁ జేటియగుచుఁ
బిదప పంటెనకత్తెయై పొదలుచుండి;
తుదను వగలెల్ల కడమలై తొలఁగి చనఁగఁ
గనుము! ముదిలంజ యోగిని గాఁగమారె.

ఈపద్యము నందొక తుంటరివాఁడొక యోగినియొక్క పూర్వవృత్తమును వెలిఁబుచ్చుచున్నాఁడు. ఈ రెంటిలోను హాస్యమే కాననగును.

ఇచట హాస్యము, క్రమముగా నుత్తమ, మధ్యమాధమములని మూఁడు తెరఁగులఁ సూచింపఁబడెను. ఉత్తమము స్మితము, హసితమనియు; మధ్యమము, విహసిత మవహసితమనియు; నీచ, మపహసితమతిహసితమనియు, నారుభేదములు.

1 కరు. గీ॥ ముద్దుటిల్లాలు లేని యా పెద్దవీటఁ
జెల్లగించిన పాతుల విధముగాఁగఁ
దోఁచు కూటంపు నెలవులఁ జూచి చూచి
కాపుకొడుకు లోలోననే క్రాఁగిపోవు.

ఇచటఁ బ్రియురాలి మరణాత్మకమైన కరుణము పొంగి పొరలుచున్నది.

కం॥ పనిలేకయున్న పామరుఁ
డనయంబుఁ దనదు పొలము నందుండుటచేఁ
దన జాయ లేని గృహముఁ
గనుదుఃఖము బాసి దా సుఖంబును బొందుఁ.

ఈపద్యము ప్రియురాలి స్మరణము వలనఁ గలుగు దుఃఖము నడంచుట కొరకై పామరుఁడు కార్యాంతరములఁ గల్పించుకొని దుఃఖశాంతిఁ బొందుటను బోధించుచున్నది.

పై పద్యము ప్రియురాలి యచిరకాల మరణమును క్రిందిది. చిరకాల మరణమును గాని లేదా నాయకుల వివేకాంతరములను మనోదార్ఢ్యములనుగాని నిరూపించు ననవచ్చును.

గీ॥ సకలబాంధవ చింతను సరగఁబాసి
గురుకుల ప్రణయంబును గూడవీడి
మురువులొలుకుచునుండెడు ముద్దుకూన!
యకట! పరలోకపథికుఁడ వైతివెట్లు?

ఇది పుత్రశోకమువలని కరుణము.

గీ॥ ఎంతటిమహాత్ముఁ డవతార మెంతవింత!
యెట్టి యభినవభంగి! యిదెట్టికాంతి!
ధైర్యము, ప్రభావము, నుతింప తరముకాది
కాకృతి నవీన మీసృష్టి నరయఁబోము॥

ఈ పద్యమునందు నద్భుతరసము మెండుకొనియున్నది.

గీ॥ లీలమైఁ జరాచర జగజ్జాల సదన
మై, వెలుంగు నీవదనంబు నరసినంత
గగన గాంభీర్యమంత యుగళితమయ్యె
మేని చైతన్యమెల్లను న్యూనమయ్యె॥

అద్భుతరసమీ పద్యమున నిండియున్నది.

గీ॥ లలిత మలయానిల హాలాహలములయందుఁ
కలికి కుంతల భోగి భోగములయందు

శ్వపచునింటను నాయింట నైతమిపుడు
పరమపురుషుని భక్తియే పాదుకొనియె॥

ఈ పద్యమున శాంతరసము నెలకొనియున్నది. ఇచటఁ బ్రథమార్థమున నుత్తమాధమములును ద్వితీయార్థమున నధమోత్తమములును వచింపఁబడుటచేఁ గ్రమభంగము గానఁబడుచున్నది. క్రమభంగము కావ్యముల దోషమైనను నిచట నదియే గుణమై వన్నెచెందెను. ఎట్లన నీక్రమభంగము వక్తృవిజ్ఞానద్యోతకము కావున నిచటఁ బలుకువానికిఁ బరమపురుషుని భక్తి పాదుకొనుటచే నుత్తమాధమ తారతమ్యము నశించెనని సహృదయులకు గోచరించును. ఇచట నుదాహరింపఁబడని రౌద్ర వీర భయానక బీభత్సములకు లక్ష్యముల గ్రంథాంతరములఁ గాంచఁ జదువరులు ప్రార్థితులు.

భావహీనమై రసముగాని, రసరహితమై భావముగాని పెంపొందనేరదనియు, నందుచే నొండొరులు కలసి మెలసి వర్తించు నపుడే రస భావములు సొంపులు మించుచుండుననియుఁ గవిచంద్రులు వచింతురు.

విభావాదులచే సూచింపఁబడి రత్యాదులెపుడు చిదానంద చమత్కార రూపమునఁ బరిణమించునో యప్పుడవి రసములని పేరొందును; స్వకార్య కారణములచే

సూచింపఁబడి దేవాదివిషయ రత్యాదులు చిదానంద రూపము నెపుడు పొందునో యప్పుడవి భావము లనఁబడును. చమత్కారముతోఁ గూడియుంటయు వీడియుంటయే రస భావములకుఁగల భేదమై చెలఁగును. ఇంక నిచట దేవాది విషయమైన రత్యాదులకును రసభావాభాసాదులకుఁగల లక్ష్యములను రచింతును.

దేవవిషయ రతి-

గీ॥ కంఠమూలంబునందుంట కాలకూట
మైన నో మహాదేవ! నా కమృతమౌను
నెత్తినిడుకొన్న నమృతమ్ము నీదు మేని
కన్న వేఱొట నామదిఁ గరఁచకుండె॥

మునివిషయ రతి-

గీ॥ చిన్నపుట్టువునం గల పున్నెములను
మిమ్ముఁగంటి మహాత్మ! పాపమ్ము చెల్లె
వచ్చుశుభములు మీవంటివారిరాక
తెలియఁజేయు త్రికాలంపు ఫలము సుమ్ము॥

ఇచట దేవాది రతియనుటచే గురునృపపుత్రాదు లూహ్యములు. ఇంక కాంతావిషయమైనచో దానిని శృంగారమందురు.

ఇంక వ్యభిచారిభావములచే వెలుఁగునది యెట్లనః-

గీ॥ వలపుపసలను వెదజల్లు సొలపుఁ గనుఁగొ
లంకులం జిరునవ్వు దొలంకఁజేయు

సొగసుకత్తియ ముగ్ధులమొగము దలచి
సుధను మదిలోనఁ దలపోయ వృధయ గాదె?

ఇందు నాయికావిషయ స్మృతి నాయకునకుఁ గలుగుచున్నది.

గీ॥ కనుల నెడబాయకున్నది కలువకంటి;
నిదుర రాదాయె; రాతిరి కొదువపడదు;
వగచువారల మదనుండు వొగులఁజేయు;
పలుమరుంగీడు లెదురుగా వచ్చునకట॥

ఇచట దైన్యము గానవచ్చును.

కం॥ అనుఁగుఁబ్రియురాలి నెడబా
సినవెంటనె చింత మదివసించెను గాదే
యని వీనిఁ బాసె నిద్రయుఁ
గొనకొని యెవ్వఁడు కృతఘ్నుఁ గొలుచుం జెపుమా॥

విషాద వితర్కము లిందుఁ గన్పట్టును.

గీ॥ ప్రియుని విరహాగ్ని మేనెల్లఁ బెటిలిపడెడు
వలపుకాడెసనుండెఁ గాపాడవలయు
ననెడుకోరిక శశిముఖి కనుల నీటి
ధార వెచ్చని డెందముం దడుపుచుండె॥

ఇందు నాయకవిషయక చింతామోహాములు గానవచ్చును,

గీ॥ పాముచుట్టను తలగడవలె నొనర్చి
పూవుఁబోదరింటఁ బన్నుండి పొల్చుకున్న

నదియూ మెడమీద విరివిగా నలదబడిన
గందపుందావి మెదలక కదలకుండె॥

ఇచట నాయికామణియొక్క నిద్రావిస్మృతులు గన్పట్టును.

కం॥ కలలోన బ్రియునిఁగాంచెడి
చెలులెంతటి పుణ్యములను జేసినవారో
చెలికాఁడు వాసిపోయిన
పొలఁతీ! నిద్దురయుఁబాసి పోయెనుబగతోన్॥ 135

ఇచట విబోధము నమర్షము దైన్యమును గాన వచ్చుచున్నవి. ఈ రీతిగానే మిగిలినవికూడఁ జెలఁగుచుండును.

రసభావాభాసములు-

గీ॥ ఎచట ముగ్ధా! కృశోదరీ! యిందువదన!
శ్యామలాంగిరో! యన సంతసంబుగలిగె
నచట విధిలేక నానోట నక్కటకట!
పత్నిరో! భార్యరో! యని పలుకవలసె॥

ఇచట నాయకగతమై రసాభాసము దీపించును.

కం॥ చెలిమిం గలిమిం గలిగిన
చెలువుని ననురాగమూని చెల్లువరింపక్
గలనైనఁ దన్మనమునఁ
దలపోయని వానిపైనఁ దగులముదగునా?

ఈ పద్యమున విప్రలంభాభాసము ప్రకాశించును.

ప్రౌఢ గీ॥ రతుల మెలకువ తెలియని రభసుచేత
సురత సమరంబునంజాల సొమ్మసిల్లి
వరశిరీష సుమంబులవలెను మిగుల
వాడి వడదాకిపోయె నీ బాలమేను॥

ఇచట నుపనాయకనిష్ఠమై యగాభాసము సెలంగును; లేదా యిందలి నాయకుఁ డధమనాయకుఁడని వ్యక్తమగును.

కం॥ అలవిరియెఱుంగని తమిచేఁ
బలుమారులు పదినసొగసుఁ బరికించుటనన్
గలలోఁ(ద్రాచిన నీళుల
వలనన్ దప్పికళమించు వైఖరికాదే!

ఇచట నాభాసము నాయికాగతమై చెలంగును.

గీ॥ తనివిదీరంగ నాతన్వి వినివసన సు
దర్శన మహార్తవర్ణన దరమెచేయ
నద్భుతము; నిధి; స్వర్గరాజ్యంబు; నమృత
పానముంబోలెఁ (గ్రమముగాఁ గానవయ్యె॥

అనుచిత విభావాలంబన దీపితమై యగాభాసమిందుఁ గానవచ్చును.

కం॥ సురతావసాన సమయము
గురుతెఱుఁగని వధువు తనదు కోరికతీరన్
విరతింజెందని మదితోఁ
బరికించు నికేమివింత పాల్పడునంచున్॥

ఇందునాభాసము భయనిష్టమై వెలుంగును.

గీ॥ సకలలోకజనంబులు సంతసింప
సురత సుఖరస తృష్ణాపహరణములయి
వివిధకైతవ మార్గముల్ వెలయుచుండు
వారకాంతలఁ బ్రేమ పెంపారుఁగాత॥

ఈ పద్యమునందు నాభాసము బహునాయకనిష్టము. ఇందుఁ గాముకుఁడొకఁడు వేలకాంతను వీక్షించి భావమును వెలిఁబుచ్చుచున్నాడు.

కం॥ వక్రవచన రచనంబులు
వక్రాక్షిప్రేక్షణములు; వక్రస్మితముల్
వక్రాశయములు గలపతి
చక్రస్తని పుణ్యమునను జతపడుపుత్రా॥

పై పద్యము నందలి బహునాయకనిష్టమైన యాభాసమిందు భంగ్యంతరమునఁ గుట్టనిచే భుజంగప్రోత్సాహనార్థము వచింపఁబడెను.

గీ॥ వలపుచెలికాని తగులంపుఁ గలిమిసొంపు
మగువలను గానరాని యీ తెగువపెంపు
వానకారున నడిరేలలోనఁ బొంగి
పొరలు గోదావరీ నదీపూరమెఱుఁగు॥

ఇచట నభిసారిక నిజానురాగమును నిస్సందేహముగఁ బ్రకటించు కారణమున నిదియుఁగూడ నాభాసమే.

145 గీ॥ గాఢ దృఢ మూలబంధన గ్రంధిఁబోలు
బాహు లెందనుఁ గౌగిలి పట్టు వదలె
వాని పేరెదఁ గ్రుచ్చిన బలుపుఁజనులు
సైతమందుననే బిగి సడలివచ్చె॥

ఇచటఁగూడ నాభాసము భయనిష్టముగనే చెలంగుచున్నది.

కం॥ నునుబాహువు; కపురపువిడె
మును; బిగ్గకవుంగిలింత ముద్దులు; సరిపో
లునె వేయవపాలు కనుం
గొన సందడిఁబొందు చాటుకూటమ్ములకున్॥

ఇచట నాభాస మనుచిత రతిరూపకమై వెలుంగును.

గీ॥ పగముఁబిచ్చిన తోడిమల సళువువలన
వ్రాలి నవ్వేడి ప్రత్తిని బోలె మెఱసి
కమ్మకూతురు కేళి సుఖాన మున్గఁ
బ్రాణములఁ బాసెనని కాపు పారిపోయె॥

ఇది సంభోగాభాసమై ప్రకాశించును.

గీ॥ విస్మృతి పథంబునంబడె విషయమెల్ల
విద్యయున్ ఖేదకలతమై విముఖమయ్యె
నాదుమది నధి దేవత నావసించి
హరిణశాబక లోచన యరుగదయ్యె॥

గురుకులమునందు విద్యాభ్యాస మొనరించుచో గురుపుత్రికయొక్క రూప లావణ్యాతిశయములచే నాకర్షింపఁ

బడిన వాఁడుగాని లేదా యతిప్రతిషిద్ధ గమనమును స్మరించుచు దేశాంతరము పోవువాఁడుగాని యీ పద్యమును జదివె ననుకొనినచో నిట భావాభాసము గన్పట్టుచుండును. అటుగాక యీ పద్యమునే యొకానొక యువతీమణిఁ బరిణయమాడ నెంచిన భాగ్యశాలి ప్రియురాలి సౌందర్య ప్రశంస నొనరించుచున్నాడని తలంచినచో నిదియే భావధ్వనికి లక్ష్యమై ప్రకాశించును. ఇటులనే పై నుదాహరించిన పద్యములు వక్తృవైశిష్ట్యమునను ప్రసంగ ప్రసక్తిమూలమునను వేర్వేరు విశేషములకు లక్ష్యాంతరములుగఁగూడ సహృదయ శిరోమణులు గ్రహింపవచ్చును.

గీ॥ చారు శారద పూర్ణిమా చంద్రవదన
వీచికా స్మేరతారుణ్య విభ్రమాంగి
యీ విశాలాక్షి చెలిమికే నేమిసేతు
వనిత నన్ను వరింప నుపాయమేది॥

ఇచట ననౌచిత్య ప్రవర్తితమైన పరపత్నీ విషయక చింత గానవచ్చును. అందుచే నీ పద్యమునందుఁ గూడ భావాభాసమే వ్యక్తమగుచున్నది.

ఇంక భావశాంతి, భావోదయ భావసంధి,
భావశబలతలను నాలుగు కలవు.

మున్నున్న భావముయొక్క నాశనమునే శాంతిగా వచింతురు. భావముయొక్క యుత్పత్తిలేక పుట్టుక నే

భావోదయమందురు. భావసంధియందు పరస్పర భావములకు విమర్దములేక రాపిడికలుగును. ఈ రెండింటికిని గల రాపిడి వలన నొకటిపోయి వేరొకటి పుట్టునని కొందరందురు. విరుద్ధములైన భావములొకచోట నిమిడియుండుటయే భావ సంధియని మఱికొందరు వచింతురు. అనేకభావము లొక చోటనే యొకదానివెంటనంటి వేరొకటిగా విరోధభావ ములు క్రమక్రమముగాఁ బుట్టుచు గిట్టుచున్నచో దానిని భావశబలతగాఁ జెప్పుదురు. ఇచట ముందుభావములకన్న వెనుకనున్నవానికి బలము వరుసమెయిఁ బెంపొందినచోఁ గాని బలముగల భావముల కూటమిఁ నిగాని భావశబలత యని మఱికొందరు రచించిరి. ఈ నాలుగింటిలో భావ శాంతియందొకదాని నాశమును భావోదయమునం దొక దాని యుత్పత్తియు భావసంధియందు మాటిమాటికి రెం టియొక్క వినాశోత్పత్తులును భావశబలతయందుఁ బెక్కిం టికి వినాశోత్పత్తులును సంభవించునని చెప్పుదురు. ఇక వీనికి దృష్టాంతముల నిట వివరింతుము.

(15) గీ॥ చిన్ని సెలయేటిరయమునఁ జిక్కుకొనిన
పెద్దకఱ్ఱమాదిరిని వేశ్యయ చోట్లఁ
దగులుపడినను హృదయమా దైవవశత
నెవరిచేతనుగూడ గ్రహింపఁబడవు॥

ఈ పద్యమునందు నాయికామణికి మానసమునందుఁగల ధృతి మూలముట్టుగ నశించెను.

గీ॥ మేలుగీడులలో సగపాలుగొంట
పండబారిన వలపు దంపతులలోన
నున్నవారలె మరణంబు గన్నవారు
చన్నవారలె భూమిపై నున్నవారు.

ఇచట నాయకుని మనమునంగల హర్షమంతయు నశించెను.

గీ॥ తావిలేకున్న నీ స్వహస్తములచేత
నోరి! సుందరాకార! నీవొసగ నుద్వ
సిత నగర గృహదేవత గతినిదోప
నాపె యవమాలికం దాల్చు నక్కటకట!

ఈపద్యమునందలి నాయికావృత్తాంత మామె మాన సమునందు వీసమేనియు రోసములేదని తెలియఁజేయును. ఇందసూయ శాంతిజెందె.

గీ॥ వెనుక వెనుకకు దిగజారు వినయములను
వెంటవెంటనె ననలెత్తు విన్నపముల
నమ్మరో! వివశంబులౌ నంగకముల
నవ్వలకునైనఁ గోపింప నాదరంబె.

ఇచట మానభంగము గానవచ్చును.

గీ॥ తోటివారలు దూరమై తొలగిచనిరి
పూచి వ్యాపించు పొదరిండ్లు పొలుపుదక్కె

నేనుమంగూడ ముదుసలి దానవైతిఁ
బ్రేమ కూకటివేరుతోఁ బెల్లగిల్లె.

ఇందు నాయికకుఁగల మోహము లేక ప్రేమము సర్వము సన్నగిల్లెను.

గీ॥ గాలివానలచే నింటి గడ్డికప్పు
కూలిపోవఁగ నొంటిమై గొల్లుమంచు
గోలవెట్టెడి నిరుపేదరాలి మొఱను
మెఱపు మబ్బులువిని చాల కరుణనించు.

ఈపద్యమున నాయికకుఁ గల యావేగము శాంతించెను

గీ॥ బురదలోఁ జిక్కువడిన నాగలిని బైకి
లాగి దున్నుటఁ గలుగు వలసతి భర్త
నిదురజెందినఁ గూటమి నిగ్గులేని
కాపుకోడలు వానలఁ గడఁగిలిట్టు.

ఈపద్యమునందలి వృత్తాంతమువలన నాయికామణి మానసములోని యౌత్సుక్య పూర్ణత సమగ్రముగ నశించెను. కాన భావశాంతి గానవచ్చును

భావోదయము:-

గీ॥ నేడునుంగూడ బాలపెన్నిధి విధానఁ
జెక్కిలి నక్కువన్నివు నొక్కియున్నఁ
ఒంటి గంటుల పులకల పంక్తిచేత
లీలఁబాలించు నీ దీనురాలిఁ గనుము.

ఇచట దైన్యము పుట్టువొందుచున్నది.

కం॥ మధుమాస మారుతాహత
మధుకర ఝుంకార భరిత మహాదాటవిలో
మధురాక్షరముల గోపిక
పధిక మనోమోహనముగఁ బాడుచు నుండెన్

ఇచట స్మృతి సంభవించును.

గీ॥ రథ్యదెస నయనోత్పల రాజిఁ బరపి
ద్వారనిహితంబులైన సువర్ణకలశ
యుగళిఁబోలెడి కుచపాళి సొగసుతోడఁ
దరుణి నీవేగుదెంచెడి దారిగాంచు,

ఇందు గర్వము గానవచ్చును; లేదా యావేగము దీపించుననికూడఁ జెప్పినచో మేలుగనుండు. ఇట దూతిక నాయకునితోఁ బలుకుచున్నది.

160 గీ॥ చిత్రముగ తుంగకుచయుగోత్క్షిప్త వగుచు
ద్వారసీమనునిలచి యెవ్వాని నమిత
కలశ వినివేశితార్ఘ్య పంకజముబోలు
ముఖముచే నీవుగాంచె దోముద్దుకూన!

ఈపద్యమును దూతిక నాయికతో వచించును. ఇందు హర్షముగాని లేదా చపలతకాని పుట్టుపొందుచున్నదని చెప్ప నొప్పును.

కం॥ ఈయది యెపెన్నిధానం
బోయిమమారక ప్రతాప మెప్పుడు చూపన్

ఈయెడమనంబు నిల్పనఁ
బాయంగఁ దరంబుగాదు బ్రహ్మకునైనన్

ఇచట దూతిక నాయకునకు నౌత్సుక్య ముదయింపఁ జేయుచున్నది.

౧౬౭ గీ॥ ఇతరజనులకు దొరకునే యెన్నడైన
నారి! నీజఘనారోహణంపు సుఖము
అనల వరుణుల మాహాత్మ్యమునను జేసి
కనకసూత్రమా సౌఖ్యము ననుభవించు

ఇందు నాయకుని మనములోని చింతకాని, దైన్యము గాని వ్యక్తమగును.

గీ॥ పుణ్యగోదావరీ తీరమునకువచ్చి
నిక్కము వచింతుఁ జావఁగా నిలిచియుంటి
నిట్టితరిఁగూడ నాపొదరింటి యందు
వ్రాలుచుండెను నామాపు బాలకుండ॥

ఇందు మరణాసన్నురాలై యున్న వన్నెలాడికిఁ బూర్వ పరిచిత స్థల సందర్శనమునఁ బూర్వానుభవము లన్నియు స్మృతికి వచ్చుచున్నవి.

గీ॥ పిండిపడి వెల్లనైన యాపిల్లవంక
పాలసంద్రంబు నందుండి బయలువడిన

లక్ష్మినిం గాంచిన ట్లభిలాషతోడఁ
బధికు లనిమిషులై చూచువారలైరి॥

ఇచట బాలామణి సౌందర్యము పధికులకు హర్షోదయ మాయెను.

గీ॥ పిండిబుక్కాను పిడికిలినిండఁ బట్టి
వలపుకాఁ డిటువచ్చిన వానిపైనఁ
జల్లెదనటంచుఁ గులుకుచు నల్లసిల్లు
కలికికరముల గంధోదకంబు గలిగె.

ఇట వలపుకాని నేనిటు సేతునని సంతనే బాలికకు మోహోదయ మాయెను.

గీ॥ నోరనూదిన దీపము; బీరుపోక
బిగ్గపట్టిన యూపిరి; బెదరుచూపులు
తిట్టులొట్టులఁ గాచిన తేనెమోవి
యిట్టి చాటుమాటమి హాయినెన్నఁగలమె?

ఈపద్యమున చోరరతమువలనఁ గాముకులకుఁ గలుగు నౌత్సుక్యము గానవచ్చును.

భావసంధి:-

గీ॥ విరహకాలంబు దుర్భరవిషము పోలు
సంగమంబది యమృతరసంబు పోలుఁ
దలఁప నీ రెంటిసమభాగములుగఁగలపి
విధివినిర్మించెఁ గాబోలుఁ బ్రియుని దలఁప.

ఇచట శోకహర్షములు రెండును గలసి యున్నవి.

168 కం॥ ఖేదముజనింపఁ జేసిన
మోదంబుదయింపఁ జేయు పురుషుఁడె ప్రియుఁడౌ
నాదిని నఖరేఖలచే
నూదినఁ గుచయుగళిఁ బులకలొదవుంగాదే॥

ఈపద్యమున ఖేద మోదములు రెండును గూడి యున్నవి.

గీ॥ వలపుఁ జెలికానిపైనైనఁ బలుకవన్న
మాటెఁగానిమ్ము; చెప్పు మిద్దాని కతము
రవి కరస్పృష్టవికచ నీరజములీల
బాలికామణి! నీమొగంబేలవిచ్చె॥

ఇచట వ్రీడాహర్షములసంధి కానవగును.

గీ॥ తోడిచేడెలతోడ మాటాడునపుడు
నవ్యపరితోష వికసితనయనములను
సాత్త్విక స్వేదరోమాంచ సంచయముల
నభిమతార్థము సిద్ధించునట్లు తెల్పె.

స్వేదరోమాంచములు రెండు నిందు సొంపారును.

గీ॥ కష్టములఁబడి గురువుల కట్టడలను
గడచి ప్రియుని సరసకు రాఁగంబుతోడ
నక్కటకటా! కడువడి నరుగుదేరఁ
గుచములుంగూడ నామెకు గురువులయ్యె॥

శ్రమ మాలస్యము లీరెండు నిందుఁ బెంపొందును.

గీ॥ అర్థమేలేక బాహువా! యదరెదేల?
వామలోచనమా! స్థిరపడుము నీవు
వచ్చినను డప్పొనర్చిన వానినిప్పు
డెటులఁ గౌఁగిటఁజేర్తు; వీవెటులఁగాంతు

ఇచట గర్వామర్షముల రెంటికిఁ గూటమి కానవచ్చును.

గీ॥ వలపుఁ జెలికాని కౌఁగిలికలిమి కొఱకు
నెగిరిపడు బాహులతికల నీసడించి,
వెక్కి వెక్కేడ్చుటం జాలఁగ్రుక్కియున్న
మొగమునంగిన్కఁ బూనంగఁదగదుసుమ్ము

హర్షామర్షము లిందు గూడియున్నవి.

గీ॥ సూర్యునకు మ్రొక్కు మిషను నోసొగసుకాడ!
యెవ్వరికిఁ బ్రణామాంజలి నిడుచునుంటి
హాసము కటాక్షములతోడ నలరనేసి
దేవతా నమస్కారముల్ గావుసుమ్ము.

ఈపద్యము హాసకటాక్షములతో నిండియున్నది.

గీ॥ ఈ విదే వత్తువంచుఁ దా నెదురుచూడఁ
దొలిసగము రేయి నిమిషమై కడచిపోయె
మిగిలిన సగము వనటల మిగులఁ బొగులు
కతన వర్షంబుకై వడిఁ గడపవలసె 175

ఇచట హర్షదైన్యములు గానఁబడును.

గీ॥ కినుక నరికట్టు పెదవుల కొనలవెడలు
సగము కౌరవము సుతులనో సన్నుతాంగి!
పేరెలుంగున గేయము విధముదోఁప
నెవ్వనిఁ దలంచి వాపోయెదీవు చెప్పుమ

శోకకోపము లీపద్యమునందుఁ దులఁదూఁగుచున్నవి.

గీ॥ బాటసారి కెయొల్లను బందుకొనఁగ
వట్టిగడ్డిని బ్రిక్కగాఁ బఱచియిచ్చి
కాపుచిన్నది మరల నాగడ్డినెల్ల
వేగినంతట నేడ్చుచుఁ బోగుచేసె.

ఈపద్యమునందు స్మృతివిషాదములు గూడియున్నవి.

కం॥ సమయోచితము లెఱుంగక
భ్రమపడి పీడింపఁ దాల్మి వశమే నిలుపన్
సుమశర కేళి రమింపఁగఁ
గొమరుఁడు విలపింపఁ దల్లి కొట్టకయున్నే

ఇచట నౌత్సుక్య కోపములు గుమిగూడి వెలుంగుచున్నవి.

భావశబలత.-

గీ॥ చాలవనటలఁ దెచ్చును; సౌఖ్యమిచ్చు;
వలపున న్మ్రంచు; రతికేళి బలమునించు

సరతి రతిబాంధవంబులై యలరుచుట్టి
మదన శరములకేను మొక్కెదను భక్తి

ఇచట వసట, సుఖము, వలపు. బలములను నవి విరోధభావములైనను గలసి మెలసి కానవచ్చుటచే భావశబలత కలదు.

గీ॥ పూవులైనను వాడిమిఁ బోలుపుమిగిలి;
తాకకున్నను గడువెచ్చఁ దనముమీఱి;
ఉంచుచున్నను వలపుల గుంచి మించి;
కాముశరములు బహురూపకలన వెలయు 170

పైపద్యమునందలి భావమునే యనఁగా మదనశరముల వర్ణనమునే కవి భంగ్యంతరముగా నిచట రచించెను. అందుచే నిందు మెత్తన, వాడిమి, వెచ్చన, మోహములను భావములు కూడిమాడి చరించును. కావున నీపద్యమునందుఁ గూడ భావ శబలతయే వ్యక్తమగుచున్నది.

గీ॥ ఈర్ష్యబుట్టించు; మదనాగ్ని వృద్ధిచేయు;
విప్రియంబుల సాధించి వెడలనడచు;
విరహకాలంబునను మృతి దొరకనీదు;
వానిగుణములు బహు వికల్పములు గావె!

ఈపద్యమును జెఱకు విలుకాని కరకుటమ్ముల వినుతిగాఁ గాని లేనిచో వలపు చెలికాని మేలిగొనముల పొగడ్తగాఁ గాని చదువరులు భావింపవచ్చును. దీని నేరీతిగా నెంచినను మనకిచట ఈర్ష్య యౌత్సుక్యము, వితర్కము, విబోధము,

చింత విషాదము మొదలైన విరోధభావములు మొలకలెత్తు చుండుటచే నిచటఁగూడ భావశబలతయే

గీ॥ గగుఱుపాటు నిట్టూరుపు కంపములను
బనరి వర్తించు వారలే ధన్యురాండ్రు
మేలుకానిని గన్గొని మేనుగూడ
మఱచు మావంటివారల మాటలేల?

ఇచట సంభోగ సంభవమై భావశబలత ప్రకాశించు చున్నది.

కం॥ పులకలబారుట; నిద్దుర
వెలయమి; నిట్టూర్పు మివుల వెచ్చనగుటయుఁ;
గలవిడిబాటున కెనయగు
పొలయలుకంబూని ఫలము పొందెడిదేమీ?

ఇందు విప్రలంభాత్మకమై మహిళామణీ మండనంబైన మానకోప సంభవమై భావశబలత భాసించుచున్నది.

సీ॥ అనరాని వినరాని యవకార్యమదియేడ? పావనంపు సుధాంశువంశ మేడ?
కమనీయరూప రేఖా కాంతివిభ్రమఖని నింక పై నేను గాంచు టెపుడొ;
ఘనకల్మషంబులఁ గడముట్టఁజేయఁగా జన్మించుటనివిందు చాలక్రతులఁ;
గినుకనూనినవేళలనుగూడఁజెలువంపుముఱువుమాటలుఁగట్టుముద్దు మొగము

గీ॥ సకలుషులు కృతఘ్నులు లేమందురొక్కొ?
కటకటా! కలనేనియుఁ గాంచలేను;
చిత్తమా! నీవు స్వస్థతఁ జెందుమింకఁ!
దరుణుఁడే ధన్యుఁడామె ముద్దాడఁగలఁడొ?

ఈపద్యమునందు నాయకుని మానస ముత్కంఠా వివశమైనప్పుడు కలుగు విరోధ భావములును వానివానికిఁ

గలుగు నొరపిడి రాపిడులును స్ఫుటముగ—స్ఫుటతమముగఁ జిత్రింపఁబడినవి. సీసమునందలి మొదటి పాదమునందుఁ 'దానొనరించు పని మంచిదియా చెడ్డదియా' యను వివేక రూపమైన వితర్కమును; వెంటనే రెండవపాదమున 'నాయికామణియొక్క రూపరేఖా లావణ్య తారుణ్యాదుల నేనికఁ గాంచుటెప్పుడో' యనుటవలన నౌత్సుక్యాతిశయమును జనించెను. ఇచట మొదటి రెండుపాదములలోని భావము లొండొంటి కంటనివగుటచే వితర్క మౌత్సుక్యవిశేషమున మునిఁగిపోవగా నాయకుని హృదయమున నౌత్సుక్యము లేక నాయికను గాంచు కోరికమాత్రమే మిగిలెను. ఇక మూడవపాదమునఁ 'దానేకారణమున రాజుగాఁబుట్టువొందినదియుఁ దాను రాజైనందులకుఁ జేయవలసిన విధులఁగురించి శ్రుతులేమి నియమించినవియుఁ' దలఁచినంతనే మతి జనించి మున్ను మనమున నెలకొన్న యుత్కంఠ రూపుమాసెను. అంత మతిమాత్రమే నిలచెను. మఱి నాల్గవపాదమున 'నలుకచేఁ గలతచెందినను సొంపులు ముంపుచున్న ముద్దరాలి నగుమొగము' జ్ఞాపకమునకు వచ్చినంతనే నాయకునకు స్మృతి సంభవించెను. ఇంతతో నాతని మతి నశించి స్మృతిమాత్రమే నాటుకొనెను. తరువాత గీతపద్యమునంగల మొదటిపాదమున 'నన్నుగురించి బుద్ధిమంతు లేమందురో కదా' యను వివేచన ముదయించినంత వెనుకనున్న ప్రియురాలి స్మృతి సమూలముగ పెల్లగిల్లి శంకమాత్రమే పాతుకొనెను. పిదప

గీతములోని రెండవపాదమునఁ ముందు వెనుకల నొకపరి కనుంగొనినంతనే 'యెక్కడా! నేనిక నామెను గలలో నైనఁ గానలేన' ను భావము గుదురుకొనెను. అప్పుడు శంక క్షీణించి డెందమునందు దైన్యము కాపురమొనరించెను. అప్పైని గీతకమునందలి మూడవపాదమునందుఁ 'దన చిత్తమునందలి తత్తరపాటు నడంచుకొనుటకై మానసమును చిక్కఁబట్టుకొనును' కాన దైన్యమంతయుఁ జెల్లిపోయి ధృతికలిగి మనసు దిటము నెందెను. ఇంక పద్యములోని తుదిపాదమునందు మున్ను మనమును జెట్టిపట్టిన ధృతి గూడిపించవలె నెగిరిపోయి యేపడుచువాడామె కెంగురాకు పెదవిఁ దమితీరఁ జవిగొని ధన్యుఁడగునో' యను విచారము గాలుపుచ్చెను; అంతటితో నాతని నెమ్మనమున చింత ముప్పిరంబాయెను. ఇటుల నొకదాని వెనుక నొకటిగాఁ బుట్టిన భావమును బుట్టనున్న భావము గిట్టఁ జేయుచుండుటచే నీపద్యమున నొండొంటి కంటువడని భావములు నీరు విప్పులవలె కలసిమెలసి చరించుచున్నవి. కాన దీనిని భావశబలతగా వచింతురు.

ఇచట విపులముగ వివరించిన దృష్టాంతపద్యములఁ దిలకించినచో రసమువలననే కావ్యము జీవించుచున్నదని సహృదయులకుఁ గన్పట్టును. అనేక వస్తువుల కూటమి వలనఁ గలిగిన పానకము గ్రోలురీతిగా విభావాదుల కలయికవలనఁ బుట్టిన రసమునుగూడ నొకటిగానే మనము

ప్రాధాన్యముగఁ జవిఁ గొనుచున్నను గొన్నిచోట్ల విశేషాంశములై తెలుంగు భావము మొదలైనవి పొంగి పొరులుచే చమత్కారాతిశయ మునగా మన సిట్టిదట్టిదని చెప్పలేని సొంపులముంపు పద్యములుగూడ పెక్కులు గానవచ్చుచున్నవి. అట్టిచో భావధ్వని వెలుంగుననందురు. ఎటుల విభావాభాసమువలన రత్యాద్యాభాసములు గలుగునో యటుల విభావాద్యాభాసమువలనఁ జర్వణాభాసము సంభవించును; ఇదియే రసాభాసము. ఇటులనే భావాభాసమును గూడఁ దెలుంగునందురు. రసధ్వనిలోనే రసభావాభాసధ్వని మొదలైనవి చిందుచుండును. ఆ స్వాదమునందు ప్రధానమైన ప్రయోజకాంశము విభజింపఁబడి వేరుగా నిరూపింపఁబడును. ఏకీభవించిన పానకరసమునకును ద్రాక్షారసమునకును భేదము విలసిల్లుచున్నను రసములు వేరు వెలుంగుచున్నదో యారీతినే ఇంద్రియరహితములైన లతాతరునదీశైలాదులకును నింద్రియసహితములైన పశ్వాదులకును గావ్యములలోఁ గామాది వ్యవహారము వర్తించుచున్నది. అచటనే రసభావాభాసములు చెలువారును. ఈ ప్రకారము కావ్యముల రసము ప్రధానమై ప్రకాశించుచున్నను భావశాంత్యాదులకుఁగూడ నొకానొకచో సంగిత్వము లేక ముఖ్యతే రాజువెంటనంటి పెద్దికివెడలు భృత్యులఁబోలెనే చేకూరును. ఇంతకు మున్నసంలక్ష్యక్రమవ్యంగ్యభేదములుగా నుదాహరింపబడిన రసాదిధ్వనుల లక్ష్యములలోనే యలక్ష్యక్రమ వ్యంగ్యవిభేదములైన ప్రబంధ వాక్య పద పదైకదేశ రచనా

వస్తుగతములైన రసాదిధ్వనులకుఁ గూడ లక్ష్యములు గానఁబడును. [illegible] వానిని దిఙ్మాత్ర మిట ప్రదర్శింతుము.

185 క॥ రతికేళిహ్రీతాంబుజగా
ఖతినేత్రద్వయము పాణిపల్లవసంఛా।
దితమై సతిచుంబితమౌ
తృతీయనయనము సదా జయించెడుగాతన్॥

ఇచటఁ బురాణదంపతులై పొలుపారు పార్వతీపరమేశ్వరులు పరమానంద పారావారవీచికల నోలలాడుచు గృహస్థాశ్రమధర్మ మర్మములఁ బరిపాలించుచున్నారు. అట్టితఱి ప్రేమాతిరేకమునఁ బ్రియురాలి వివిధవిహార విలాసముల వీక్షింపనెంచి సర్వజ్ఞుఁడు నయనారవింద ద్వయమును వికసితముగావించెను. అంత నా వేగభరమును మందగింపనోపక సర్వమంగళ తన పాణిపల్లవముల నేత్రద్వితయమును గప్పెను. హర్షపరవశుండైన శంకరుండంతఁ దన తృతీయనేత్రమును గించిదంకురితముగా నొనరించెను. ఔత్సుక్యావేశవివశయై వెలుఁగు భవాని భర్తయొక్క తృతీయనయనమును చుంబనము ప్రసాదించి చూపు నరికట్టెను. అట్టి నేత్రము జయించుగాతమని మహాకవి వచించెను. ఇచట జయించు ననుటవలన సర్వోత్కృష్టమై వెలుఁగునని భావము. అంతియేకాని శోభించునని పలుకవలనుపడదు. సమానములైన నయనముల యుగళీకస్థగనము సమకూరెను. ఇంక దీనికి లోకోత్తర వ్యాపార

జూరావ్రైన పిధానము సంభవించెను. అందుచేత నుత్కృష్టమగు వ్యంగ్యము 'జయించు' నను పదమువలననే ప్రకాశించుచున్నది. ఇంక పద మూపసర్గ నిపాత విశేషణాదులఁ జెలఁగును. వీనిలోఁ గొన్నిటినిట సూచింతుము.

గీ॥ చలితరంభోరు శిఖిపింఛ లులితకేశ
దరనిమీలిత నయనవై యలసిసొలసి
సుంతపురుషాయితమున విశ్రాంతిఁగొంటి
పురుషసుఖంబు లిత్తరి బోధపడెనె?

ఇచట 'సుంత' 'యిత్తరి' యనువానిలో విశేషము గానవచ్చును.

గీ॥ ఎటుల పథికుఁడు ప్రేసల నెడముచేసి
చాలకను లెత్తి నీళులఁ గ్రోలుచుండె
నట్లు ప్రపాబాలికయు సన్నమైన ధార
నింకనుంగడు సన్నమై యింకఁజేసె

ఈ పద్యమున 'నెటుల' 'నటు' నను వానిలో వ్యంగ్యముగలదు.

గీ॥ అందియల చప్పుడొక్కింత యాగినంత
వినఁగవచ్చెను మొలనూలివింత మ్రోత
వలపుఁ జెలికాఁడు రతికేళి నలసిపోవఁ
గామినీమణి మగసేతఁ గవయుఁజొచ్చె

ఇందు 'నొక్కింత' 'వింత' యను పదముల విశేష ప్రతీతికలదు.

1 [illegible] సీ॥ ఆయ్యూరుమీఁది పూఁగుత్తి నొయ్యనొయ్య
నంటుచు మెల్లన కౌఁగిటఁ గదియఁజేర్చి
ముద్దుగొనెఁ బ్రొత్తమూటమి మురువు చూపి
కాముకుఁడు ప్రియురాలిని గవయు లీల

ఈ పద్యమున 'నొయ్యనొయ్యన' యను పదము సొంపుబసింపును.

సీ॥ గోటికొనఁబోటులం గోరుమీటికొంచు
జాజిగాజుల మజిమజి సద్దుకొంచు
మెల్లమెల్లగ నందెలు గల్లురనఁగ
బాలనేలను గాలితో లీలఁ ద్రాయు

ఇచట 'మీటుట' 'సద్దుట' 'ద్రాయుట' యనునవి దుష్టపదములగును.

సీ॥ పల్లెటూరనుబుట్టియు పల్లెటూర
జన సంచరించుచుంటచే హీనమేని
నాగరికముద్రలేకున్న నాగరికులఁ
బఱచునవలీల సతులు లోఁ బఱచుకొందు(రు)

ఇందు 'ముద్ర' 'నాగరికులపతులు' నను వానిలో విశేషమున్నది.

సీ॥ ఆ గుణగణంపువర్ణన
లాగుంబిలిచివచనరచన లాప్రేమంబా

భాగోత్కృష్టాంతాదిరయః
దీనత్వనిషాదానందము వెంపెత్తునంబో

ఇచట 'వర్ణనలు' 'రచనలు' 'ప్రేమ' నామకటచే సౌన్ద్రై
నసంపుగును.

గీ॥ భిక్షగండు నిమ్నవాఘిని ప్రేక్షసేయు
వకనిహితభద్ర ప్రేక్షణంబు బోవెంసల్పి
దాక లోకరంకము చటుకములెంటి
మాడంగూర్చుండి మెతుకులు మెక్కుచుండె

ఇట 'ప్రేక్ష' 'వీక్షణ' యనువాని నుపసర్గంబు విశేషా
ర్థములు.

కం॥ రమణీ కమనీయ కపో
లముల నలందిన పటీరరసలాలసభా
వమునన్ నవనీ పవనీ
సముదితపవనుండు గుండెజల్లనఁజేయున్

ఇందు 'సముదిత' 'జల్లనఁజేయు' ననునవి రసోద్దీపనములు.

గీ॥ జవ్వనులఁగలయూరట జవ్వనమట
మగడుముదుసలియట మధుమాసమంట
ప్రాతసారాయి కైపట బాగుబాగు
కలటకాకున్నె? ప్రాణంబు నిలుపనగునె? 195

ఇచట 'ప్రాత' 'బాగుబాగ' ననవి రసవంతములు.

౧౪౬ గీ॥ గజకలభకుంభయుగళసంకాశ భాసు
రోన్నతములు పీనంబులై యొప్పుచున్న
పాడుపాలిండ్లచే నూపిరాడకున్నఁ
బాపమీయమ పడి నడువంగఁగలదె?

ఈపద్యమునఁ 'బాపు' 'పాపము' లనునవి వ్యంగ్యసూచకములు.

కం॥ అంటుకొనెఁ జంటగో
రింటనుమంబని హసించు ప్రియసఖిమాటల్
వింటు నునుగోటిపోటుల
వెంటనె కడుముద్దరాలు వెదజల్లుఁ జూమీ

'వింటు' 'నునుగోటిపోటులు' 'కడుముద్దరా' లనునవి యీ పద్యమునకు వన్నెఁ దెచ్చుచున్నవి.

కం॥ ఘనజఘనస్తనమండల
వినీలకచభారములను వెలిఁగెడిరమణీ
జనముల రసికచంద్రుల
కనపడవిహ్వలతకూడఁ గమనీయమగున్

ఈ పద్యమునందలి 'వినీలకచ' మనుదానిలో 'వి' యనునది, 'కనపడ విహ్వలతఁగూడ' యనుదానిలోఁ 'కన' 'కూడ' యనునవి వ్యంగ్యార్థ విశేషముల వెదఁజల్లును.

గీ॥ నిదురబడలిక నుడివడు బెదరుఁగులుకు
వెనుకమరలెడు నరగంటివింతతలుకు

చూపుఁజిలుకుచుఁ బ్రియురాలు చూచెనేని
కాముఁడైనను మదినిల్వఁగాఁగలండె?

ఈ పద్యమున 'వింత' 'ఐనను' ననునవి చదువరుల మదిఁ గరంచును.

గీ॥ బాలకా! నీవు రమణిని బాసిచనఁగ
నింటికిటికీలతలుపులనెల్ల దెరచి
బెదరుచూపుల నలుదెసవిసరియామె
పంజరములోని చిలుకయై పరితపించె ౭౨౦

ఇచట 'బాలకా' యనుదానిలోని 'క' యనువర్ణమును 'విసరి' యను పదమును 'పంజరములోని చిలుకయై పరితపించె' ననువాక్యమును విశేషార్థములను వెలిఁబుచ్చుచున్నవి.

కం॥ నీవలపామెం జెందెను
నీవైరమునన్నుఁ జేరె నిన్నేమందున్
నావిధివ్రాతవు బాలక!
వేవికృతులఁజెంది ప్రేమ వెలయున్ గాదే?

ఇందు 'బాలక' యనుదానిలోని 'క' యనువర్ణ మను కంపార్థకమై చెలంగును. నాల్గవపాదము వాక్యగత వ్యంగ్యమును బోధించును.

గీ॥ సరససహకార పుష్పమంజరినిఁగోటఁ
జిదిమిచేరనుంచినటు తనచెంపజేరివి

పామరుఁడు వోవుమన్నష్ట భ్రమర యువకుఁ
డల్లదే! బాలకా! దాని ననుసరించు

ఈ పద్యమున 'నల్లదే' 'బాలకా' యనునవి నాయకుని వివేకశూన్యతను స్త్రీలాభపరాయణత్వమును బయలుపఱచును.

గీ॥ సఖిగృహీతాధరధుతశీర్ష ప్రఘూర్ణ
మానశిరాలకా కులమహితమగుటి
రమ్యపరిమళితరళిత భ్రమరపంక్తిఁ
జలితకమలంపువదనంబు దలచువాఁడ

గీ॥ సరససహకార కుసుమకేసరపరాగ
విసరపరిమళమూర్ఛల దెసలఁ గ్రాల
మధుపమధువిధుర ముదితమధుపతతులఁ
గనఁగ నెవనికిఁ బరితాప గలుగకుండు

వీనిలో రచనామూలకమై వ్యంగ్యము గానవచ్చును.

సీ॥ రాముఁడాతండు ధరాతలమందెల్ల
నెనలేనివిక్రమ గుణగణములఁ
బేరు పెంపులఁ గాంచి వెలుఁగొందుచున్నాఁడు
వసుధ మాభాగ్య విపర్యయమున
నాతని నీవు దేవాదిదేవుని గాఁగ
నించుకేనియు మది నెంచవంటి;
కరకుటమ్ముకటి తాకంగఁ గంటులువడ్డ
తాటిచెట్టుల మేటి తూటులందుఁ
గీ॥ గడువడిఁ జొచ్చి వెడ వెడ వెడలివచ్చి
రివ్వురివ్వను మ్రోఁత నెగ్గెత్తి గాలి

వందివోలెను, స, రి, గ, మ, ప, ధ, ని, స లను
పాడునాతనియశము సొంపారవినుము

ఇంతకుమున్ను రచించిన పద్యముల నొకటియో లేక రెండువిధములైన విశేషములో కానవచ్చును. ఇంక నీపద్యమునం దనేక ప్రకారముల వ్యంగ్యవిశేషము ప్రకాశించుచున్నది. అందుచే దీనిని బహువిధ వ్యంగ్యమని వచింతురు. ఇచట 'రాముడాతండ' నుదానిలోఁగల 'యాతఁడను' దానికి ఖరదూషణాదుల నెందరినో కూల్చినవాఁడనియు' 'ధరాతలమండల్లి' ననుటచే నెచటనో యొక్క మారుమూలఁ గా దన్నిదిక్కుల నన్నిప్రదేశముల యందనియు 'విక్రమగుణగణముల ననుటవలన విక్రమమునకు సంబంధించిన సంధివిగ్రహాదులైన ధైర్యాదిగుణముల సముదాయముచేతనే కాని దోషములవలనఁ గాదనియు రాముఁడు సాటి లేని పేరుప్రఖ్యాతుల గడించి వెలుంగుచున్నాడుసుమా' యని భావము. అట్టి దేవాదిదేవుని నసఁగా మనకు సహజశత్రువులై మెలంగు దేవతలు మొదలైన వారికెల్లరకు మొదటిదైవమనియు నతని గుణగణముల నీవినుమంతయు లెక్కింపకుంటివని తాత్పర్యము. దీనికిఁ గారణమేమని తలంచినచో నది 'మాభాగ్యవిపర్యయము' వలననే సంభవించెనని సమాధానము వచ్చుచున్నది. ఇచట 'భాగ్యవిపర్యయమ' నఁగా దౌర్భాగ్యము వలననియు దౌర్భాగ్యమేకాని భాగ్యము లేకపోవుటచేతఁ గాదనియు నిట చెడుభాగ్యమనుటచే మంచి ఫలము సమకూరదనియేకాని చెడుఫలి

తము సంభవించునని కాదనియు నింక నెవరిదీ భాగ్యవిపర్యయమనినచో నది నీదిగాదు నాదిమాత్రమేగాదు మఱి 'మా' యనుటచే నందరియొక్క దౌర్భాగ్యమనియుఁ దాత్పర్యము. ఆ రాముని పేరుపెంపులు వెలుఁగుచున్నవని తెలుపుట కిటనొక దృష్టాంతము నిచ్చుచున్నాడు. వాయుదేవుఁడు వంశవైఖరి రాముని విక్రమగుణముల స,రి,గ,మ ప,ధ,ని, స లను పాడుచున్నాఁడనుటవలన 'షడ్జాది సప్తస్వరముల రాముని యశోగీతముల నాలాప మొనరించుచున్నాడని తేటపడును. ఏరీతిగా ననినచో 'నేక బాణాహతిమాత్రముననే శ్రేణీభూతమైన విశాలతాల వివరోద్గీర్ణములై వెలివడు సప్తస్వరముల మూలముననే' వాయుభగవానుఁడు దేవాధిదేవుఁడైన రాముని గీర్తించుచున్నాఁడని బోధపడుచున్నది. ఇచట వాలిని జంపఁగలనని రాముఁడు సుగ్రీవుని నమ్మించుటకు నిదర్శనముగ తన పరాక్రమప్రదర్శన మొనరించిన సప్తతాళచ్ఛేద వృత్తాంతము దృష్టాంతముగ స్వీకరింపఁబడెను. అందుచే నీపద్యమున 'నా' 'ధరాతలమందెల్ల' 'విక్రమగుణగణముల' 'మా భాగ్యవిపర్యయమున' 'దేవాదిదేవుని' 'వించుకేసియు' మొదలైన వానివలనఁగలుగు సర్వనామ బహువచన ప్రాతిపదికాదుల వ్యంగ్యము స్పష్టమగుట నిది బహువ్యంగ్యమై చెలంగును.

గీ॥ తరుణవయసున భ్రూరేఖ సరసకళల
మదనచాప సమ్ముఖమునఁ జదివెఁ గాన

చకిత బాలకురంగ చంచలతరాక్షి
సకల లలనల మౌళి వాసంబునప్పు.

ఈపద్యమున వాచకవ్యంగ్యము గానవచ్చును. ఇచటఁ ‘తరుణవయసున’ ననుటవలన నవత్వము ‘మదనచాప సమ్ముఖమున’ ననుటచో సమ్ముఖమున ననుదానిచే నెల్లపుడు నెదుటనుండి చరుచుటవలనఁ బ్రౌఢత్వము చేకూరెననియు, నందువలననే ‘సకల లలనల మౌళి వాసంబునప్పు’ ననుటకు నీనాయికామణి తగియున్నది. కాన నీమెయందుఁ గల సౌందర్యాతిశయము సహృదయులు స్వీయముగ భావించుకొనవలయునే కాని వర్ణింపఁ దరముగాదని సూచింపఁబడెను.

ఈప్రకారముగా నిచట నుదహరింపఁబడని ధ్వనిభేదములకు దృష్టాంతరములఁ జదువరులు స్వీయముగ నూహింపఁగలరు. ఇటుల మున్ను వివరించినవియు రసాదులును గలిసినచో నేబదియొక్క భేదములై విలసిల్లును. వీనినే శుద్ధధ్వనిభేదములని పేర్కొందురు. ఇంక నివియే మూఁడువిధములయిన సంకరభేదములను నొకప్రకారమైన సంసృష్టి ప్రభేదమును గలిసినచోఁ బదివేల నాలుగువందల నాలుగు విభేదములై చెలంగును. శుద్ధభేదములఁగూడఁ గలపినచో మొత్తము పదివేల నాలుగువందల యేబదియైదు విభేదములై వెలుఁగొందు నని కావ్యప్రకాశకారుని మతము. అర్వాచీనులు కొందరనగా సాహిత్యదర్పణకారుఁడు మొదలైనవారు సంకరసంసృష్టి భేదముల సంఖ్యను తగ్గించిరి. మమ్మటాచార్యుఁడు

నుడివినటుల ననుగ్రాహ్యానుగ్రాహక భేదముల వేర్వేరుగా నంగీకరింపక వ్యక్తిభేదమును మాత్రమే స్వీకరించి విజాతీయ సజాతీయములని సంకరము రెండుతెఱంగులు నిశ్చయించిరి. అందుచే వారిమతమున సంకర సంసృష్టి ధ్వనిభేదము లైదు వేల మూడువందల నాలుగుమాత్రమే సంభవించును. ఈసంఖ్యకు శుద్ధధ్వనిభేదములఁ జేర్చినచో నైదువేలమూడు వందల యేబదియైదు మొత్తము ధ్వనిప్రభేదములు గాన వచ్చును. ఈసంఖ్య యెట్లనఁగా; 51 భేదములకును 51 భేదములు కలుగును. కాన వీని రెంటిని గుణించినచో $51 \times 51 = 2601$ భేదములు వచ్చును. ఇంక వీనిని సంసృష్ట్యాది నాలుగుభేదములచే హెచ్చించినచో $2601 \times 4 = 10404$ విభేదములు వెలువడును. ఈసంఖ్యకు 51 శుద్ధధ్వని భేదములు గలపినచో $10404 + 51 = 10455$ విభేదములని మమ్మటాచార్యుని మతము. ఇతరులమతమున నొకటితరువాత నొకటిగా నొకొక్కభేదము సన్నగిలుచుండును. సూక్ష్మముగ వారి గుణకార మెటులనినచో 51 ను 2 చే భాగించినచో 26 వచ్చును. ఇంక 51 ధ్వనిభేదముల 26 చే గుణించినచో $51 \times 26 = 1326$ ధ్వని సంసృష్టిప్రభేదములు సమకూరును. దీనిని 3 చేత హెచ్చించినచో $1326 \times 3 = 3978$ ధ్వని సంకర ప్రభేదములు సంభవించును. ఇంక ధ్వని సంసృష్టి సంకర శుద్ధభేదముల నన్నిటిగూర్చినచో $1326 + 3978 + 51 = 5355$ ధ్వనిభేదములు గలుగును.

ఈ రెండుమతములలో ప్రకాశకారుని మతమే శ్రేష్ఠతరమని ప్రశంసించిరి. ఇచట సంశయమునను సంగాంగిభావమునను నేకవ్యంజకానుప్రవేశమునను సంకరము మూఁడురీతులఁ జెలంగును. ఈ మూఁడుప్రకారములు గాక కలుగు సంయోగమునే సంసృష్టిగా వచింతురు. ఇక పుంద్రక కాంతాధరాదిక్షు రసాదులందు వోలెనే ధ్వని విషయమునఁగూడ హృదయాతాతిశయా నతిశయములు సంభవించుచుండునని కొనియాడుదురు. కావున చమత్కారాతిశయమునే ప్రమాణసూత్రముగా భావించి సహృదయ శిరోమణులు ధ్వని ప్రాశస్త్యమును గణుతించి తత్తద్విభేద విభాగమును నిర్ణయింపవలయును. ఇచట సంకర సంసృష్టి భేదములకొకటి రెండులక్ష్యముల నొసంగి యుత్తమమైన ధ్వని కావ్యవిమర్శనమును విరమించి మధ్యమమైన గుణీభూత వ్యంగ్యమునందలి ప్రభేదములఁ బ్రదర్శింతుము.

గీ॥ ఉత్సవంబున కతిథిరైయుంట నీదు
భార్యచే నెన్నొమాటలఁ బడి వరాకి
యింటివెనుక పంచాదిలో నేడ్చుచుండె
దేవరా! యామెనోదార్పఁ బోవుమయ్య

ఇచట 'దేవరా' యను సంబోధనమువలన 'నోయుందగాఁడా!' యనికాని ఓబావా! యనికాని యర్థముసెప్పనొప్పును. రెండవ యర్థమునందు బావకును మరదలకును నొక్కొకరిపై నెంతయోకొంత మక్కువ వీలుగానున్న వేళల

నేచాటుమాటుగనో ప్రచురమగుచుండెననియు వారిచేరిక లోక రిద్ద కెవరికో కొంచెము ప్రకటనమాయెననియు సరసమతు లూహింపవలయు. ఒకానొకపండుగపేరిట నామెను తనయింటికి పేరంటముపిలచి మగని గుట్టు నెఱింగినభార్య తరిదొరకెనని తోటికోడలను సూదులవంటి సూటిపోటిమాటల నెకసక్కె మాడి గేలిసెను. ఇదియంతయు గురుతించిన పొరుగుటిల్లాలు మరదలి పైకరుణనించి యామెకు జరిగినపరిభవమును బావకు నెఱుకపఱచెను. ఇచట 'వరాకి' యనుటవలన పాపమామె దీనురాలనియు 'నందుచేఁ దప్పక దయదలచవలసిన' దనియు తాత్పర్యము. ఆమె యెచటనున్నదో యనినచో 'నింటి వెనుక పంచాదిలో నేడ్చుచుండె' ననియు కాన నంతయు వెనుదీయక 'యామె నోదార్పఁబోవుమయ్యా' యనియుఁ బొరుగుటిల్లాలు బావను బ్రతిమాలుచుండెను. ఈ పద్య మున 'నోదార్చుట' యుపభోగలక్షణమై యర్థాంతరమున సంక్రమించుచున్నదా? లేక యనురణనన్యాయమున నుప భోగమునకు వ్యంజకమగుచున్నదా? యను సంశయము గలుగును. మొదటిపక్షమున శుద్ధసాధ్యవసాన లక్షణయు రెండవపక్షమున పదప్రకాశమైన యర్థశక్తి మూలధ్వనియుఁ జెలంగును. ఈ తీరున నిది యవివక్షితవాచ్యమా? కాక వివక్షితాన్యపరవాచ్యమా యనుట స్థిరపడకుండుటవలన నిచట సందేహసంకరము సంభవించుచున్నది. రెంటనుఁ గూడ నుపభోగమే తాత్పర్య పర్యవసానమగుటచే సందే హము దోషముగా నెన్నబడదు.

సీ॥ సున్ననై నల్లనై వన్నెలఁ బూతలఁ
దొలుకారు మబ్బులు గలయనలది
మన్కువఁగూరి సల్లిక్కుల మింటబా
రులుగట్టి బెగ్గురుల్ వలపు దెలిపి;
చల్లనిగాలులు మెల్లమెల్లగ వీవ;
నీలమేఘములకు నెయ్యురైన
నెమళులు చెలరేగి తమిమీరముదమున
పాటల నాటల నీటుగుల్క.

గీ॥ దిటముగా నుండుఁగావుత; కటికగుండె
నాఁడ! రాముఁడ నేను సర్వముసహింతుఁ;
గట్ట! వైదేహి యేమి కాఁగలదొ యింక?
సక్కటా! దేవిరో! ధీరురాలవగుము.

విరహవేదనాదోధూయమానమానసుఁడైన శ్రీరాముని విలాప మీపద్యము. ఇందు మొదటినుండి తుదివరకు ప్రతిపదము ను ప్రతివర్ణమును బ్రతీయమానార్థ ప్రభావమునఁ బ్రకాశింపఁజేయును. అందును విశేషముగఁ 'దొలకరిమబ్బులు మింటఁ గలయఁ నలదుటయు, నీలమేఘములకు నెయ్యురైన నెమళులు తమిమీరఁ బాటలనాటల నీటుగుల్క దిటముగా నుండుటయు' 'రాముఁడనేను సర్వము సహింతు' ననుటయు 'నక్కటా! దేవిరో! ధీరురాల వగు' మనుటయు సహృదయ శేఖరుల తలలూపఁజేసి కన్నుల నీరునించి మానసములఁ గరంచఁ జాలుననినఁదో స్వభావోక్తియే కాని విశేషోక్తి గాదు. ఇచట 'కలయనలదుట' నీలమేఘములకు నెయ్యు'రనుటచే నత్యంత తిరస్కృతవాచ్య సంసృష్టియు మఱియు 'రాముఁడ

సేను సర్వేశుఁ సహింతును' అనుటవలన నర్థాంతర సంక్రమిత వాచ్య ధ్వనుల కనుగ్రాహ్యానుగ్రాహక భావమున సంకరమును 'రాము' పదమున నేకవ్యంజకానుప్రవేశమున నర్థాంతర సంక్రమిత వాచ్య రసధ్వనుల సంకరమును సంభవించును. ఇటులనే మిగిలినవియుఁ దెలియనగును.

షష్ఠ కుసుమము

—:o:—

మధ్యమకావ్యముగా గణింపఁబడిన గుణీభూత వ్యంగ్యమును సాధారణముగ నెనిమిది విధములఁ గావ్యలక్షణ విధాతలు నిరూపించిరి.

అవియేవనఁగా 1 అగూఢము 2 అపరాంగము 3 వాచ్యసిద్ధ్యంగము 4 అస్ఫుటము 5 సందిగ్ధప్రాధాన్యము 6 తుల్యప్రాధాన్యము 7 కాక్వాక్షిప్తము 8 అసుందరమును. ఇచట నగూఢమనఁగా నతిస్ఫుటమని భావము. కావున ననతిస్ఫుటముగాఁ బద్యము వెలుఁగుచున్నపుడే దానిని ధ్వనికావ్యమందురు. అందువలననే కామినీ కుచకలశము కైవడి కావ్యము గూఢముగా నున్నపుడే చమత్కార జనక మని సహృదయవతంసులు నుతింతురు. ఇచట గూఢమనఁ

నొంచెము గూఢమనియే సరసజనసమ్మతము. దీనికి నిదర్శనముగఁ బ్రాచీనశ్లోక మొకటి కానవచ్చును.

శ్లో॥ నాంధ్రీపయోధర ఇవాతితరాం ప్రకాశో
నో ఘూర్జరీ స్తన ఇవాతితరాం నిగూఢః
అర్థో గిరామపిహితః పిహితశ్చ కశ్చిత్
సౌభాగ్యమేతి మరహట్ట వధూకుచాభః

ఈ శ్లోకమునంగల భావం బుపలక్షించియో కాబోలు నాంధ్రకవితా పితామహుండైన యల్లసాని పెద్దనామాత్యుండు దీనింబోలఁగల యభిప్రాయమును బరిహసింప నెంచినను, గీర్వాణవాణీమహాకవి యూతంగ మాంధ్రపురంధ్రీరత్నముల కారోపించిన దోషలేశము నాంధ్రభాషా మహాకవిమత్తేభము ద్రావిడాంగనామణుల కాభరణప్రాయముగాఁ బ్రసాదించెనని క్రిందిపద్యమును దిలకించినంతనే రసికాగ్రేసరుల మానసవీథుల గోచరింపక మానదు.

చ॥ ఘనతర ఘూర్జరీకుచయుగక్రియ గూఢము గాక ద్రావిడీ
స్తనగతిఁ దేటగాక యరచాటగు నాంధ్రవధూటి చొక్కపుం
జనుఁగవలీల గూఢతయుఁ జాటుతనంబును లేకయుండఁ జె
ప్పినయదిపో కవిత్వమనిపించు నగిం చటుగాక యుండినన్.

కావుననే యుత్తమమైన ధ్వనికావ్యమునందు

క॥ సగము చనుంగవ వెలినిడి
సగము చనుంగవను పైటచాటున నిడి క్రొం

జిగిబిగువు సొగసువగలను

జగములఁ గరఁగించి పలుకు చానరమించుణ్.

అని చెప్పనొప్పును. దీనివలన రసాస్వాద లాలసులును జన్మాంతరవాసనాయోగ్యులునై మెలంగు సహృదయసార్వభౌములకు వాణీరమణీ శిరోమణి వాచ్యార్థమను స్తనాభోగ సౌందర్యాతిశయమును వెలిఁబెట్టి దాని ప్రతీతిసమాలమునవే లోలోననే పొంచియుండి దాగుడుమూతలాడుచుఁ దళుకులొలుకుచున్న వ్యంగ్యార్థ కుచకలశ లావణ్య సర్వస్వము నించుకించుక చవులూరఁ జూపుచు జాణలమనముల గరఁచుననని తేటపడును. కావునఁ గామినీకుచ కలశన్యాయమున సహృదయైక వేద్యమైన వ్యంగ్యమునే ధ్వనిగా సంప్రదాయవిదులు వ్యవహరింతురు. దీనికి భిన్నముగా మధ్యమకావ్యమై చెలంగు గుణీభూత వ్యంగ్యప్రభేదముల సన్నిటిలోను వ్యంగ్యము వాచ్యము నపేక్షించుటచేతను జమత్కారకారి కాకుండుటవలన దానికీపేరు లభించెను. వాచ్యవ్యంగ్యములుగలసియుండుటచేతను వాచ్యముప్రధానమై వ్యంగ్యమప్రధానమై వర్తించుచు వాచ్యమునకు సొంపుగూర్చుటచేతను దీనిని మధ్యమకావ్యముగ నిశ్చయించి గుణీభూతమని పిలువఁజొచ్చిరి. సరసులుగానివారికిఁగూడ తెలిసినచో నగూఢమందురు. రసాదు లెచట వాచ్యమునకు వన్నెఁగూర్చునో దాని నపరాంగమందురు. సహృదయులకుఁ గూడ శ్రమపడినఁగాని తెలియరానిదాని నస్ఫుటమందురు. మిగిలిన

భేదములన్నియు ననుభవము వలననే తెలియఁదగినవి కొన్నిటి నుదాహరింతుము.

1 అగూఢము.

గీ॥ నాటినాటికిఁ దా నలవాటుపడుట
కేటి యెడబాటు సైరింప ఘాటిగల్గు
నెదుర రాకున్నఁ గలయిక నింక నొక్క
నిముసమేనియు సైరించి నిలువవశమె?

ఇచట నొక నిముసముగూడ సైరింపశక్యము గాదని తేలుపడుచున్నది. కాన నిది సంక్రమితవాచ్యమై యభిమత కార్యసిద్ధికిఁ బ్రోత్సహించును.

గీ॥ చికురభరమును జీరాడఁజేసి పత్రి
వల్లులఁ గలంచి పిఱుదుల నల్లనంటి
మెడబిగియఁబట్టి చందోయినడుమఁ బోడిచి
వెల్లువ వధూటులంగూడెఁ బ్రియునిలీల.

ఇందు సంయోగ మచేతనపక్షమున బాధితమగుటచే నిది యత్యంత తిరస్కృత వాచ్యమును; వ్యంగ్యము వాచ్యమునకు శోభఁ గలిగించుటచే గుణీభూతమునై చెలంగును.

గీ॥ కారుచీకటి గ్రమ్మను కటికరేయి
మగని నెడబాసి యుత్తరిఁ బొగులుచుంటి

నింటనెవ్వరు లేరెరి యిప్రుడు నాకుఁ
జెడుగు రానట్లు తెరువరీ! నడచుకొమ్ము.

ఈ పద్యమునందు స్వయందూతిక జారునకు నిజావసరమును దెలియఁజేసి సురతము నెపమున ననుభవించి సుఖింపుమని సూచించును.

2 అపరాంగము.

క॥ అతిశయ రశనోత్కర్షిగ
సతతము నాభ్యూరుజఘన సంస్పర్శనియుక్
రతినీవీమోచని యా
న్నత పీనస్తన విమర్దనంశకరమే.

తెగిపడిన భూరిశ్రవుని చేతినిఁగాంచి వాని భార్యలిట్లు విలపింతురు.

గీ॥ క్షీరసాగరకల్లోల లోలలోచ
నలవిలాస వికాసము ఁలరెనేని
సారమేమియులేని సంసారమెల్ల
కాలమున్ సారవంతమై కానుపించు.

ఈ పద్యమున శాంతము శృంగారమునకు నంగమై వెలఁగును. ఇచట శృంగారము కరుణకు నంగమై వెలంగును.

సీ॥ కురులు సున్నగదువ్వి కొమరొప్ప ముడివైచి
కంచుకం బెడలించి కడగనుంచి
తనమేని నునుకాంతి కెనయైన తొగరంచు
వలిపెంపు మేలు దువ్వలువ దాల్చి

కచభార కుచభార కటిభారములచేత
నడుగులఁ దడబాటు పొడముచుండ
చెలికత్తియలతోడఁ జెలఁగి సల్లాపముల్
సలుపుచు జలకేళి సలుపుకొంచు
గీ॥ పాణితలమందుఁ దారిదును బట్టిపట్టి
తొడరి భావినీశులనెల్ల తోడితోడి
మేనఁ గుమ్మరించుకొనెడు మెలఁత సొబగు
కొల్లగొనఁ జెన్నె చూపర యుల్లమెల్ల?

ఇచట సాహసము వాచ్యమున కంగమై కానవచ్చెను.

సీ॥ వలపుచూపులతోడ వలుదపాలిండ్లతోఁ గలకలనవ్వు మొగంబుతోడఁ
బాలబుగ్గలతోడఁ బవడంపు మోవితో మేలిమి మిసమిసల్ మేనితోడఁ
గెంపులరైకతోఁ గెంజాయ చీరతో మేలిహొంబట్టు రుమాలతోడఁ
గలువకేని పదారు కళలు రూపము దాల్చి వచ్చెనేమోయన బాలలీలఁ
గీ॥ 'గారు' పైనెక్కి 'బీచిషికారు' కేగుఁ
గటకటా! యామె 'మోటారుకారు' లోని
'సీటు' నైనను గానైతిఁ జింతదక్కఁ
కపురపుటనంటి బోదెల కళుకులొలుకు
తొడల రాపిడి హాయి చెందుదును గాదె.

ఇందు భావాభాస మంగమై చూపట్టును. మొదటి భాగమున రక్తురాలుగాని కాంతవిషయమై శృంగారమును, తుదిభాగమున రతిరూపమైన యాభాసమును, మొత్తము పద్యమునందు నాయికామణియందు నౌత్సుక్యాతిశయము నామె చేకూరదను నిర్వేదము పిదప నచేతనమైన 'సీటుగా

నైనఁగా నోచనైతినిగా యని నాయకుని దైన్యము గుణీభూతమై కానవచ్చును.

గీ॥ ఇచ్చవచ్చిన మచ్చున నేగువాని
వలపునుగ్గులు వినఁబోని చెలిమికాని
మన్ననలఁబొంద నో వెఱ్ఱి మానసంబ
మింట్రితోవను దిరుగాడు చుంటివేల?

ఇచట వియోగరూపమైన భావశాంతి గన్పట్టును.

౨౭౨ గీ॥ ఇంటిలోఁగల సొత్తెల్ల మంటఁగలసి
పోయినను నాదుహృదయంబు హాయిఁజెంద
నేఁడనఁ; సూడిగాలిన వేళఁగుండ
నిచ్చుచో వానిచేయి నాచేయిదాఁకె.

ఇందు సంయోగరూపమై భావశాంతి చూపట్టుచున్నది.

గీ॥ జలకమాడిన సనువుచే మలినమైన
జాలవలయంబునంగల జాలకముల
సన్ననా చిన్నిపుల్లచే చక్కఁపఱచి
చెప్పు మెవని కృతార్థతఁ జేయఁగలవో?

ఈపద్యమున నాయకుని భావోదయము సూచింపఁబడెను.

గీ॥ సుభగ! దాక్షిణ్యభావంబు చూపువంక
వచ్చినంతనె మదిలోనివంతలుడిగె

నింక ననుకూలభావంబు నెఱమిఁ గాంచు
వనితలసుఖంబు వర్ణింప వశమె నాకు?

ఇచట నాయికామణికిఁ గల భావోదయము వ్యక్త మగును.

క॥ గరగరని యెండ వేడిమి
నరయ శరీరతలలీన మగు ఛాయయుఁ దా
వెరచున్ గదలఁగ ననుమా
తెరువరి! నీ వేల సుంత తీరికగనవో?

ఇచట తెరువరిని జూచినంతనే చలివేంద్రిలో నీరు పోయుచున్న కామినీమణి కాతనిపై గూరిమియు నింతనడి వేసఁగిని నాపథు! ప్రయాణ మొనరించుచున్నాఁడుగదా? యను విచారమును రెండును గలుగుటచే నిందు భావసంధి విలసిల్లును.

గీ॥ నాక జీర్ణజ్వరంబు క్షీణతను జెందుఁ ౨౨౪
జెందకుండుదు నీకు నా చింతయేల?
సుందరా! సుఖపృచ్ఛక! సురభిగంధ!
వలదు; గంధత నన్నంట వలదు; వలదు.

ఈ పద్యమునందు ఖండితనాయిక యీర్ష్యాలాపము లాడుచు నాయకుని దౌష్ట్యమును బ్రకటనచేసి వానికిఁ దన

యందు దయగలుగునట్లొనరించి తాను సంతోషము నొందు చున్నది. అందుచే నీపద్యము స్థూలదృష్టికి భావసంధికి దృష్టాంతమైనను సూక్ష్మదృష్టి వీక్షించినచో నిందు భావ శబలత గూడఁ గానవచ్చును. ఇచట ‘నజీర్ణజ్వరము’ నుట వలన ‘నీవురిచ్చేయుదువని తలవాకిలి నిల్లుగట్టుకొని తెల్లవారు దనుక వేచియుండుటచే నిదురలేమిఁ దినిన తిండి జీర్ణము గాక యజీర్ణజ్వరము గలిగె’ ననిభావము. కాన నాజ్వరము తగ్గును. తగ్గకుండును; నీకు నాచింతయేల యని నాయికయే ప్రశ్నించెను. ఇంక రెండవసగమున ‘సుందరా!’ యనుటచే ‘నినువలచినవారు వేనవేలు గలర’నియు ‘సుఖపృచ్ఛక యనుటచే నీవు నలుగురిచే నిందపాలు గాకుండుటకు మాత్రమే నాసుఖమునుగూర్చి యడుగుచుంటివ’నియు ‘నీవు కేవలము సుఖపృచ్ఛకుఁడవే కాని సుఖదాయకుఁడవు కావని’యు ‘సుఖ సంధాయకుఁడవైనచో నన్నీరీతి నుపేక్షచేసి పెఱవనితలతో మురిపెంపుసిరుల మునిఁగి తేలుచుండవని’యు ‘సురభిగంధ’ యను సంబోధనమున ‘నీవిప్పుడే వారి బాహుపాశముల దృఢ బంధనముల నించుక సడలించుకొని నాసుఖము నడుగుటకై వచ్చితి’ వనియుఁ దాత్పర్యముగలదు. నాల్గవపాదమున ‘వలదు గంధిత నన్నంటవలదు; వల’ దనుటవలన ‘నీవైన సుఖముగ నుండుము. నీవునన్నుఁ దాకినచొ నాజ్వరమువాసన నీకు సోకవచ్చును. నీవారోగ్యవంతుఁడవై మెలంగినచో నేను జీవించియున్నంతవరకు నీ సుందరవదనారవింద సందర్శన భాగ్యమైన నాకపుడపుడు లభించుచుండు’ నను వ్యంగ్యార్థ

మునకు ప్రీతికలుగును. మఱియు నిటనొక విశేషము.
ఇచట 'నన్నంటవల' దనుటవలన 'నాపురాకృత ఫలమువలన
నాకు నీసంభోగసౌఖ్యము సమకూరదాయె! ఇపుడు నీవు నన్నుం
దాకుటవలన రోగవీక్షితుండ వైనచో నాకతమున నీకొఱ
కెందఱు సుందరీమణులుగుందుదురో! ఆకోల నాకలవిలేని
వియోగదుఃఖమును ముందు పుట్టువునం గూడం గలుగం జేయును.
అట్టి కష్టపుకార్యమున కేనొడిఁగట్టలేను. ఇట్లయినచో ముందు
పుట్టువునందైన నీపొందు ఘటించి నేను సుఖమును భవింతును.
కాన నిను బ్రతిమాలెద.' నీవు నన్నంటవలదను విశేషమును
నీవాచ్యము వ్యక్తపఱచును.

గీ॥ పాంథుఁడా! విను స్కంధాగ్నివలన వనము
గ్రామము తృణాగ్నివలన రక్షణము నొందు
నగరమందు వసించెడి ముగుదఁ గాన
శీతవాతపరంపర భీతిచెందు. ౬౬౫

ఇచట దూతికాముఖమున భావసంధి సంభవించును.
అడవులలోనున్నవారలు నెగళ్లమంటలచేతను, పల్లెలలోనివారు
గడ్డిమంటలచేతనుం జలిగాచుకొందురు. పట్టణమున కట్టెలు గడ్డి
మెండుగా నుండవు. ఇరుగుపొరుగువారిచ్చిపుచ్చుకొను
బుద్ధిగలవారు గాకుంటచే నిప్పైన దొరకదు. కావున పాపమీ
చిన్నపిల్ల పరితపించుచున్నది. ఓ బాటసారీ! నీవైన నీమె
మదిఁగల బెదరుడిపి చలిపోవు ప్రయత్న మొనరింపుమని
దూతిక పాంథున కుపదేశించుచున్నది. ఇచట ప్రాసవిత

ర్కములకు బోఁబడి గట్టుచేరకున్న వారికి దూతిక హితోపదేశము పెనుతెప్పయై కాపాడెను.

సీ॥ మనఁబొందు నెవ్వరైన కనుఁగొందురే మొకో! వెంటనే చపలుఁడా వెడఁదబొమ్మ
తొందరపాటేల జెందుచునుంటిని? కన్యాలలామను గానె నేను?
చిటికెనేపైన నీచేయూతనొసఁగుమ యక్కటా! నాకెట్టి చిక్కుగల్గె
కూడనికార్యమే జాడఁజేయుచునుంటి? వెందుబోవుచునుంటి వీవటంచు

గీ॥ వసుమతీపాలకా! వనవాసవృత్తి
మనెడి నీ వైరిరాజకుమారి కూర్మి
కుసుమ కిసలయఫలములఁ గోయువేళ
వలపుఁ జెలికానిఁ గన్గొని పలుకుచుండె.

ఈ పద్యమునందు క్రమముగా శంక అసూయ ధృతి స్మృతి శ్రమము దైన్యము విబోధము ఔత్సుక్యములను నెనిమిది భావముల శబలత గానవచ్చును. ఈ భావశబలత రాజవిషయమైన రతిభావాంగమై చెలంగుటచే గుణీభూత వ్యంగ్యమై ప్రకాశించును.

ఇటుల గుణీభూతములైన రసాదులే రసాద్యలంకార వ్యపదేశమున వెలుఁగుచున్నవి. గుణీభూతమైన రసము రసవదలంకారము; భావము ప్రేయము; రసభావాభాసములు నూర్జస్వి భావశాంతి సమాహితాలంకార మనఁ జెలువొందును.

అంతియేకాని భావోదయాదులిటుల వ్యవహరింపఁబడవు. ఏమనలకీ మాట చెప్పవలయుననినచోఁగొందఱు భావోదయము, భావసంధి, భావశబలతలను గూడ ప్రత్యేకాలంకారములుగఁ బరిగణించుటచేతనే. ఇంకనిచట నుదాహరింపఁబడిన పద్యముల ధ్వనిగుణీభూత వ్యంగ్యభేదములందు, ధ్వని భేదములు, గుణీభూత వ్యంగ్యభేదములు, నలంకార భేదములు, సంకరసంసృష్టి విభాగములుగూడ కొన్ని చెలఁగును. వానిలో గొన్ని చోట్ల నలంకార ధ్వనులును మఱికొన్ని చోట్ల రసాదిధ్వనులును జెలువారును. ఇటులనే గుణీభూత వ్యంగ్యమునఁగూడ ప్రాధాన్యతను గణించి వ్యవహరింపవలయును. ఎచటనేది ప్రధానమో దానినా పేరఁబిలువవలయును. చమత్కారాతిశయమే ప్రాధాన్యము. ఇది సహృదయ హృదయైకవేద్యమే. వాచ్యాంగభావమున శబ్దశక్తిమూలమైన లక్ష్యక్రమగుణీభావము.

సీ॥ కాంచనమృగతృష్ణ కన్గవఁగప్పఁగ ౨౩౯
సంచరించితి జనస్థానమెల్ల।
కన్నీరు మున్నీరుగఁగార వైదేహి
యంచు నెల్గెత్తి వచించినాఁడ।
ఘుటియిల్లెఁగాన లంకాభర్త వదనప
రీపాటిమూర్ఛనరీతిఁదలఁప।
విధివిరామము లేక విసివివేసారఁగాఁ।
దుదకు రామత్వంబు దొరకెఁగాని।
గీ॥ కుశలవసుతాధిగమము చేకూరకుంటఁ।
గోర్కెతీఁగలు ఫనలెత్తి కొనలుసాగి।
నలుదెసలు ప్రాకఁగా లేదు; నాకు నింక।
కటకటా! లేశమేని సౌఖ్యంబుగలదె?

ఈపద్యరాజము, దారిద్ర్యదేవతా దరహాసాంకురముల కాలవాలమైన కవిసార్వభౌముని పరిదేవనముగా నొప్పును. ఈ పద్యమునందలి పై నాలుగు పాదముల వలన నాతనికి రామత్వంబు పరిపూర్ణముగాఁ బ్రాప్తించెను. కాని గీతములోని భావము వలన నాతని భాగ్యపరిపాకము చదువరులకు విశదమగును. ఇందు కవిచంద్రునకు మహానువంతులు రామునితో సాటి చేకూరెను. ఈ సంగతి కవీంద్రుఁడు స్వముఖముననే మన కెఱుక పఱచుటంజేసి వాచ్యత సిద్ధించును. దాని కంగముగ శబ్దశక్తిమూలమనరణనరూపమై రెండవయర్థము తెల్లమగుచున్నది. మాయా బంగరు లేడియై మారీచుఁడు గానవచ్చుటచేఁ గన్నులు మూసికొని పోయి రాముఁడు దండకారణ్యమెల్లఁ దిరిగెను. పసిడిని వెదకుటకనగాఁ బ్రతిమాలి సంపాదించుటకై, పేరాసగొని కవిరాజు జనులున్న చోట్ల నెల్ల ననఁగా పల్లెల పట్టణముల వెంట దిరిగెను. ఇచట 'కాంచన మృగతృష్ణ' 'జనస్థానము' లనునవి, శ్లేషమూలకములై విలసిల్లును. కన్నుల వెంట నెడతెగక నీరుగారఁ రాముఁడు 'వైదేహీ' యని గొంతెత్తి పిలచెను. ఇచట కవి, తాను గనినవారి నెల్ల 'వై'=నిశ్చయముగా, 'దేహీ'—ఒసఁగుము, అని బిగ్గరగా నరచెను. రామునకుఁ దలప నలంకా భర్తవదన పరిపాటి మార్గణరీతి ఘటించెను. అనఁగా రాముని మార్గణములు లేక బాణములు, లంకాభర్త లేక రావణుని వదన పరిపాటిని భొందెను. లేక మొగములకు దాకి వాని తలల ద్రుంచెను. ఇచట కవికిఁ దలప నలంకా

భర్తృవదన పరీపాటి మార్గణరీతి ఘటించెను. అనఁగా సీతసి యాచనాలాపములు కాభర్తలులేక కుత్సితులైన రాజులు, వదనపరిపాటి లేక నేడిచ్చెద, రేపొసగెదనను మిథ్యాభాషణములు గాఁ జెలువొందెనని తాత్పర్యము. అందుచే నిటుల విసివి వేసారఁగాఁ దుదకు రామత్వ మీతనికి దొరకెను. ఇంతవఱకే కవికిరామునకును సమానము వర్తించును. వీరిరువురిశ్రమకును సంభవించిన ప్రతిఫలమునం దిసుమంతయుఁ బోలిక గన్పట్టదు. రామునకు కుశలవ సుతాధిగమము చేకూరెను. ఈ కవిపుంగవున కది లభింపలేదు. అనఁగా రాముఁడు రావణుని చంపి సీతను గొనివచ్చిన పిమ్మట నాతనికిఁ గుశలవులను సుతులు గలిగిరి. ఇంక కవివిషయమున దుర్మార్గులైన ప్రభువులకు 'నవరసభావాలంకృతకవితాగోష్ఠి' రవంతయు రుచింపకుండఁజేసి వారి, లధరము గదలియుఁ గదలక మధురములగు 'బాస' లుపచరించిన కతమున, కుశలవసుతాధిగమము సేకూరకుండెను. అనఁగా సీతనికి గాసువీసములేమియు నరచేతఁబడలేదు.

అర్థశక్తిమూలాంగ భావమైన వాచ్యము.

గీ॥ రేయి నాలుగుజాములు రాయుకతన ౧౨౪
విరహమున వాఁడి వత్తులై వేఁగుచున్న
తామసాలవేడికోలుకై తనుతరాంగి
పాదపతనంబుసల్పెడు భానుఁగనుము॥

ఇచట రవి పద్మినీ వృత్తాంతమునందు నధ్యారోపణమై నాయక నాయికావృత్తాంత మర్థశక్తిమూలవస్తురూపకమున జెలువాఱుచున్నది. సూర్యోదయ వర్ణనరూపమునఁ దన నేరముస్వల్పమని నాయకుఁడు నాయికామణికి సూచించుచున్నాఁడు.

వాచ్యసిద్ధ్యంగము ఏకవక్తృకపదవాచ్యాంగము.
ఏకవక్తృకవాచ్యాంగము అన్యవక్తృకశబ్దవాచ్యాంగము.

గీ॥ భ్రమయు, నరతియుఁ, మానసాలసత ప్రళయ
గరిమ, మూర్ఛయుఁ దను, సంగకములపీడ,
మరణముఁ, గల్గఁజేయుఁగా విరహిణులకు
జలదభుజగజ ప్రబల విషంబు సతము॥

ఈపద్యమునందు వివరింపఁబడిన భ్రమ, యరతి, యలసహృదయత, ప్రళయము, మూర్ఛ, తమము, శరీరపీడ, మరణములను నెనిమిది యవస్థలును, విషపానమొనర్చిన వారికీని లేక పాముకఱచినవారికిఁ గ్రమముగా సంభవించును. ఇచట ప్రబలవిషమనుటచే హాలాహలము లేక కాలకూటమని తాత్పర్యము. జలదభుజంగమను రూపకమువలనఁ బ్రకృతముగాని గరళము లేక కాలకూటము సూచింపబడుచున్నది. అందుచే నిందు వ్యంగ్యము వాచ్యసిద్ధము. లేనిచో జలదమునకు భుజగత్వము సంభవింపక పోవుటచేత, పామువంటి మేఘమని పూర్వపదార్థప్రధానమైన యుపమిత సమాసాశ్రయమున నుపమాలంకారమునకు నాపత్తి చేకూడును. కాని

వ్యంగ్యముకన్న వేరుగా సద్వ్యవసితమైన జలమునందు భుజగత్వము నకాపత్తి యుండుటచే, నుత్తరపదార్థ రూపకసిద్ధి గలదని భావించవలెను. ఇది శబ్దశక్తి మూలోపస్కారకారకమైన ధ్వని. ఇచట నల్లనిదనముచేత మేఘములకు భుజగత్వసిద్ధియు, విషము అనఁగా జలమునకు గరళరూపము సిద్ధించునని చెప్పినచో నుత్తమము.

గీ॥ కలహమధ్యమునన వినిర్గతములగుచు
సుజన కర్ణశ్రుత రహస్య సూచకము
హృదయమున జీర్ణదశ సద్వ్యంప జీవ
మెడలఁగా దాని నగ్ని దహించుసుమ్ము. ఓపిం

ఇచట దూతిక విశ్వాసకథనమునకై నాయికను ప్రోత్సహించుటచే నిందలివ్యంగ్యము వాచ్యమున కంగమైచెలంగును.

అన్యవక్తృకవాచ్యాంగము

గీ॥ గాఢరోషదూషితమైనఁ గాని సుజను
వదనమున సుప్రియంబులు వచ్చులోకు
రాహుముఖ గహ్వరంబునఁ గ్రాఁగుచున్నఁ
జంద్రకిరణంబు లమృతవర్షంబె కురియు.

కృతాపరాధుఁడై భీతిలిన నాయకుని యభిముఖునిగాఁ జేయ దూతిక పలుకుటవలన నిది యన్యవక్తృకమై వాచ్యాంగముగా భాసించును.

సీ॥ "పోయివచ్చెద నేను; పోవఁగా నచ్యుతా!
చెలిమి మీరఁగ నాకు సెలవొసంగు
కండోయివిందుగాఁ గాంచినమాత్రాన
డెందమేచందానఁ గందళించు
ఒంటిపై కాలముఁగెంటు పేదలఁజూచి
పనిలేని పనిగాఁగఁ బల్కఁజెల్లు
నే?" యంచు పిలుపుల నీటులుగుల్కుచు
సన్న సన్నముగాఁగ సరసలీల
గీ॥ విన్నబాటున తడబాటు వన్నెలొల్క
గోపికల్ బిగ్గఁగౌఁగిలిఁగూర్చి తేర్చి
మేన పొరిపొరిపులకల నూనివెలుఁ
చిన్నివెన్నుఁడు మిమ్ము రక్షించుఁగాత!

ఇచట 'నచ్యుతా' ది పదములవలనఁ గలుగు వ్యంగ్య మంతయు 'పిలుపుల నీటులుగుల్కుచు' అను వాచ్యమునకు వన్నెఁగూర్చుచున్నది. ఈపద్యమున గోపిక కొంతభాగమును, మిగిలినభాగమును కవియు పలుకుటచేత దీని నన్యవక్తృకమని కొందరందురు.

అస్ఫుటము.

గీ॥ కాంచకుండినఁ జూడంగఁ గాంక్షగలుఁ
గాంచినంతట సెడబాటు కించవొడము
వనితరో! నిన్ను గాననివారు గాంచు
వారలుంగూడ సుఖమును బడయలేరు.

ఇచట నదర్శనవియోగ భయములు రెండును లేకుండు నట్లు సేయుమని క్లిష్టవ్యంగ్యము.

క॥ మనసుఁ హరించు గాంచఁ
గనులున్న ఫలంబువోవుఁ గాంచనియెడలఁ
మనుఁదీగబోణి చెలువము
గనినఁ గనకున్న సమముగా వంచితులే.

పై పద్యములోని భావమే భంగ్యంతరముగా వచింపఁబడెను.

గీ॥ తవిలి దీర్ఘోష్ణ నిశ్వాస తప్తమగుచుఁ ౭౩౯
జెలగి బాష్పసలిల పరిషిక్తమగుచుఁ
గలికి యధరంబు నీవియోగమ్మునఁజేసి
దారుణశ్యామశబలవ్రతంబు దాల్చె.

ఈపద్యమునందు శ్యామశబలవ్రతమనఁగా నెండలో నెండుటయు వానలో నానుటయునని తాత్పర్యము. అటుల తపమాచరించినచోఁ గోరికలీడేరునని పెద్దలు పల్కుదురు. ఆ నుడులాలకించి పాపమీ బాలికామణియొక్క బింబాధరము నీమధురాధర సాంగత్యము నభిలషించి నిశ్వాసముల వేడిమి నెండుచు బాష్పవారిదడియుచు ఘోరవ్రతమునల్పుచున్నది. కాన నీవీమెపై దయసూపి చుంబనసిద్ధినిఁ బ్రసాదింపుమని దూతిక నాయకుని బోధించుచున్నది. ఇచట వ్యంగ్యము సహృదయులకుఁ గూడ స్ఫుటముగా దోచకుండుటవలన దీని నస్ఫుటమని వచింతురు.

గీ॥ పల్లెటూరను లవణంబు కల్లయైన
ననుభవింపుము స్వాధీనమైనదాని

సుందరాకార! స్నేహశూన్యమైన
యేని సలవణమైనచో నేమిఫలము?

ఈపద్యముఁగూడ దూతికయే నాయకునితోఁ జెప్పుచున్నది. ఇచట లవణమునకును స్నేహమునకును రెండర్థములుగలవు. ఒకటి యాహారపరమును రెండవది విహారపరమునై భాసిల్లును. ఇచట ననఁగా పల్లెటూరను నీకు భోజనసదుపాయమును లేకపోవచ్చును. ఎట్లనఁ బల్లెటూరనంగడులు లేకుండుటవలన నుప్పుకావళ్ళుగాని యుప్పుదోనెలుగాని వచ్చినప్పుడే మేము లవణమును కొని నిలువచేసుకొనవలెను. ఎన్నడోకాని రాకపోవుటవలన లవణమనఁగా నుప్పు తక్కువగానున్నది. కాని నీకిచట మెండుగా స్నేహమనఁగా నూనెమొదలుగాఁగల తైలము కావలసినంత కలదు. కాన కొంచెము నేతిబొట్టుతో లేక నూనెచుక్కతో పోసికొని తనివిఁదీర భుజింపుమని యాహారపరమైనయర్థము. ఇదియుఁగాక విహారపరమైన యర్థమెట్లన:- ఈపల్లెటూరి పడుచునకు నందచందములు వలసినంతలేవు. కాని నీపై నీమెకు మిక్కుటమైన మక్కువకలదు. ఇచట లవణసంబంధమైనది గనుకనే లావణ్యము లేక సౌందర్యము? స్నేహమనఁగా నీపైఁ బ్రేమమనియు భావము. కాన నీమెనుగూడి సుఖింపుమని తాత్పర్యము. "ఈవనిత తనంతఁదా వలచివచ్చెనని చులకన సేయఁదగదు. ఓ యందకాడా! వలపువెలియైన వగలసొగసులవలన నేమిఫలముగలదు? అనగా నంతయు సుఖము చేకూరదు" అని పద్యమునందలి మూడునాలుగు పాదములు

తెలియఁజేయును. ఈవిశేషార్థము బుద్ధిని క్లేశపఱచినఁగాని దొరకమిచే దీనిని శ్లిష్టము లేక యస్ఫుటమని పల్కుదురు.

గీ॥ తీర నిహితాగ్రహస్తయై వారిపూర
లోలకల్లోల ఘూర్ణన శీల గురుని
తంబరయై పురుషాయమానంబు వోలె
భేకమదె ప్రతిబింబించి వెల్గుచుండె.

ఇచట కొలనికెలవనిలచి వింతలఁగాంచుచు నొకరి కొకరు తాయిగనినవాఁడు దెలియఁజేయు నెపంబున నీటిలోఁ దేలియాడు కప్పను వర్ణించుచు నాయికామణి తనవిపరీత రతాభిలాషను వెలిఁబుచ్చును. కావున నీపద్యమునందలి భావముగూడ యస్ఫుటముగానే కన్పట్టును.

సందిగ్ధప్రాధాన్యము.

గీ॥ వెలది వీక్షింపఁగావలె వేయికనులు
మగువ భావింపఁగా లక్షమానసములు
సుకృతశతకోటి భోగ్యమీ సురుచిరాంగి
పరువపుం బ్రాయమెన్నఁగా వశమె నాకు

ఇచట నాయకుని మానసమున సందేహము ప్రధానమై చెలంగును.

క॥ పురుషుఁడు పనిబూనినచో 239
సిరియో మరణంబొ నిజము చేపడుసుమ్మీ

మరణ మనారంభితునకు
కరగతమగుఁ గాక లక్ష్మీకరగతమగునే.

ఈపద్యమునఁగూడ సిరి సురిణములు సందిగ్ధప్రాధాన్యత వహించెను.

గీ॥ కలికి! క్రీగంటిచూపుల మొలకలెత్తె
చెలువ! చిన్నారిపలుకులఁ జివురుదాల్చె
పొలతి! ముసిముసినవ్వులఁ బూలుపూచె
లేమ! మెయిదాకి కోర్కె ఫలించుగాత.

ఇచటఁ జూపులు పలుకులు నగవులకు సందియము ప్రధానము.

గీ॥ సాంద్రహరిచందనపుఁ బంకచర్చ మేన
లలితమృణాలపు హారవల్లరులు చెలికిఁ
బతివియోగ విషాద దంభములు పవలు
చంద్రికాభిసారికకు వేషంబులయి.

ఇందు విరహావేదనకును నభిసారికావేషమునకును సందేహము.

గీ॥ రాజవీథి నివాసిని; రాజవదన;
తరుణి ప్రోషితభర్తృక దైన్యవృత్తి
వసతిజనముల సహవాసమైనఁగాని
కొంచెమేనియుఁ శీలంబు కొఱతపడదు.

ఈపద్యమునఁగల నాయికామణియొక్క వర్ణనమును గమనించినచో శీలభంగమున కెన్ని కారణము లుండునో

యన్నియు నీమెను జెట్టపట్టియున్నవని తెలియుచున్నది. ఇందు నొక్కొకటి కలిగినచో సతీత్వము మంటఁగలయును. అవి యన్నియు నాయికను చుట్టుముట్టినపు డింకేమని చెప్పఁజెల్లును. అట్టిచో నీమెకు శీలము కొరతవడలేదని వాచ్యముగలదు. దీనిని చదువువారలకెల్ల నిందలి నాయికశీలము చెడెనా లేదా? యని సంశయము తప్పక జనించును.

తుల్యప్రాధాన్యము

క॥ ఫలరహితమయ్యె జన్మము
నలినము తుహినాంశునిఁ గనంగ లేమిన్
గలువల చెలి పుట్టువయున్
ఫలితము గాకుండె ఫుల్లపద్మముఁ గనమిన్

చంద్రపద్మినుల జన్మము సఫలముగానటులనే నా నీ పుట్టువులుగూడ నొకరినొకరు గాంచకున్నచో రిత్తయేసుమా' యను వ్యంగ్యము వాచ్యమునకు శోభగూర్చును. ఇందు తుల్యప్రాధాన్యముగలదు.

గీ॥ అలరు మొలకల పూప ప్రాయంపుసొంపు
నీసడించెడు నేరీతి నీమెవయసు
నేటినారిని పూవింటి మీటువెట్టి
కరకుఁదూపుల నారీతి మరుఁడు దొడగు ౨౪౪

ఇచట బాలికామణియొక్క యౌవనప్రాదుర్భావమున కును మన్మథుని ధనుఃప్రావీణ్యతకును దుల్యప్రాధాన్యము వన్నెగాంచును.

గీ॥ "మల్లెమొగ్గల కాసుడు పల్లవంబు
సైచదనుమాట ముగుద! నిజంబుగాదు"
"పల్లవాహతిచేతఁ బర్వతయుగంబు
పతితమగుచుంటఁ గానవే? వలపుకాఁడ!"

ఈపద్యమున నాయికానాయకుల సరససల్లాపములకును వానివలన వ్యక్తములయిన యధరపీడన కుచమర్దనములకును దుల్యప్రాధాన్యము సొంపుగ నుంపుచున్నది.

క॥ ఏనూపురఁబు శబ్దని
ధానము రతికేళినంచుఁ దరుణి త్యజించున్
దాని విదగ్ధ ధరించును
వీనుల నిజకంఠరుతము వినరాకుండన్.

ఇచట నూపురము మొఱవెట్టుచు తమ కూరిమినేరముల వెలిసేయునని వెఱచి తరుణీమణి దానిఁద్యజించెను. ఆ నూపురారావముల సందడియుఁ దమగళధ్వనులును గలసి మెలసి కానరాకుండునని తలచి నెఱజాణ దానినిధరించెను. ఈపద్యమునందు మధ్యాసంగమమునకును ప్రౌఢాసంభోగమునకును సమప్రాధాన్యమును జదువరులు గాంచఁగలరు.

కాక్వాక్షిప్తము.

క॥ ఓదేవా! దయసేయుము
నాదయితున కిప్పుడన్య నారీసుఖముల్

మేదిని లోకాంతఃసా
క్ష్యమేదు గుణదోషమరయ శక్తుండదగునా?

ఇదయోపప్రశ్నము. గుణదోషముల నరయు శక్తుఁడు గాఁ'డని సమాధానమిచ్చెను.

గీ॥ అతులసుజ్ఞాన గుణమహార్ఘుఁ డైనఁగు
పురుషువిద్వేషమెనవు పాపమసుఖము;
జననిని దిటుఁడైనట్టి జడుని ప్రేమ
వహించుచుండుట కడునగుఁబాటుగాదె?

ఈసన్యమునంజలిపలికెఁబని చాలనగుఁబాటుసుమా!' యని తెలిపెను.

గీ॥ మానవతి! మానవంతుల మానసములు
చగనుఁశైన నున్నతిఁ బొగడుసుమ్ము
అస్తమించెను కాలమంతైనఁగాని
భానుకిరణములాకాశమే ప్రాఁకఁగాదె?

ఇంక దూతిక నాయకుని యౌదార్యమును సూచించుచు నీవు సుంతయు వంతనొందవలదు. ఆతఁడున్నత్యభావమునే ప్రదర్శించును నను సౌగ్యము కాకపుమాఁ మునసే న్యక్తమగును.

గీ॥ ఫాల్గుణోత్సవ నిర్ఘోష ఫలితమగుచుఁ 250
దనరునీకర్దమప్రసాధనము లెల్ల

సంకలశను ఖంబుల నంటి జారు చెమట
యే కరంచగ గడుగగా నేల చేల?

ఈపద్యము దూతికచే పలుకఁబడెను. ఒకతె యుత్స వమునకుఁ జోవువంకను మెయినిండ సుగంధద్రివ్యములపూత దాల్చి మేలుకాదని గాసి మఱి నింటికివచ్చి బహలిక వావు కొనుటకై చల్లనినీళ్లు నోడలు గడుగుచుండెను. ఇచట నాయికయే వలపుకాని రతికేళి నేలినకతమున మేనెల్ల చెమటనీటిధారలు జారుచుండెను. 'ఇంకఁగడుగనేల' యను ప్రశ్నము 'కడుగనక్కరలే'దని సూచించును.

గీ॥ భ్రమరమా! నీవుపలుచోట్ల భ్రమయుచున్నఁ
గమలమెందాక మకరంద కలితమగుచు
కేసర రజస్సమూహమై కీర్తికెక్క
నంతవరకది పేర్వాసి నందదొక్కొ?

ఇందుకాకువుచే 'నీమెను నీవువిరసించినను సతీత్వమున నీమెవన్నెగాంచు' నని స్ఫురించును.

అసుందరము

గీ॥ గగనకామిని భూమినల్లడలదిరుగఁ
గాలకామునకుఁడామెను గౌగలింప
సంజకెంజాయపయ్యెద సగముపడలి
రవిశశిమచంబు నేత్రపర్వంబునేయు

ఇందు సూర్యాస్తమయవర్ణనముచే నొక కామిమిథున సమాగమము వచింపఁబడెను. వినినవెంటనే తెలియునంట నిది యసుందరము.

క॥ చినుకులుపడుచున్నవనుచు
మనమునఁ బొగులంగ నీవు మరియాదగునా?
వను నీ బిగికౌగిలి చెం
తను జేర్చు ముదంబుగూర్చఁ దగదే తరుణీ!

ఇచట "ముదంబుగూర్చ దగదే తరుణీ!" యనుటవలనఁ జదువరులకు "రతోత్సవముల దనుపుము తరుణీ!" యను భావము యోజించనక్కరలేకయే బోధపడును. కాన నిదియు నసుందరమే.

గీ॥ వేతసనికుంజమందుండి వెడలిపోవు
పక్షికోలాహలము విఁబడిన వేళ
నింటిపనుల మునుగుట నన్నుఁటిన్దు
చెలియసుకుమారదేహము చీల్చఁబడియె.

ఇందు సంకేత మొసఁగినవాఁడా లతాగహనమును బ్రవేశించె నను వ్యంగ్యము గానవచ్చును. అందుననే వాచ్యము చమత్కారకారియయ్యెను. ఆ పులుగుల కలకలము వినినంతమాత్రముననే యవయవములన్నియు చీలికలాయె ననుటవలన నామె సమగ్రసౌందర్యము నుత్కంఠాతిశయమును దెలియవచ్చును. ఇచట స్వశబ్దమువలననే చెప్పఁబడుట వలన దీని నసుందరవ్యంగ్యమందురు.

ఉత్తమకావ్యమునందలి భేదములను గణించి నట్లె గుణీభూత వ్యంగ్యకావ్యమునందలి ప్రభేదములఁగూడ యథాయోగముగ లెక్కింప వచ్చును.

ఇచట యథాయోగమనుటచే ముఖ్యముకావ్యమునందు మాత్రము నన్యాలంకారముల వ్యంగ్యవ్యంజకభావము వలన జేకూరు నారుభేదములను లెక్కించుటకు వీలులేదు. అభిధాశక్తా నియమమునను ధ్వని కావ్యముగనే పరిగణింపఁబడును. వీనిఁ బ్రస్తరించుచో సరిగాఁ దీసివేసినచో నలువదియైదు భేదములుగ గుణీభూతవ్యంగ్యము నెలంగును. ఈ 45 ను శుద్ధభేదములని పునమెఱుఁగఁగును. ఇంక సంసృష్టిసంకరములతోఁగూడ నలంకారములతోఁగూడిన భేదముల నెన్నిటినో మునుముగాహింపవచ్చును. ఈవఱలో ధ్వనికావ్యమునందలి శుద్ధ, సంసృష్టి, సంకరముల భేదముల మొత్తము పదివేల నాలుగువందల యేబదియైదుగా వివరింపఁ బడెను. అట్లనే గుణీభూత వ్యంగ్యకావ్యమునందలి విభేదములు గూడ సెనిమిదివేల నూటనలువదియైదుగాఁ జేర్చఁబడెను. ఈసంఖ్యను మఱల మూడింటిని పరగతులుగా విభజించినచో సెనిమిదికోట్ల యేబదియొక్కలక్షల యేబదియైదువేల తొమ్మిదినందల యెనుబదియైదు విధములు గలవు. ఈ సంఖ్యను మునుపటినటనే నాలుగురెట్లు చేసినచో 340323900 ముప్పదినాలుగుకోట్లు, ఆఱులక్షల, యిరువదిమూడువేల, తొమ్మిదినూర్లు ముఖ్యముకావ్య భేదములుగాఁ గన్పట్టును. అందువలననే ధ్వన్యాదిభేదములు వాని ప్రతిభేదములు ప్రభేద విభేదముల నన్నిటిని లెక్కించినచో వాని నుదాహరించుటకు తరముగాదని తాత్పర్యము. కావుననే వాని భేదోపభేదముల స్థాలీపులాకన్యాయ మార్గాంగీకారముననే సహృదయ

చక్రవర్తుల కిట నుపాయన మొసంగఁబడెను. ఈ ధ్వన్యాది భేదములు మహాకవుల ప్రతిభాతిశయమున ననంత ప్రకారములై గ్రంథాంతరములఁ బ్రకాశించును.

ఈ కారణముననే యాలంకారికులు సంగ్రహముగ ధ్వని మూఁడువిధములని పలికిరి. ఈ సంకలనము వ్యంగ్యముయొక్క త్రిరూపత్వముపై నాధారపడియున్నది. అందు కొన్ని వాచ్యతను సహించును; మఱికొన్ని సహింపవు. వాచ్యతను సహించునవి యవిచిత్రము, చిత్రములనఁబడును. వస్తుమాత్రము లవిచిత్రములు, నలంకారములు విచిత్రములని పిలువఁబడును. ఇంక రసాదిలక్షణమైన యర్థము కలనైన వాచ్యముగాదు. అందుచే రసాదులకు వాచ్యతాయోగ్యత లేనేలేదు. అవి కేవలము వ్యంజనవ్యాపారమూలముననే చర్వ్యమాణ జీవితములై ప్రకాశించును. అంతియేకాని వ్యాపారాంతరమున రసాదు లాస్వాద్యమానము గావని చదువరులు జ్ఞప్తియం దుంచుకొనవలయును. కావున రసాదివ్యంగ్యమే చమత్కారగోచరమై కావ్యముల వెలుఁగొందుచుండును. ఈ వ్యంగ్యత్రయము నధికతర సంక్షేప మొనరించుటవలననే, యవివక్షిత వాచ్యము వివక్షితాన్యపరవాచ్యమును విభాగద్వయము సంభవించెను. ఇంక నధికతమ సంక్షేపముననే సర్వోత్థానబీజము స్ఫోటాత్మకమునైన వ్యంగ్యమై "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" యను శ్రుతిప్రతిపాద్యమైన సచ్చిదానంద రూపము సగుణ నిర్గుణ విలక్షణమునై వెలుఁగు వస్తువై

ప్రకాశించుచున్నదని సహృదయహృదయావతంసుల మహా
శయము.

ఇంక కావ్యములలో వాచ్యార్థములేక ముఖ్యార్థము వినువార లందరకుఁగూడ నొకేరీతిని గానవచ్చును. అట్లుగాఁ గన్పట్టుచున్నను వ్యంగ్యార్థములేక ప్రతీయమానార్థము వక్తృప్రకరణాదులు మారుచున్న కొలందిని వేర్వేరుగా నాయా సందర్భముల ననుసరించి మదికిఁ దోఁచుచుండును. ఈ క్రింది పద్యమును పరికించినచోఁ జదువరుల కీసంగతి స్పష్టమగును.

గీ॥ చెల్లదే! భానుమండల మస్తమించె
నిండుజాబిల్లి వెల్గుచునుండె మింట
పులుగుగము లెల్ల తమతమ నెలవులకును
సాఁగెఁ గేరుచు దారుచుఁ జేరఁబోవు

ఈ పద్యమున వాచ్యార్థము సూర్యాస్తమయ వర్ణనమును వెలిఁబుచ్చును. ఇంక దీనినొక రాజు సేనానాయకునితో శత్రుసైన్యమును గురించి పలికెననుకొనినచో 'సంజచీకటి పడుచున్నది. ఏమరుపాటున రిపులపైఁబడి వారినెల్లరఁ బారఁ దోలుట కిదియే మంచి సమయము' అను వ్యంగ్యార్థము గలుగును. అభిసారికతో దూతిక పలికెనని తలంచినచో 'ఈ చీకటి వేళ నిన్నొరులు గురుతింపనేరరు. కాన నీవు నీయిచ్చవచ్చిన చొప్పున వలపుకానిఁ గూడఁబొమ్మను' సూచనయున్నది. వాసకసజ్జికతో సఖీమణి వచించెననినచో 'నీవు సిద్ధపడుము.

ఈపాటికి నీవల్లభుఁడు వచ్చుచుండు'నను భావము గాన వచ్చును. పనివాండ్రనుగురించి పలుకఁబడినచోఁ జీఁకటి పడుచున్నది. పనివాండ్ర నెల్లర నిక సంప్రేషఁ బంపువేళ యైనదని తేటపడును. స్వకర్మాచరణ పరాయణుఁడైన ధార్మికునితోఁ జెప్పఁబడెనేని సంధ్యాసమయ మగుచున్నది. కాల్య కృత్యములను నియతవిధుల నొనరింపఁ ద్వరపడుఁడను తాత్పర్యమున్నది. పనితొందరచే సిలువెడలిపోవు చెలికానితోఁ బలుకఁబడినచోఁ జాలదూరము పోవలను వెంటనే పని ముగించుకొని మరల నింటికిరమ్మను నుద్దేశము గానవచ్చును. ఇంటి యిల్లాలు పశువుల మేపు కాపువానితోఁ బలికినచోఁ బశువులను వేగ నింటికిఁ దోలుకొనిరమ్ము, చీకటిపడినచోఁ ద్రోవదప్పునని తెల్లమగుచున్నది. ఎండవడ దాకినవానితోఁ బలుకఁబడెనేని యింక వేడిమి కొంత తగ్గును. చల్లగాలి వీచునను భావము దోఁచును. వర్తకుఁడు సేవకులతోఁ బలికినచో "నమ్ముటకై దుకాణముననుంచిన వస్తువులనెల్ల వడివడిగాఁ గొట్టుగదిలో నుంచుము తలుపుల తాళములువైచి గృహముల కేగుదము"ను సూచఁగలుగును ఇంక నీపద్యమునే ప్రోషితభర్తృక వచించెనేని "ప్రియుఁడింటికింకను రాలేదు కదా" యను వ్యంగ్యార్థము స్ఫురించును. ఈ ప్రకారముగనే పలుకువారు వినువారు ప్రసంగసందర్భమును మారుచున్న కొలఁదియుఁ బలుదెరంగుల వ్యంగ్యార్థములు బయల్వెడలుచుండును.

ఇటుల పైన పేర్కొనిన భేదములేకాక వాచ్యవ్యంగ్యములకు సుప్రసిద్ధములైన స్వరూపభేదములుకూడ కలవు. ఇవి యేవనగా వాచ్యము విధిరూపమున నున్నపుడు వ్యంగ్యము నిషేధరూపమునను వాచ్యము నిషేధరూపమున నున్నపుడు వ్యంగ్యము విధిరూపమునను వర్తించును. కొన్నిచోట్ల వాచ్యము సంశయరూపముగ నుండి వ్యంగ్యము శాంతములేక శృంగారములఁ జెలంగి పలుకువాని లేక వినువానియొక్క వివేక విజ్ఞానములపై నాధారపడియుండును. మఱికొన్నియెడల వాచ్యము నిందారూపమున భాసిల్లుచున్నను వ్యంగ్యము స్తుతిరూపమునఁ బ్రకాశించును. ఇదికాక కాలభేదము చాలచోట్ల గానుపించును. వాచ్యము శబ్దమునుమాత్రమే యాశ్రయించును. ప్రతీయమానమగువోఁ బదము; శబ్దైకదేశము, కాక్వాదులు, వర్ణసంఘటనా స్వరూపములు మొదలైనవాని నాశ్రయించి వేరువేరుగఁ జూపట్టుచుండునని ముస్నే రచించిరి. మఱియు వాచ్యము వ్యాకరణకోశాదులవలననే బోధపడును. వ్యంగ్యమన్నచోఁ బ్రతిభాకౌశలము, బుద్ధినైర్మల్యము చేతనే బోధపడును. వ్యుత్పత్తిశేషమునే వాచ్యమున కవగమనము చేకూరును. ఇంక వైదగ్ధ్యమని పేరొందిన సహృదయుల చమత్కృతివలననే వ్యంగ్యమున కవగమనము లభించును. కావున నే వాచ్యవిదుల బోద్ధలనియు, వ్యంగ్యవేదుల విదగ్ధులనియును బిలుతురు. ప్రకరణాది విశేషవశమున నీప్రతీయమానము నియతసంబంధ మనియతసంబంధము సంబద్ధసంబద్ధములుగాఁ వ్యక్తమగును.

అందుచేతనే వాచ్యార్థము ప్రతీతిమాత్రమును బ్రతీయమానము చమత్కారకారియునై కార్యభేదమును గలిగించుచున్నది. పైన పేర్కొనినఁ 'యల్లదే భానుమండల మస్తమించు' నను పద్యమునఁ జెప్పినట్లు వాచ్య మేకవిధమునను, వ్యంగ్య మనేకవిధములుగను వెలుంగుచుండును. ఇంక నిట వివరింపఁబడిన స్వరూపభేదములలోఁ గొన్నిటి నీక్రింద నుదాహరింతము.

వాచ్యము విధిరూపము వ్యంగ్యము ప్రతిషేధము.

గీ॥ నాల్గుదెసలను ధార్మికా! నమ్మికమున
సంచరింపుము శునకము చంపఁబడియె
లీల గోదావరీనదీకూల కుంజ
వాసియగు దృప్తసింహంబు వలననిపుడు

ఈ పద్యమున 'సంచరింపుము'ను విధి గానవచ్చును. కాని ప్రస్తుతమున నది వీలులేకుంటచే 'సంచరింపవలద'ని నిషేధముగా వర్తించును. ఒకానొక కులట గోదావరీగట్టునఁగల పొదరిల్లును సంకేతస్థలముగా నొక కాముకునకు నియమించెను. ఆవేళకామె యాచోటికేగగా నట నొక ధార్మికుఁడా పొదలో గల పూవులఁ గొన్నిటిఁ దన జపతపములకై కోయుచుండెను. అప్పుడాతని వెడలనటచుట కిరీతిగా పరకీయ పలికెను. ఈ పద్యమున వ్యంగ్యము సాధ్యమూలకము లేక యనుమాన

రూపమున సిద్ధించుచున్నదని కొందఱు వచింతురు. దీని నొల్లనివారలు

గీ॥ లలితజలకేళి తరళికరతలముక్త
పిహితరాధికావదనంపు మహితశోక
యూనవిఘటన సంఘటనానుకలన
మతియుఁగృష్ణుండు జగమెల్లఁ బ్రోచుఁగాత

ఈ పద్యమున రూపకాలంకారాను లనుమేయములని నిరూపించిరి.

వాచ్యము నిషేధము వ్యంగ్యము విధిరూపము
నియత సంబంధము.

గీ॥ అచట! నాయత్త నిద్రించు నిచట నేను
దివసకంబున నే నీవు తేరిచూడు
పాన్పుఁజేర రేజీకటి బాటసారి
వలదు నాశయ్యమున్గిపోఁగలవు నుమ్మ

ఇచట 'నాశయ్య మున్గిపోవలద'ని నిషేధము వాచ్య రూపమునఁ దెలుగుచున్నను 'నాశయ్య మున్గిపోవలయుఁజుమ్మ' ని వ్యంగ్యార్థము చదువరులకు స్పష్టమగుచున్నది.

వాచ్యము సంశయము వ్యంగ్యము శాంతశృంగార ములు.

గీ॥ మచ్చరమువీడి పెద్దలు మదిఁదలంచి
ధర్మమాత్మము చెప్పుడీ ధరణిలోన

గొప్పకొండలవా లేక మెట్టలాంధ్ర
వా? నితంబములేవి కొల్వంగవలయు

వాచ్యము నింద వ్యంగ్యము స్తుతిరూపము.

కం॥ తుదముట్టకున్నఁ గలుగఁగ
హృదయజ్వాలచే సుఖంబు లెట్లారీతిఁగ
దవితరులచేతఁ గోర్కులు
తుదముట్టినఁ గలుగవంచుఁ దోచక పదికిఁగ ౮౦

ఇచట నాయిక 'నీవు నను మోసగించితివి. నాకోరిక తృప్తమాయె' నను నింద వెలువడునట్లు పలుకుచున్నది. దీని మూలముననే 'నీవు నెఱజాణవు నన్నొల్లకున్నను మేలేసుమా' యను భావమునందు 'నీవు చాల సరసుఁడవు. కొంతకాలము నన్నుపేక్షించినను లేక పైకి నిరసించినట్లు కన్పట్టుచున్నను నీకు నాపై నేఁడో రేపో మక్కువకలుగు'నను నాయకవిషయమైన స్తుతి గమ్యమానమగుచున్నది.

విషయభేదము అనియతసంబంధము.

గీ॥ వలపుఁబ్రియురాలి పెదవిపై పంటిగంటు
గాంచియెవ్వఁడు మదినిసైరింపఁగలఁడు
తేటిగల తమ్మి మూర్కొని కొటువడియె
వలదువలదంచు వేడిన వామశీల

ఈ పద్యమునందు విషయభేద మేరీతిగాఁ గలదనినచో నిచట వాచ్యము సఖీవిషయముగను వ్యంగ్యము పతివిషయ

ముగను మఱి వేరువిధములుగను జెలంగును. 'వలదువలదంచు వేడినను వినక తుమ్మెదకల తమ్మిపూవు నీమె వాసనచూచె' నని వాచ్యము సఖీవిషయము. 'తేటికాటువలన పెదవిపై గంటు కానవచ్చును. అంతియేకాని మరి వేరుగాదు. నీప్రియురాలు నిరపరాధురాలుసుమా' యని పతివిషయమై వ్యంగ్యమున్నది. 'ఇపుడు నేనెటులనో కష్టపడి గప్పిపుచ్చితిని. మఱల పంటిగంటులు పడునట్లు ముద్దుగొనకుమా' యని జారవిషయము. 'నా తెలివితేటలవలన నీనేరమును మాటుపఱచి నీభర్తను నమ్మించితిన' ను స్వగర్వఖ్యాపనముచే విదగ్ధవిషయము. 'మూరుమగలఁ గూడుచోఁ బైపై ముద్దులతోనే తృప్తిఁజెందవలయుఁగాని పలుకాటులఁ బొందరాద'ని యసతీవిషయమున మహోపదేశము. ఇటులఁ దరచిచూచినకొలందియు వెన్నవంటి వ్యంగ్యార్థవిశేషము వెలివచ్చుచుండును. అందుచే నిందు విషయభేదము గానవచ్చును.

వ్యంగ్యము సంబద్ధసంబంధము.

262 కం॥ పురుషాయితమున నిందిర
పురుషోత్తము నాభికమలమునఁ గని బ్రహ్మన్
హరిదక్షిణనేత్రంబును
సురతాకులయగుచుఁ దాను చుంబనచేసెన్

ఇచట హరిపదమువలన దక్షిణనయనము సూర్యాత్మకమని వ్యంగ్యముగలదు. దాని నిమీలనమున సూర్యాస్తమయమును, దానిచే బద్మసంకోచమును, దానిమూలమున బ్రహ్మ

కప్పఁబడుటయుఁ గలుగును. ఇటుల గోప్యాంగములఁ గాన రాకుండ జేయుట రతికేళీవిలాసమని రసికులకుఁ దెలియనిది కాదు.

ఇచట నుదాహరించిన పద్యములనెల్ల విమర్శించినచో సంకేతితార్థాభిధేయమున కర్థము నపేక్షించి శబ్దములు చెలంగునని బోధపడును. అనఁగా నింతకుమునుపు కలువురిచేత నేపదముల కేయర్థములని నియమింపఁబడి వ్యవహరింపఁబడు చున్నవో, యాయా పదము లాయా యర్థములనే మనకిచ్చు చుండును. ఇటుకాక యర్థనిరపేక్షములై మృదువర్ణాదులు వ్యంజకములై చెలంగును. కావుననే యర్థాపేక్షకములై వాచకములును, నర్థనిరపేక్షకములై వ్యంజకములును వెలుంగుచుండును. అందుచే వాచకత్వమెన్నఁడును వ్యంజకత్వము గానేరదు.

ఇంక 'వేతసనికుంజమునందుండి వెడలిపోవు' నను పద్యము నందు మొదటివాచ్యము తాను ప్రకాశించుచు వ్యంగ్యమును వ్యక్తపరచి తనంతతానే విశ్రాంతి నొందుచున్నదేకాని ధ్వన్యర్థమును వికసింపఁజేయుటలేదు. కావుననే దీనిలోఁ దాత్పర్యవిషయమైన వ్యంగ్యార్థమునకుఁ బ్రతీతి కలుగుటలేదు. ఇచట స్వపదముననే వ్యంగ్యము పేర్కొనఁబడుటచేత గుణీభూతవ్యంగ్య మసుందరముగా గణింపఁబడెను. కానీ తాత్పర్యార్థమే వ్యంగ్యార్థమునకుఁ బ్రతీతి కలుగఁజేయునన్నచో శబ్దమే దానికిఁగూడ ప్రమాణముగాన నదియు సమంజస

ముగాఁ గన్పట్టదు. అందుచే నభిధాతాత్పర్యములలో నేదియుఁ బ్రతీయమానార్థమునకు వ్యాపారముగాదు. కొన్ని చోట్ల వ్యంగ్యము లక్షణామూలమై సిద్ధించినను ముఖ్యార్థబాధాదిత్రయ సమయము ననుసరించి లక్షణ ప్రవర్తించుటచేత నది యభిధాపుచ్ఛభూతమై చెలఁగును. కాన లక్ష్యార్థ వ్యంగ్యార్థములు రెంటినిగూడ నొకటిగా వచించుటకు వీలు లేదు. వ్యంగ్యమేరీతిగాఁ బ్రస్తావాదిబలమున ననేకములుగాఁ గానవచ్చునో లక్ష్యముగూడ నాతీరుననే నానావిధమై కన్పట్టును. ఎట్లన-

౨౬౩ సీ॥ సరిసాటి నరయని పరిభవంబునుగూర్చి
నదిలోనఁ దుముకి నేసి మకులఁగొంటఁ
జెట్టరక్కసుఁ డెట్టి కట్టిడిపని సేయఁ
గూడునో దానిని వాఁడొనర్చెఁ
గులము పెద్దల కెల్లఁ దుఃఖంపు లేపండ
నుంత నెట్లగు నట్టులోఁ బ్రతీవు
కనులార నీకడఁగఁడ్లు గాంచుట కిల్లు
నమ్మిలు దాల్చుట నమ్మలయ్యె
గీ॥ నక్కటా! ప్రియజీవితుండై వెలుంగు
రాముచేతను బ్రేయసీ! ప్రేమనూప
నేది చేయంగఁదగియుండునో తలంప
నట్టిపని నంతయుం జేయఁగబడెను॥

ఈ పద్యమునందలి 'యక్కటా! ప్రియజీవితుండై వెలుంగు రామునిచేతను బ్రేయసి!' యనుచోఁ గల 'రామ' పదము 'కాతరత్వము'ను సూచించును. 'కటికగుండెవాఁడ

రాముఁడనేను! సర్వము సహింతు’ ననుచోనున్న ‘రాముఁడను శబ్దము ‘సర్వదుఃఖభాజనత్వము’ ను దెలియఁజేయును. ఇంక ‘రాముఁడాతండు’ను చోట ‘రామ’ శబ్దము, ఖరదూషణాదిహంతృత్వము’ను వ్యక్తపఱచును.

ఈరీతిగా లక్షణీయార్థముగూడ నానాత్వమును భజించుచు విశేషహేతుభూతమై చెలఁగును. మఱియు శబ్దార్థయుక్తము ప్రకరణాద్యపేక్షముననే లక్ష్యార్థావగమము నేకూరుచున్నదో దీనికన్నఁ బ్రతీయమానమును క్రొత్తదానినేల కల్పింపవలయునని కొందఱందురు. దీనికిఁ బ్రత్యుత్తరమేమన లక్ష్యార్థమునకు నానాత్వము గన్పట్టుచున్నను ననేకార్థ శబ్దాభిధేయము నందువలెనే నియతత్వమే చూపట్టుచున్నది. ఇచట ముఖ్యార్థముచేతనే యనియతసంబంధమును గుఱుతించుటకు వీలులేదు. ఎట్లన ‘హరి’ శబ్దమున కనేకార్థములున్నను నాయర్థము లీవరలోనే నియతములై కన్పట్టును. మఱియు ‘గంగా’ శబ్దమునకు ముఖ్యముగ స్వార్థముచే సంబద్ధమైన ‘తటము’ నే లక్షింపవలయును గాని ‘వనము’ మొదలైనవాని లక్షించుటకు శక్యముగాదు. దీనికన్న భిన్నమై వ్యంగ్యార్థమునందు నియతానియతసంబద్ధ సంబంధములు గానగును. వీనికి దృష్టాంతము లీవరలో నొసంగఁబడియె.

కావున, లక్షణాత్మకమే ధ్వననముగాదు. ఏలయన, లక్షణానుగమనముచే ధ్వననము గానవచ్చును. మఱి

లక్షణానుగతమే ధ్వననమనుటయుఁ గూడను ఎందుచేతనన, అభిధావలంబనమునంగూడ నది గోచరించును. ఇంక నుభయమునను సరించునని చెప్పుటకుఁగూడ తగదు. కారణమేమన నవాచకవర్ణానుసారముగ నది కల్పట్టును. శబ్దానుసారియై చరించునన సాహసింపరాదు; హేతువేమన నశబ్దాత్మక నేత్రత్రిభాగావలోకనాదిగతమై కూడనది ప్రసిద్ధినొందును. ఇచట వ్యంగ్యము ప్రతీయమానమగుచో వాచ్యమునుండి బుద్ధిమారముగా నేరకుంటచే వ్యంగ్యము లక్షణానుగతమని చెప్పుటకు వీలులేదనియు, నర్థమున కనుపయోగములైన కోమలాదివర్ణములుగూడ రసాభివ్యంజకములగుటచే వ్యంగ్య మభిధాలక్షణోభయ రూపముగాదనియుఁ గడగంటిచూపులు కన్నీటిధారలు కుచయుగకంపనాదుల గాంచుటవలననే మానసము గరంగుటచే వ్యంగ్య మభిధామాత్రముననే కలుగనేరదనియుఁ జదువరులు జ్ఞప్తియుంచుకొనవలయును. వెండియు సంకేతము లేకుండుటవలన ధ్వనన మభిధగాదు, స్ఖలితముగాని గతి కలుగుటవలన లక్షణకాదు. అవ్యవహితప్రతీతి కలుగుచున్నపుడు క్షీణశక్తివలనఁ దాత్పర్యముకాదు. ఇటుల వెలుంగుచుండుటచే నభిధా లక్షణలు తాత్పర్యాత్మకములైన వ్యాపారత్రయమును మేరమీరిన ధ్వననమను పేరుకల వేరొకవ్యాపారమును సహృదయులు సమ్మతింపకతప్పదు.

సప్తమసుమము.

వాచ్యము నతిశయించి వ్యంగ్యము వెలుంగుచున్నచో దాని నుత్తమకావ్యముగను. వాచ్యము నతిశయింపక వ్యంగ్యము గుణీభావము నొందినచో దానిని మధ్యమకావ్యము గను మున్ను లక్షణములు విధించి లక్ష్యములను బ్రదర్శించితిమి. ఇంక నిచట గుణాలంకారములతోఁ గూడి వాచ్యచిత్రముం గల్గి వెలుంగు నవ్యంగ్యమను కడపటి కావ్యభేదమును జర్చింతము. ఇందు నవ్యంగ్య మనఁగాఁ గొంచెము వ్యంగ్యార్థముతోఁ గూడినదని భావము. ఇట్టి చిత్రకావ్యమునందలి వ్యంగ్యము స్ఫుటముగాఁ జదువరులకుఁ గానరాదు. ఇంతమాత్రమున దీనిని మధ్యమకావ్యభేదమైన యస్ఫుటవ్యంగ్యమని తలంపరాదు, ఇంక నీకావ్యము కేవల వాచ్యరచనవైచిత్ర్యములతో నిండి రసాదివ్యంగ్యార్థములు లేకుండుటవలనఁ గావ్యానుకారియే కాని కావ్యమను పేరు దాల్పక పద్యమయమును గూర్చు వృత్తములలో నుండి యాలేఖ్యప్రాయమై ప్రతిబింబకల్పమై కళామాత్రమై చెలంగును. ఇందువలననే దీని సహృదయులవరకావ్యము లేక యప్రసిద్ధకావ్యముగాఁ దలంచిరి. ఈ కావ్యమునందు గుణములు ప్రధానములగుటవలన నిది శబ్దార్థచిత్రముల చెలువొందును. ఇది రూపకాద్యలంకారములచేతను సుబంతతిజన్తములు మొదలైన శాబ్దసమావేశమునను విలసిల్లునని కొందరు వచించిరి. అనగా శబ్దా

లంకారములచే నర్థాలంకారములతో పెంపొందునని భావము. ఉభయరూపాలంకారముల మతికొందరంగీకరించిరి. శబ్దము వోలెనే యర్థముగూడ కవిసంరంభము లేక కవిప్రయత్నమును దెలియఁజేయుననియు నర్థమువోలెనే శబ్దముగూడ రసప్రతీతిని గలుగఁజేయుననియు నుభయాలంకారవాదులు వచింతురు. వీరిమతమున శబ్దార్థోభయ చిత్రమను మూడవ భేదము గూడ సంభవించును. వీనికిలక్ష్యములనిత్తుము.

1 శబ్దచిత్రము.

సీ॥ కబరీభరమునందుఁ గమ్రసౌరభభార
మున నొప్పు మల్లికా పుష్పములును
మల్లెసుమంబుల మఱపించఁ దలఁచెడి
చల్లనిదరహాస చంద్రికలును
జంద్రికాజాలికిఁ జక్కట్లుదిద్దెడు
ముద్దులుగులుకెడు మోముఁదమ్మి
తమ్మితూఁడులకుఁ దా నెమ్మెలుగఱపెడి
పల్లవయుతములౌ బాహులతలుం
గీ॥ లతలకును బొమ్మవెట్టెడి లలితసుమస
మేతమై చెల్వమమరెడు మేనితోడ
మురువులొలుకంగఁ గూర్చున్న ముగుదకన్న
స్వర్గమన వేఱెకలదె భూస్థలిఁ దలంప.

2 అర్థచిత్రము.

సీ॥ అలకజాతములోన నలకజాతమ్ముగాల
వలపును వెదజల్లి వలపునుగొని

కనకాంబరమునందుఁ గనకవల్లి చెలంగ
ధనము నాసనుగొల్పి ధనమునుగొని
యరుణపల్లవము పై నరుణకుట్మల మొప్ప
రక్తిమ వెసఁ జూపి రక్తిఁ గొని
యబ్జకుచులచూడ్కు నబ్జాక్షికనయుంచి
జయము నుఁ బరిగొల్పి జయమునుగొని
గీ॥ పృథివి సామ, దాన, భేద, దండోపాయ
ముల నెఱింగి ప్రజల నిలుగుపడచు
రాజనర్తకీలీల రాజనిభానన
రహిఁ జరించు తెలుగు రమ్యమయ్యె.

3 శబ్దార్థోభయము.

చ॥ మొదటను గెంపుసొంపులను ముంగ్రమ బంగరు రంగుపూతలన్
బిదపఁ జెలంగుచున్ మదను నెయ్యని తియ్యని కాఁగఁ గొత్త సం
పద పాలిపోవ వత్తలయి పాలిన చెక్కుల ఛాయఁ జెందుచుం
డెడి వెలుఁగొందుఁ గోయబడునా తెలి కామర దంపతుల్కులన్.

తుదకు కావ్యమన్నిచోట్లను విభావాదిరూప
మున నే పర్యవసానము నొందవలెను.

ఈపద్యములలో రసము స్ఫుటముగాఁ గన్పట్టక పోవుటవలన నివి యవ్యంగ్య కావ్యభేదములు. శబ్దార్థాలంకార భేదముల ననుసరించి, దీనిలోఁగూడ ననేక భేదములు సెలంగు చుండును. అయినను దీనికంతగాఁ బ్రాశస్త్యము లేకుండుట వలన వీని భేదోపభేదములనెల్ల నిరూపించుటకు సాహసింప లేదు.

అష్టమసుమము.

ఇంతదనుకఁ గావ్యభేదములును గావ్యమునకు నాత్మ యైన రసధ్వన్యాదులయొక్కయు స్వరూపనిరూపణ మొనర్పఁ బడెను. ఆత్మతత్త్వ మెఱింగినపిదప నెల్లరకును గుణాలంకార విచారణ మత్యావశ్యకము. కావున నిటఁ దొలుతఁ గావ్యగుణముల సంగ్రహముగఁ జర్చించి వెనుక నలంకారములఁ జెప్పెదము.

> మానవులకు శౌర్యాదులవోలెనే కవితా
> సతికిఁగూడ రసోపకారకములు, సుశ్లాఘ్యా
> హ్లాదకములునైన మాధుర్యాది గుణము
> లవస్థితిఁ గలిగి విలసిల్లును. ఈ గుణములు
> కావ్యాత్మ ననుసరించి మెలంగునే కాని యాకా
> రము వెంటనంటి చెలంగవు.

ఎట్లన లోకములో నాకారగౌరవముగలవారి కెందరికో శౌర్యాదిగుణములు గన్పట్టవు. శౌర్యాది గుణోపేతు లెందరో యాకారలాఘవము గలిగియున్నారు. అందుచే రూపురేఖావిలాసము లున్నవారందరును గుణగణరత్నాకరు లని సామాన్యసూత్రమును మనము విధించుటకు వీలులేదు. ఈహేతువువలననే యాత్మకుసంబంధించి గుణములు వెలుంగు

నని పండితులు వచింతురు. ఈరీతినే మధురాది రసవ్యంజకములైన సుకుమారాదివర్ణములు మధురాదిస్వభావప్రవృత్తిగలిగి కావ్యములఁ జెలంగును. ఆమధురాద రసాంగములైన వర్ణములు సౌకుమార్యాది మాత్రములనే మాధుర్యాదులుగాఁ జెలంగును. అసౌకుమార్యాదులైనవి మధురాది రసోపకరణములైన సమాధుర్యాదులుగానే మెలంగి రసపర్యంతవిశ్రాంతి ప్రతీతిసాధ్యములై వ్యవహరింపఁబడును. అందువలననే రసధర్మములైన మాధుర్యములు సముచిత వర్ణాదులచేతనే వ్యంజితములగునని చెప్పుట న్యాయము. అంతియేకాని వర్ణమాత్రాశ్రయములు లనుటకూడదు. కావుననే గుణములకు వ్యంజకత్వ మంగీకరింపఁబడెను.

ఇంకరసమునకు నంగభూతములైన శబ్దార్థములనూలముననే దానికతిశయము నొడకూర్చుచు రసమునకు నేవి సొంపులింపులో దాని నలంకారములందురు. కంఠము మొదలైన యవయవముల ద్వారమున శరీరమునకు శోభ నాపాదించు హారాములఁబోలె నివి చెలంగును. అనుప్రాసాదులు, శబ్దాలంకారములు, నుపమాదులు, నర్థాలంకారము లనఁబడును. ఈయలంకారములుకూడ రసపరిపోషకములుగానే సామాన్యముగ భాసించును. అట్లుకానిచో సూక్తివైచిత్ర్యమాత్రములుగానే గణింపఁబడును. ఇట్లనుటచే నలంకారములు నియమముగ రసోపకారకములు గావనియు వీనికి చల స్థితి కలదనియుఁ జదువరులెంచవలయు. అందుచే, సమవాయ

వృత్తిని శౌర్యాదులును, సంయోగవృత్తిని హారాదులును
జెలంగునట్లు గుణాలంకారభేదము గానవచ్చును. ఓజోగుణ
ప్రభృతులును ననుప్రాసాద్యలంకారములును సమవాయ
వృత్తి చేనుండునని కొందరనుట సమంజసముగాదు. మఱియుఁ
గావ్యశోభాకర్తారములైన ధర్మములే గుణములనియుఁ గావ్యాతి
శయహేతుభూతములైనవే యలంకారములనియు మఱికొంద
రాడువచనములుగూడ యుక్తియుక్తములు గావు. వీరుచెప్పిన
దాని నంగీకరించినచో నన్నిగుణములును గావ్యవ్యవహార
ములా లేక కొన్నిగుణములేనా? అన్నిగుణములని సమ్మ
తించినచో గొన్నిగుణములతోడనేగూడి వెలుంగు గౌడీయ
పాంచాలీరీతులనెట్లు కావ్యాత్మగా సమ్మతింపనొప్పును? వీనికి
నిదర్శనములుగఁ గొన్నిదృష్టాంతముల నిటరూపింతును.

267 గీ॥ దూరముగ హారవల్లరి బారవేయు
కమలము లవేల ఘనసార కలపమేల?
వలదువలదు మృణాలమో చెలియటంచు
బాలిక దివానిశంబులు వలుకుచుండు.

ఇచట రేఫము లకారము మరలమరల వచ్చుచుండు
టచే నీయనుప్రాసము శబ్దమునలంకరించి, దానిమూలము
శృంగారరస పరిపోషకమగుచున్నది. రేఫము శృంగారవ్యంజక
మందురు.

క॥ కరమర్దించుచు సంధిని
నరయుచు నన్యోన్య మండలాక్రాంతములై

తరుణీ! నీ స్తనములు భూ
ధరవరులంబోలెఁ దాము దనరారుఁజుమీ.

ఇందునలంకార మర్థద్వారమున రసమును బెంపొందించును.

క॥ సురలోకసుఖము దొరకును
వరవర్ణిని దేహభోగ భాగ్యమువలనన్
అరుణాధరంపు మధురిమ
పరిహాసము సేయు నమృతపానము నైనన్ [illegible]

ఈపద్యమునఁ బూర్వార్థమున విశేషోక్తియు నుత్తరార్థమున వ్యతిరేకాలంకారమును గలదు. ఈ పద్యములలో గుణములకంతగాఁ బ్రధానత గానరాకున్నను కావ్యవ్యవహారముగలదు.

మాధుర్యౌజఃప్రసాదము లని గుణములు
మూడేకాని ప్రాచీనులుపల్కినటులఁ బది
కావు

ఆహ్లాదకత్వమే మాధుర్యము. ఇదిశృంగారమున ద్రుతి కారణము. ఇచట ద్రుతియనగ గళితత్వము లేక యార్ద్రతగా వచింతురు. సంభోగమునకన్న గరుణరసమును దానికన్న మిన్నగా విప్రలంభమును దానిని మించి శాంతమును నత్యంత ద్రుతిహేతువులని నుడువుదురు. ఒకదానికన్న మిన్నగ

నింకొకదానియందు మాధుర్యగుణము నెన్నలొలుకుచుండును. ఆత్మవిస్తృతిహేతువే యోజము. ఇది వీరరసము నను దీప్తినించును. ఇచటదీప్తియనఁ జిత్తవిస్తారములేక జ్వలితత్వమని చెప్పుదురు. వీరమునకన్న భీభత్సరసమును దానికన్న నెక్కువగ రౌద్రమును సాతిశయములందురు. ఒకదానిగమించి వేరొక దానియందోజోగుణ ముత్కృష్టత వర్ధించునందురు. ఎండినకట్టెల నిప్పువోలెను, తెల్లని మడుంగుల దేటనీటి కైవడిఁ దనంత దాను ప్రాకునట్టుల నన్నిరసములును, నన్ని రచనలును మెలంగుదానిని ప్రసాదమని పేర్కొందురు. ఈ గుణములు గుణవృత్తిచే లేక ముఖ్యవృత్తి మూలముననే, శౌర్యాదు లాత్మకువోలెనే, రసమున కుపచరించుట జేసి, కావ్యవేత్తాదులు మాధుర్యాదులను శబ్దార్థములకు వ్యవహరించుచున్నారు. ఇంక గుణములు మూడా? లేక పదియా? యని చదువరులకు సందియము గలుగవచ్చును. ఇచట నుదహరించిన మూడు గుణములుగాక మిగిలినవానిలోఁ గొన్నిగుణములు రసధ్వన్యాదులలోఁ గలిసిపోవును; మఱికొన్ని దోషత్యాగములుగాఁ గన్పట్టును; వేరొక కొన్ని దోషత్వమును భజించును. కావున మాధుర్యము, నోజము, ప్రసాదములన గుణములు మూడేకాని పదికానేరవు. అందుచే నర్థగుణములఁ గూడ నంగీకరింపఁ గూడదు. ఇతరులచే నుపచారమాత్రములుగా శబ్దగుణములని వచింపఁబడినవి సత్యముగ రసగుణములై వెలుగొందును. వర్ణ, సమాస రచనలు గుణములకు వ్యంజకములై వెలంగును.

ఇంక,నే యే యక్షరము, లే యేగుణములకు, వాని మూలమున, నే యేరసములకు సొంపుగూర్చునని చూచిన 'ట' వర్గనువీడి 'క' మొదలు 'మ' తుదివరకును, రేఫమును ణకారమును నుఁ యోగించినచో మాధుర్య గుణముండును. ఇచట 'క' మొదలైన వర్ణములకుఁ దలపై నాయావర్ణముల కడపటివర్ణములు గూడి యుండవలయుననియు [ఉ కుంజము.] రేఫణకారములు హ్రస్వాంతరితముగా నుండవలయుననియు భావించవలయును. ఇంక సమాసము లేక యావృత్తి పద్యములలో నుండరాదు. ఒకవేళ నున్నను మధ్యమ సమాసముగా నుండవలెను. మఱియు రచన లేక ఘటనముకూడ నీరీతిగానే చెలంగవలయును. వర్ణసౌకర్యమున్నపుడే రచనామాధుర్యము గూడనుండును. వర్గముల మొదటిమూడవ యక్షరములతోఁ బాటువానితుదల రెండవనాల్గవవర్ణముల కూర్పును[ఉ. కచ్ఛము వృచ్ఛము] రేఫమునకుఁ గ్రిందను లేక క్రిందుమీఁదులను వానికి సరియైన యక్షరముల కూటమియు [ఉ- అర్కుఁడు వక్త్రము] సమానాక్షరము లొకదాని క్రింద నొకటి కూడుటయు [ఉ-విత్తము చిత్తము] టవర్గమునఁ దలి మొదటి నాలుగువర్ణములును శ ష లు ను బ్రయోగించినచో నోజోగుణము గన్పట్టును. ఇచట దీర్ఘసమాసములే విలసిల్లును. ఇందు గుంఫము లేక రచనవికటము లేక యుద్ధతముగాఁ జెలువారును. ఎచట శబ్దములుగాని సమాసముగాని రచనగాని వినినంతనే మానసమున కింపుసింపునో యచటఁ బ్రసాదగుణము వెలుంగును. కావుననే సంఘటనాదులు గుణపరతంత్రములై చెలంగును.

ఐనను గొన్నిచోట్ల వక్తృవాచ్య ప్రబంధముల నౌచిత్యము ననుసరించి రచనాసమాసవర్ణములు వేరువిధమునఁ జరించును. ఎట్లన నాఖ్యాయికఁ శృంగారరసమయముగానున్నను దానిలో మసృణవర్ణములు మొదలైనవి కానరావు. రౌద్రరస భూయిష్టమైనను కథలోదీర్ఘసమాసములుగాని వికటాక్షర సంఘటనముగాని కన్పట్టదు. ఇటులనే నాటకాదులఁగూడ రౌద్రము మేరమీరినను దీర్ఘవృత్తు లత్యంతముగ నుండవు. ఈ రీతిగా నితరములఁగూడ ఔచిత్యము ననుసరించి మెలంగును. అందు వలననే శృంగారరసమున కొన్నిచోట్ల సమాసప్రాచుర్యమును వీరాదుల నసమాసరచనయుఁ గానవచ్చును.

క॥ అందాకఁ గందళించుచు
సుందరులకు విభ్రమములు సురతంబుననిం
కెందాక నిమీలనమున్
జెందవుసిలోత్పలంపు సిరిగలకన్నుల్

గీ॥ అలమృణాళము తర్కపేశలముగాదు
చాలపరుషము సరసిజమాల సుమ్మ
మానినీ! నీదుమేని కోమలతకింక
పల్లవంబులకథ నొక్కిపలుకనేల?

క॥ ముదితా! పర్యాంచలమున
వదనంబుస్పృశించు నూర్యవారింపకుమా
పదపడి దరవికచాబ్జము
వదనంబీరెంటిచవుల వాసిఁ దెరుంగున్

గీ॥ నెయ్యపుంగిన్క నురిత్రాడు; నెత్తమాడ
నిత్తమున్; గేళిదూలిన జిళ్ళసురటి;
లేలకొల్లాటఁ బూబాన్పులీల వెలుఁగు
ముగుదపైచీర నాభాగ్యమునలభించె

గీ॥ స్వర్ణధరణీధరంపు సర్వస్వమెల్ల
తస్కరించిన స్తనములఁదాపఁజెల్లఁ
బూర్ణిమాసుధానిధిగెల్చి పొల్పెసంగు
మోమునకు మేలిమునుగేల? ముద్దుగుమ్మ

ఈ పద్యములలో మొదటి రెండింటను మాధుర్య వ్యంజకములైన వర్ణములు గానవచ్చును. కాని కడపటి వానిలో ప్రాయికముగనోజోగుణప్రధానములైన యక్షరములే మిక్కుటముగా నున్నను, మొత్తమున పద్యములలోని భావము శృంగార రసోద్దీపకమగుటచే పద్యముల నన్నింటను మాధుర్యగుణమే వెలుంగును.

గీ॥ అలసుధాంశున కెడయైన యామినివలె
వలపుకానికి వెలియైన బాలలీల
త్యాగమే లేనివాని భాగ్యంబుపగిది
నీరసంబగు కవితరాణింపఁబోదు

గీ॥ సూదిమొనమోపహారమా! సుఖతరముగ
ననుఁగుప్రియురాలిచందోయి నలరుచుంటి!
మరునిబాణశతంబులు మర్మములను!
జించనన్నామె కలనైనఁగాంచదేల

ఇందు ప్రసాదగుణముగానవచ్చును. ఇటులనే నోజో గుణమునకుఁగూడ గాననగును.

మాధుర్యాదిగుణ వ్యంజకములుగా సూచింపఁబడిన యక్షరముల నేర్పులేక యెన్నికవలన ననుప్రాసముసంభవించుననియు, దీనిమూలముననే యుపనాగరికాదివృత్తు లేర్పడెననియు బూర్వులువచించిరి. ఈవర్ణముల యొప్పువలని పొంకముననే వైదర్భ్యాదిరీతులు పుట్టువడెననియు, వాని వలననే చదువరుల మనముల నానావిధమైన సొంపు నింపు తలంపులు మొలకలెత్తుననియు వారు నుడువుదురు. దీనిని సమ్మతింపక పదముల కూర్పువలన రీతులు జనించెననియు, శబ్దముల పొందికవలని బింకముననే కైశిక్యాది వృత్తులుదయించెననియు, వానికతముననే సహృదయుల హృదయములఁ జెప్పఁ దరముగాని మోదమొసఁగించు భావములు రేకులెత్తుననియునవీనులు పలికిరి. రసాదులకనుగతమైన ప్రకృష్టమైన యాసములేక న్యాసమే యనుప్రాసము. ఈయనుప్రాసము వ్యంజనసాదృశ్య మనఁగా వర్ణసామ్యముపై నాధారపడియుండును. స్వరసాదృశ్యము రసానుగతమును కాదు కావున సహృదయ హృదయావర్జకమది కానేరదు. ఇది ఛేకానుప్రాసము వృత్త్యనుప్రాసమని రెండువిధములు. ఇచట ఛేకమన విదగ్ధమనియు నియతవర్ణగతమైన రసవిషయ వ్యాపారమే వృత్తియనియు నిర్వచనము. ఎచట ననేకాక్షరము లొకటిరెండు మారులే వచ్చునో యచట ఛేకానుప్రాసమును, ఎచట నొకటిగాని రెండుగాని వర్ణములు మూఁడు లేక నాలుగుసారు లుపయోగింపఁబడునో యచట వృత్త్యనుప్రాసమనియు వచింతురు. ఈ వృత్త్యనుప్రాసమే మాధుర్య వ్యంజకములతో నిండినచో

నుపనాగరికవృత్తియనియు, నోజోవర్ణములతోఁ గూడినచోఁ బరుషవృత్తియనియు, మిగిలిన యక్షరములతోఁ గలసినచోఁ గోమలవృత్తియనియుఁ జెప్పిరి. ఈ కడపటిదానినే కొందఱు గ్రామ్యవృత్తిగా బల్కుదురు. ఏలయనఁ బ్రధానవ్యంజకములతిశయ శాంతిరహితములై గ్రామ్యస్త్రీగామ్యమునఁ జెలంగుటచే దీనికీపేరు గల్గెను. ఈ మూఁడువృత్తులనే కొందరు వైదర్భీ గౌడీయా పాంచాలీరీతులుగా వ్యవహరింతురు. ఎచట తాత్పర్యమునమాత్రమే భేదము గానవచ్చునో యచట లాటానుప్రాసము. ఇది లాటదేశపు జనులచే మిక్కుటముగ నుపయోగింపబడుటచే దీనికీపేరు వచ్చెను. కొందఱు దీనినే పదానుప్రాసమందురు. ఈ లాటానుప్రాసమునందలి ప్రభేదములను, యమకాదిశబ్దాలంకారములవిభేదములను, గ్రంథవిస్తరభయమునఁ వివరింపలేదు. ఇచట రీతివృత్తులలోఁ గొన్నిటికి దృష్టాంతముల నొసంగెదము.

వైదర్భీరీతి

గీ॥ కోరి వెదకినమాత్రఁ జేకూరునదియు ౨౯౯
పెనగులాడంగ బల్మిఁ జుంబితము నైన
యాప్రియాధరమొక్కటే యైనదాన
వేరువేరురసంబులఁ బెడలుచుండు

సీ॥ సురతరసరభసకచగ్రహాకులితలలి
తాలకావల్లరీ గళితంబులగుచు

నెలతధమ్మిల్ల మల్లికానికర మెల్ల
కౌలము౯ నీయురంబున వ్రాలుఁగాత

మొదటిపద్యము సమాసరహితమును రెండవదిసమాససహితమునై చెలంగుచున్నది. వైదర్భిరీతి సమాసము లేకయే తరుచుగాఁ గన్పట్టును. కాని సమాసమున్న నది సుగమమై రసోద్దీపకమై మెలంగినచో దానినిగూడ వైదర్భిరీతిగనే వచింతురు.

పాంచాలీరీతి

279 గీ॥ హరిణనేత్రి! తరంగముల్ పొరలనిమ్ము
లోచనములబ్జగర్వ విమోచనముల
సుందరి! కళిందనందినీస్ఫురితవీచి
డంబరగభీరమగునప్పు డంబరంబు

గీ॥ ఘోరరణసీమ బహుళసింధూరలిప్త
వైరిరాజేంద్రగజకుంభ పాళివోలె
కుంకుమారుణమగు ప్రియాకుచయుగంబు
వీరదృష్టులరమియింప వెరవెరుఁగదు

ఛేకానుప్రాసము

గీ॥ సైచఁగారాని మండువేసంగిలీల
కొండొరులనిండుకౌగిటఁ బండినల్లు
సాంద్రహరిచందనఁపు పంకచర్చయేని
కామిమిథునసంతాపంబు గడపలేదు

వృత్త్యనుప్రాసము

క॥ వలదు వలదింక విసరన్
లలిఁ దామరపాకు వీవనల చేనాకున్
పలుమరు వీచిన రగులుచుఁ
జెలియా! యెదలోని చిచ్చు చెలరేగు సుమీ

గీ॥ రతులఁ దరుణుల నూపురరణితమట్లు
కేకి లావుక చాతక కోకిలముల
మధుర గీతులు కాముక మానసముల
నపహరించెడు నైపుణి నరయఁగలవె

లాటానుప్రాసము లేక పదానుప్రాసము.

గీ॥ వలపుఁ బ్రియురాలిఁ బాసినవానికెన్నఁ
దుహినదీధితియే దవదహనమరయ
వలపుఁ బ్రియురాలిఁ బాయనివానికెన్నఁ
దుహినదీధితియే దవదహనమరయ ౨౮౪

నవమసుమము

అలంకార స్వరూప నిరూపణ మొనరించునపుడు గూడ ప్రాచీనార్వాచీనాచార్య వర్యులకు భిన్నాభిప్రాయములు సెలరేగెను. సౌందర్య సంపాదకమే యలంకారమని కొందఱు పలికిరి. ఉత్కర్షాహేతు భూతమని మఱికొందఱు నుడివిరి. చారు

త్వాతిశయోక్తిసంధాయకమని వేఱొక కొందఱు వచించిరి. విచ్ఛిత్తివిశేష విలసనము లేక వైదగ్ధ్య భంగీభణితిప్రకారమని మఱి కొందఱునుడివిరి. శోభావహము లేక రామణీయకతాపాదకమని వేఱొకకొందఱాడిరి; ఇటులనేకవిధములనేకాలంకారికులు వారి వారి ప్రతిభానుసారముగ నలంకారమునకు సామాన్య లక్షణము ననుసరించి ఎవరెట్లు విభజించిన నీలక్షణము లన్నియు నందఱుం గూర్చునవియే యలంకారములను భావమును వెలిబుచ్చుచున్నవి. అలంకారములు ప్రథమమున పరిమితముగా గన్పట్టినను, కవిబ్రహ్మల కల్పనా కౌశలమున నవి కాలక్రమమున నంతును బంతును లేక శతాధిక సంఖ్యాసముపేతములై విలసిల్లెను. ఈ యలంకారముల ప్రత్యేకతను గురించియు, వాని వేర్వేరు విభాగములఁ గూర్చియు, స్వతంత్ర గ్రంథము లెన్నియో పుట్టువొందెను. గ్రంథవిస్తర భయమున నాయా యలంకారముల విభేదముల నిట విమర్శింపలేదు. వివరముల నెఱుంగ గోరువారు వాని నలంకార చంద్రికయను మా ప్రచురింపబోవు గ్రంథమందుఁ గాంచగలరు. ఆ గ్రంథమునందీ యలంకార సంపూర్ణ చరిత్రమును జదువరులు దిలకింపగలరు.

ఇంక ప్రాచీనులలో నవీనుఁడును, నవీనులలో ప్రాచీనుఁడునుగాఁ జెలంగి, యత్యల్పముగను, నత్యధికముగను గాక మధ్యసంఖ్యాకములుగ నలంకారముల నంగీకరించి గణుతి గాంచిన కావ్యప్రకాశకారుని మతానుసారముగ వాని నిట

సంగ్రహముగ ప్రదర్శింతుము. సర్వాలంకార గణనా ప్రసంగమున నాద్యమై వెలుంగుచు, కావ్యవిబుధోద్యానమునకుం గల్పాగమమై చెలంగుచు, వాణీరమణీహారనాయకమణియై వెలుంగుచు, ననుపమాన ప్రభల సహృదయుల కనుల మిరుమిట్లు గొల్పుచు, నుపమాలంకారము సెలువారుచుండును. ఇచట నాయా యలంకారములకు లక్షణమును, లక్ష్యముల నొసంగుచు, సందర్భానుసారముగ నితరశాస్త్రములఁగూడ నించించుక చవిగొనఁ దలంచువారల కనుకూలించునట్లు, వాని లక్ష్యములలోఁ గొన్నిటినిఁ గూడ నుదహరింతుము.

ఉపమానోపమేయముల కెందుఁ బోలిక పొలుపొందుచు, చదువరుల డెందముల సొంపులు ముంపుచుండునో దాని నుపమాలంకార మందురు. దీనినే సాధర్మ్యమని పలుకుదురు. అనఁగా సమానధర్మ సంబంధముఁగల్గి యుపమానోపమేయములు సెలువొందునని భావము. ఉపమానము, నుపమేయము, సాధారణధర్మము, నుపమావాచకములను నాలు గవయవములతో నది సెలంగును. ఎచట నాలుగును గన్పట్టునో యచటఁ "బూర్ణోపమ" యనియు నొకటిగాని రెండుగాని లేక మూడుగాని లోపించినచో దానిని "లుప్తోపమ" యనియు వచింతురు. ఈ రెంటిలోఁ బూర్ణోపమ యారురీతులుగను, లుప్తోపమ యేడు తెఱఁగులుగను గానవచ్చును. ఈ లుప్తోపమ మఱల పదియు తొమ్మిది

ప్రభేదములై రెండును గూడి మొత్తమిరువదియైదు విభేదము లని యుపమాలంకారము వెలుంగును.

౨౮౫ క॥ సముదిత రాగమనస్కృత
రమణీమణి గండపాండురంబగు మేనన్
గుముదవధూనాథుండదె
ప్రమదా! మాహేంద్ర దిక్కుపై వెలుఁగొందున్॥

ఇచట గండపాండురమనుటచే నిది సమాసఘటితము.

గీ॥ చిత్తమిల సుఖదుఃఖ వశీకృతముగ
నెవరికిఁ జెలంగువారల కెల్లవేళ
దినములు నిశలగు నిశలు దినములగును
సవిత విధుఁడగు విధుఁడును సవితృఁడగును॥

ఇచట ధర్మోపమావాచకములు లోపించెను.

క॥ పలుమఱు దిరిగిన గంటక
కలితంబగు కేతకిన్ సుఖంబు రవంతే
ని, లభింపదు; మాలతితోఁ
దులఁదూగు సుమంబుమధుప! దొరకదు సుమ్మీ॥

ఇందు ధర్మోపమానలోపములు గానవచ్చును.

గీ॥ వెన్నెలంబోలె కందోయి విందుసేయుఁ
గల్లుకైవడి నొడలికిఁ గైపుఁ గూర్చు

ప్రభుతరీతి నితంబినీరత్న మెల్ల
జగము కైవస మొనరింపఁ జాలుఁగాదె॥

ఒక్కదానిని పెక్కింటితోఁ బోల్చుటచే నిది మాలోపమ.

గీ॥ జాముకైవడి దివసంబు చనియె; దినము
చాయ మాసము; మాసంబు సరణి వత్స
రమ్ము, వర్షము వలె జవ్వనమ్ము; జవ్వ
నమ్ము మాదిరిగా జీవితమ్ము జగతి॥

ఇచటఁగూడ మాలోపమయే చెలఁగును.

క॥ స్మరుచేయావనరేఖయు
ఖురకరుచే గగనతలము కమనీయరసో
దురతఁ గావ్యము, నీచే
ధరణీవలయంబు శోభఁ దాల్చు మహాత్మా

గీ॥ బుద్ధి శ్రుతమున వ్యసనాన మూర్ఖతయును
జలముచే నది చంద్రునివలన రాత్రి
మదముచే నారి ధృతియుసమాధిచేత
వినయమున నరేంద్రతయుశోభించుచుండు

కొందఱిమతమున నిందు మాలోపమయు మఱికొందఱిమతమున నీపద్యములలో దీపకాలంకారమును జెలంగును.

గీ॥ మతివిధంబున మూర్తియు మధురమయము
మూర్తికైవడి శుభయుసమ్మోదదాయ

కనుఱ్ఱె సఫరీతిజచులశ్రీ ఘనతఁ గాంచె
నాతిఁ నిమిషఁజాలు భూనేతగలఁడె?

మొదట నుపమేయములుగా నున్నవి పిదప నుపమానములగుటవలన దీనిని రశనోపమగా వచింతురు.

క॥ శరదిందు సుందరాస్యయు
సరసిజ దళదీర్ఘనయన చక్రిస్తనియుఁ
దరుణీమణి నామనముఁ
గరుణవహింపక దహింపఁ గారణమేమో?

ఇచట నుపమావాచకము లోపించెను.

గీ॥ సాటిలేని నీసెమ్మెను నీటుదలచి
యేలరా! చంద్ర! నీవిప్పు డెగిరిపడెదు
భువనమండలమెల్ల నోమూఢ! యెవఁడు
వినికి వేసారి పలుమారు వెతకెఁ జెప్పుమ.

ఇచట 'మూఢ' పదమువలని స్వారస్యమునఁ జమత్కార మతిశయించి యుపమానము ప్రతీయమానమగుచున్నది. ఇంక నీపద్యమునందలి మొదటిపాదమునఁ 'దలచి' యనుటకుబదులు 'కాంచి' యనియు మూడవపాదమునకు మారుగా "నీభువనమండలంబెల్ల నెవ్వఁడిప్డు"డనియుఁ జదివినచో వక్త్రృగతమైన చంద్రవిషయాకాక్షేపరూపమైన యుపమయు కలదో లేదో చదువరులే నిశ్చయింతురుగాక!

ఇతరోపమానముతో సంబంధములేకుండుటయే
‘‘యనన్వయము.’’

కం॥ గగనము గగనాకారం
బొగి సాగర మెంచ సాగరోపమ మేయాఁ
దగు రామరావణులవలె
జగతీస్థలి వారిఘోర సమరము గాఁగన్.

కం॥ జలమువిధంబున జలముఁ
గలువల చెలికాని రీతిఁ గలువల ఱేఁడున్
జలజాంబులవలె జలజం
బులు శారదవేళఁ జాల పొలుపారున్ ధరన్.

ఈపద్యములలో నాయావస్తువుల కాయావస్తువులే యుపమానములు.

ఉపమానోపమేయముల పరివృత్తి లేక విపర్యాసమే ‘‘యుపమేయోపమాలంకారము’’

గీ॥ జలమువలె నభము నభమువలె జలమ్ము
నంచవలె నెల నెలరీతి నంచ వెలుఁగు
శారదను కుముదాకృతి తారకములు
తారకాకారమునఁ గుముదములు వెలుఁగు

కం॥ సిరివలె మతియున్ మతివలె
సిరియున్ విభవము విధానధృతియున్ ధృతిగా

దిరి గావిభవంబును నీ
ధరణీతల నాథునకును దనరారుఁజుమీ.

ఈపద్యములలో నుపమానమున కుపమేయమును నుపమేయమునకు నుపమానమును దమకుఁ దామొండొంటికి సరిసాటివచ్చుచున్నవి.

ఉపమానమువలననే ప్రకృతమును లేక యుపమేయమును సంభావించినచో "నుత్ప్రేక్షాలంకారము"

క॥ చెక్కులు తామొండొరులను
వక్కువ మీఱంగఁగాంచి మనసోచమటం
జెక్కుడు దూరపిల్లునన
జిక్కుచు స్రుక్కుచు పతంబు చింతిలునకటా!

ఇచటఁ గ్రియాభావ ముత్ప్రేక్షాలంకారమునఁ గానవచ్చును.

౩౨౦ గీ॥ పొలుపుగా మేనఁజీకటి పూసెననఁగ
గొప్పగా మిన్ను కాటుకఁ గురిసెననఁగ
క్షితితలంబునఁ జెనటుల సేవవోలెఁ
జూపు నిష్ఫలమయ్యె నోసుందరాంగి.

ఇచటఁ బూర్వార్ధమున స్వరూపోత్ప్రేక్షయు నుత్తరార్ధమున నుపమాలంకారమును గన్పట్టును, కావునదీని నర్థాలంకార సంసృష్టిగాఁ గొందఱంగీకరింతురు.

క॥ వనిత చనుంగవఁ గన్నం
తినె యూవకులు బ్రిమసి సొగసి తలలూతుచు సం

దునఁ జిక్కుకొన్న చూపుల
పెనకువతో సూపి యూడఁ బెరికెదు లీలన్.

ఇది ఫలోత్ప్రేక్ష కుదాహరణము.

గీ॥ చందనాసక్త భుజగ నిశ్వాస మారు
తాహతిని మూర్ఛితములయి తనరుచున్న
మలయ వాయువులీ మధుమాసములను
జెలఁగి పాంథుల ప్రబల మూర్ఛితులఁజేయు.

ఇచట నుత్ప్రేక్ష యనుక్తమై వెలంగుచున్నను వాక్యార్థమూలమున వ్యక్తమగుటచే దీని నుత్ప్రేక్షాధ్వనిగాఁ బల్కుదురు.

గీ॥ గట్టుఁజేరి తిమింగిల ఘట్టనములఁ
జిందులం ద్రొక్కు పురవిలాసినులఁగాంచి
కఱడుగట్టిన నురుగుల కైతవమున
పక్కుమని నవ్వినటు తామ్రపర్ణి వెలయు.

దీనిని సాపహ్నవోత్ప్రేక్షగాఁ బేర్కొందురు.

గీ॥ పంచబాణుండు యాత్రకు బయలుదేర
శంఖనాదముల్ మ్రోసెడి సంగతిఁ దరుణి!
మంజుగుంజారవంబుల మధుపకులము
మల్లెమొగ్గలమీఁదను మల్లసిల్లు, పె॥

ఈపద్యమునం దుత్ప్రేక్షాలంకారము కవినిబద్ధ వక్తృప్రౌఢోక్తి సిద్ధమై వస్తువ్యంజకమై వెలుగొందుచున్నది.

అప్రస్తుతమునందు లేక యుపమానమునందు సందియముదయించుటవలన నెచట నుపమేయమునకు సొంపుజనించునో యచట "సందేహాలంకారము"

గీ॥ ఇందుబింబమొ హరిణాంకమే మిఃయయ్యొ
వికచపద్మమొ నీర మెవ్విధిగతించె
లలిత సవిలాసవచనల మెలఁగుచుంటఁ
గలువకంటి మొగంబని తలఁపనగును.

గీ॥ లలనా! కుచకటిభారము
కలిమిఁగా బీడింపఁబడెదు కానఁగా గనువా
కలమదిలో సందేహము
'కలదా లేదా'యటంచుఁ గలుగకయున్నే?

గీ॥ మారుఁడో, సురేత్రనాథుఁడో, పావకుండో,
బలియొ, కర్ణుఁడో, శిబిచక్రవర్తియో, య
టంచు నినుగాంచి ప్రత్యర్థు లర్థులెల్ల
చిత్తవీధి వికల్పన సేయుచుంద్రు.

ఇచట మొదటిపద్యమునఁ దొలుత సందేహముగలిగి తుదకు నిశ్చయమొదవెను. రెండవదానియందు మొదటి దానిలోవలె సందియము డిందుపడలేదు. ఇఁక మూఁడవపద్యమున సంశయము సంకీర్ణరూపమునఁ జెలంగుచున్నది.

ఉపమానోపమేయములకు భేదము లేకున్నచో "రూపకము"

గీ॥ ఇంద్రుడవు నీవు; నీబాహు లెంచిచూడ
జయరమాద్వారతోరణ స్తంభయుగళి
ఖడ్గము కృతాంతరసనయైకాళిలు; నీదు
రసన శారదయే సుమీ! రాజరాజ!

ఇంకను రూపక మనేకవిషయమై చెలంగుచున్నది.

క॥ అలికుల కబరీ భరయై
జలజాననయై మనోజ్ఞ చక్రిస్తనియై
లలితమరాళాంశుకయై
నిలిచెను వాపీవిలాసినీమణి గనుమా

ఇది యుభయావయవరూపకము.

గీ॥ తలపఁ ద్రైలోక్య మండప స్తంభములగు
శార్ఙ్గకోదండ గుణకర్కశంబులైన
నీలనీరదదేహు విశాలబాహు
లెలమిఁ గాపాడుఁగాత మిమ్ముల సతమ్ము.

ఇచట నశ్లిష్టశబ్దనిబంధనమై కేవలరూపకము గానవచ్చును.

గీ॥ చూపులను వెన్నెలం బోలె సుఖమునించి
మెడను జలజమాలికవోలె మేలొసంగి

మదికి రసభావనవిధాన ముక్రముగూర్చి
మరపునకు రాకయుండెసుమా లతాంగి

ఇది నిరవయవమాలారూపకము.

గీ॥ తప్పుచేసినవాసుడో మెప్పులాడి!
దోఁలబిడ్డల కాలితన్నులకుఁదగును
చిరునుఁబులకల గురుతుల కఱుకుముండ్ల
కొనల నీకొలుకెందనో యనుచునగతు.

ఇది నిరవయవ కేవల రూపకము.

క॥ దరిఁజేరుచు నేనాపెకు
చిరునగవుల కానుకలను జెల్లించితి; నా
తరుణీమణియుఁ స్తనభర
పరిరంభణమిచ్చె ద్యూతపణముగ నాకున్.

ఇది మమ్మటాచార్యుని మతమున రూపకాంతర్భావము. కాని నవీనులు దీనిని బరిణామాలంకారముగా సంగీకరించిరి.

ప్రకృతమును లేక యుపమేయమును ద్రోసి పుచ్చి లేక కప్పిపెట్టి వేరొకదానిని లేక యుపమానమును సత్యమని స్థాపించినచో నది "నపహ్నవాలంకారము"

క॥ ఇదికాదు తాటిమాటికి
మదమూనఁ గైపెక్కఁజేయు మధుపానావం

బడుగో మదనుఁడు విలుగొని
ముదమున సారించునారి మోహితలునమిత్రా.

క॥ ఇది హేమంతలయమందాక్
వదలిరివారెవరు? సతులఁ బతులక్ గూర్చక్
బెదరింపఁగఁ జేదాల్చిన
మదనుని చక్రిబాసముమ్ర మారసనివినునా.

గీ॥ మాలతీక్ బాసి జీవింప మనసుగొనక
చంచరీకము చితిఁదగ్ధించుమొండె
నుద్దియా! నీవుపల్కిన సుద్దినిజము
గాదు; కింశుకనుమమును గదియఁజేసు.

ఇందు మొదటిపద్యమున నప్రకృతమున ప్రకృతము రెండక యపలాపము గానవచ్చును. రెండవపద్యమున మొదట నపహ్నవమును బిదప నారోపమును, మూడవదానిలోఁ దొలుత నారోపమును వెనుక నపహ్నవమును గానవచ్చును.

ఏకార్థమును వెలిఁబుచ్చు పదములకు వాక్య
మందెచట ననేకార్థములు గన్పట్టునో యచట
"శ్లేషాలంకారము"

గీ॥ అహహా! నీదృష్టి కృష్ణార్జునానురక్త
యైన కర్ణావలంబినియౌచుఁ దెలఁగ
విప్పుఁ బ్రియురాల! చెప్పు మెవ్వానిచేతఁ
బుడమి విశ్వాసఘాతకఁ బొందఁగలదొ.

ఇచటఁ 'కృష్ణ' యనఁగా నలుపురంగును కృష్ణుఁడును, 'అర్జున' యనఁగాఁ దెలుపురంగును నర్జునుఁడును 'కర్ణావలంబిని'

యనఁగాఁ గనులు వెడల్పును నిడుపునుగలిగి చెవులవఱకువ్యాపించినవనియుఁ గర్ణుని నాశ్రయించినవనియుఁ దాత్పర్యము. కావున నిచట శ్లేషాలంకారము. ఇచట కర్ణార్జునుల కిరువురకును విరోధము సుప్రసిద్ధము. ఒకరిని జెట్టవట్టిన వారింకొకరిఁ గూడియుండుట సంభవింపదు. అందుచే నీపదములలోని శ్లేషను విరోధమున కంగమై విలసిల్లుచున్నది.

218 క॥ ఉన్నతమును గాలాగురు
సన్నుతమును లీలఁ బ్రోల్లసద్ధారాపం
పన్నమును బయోధర భర
మెన్నఁగ నెవ్వనికి మోదమొనయదు తరుణీ!

ఇచట నున్నతమనఁగా గొప్పదియు నెత్తయినదనియును, కాలాగురుసన్నుతమనఁగఁ గాలాగురువలె నల్లనిదనియు కాలాగురుపూతచే నల్లనైనదనియు, ప్రోల్లసద్ధారయనఁగా నెడతెగని స్వచ్ఛమైన ధారలనియు నెడతెగక ప్రకాశించు మంచిహారములనియు, నిట్టుల వెలుగొందుచున్నట్టి పయోధరభరమనఁగా మేఘముల సమూహమనియు కుచములభారమనియు శ్లేషమూలకమై యర్థము వచ్చును. కావున నిది శ్లేషాలంకారము. మఱియు నీపద్యము శబ్దశక్తిమూలమైన యనురణనధ్వనికిఁగూడ లక్ష్యముగాఁ జెలఁగును. ఇందుపమాలంకారవ్యంగ్యము ప్రకాశించుచున్నది.

గీ॥ కాంచుమల్లద రాజురాగావృతుండు
సుందరకరాభివృష్టుఁడై సొంపుబల్ల

సిల్లి శ్యామాముఖం బల్లన్న నిపుడు
చుంబనము సేయుచున్నాఁడు సొగసులాడి!

ఈ పద్యమునందు రాజనఁగా చంద్రుఁడనియు రాజునియు, కరమనఁగా కిరణమనియు హస్తమనియు, శ్యామాముఖ మనఁగా సంజచీఁకటియనియు జవరాలి మోమనియు, చుంబన మనఁగాఁ బాకుటయనియు ముద్దుగొనుటనియు, నేర్వే రర్థములు గలవు. కాన నిది శ్లేషాలంకారము - మొదటి పాదమును మార్చి ,,కాంమునా చంద్రుఁడనఁగొరాగాన్యతుం డను'' చదివినచో సమాసోక్త్యలంకారమని నిర్వివాదముగఁ జెప్పవచ్చును.

శ్లిష్ట విశేషణముల మహిమవలనఁ బ్రకృతార్థ
ప్రతిపాదకమైన వాక్యమునం దప్రకృతార్థము
గూడ సంక్షేపముగఁ జూపింపఁబడినచో సమా
సోక్త్యలంకారము

క॥ అనురాగవతిని సంధ్యను
దిననాథుఁడు వెంటనంటితిరిగిన నేమో
మనసగు దైవవిచిత్రము
పనుపడమి సమాగమంపు భాగ్యంబకటా! [illegible]

ఈ పద్యమును గొందఱు సమాసోక్తిగను మఱికొంద ఱాక్షేపముగను గైకొనిరి. ఇంకనొక కొందఱు దీనియందుఁ గల సమాసోక్తి విశేషోక్తి కంగముగా నంగీకరింతురు.

౩౭) గీ॥ చలిత తారకాకలిత నిశాముఖంబు
నధిక తరరాగమునఁ జంద్రుఁడాక్రమింప
రాగమున సమస్తము పురోభాగసీమ
గళిత తిమిరాంశుకము నామె కాంచకుండె.

ఇందు విరావేతుముగ సమాసోక్త్యలంకారము గలదు.

గీ॥ ఈమనోరమ, తన్విలలామ, బాల,
పుష్పహాసిని, పుష్పాంగి, పుష్పనేత్రి
తరుణశేఖర! నిన్ను సందర్శనంబు
చేసినంత వికాసము నొందెనమ్మ.

కొందఱి మతమునననుసరించినచో నీపద్యమున సమాసోక్తి గలదు. కాని దీనిని సమ్మతింపక నవీనులిందు వ్యంగ్య రూపకమని పలుకుటయే సముచితమని వచింతురు.

గీ॥ పాణిపల్లవశోభావిభాసి, దంత
కాంతిసుమపంక్తిసంయుత, కబరికాభ
రాలిబృంద సుశోభయై హరిణనేత్రి
డెందమానంద పరవశ మొందఁజేసె.

ఈ పద్యమున సమాసోక్త్యలంకారము వెలుంగునందురు. కాని దీని మూడవపాదమున సుశ్లేషయై యునటువు మారుగా పరికీర్తయై యున్న చమత్కృతో సుప్రయోగస్ఫురిక సంకరమైయున్నట్లు. అందుచే దీనిని సమాసోక్తిగా గ్రహించుటకన్న నేకదేశవివర్తియైన యుపమగా నంగీకరించుటయే మేలని నవీనుల మతము.

గీ॥ అధిప! నీయాగ్రహంబు హాలాహలసమంబు
భూప! నీయనుగ్రహంబు సుధోపమంబు
చంద్రసదృశంబు నీయశంబు నృపతి!
భటులు మకరోద్భటులు సుమీ వసుమతీశ!

ఇది యథాసమ్యగర్థ విశేషణోత్థాపితమైన సమాసోక్తిగాఁ బ్రాచీనులందురు. వారి పలుకులు విచారసహములు గావని నవీనులాడుదురు.

గీ॥ మలినమూర్తివి, చాంచల్యమతి, పనల్ప
జల్పనుఁడవైన, నినుఁగాంచి సంతసంబు
పూర్ణరాగిణి, పరసయు, ఫుల్లవదన,
యగు సరోజిని విడువగాఁదగునె మధుప. వే.సి.ప్ర

ఇచటసమాసోక్తియని కొందఱు నప్రస్తుత ప్రశంసగాఁ గొందఱును బల్కుదురు. సమాసోక్త్యలంకారమునందప్రస్తుత వృత్తాంత సమారోపముగూడ చారుతాతిశయ సంపాదకమని చిరంతనాచార్యుల చిరతరాభిలాషమై చెలువారును.

౩౩౮ గీ॥ రామణీయక ప్రాతరారంభ వేళ
రహిఁ గరస్పర్శ పూర్ణానురాగుఁడగుచు
ముద్రితానన పద్మినీ బోధసేయు
భాస్కరుఁడభ్యుదయమొందెఁ బ్రబలుఁగాత!

అలంకార మతానుసారులీ పద్యమును సమాసోక్తికి లక్ష్యముగాను ధ్వనిమతావలంబకులు దీనిని గుణీభూతవ్యంగ్యముగను స్వీకరింతురు. ఈ పద్యమున వ్యంజనమాహాత్మ్యము ననే ప్రకృతవాక్యార్థమునందప్రకృతవాక్యార్థమునంగా నాయికానాయకానుకూల వ్యాపారము స్ఫురించుటచే గుణీభూతవ్యంగ్యమునటయే రమణీయతరమును సహృదయ సమ్మతమునై వెలుంగును.

వస్తుసంబంధము లేనిచోట నుపమాపరికల్పనము నెలఁగినచో "నిదర్శనాలంకారము; మఱియుఁ గ్రియామూలకమనే స్వస్వరూప స్వకారణములకు సంబంధము సంఘటించినచో నదికూడ "నిదర్శనాలంకారమే"

గీ॥ ధూమముగా ఘనపటలము గ్రమ్మె మింట
దూరమునుండెఁ బ్రియతారాలు చేరఁదగదు
కలవు దివ్యౌషధులు హిమాచలము మీఁదఁ
గొండకైఁ గోడెత్రాచుల గుంపులుండు.

ఇచట విశేషణమున విశేషము సాధింపఁబడెను.

గీ॥ అధికపదవిని బొందిన యల్పమతులు
మఱల వెంటనే క్రిందికిఁ దొరలుచుంద్రు
శైలశేఖరగతమైన బాలతృణము
చారుమారుతాహతిఁ గ్రింద జారిపడును.

ఇందుఁ గార్యకారణములకు నన్వయము గలిగి యుపమానోపమేయత్వమూలకమై వస్తుసంబంధరూపమున నిదర్శనము గన్పట్టును.

గీ॥ ఎవఁడు భూమీతలంబునం దెల్లజనుల
బాధలం బెట్టి సుచిరసంపదల నొందు?
ననుచుఁ దెలుపునా దినమెల్ల నతిశయిల్లి
చరమగిరిశృంగమునఁ దివాకరుఁడు సేరు.

ఇచట బింబ ప్రతిబింబ భావమున నిదర్శనము చెలంగును.

గీ॥ కలుచుఁ గువలయమాలికా కలితములను
చెలువ కుటిలకటాక్ష విక్షేపతతులు
ఘో మల కళానిధి విలాసమున్ హరించు
బాలకెమ్మోవి కిసలయ శ్రీల నేలు.

ఇందు నిదర్శన మసంభవవస్తుమూలకమై వెలుంగును.

క॥ నెట్టనఁ బాడరిపోయెను
బుట్టువ భవభోగలోభమున నాకధరన్

జెట్టగ చింతామణినిన్
గట్టా! వెలబోతిఁ జిల్లిఁగవ్వకు నేనున్.

ఈపద్యమునఁ ననేకవాక్యగతమైన యసంభవవస్తు నిదర్శనమున్నది.

క॥ మరుకేళిఁ దాము గోరిన
తెరవల కెమ్మోవిరుచుల తియ్యఁదనంబున్
ధరణిన్ ద్రాక్షారసమున
సరసాగ్రేసరులు మఱుపఁ జవిగాంతు రిసుమా!

ఇచటఁ బ్రకృతమైన యధరమధురిమ ద్రాక్షారసము నందసంభవమైనను వెనుకటిపద్యమునందుఁ బోలెనే సామ్యమును బొందును.

ప్రస్తుతమును జెట్టబట్టి ప్రస్తుతముగాని దానిని
వర్ణించినచో "అప్రస్తుత ప్రశంసాలంకారము"

గీ॥ మొలకమొగ్గలతురువులు గులుకు ముద్దు
కూనఁ నవమాలికకుఁ జింతగూర్చెదేల?
యెక్కత్రొక్కుడు నొత్తుడు లెల్లసేచు
పూవుఁదీవలతోఁ గూడఁబొమ్మ తేటి!

కొందఱీపద్యమున నప్రస్తుత ప్రశంస గలదనియు మఱికొందఱిందుఁ బ్రస్తుతాంకురము గలదనియుఁ బల్కుదురు. ప్రౌఢాంగనలెందరో కానవచ్చుచున్నను వారిని

విడనాడి శాలికామునిని బొందనగోరు కాముకుని, నెఱజాణ యొకతె గేలిసేయుచుఁ దత్ప్రాగల్భ్యమును బ్రకటించుకొను చున్నది. ప్రకృతి భృంగోపాలంభన మీభావమునకుఁ బ్రతీతి గలిగించుటచే నప్రస్తుతప్రశంస గానవచ్చెను.

క॥ తన్నెనవెంట తటాలున
వెన్నంటుచు వైకిలేచి వెడవెడఁ దలఁపైఁ
దన్నెడు మన్మేవేలఁగు
మిన్నక నోరెత్తకున్న వెంబడికన్నెన్.

ఇచట విశేషము ప్రస్తుతముగా 'గానవచ్చినన' సామాన్యమభిహితమై చెలంగుటచే నప్రస్తుత ప్రశంసాలంకారము.

క॥ పందలువేలును డేగలు
చిందులుద్రొక్కెడిని కడుపుచిచ్చునఁ దలఁడా
పందగునెలవు నభోవీ
ధిం దొరకదు పులుఁగున కిక దిక్కెవ్విధియే.

ఈపద్యమున సాదృశ్యమాత్ర మూలమై, పులుఁ గప్రస్తుతముగాఁ జెలఁగ నొకానొకనికిఁ జాలమంది శత్రువులుగల రను ప్రస్తుతము వ్యక్తమగుచున్నది.

గీ॥ సరసకల్హార సంస్పర్శ జనితశైత్య
మాంద్య సురభిళకానన మారుతములె

ధన్యతములు సుమీ! నిరాతంకముగను
రాము నిందీవరశ్యాముఁ బ్రేమఁ దాకు.

ఇచట వైధర్మ్యమూలకమైనప్రస్తుతమునకుఁ బ్రతీతి కలదు.

క॥ కోకిలను నేను; నీవో
కాకివి మనకిద్దరకును కాలిమ సమమే
కోకో యంచుఁ గూయఁగ
లోకంబిర్వురను గురుతెఱుంగును జామ్మీ.

ఇందుఁ గాకికోకిలలకు వాక్యరూపమునఁ బ్రస్తుతమధ్యారోపమై మెలంగుటచే నిట నసంభవమూలకమై కన్పట్టును.

గీ॥ నేను మిక్కిలి నీచుఁడ నేయటంచు
కూపమా! ఖేదమిసుమంత కూడవలవ
దతిసరసహృదయుఁడవు నీవగుట సత్యము
పరగుణగ్రాహణుండవై వరలుచుండు

ఇచట శ్లేషమూలమున నప్రస్తుత ప్రశంసగలదు. శ్లిష్టవిశేషములున్నను, దీని సమాసోక్తి యనుటకు వీలు లేదని నవీను లందురు. చలితమూర్తివి చాంచల్యమతి వనల్పజల్పనుఁడ వను పద్యము వోలెనే ప్రాచీనులు సమాసోక్తిగా దీని గణింతురు.

గీ॥ విధివశంబున వచ్చె నీ మధుకరుండు
కుటజమా! వీనిఁ బోఁగొట్టుకొనఁగ వలదు

మధురమకరందబిందు షట్పదులఁ బోదలు
నీరజంబులఁ గల్గ మానసీయఁ డితఁడు

ఇదికూడ శ్లిష్టవిశేషణసమువేతమైన యప్రస్తుత ప్రశంసాలంకారమే.

గీ॥ పాండుపర్ణయుఁ గంటకపరికరయుతయు
నక్కటా! పరజన్యయునై చెలఁగు
కేతకిం గాంచి సుంతయు రోతలేక
చంచరీకమ! యెట్లు సేవించెదొకో.

కొందఱీపద్యముఁ బ్రస్తుతాంకురమనియు, మఱికొందఱప్రస్తుత ప్రశంసాలంకారమనియుఁ జెప్పుదురు.

గీ॥ చిన్నికోకిలా! లేమావి గున్నఁ గూడి
తేటపిం డెంతకాలము నీటు లొలుక
దంతకాలము నీవు వనాంతరమున
నిలచి నీరసంపు దివసము ల్గడపుకొమ్మ.

ఈపద్యమునవపూర్వులు ప్రతివస్తూపమాలంకారము మున్నదనియు నూతనులప్రస్తుత ప్రశంసాలంకారము గలదనియుఁ జెప్పుదురు.

ఉపమానముచేత నుపమేయమును దాచియుంచుట లేక కప్పిపెట్టుటయే "యతిశయోక్త్యలంకారము"

గీ॥ సరసిజమునలభ్రమలలోన, సరసిజమున
కైరవము, శశియుండెనా కనకలతిక!
యదియు సుకుమార సుందర మకట! సఖుఁడ!
యిట్టియుత్పాత సంతతి కేమనఁదు.

ఇచట ముఖాదులు కమలాదిరూపమున నధ్యవసితములై కానవచ్చుటచే నిదిభేదమునఁ దతిశయోక్త్యలంకారము. నవీనులుకొందఱు దీనిని విభావనాలంకారముగా భావింతురు.

క॥ ఒడలొకయొయ్యారము వేరే
నడికారము నడకసొంపునకు వేరెసుమా!
జడుఁడు ప్రజాపతిదాని
పడతుక నేరీతిఁజేయ నశుఁడగుఁజెపుమా.

దీని నభేదమునందు భేదరూపకమైన యతిశయోక్తిగా గణింతురు. ఒయ్యారము నడికారములు నిజమున కొకటియే యైనను వేఱుగాఁ గవిచే నతిశయముకొఱకు కల్పింపఁబడెను. ఉత్తరార్ధమున సంబంధమునందు నసంబంధ మూలకముగా నతిశయోక్తిగలదు.

క॥ తొలుత విలాసినిమన ము
త్కలికా సంపులతఁజెంది తనరారె; పదం
పడి వకుళరసాలవనం
బులు నలుదెసఁ బసరుఁబూప పొంగులఁదొడిగెన్.

ఈపద్యమున కార్యకారణములు పౌర్వాపర్య విపర్యయ రూపమును జెందుటచే నతిశయోక్త్యలంకారభేదము గన్పట్టును.

క॥ వాలికనెఱుంగుచాయల
బాలామణి బాహుమూల పరిచిహ్నితమౌ
బాలేందు రేఖఁగాంచఁగ
నేలా మింటికిఁజన నక్కఱెత్తెమబావా!

నఖార్ధచంద్రరేఖలకు భేదముఁగలిగిన నభేదము చెప్పఁబడెను

క॥ శ్రీవల్లభుఁడని తరుణులు
గోవిందుఁడటంచు వృద్ధగోపీనివహం
బేవిధమునఁ గానఁబడిన
నావిధి బాలికలు దలచి రాయాగతులన్.

నవీనాలంకారికుల మతమున నీపద్యమునం దుల్లేఖాలంకారము చెలంగును. కాని మమ్మటాచార్యుని మతమున నిదియునతిశయోక్త్యలంకారవిభేదముగానే గ్రహింపఁబడును. ఆయాపద్యములలోనున్న యాయా యలంకారముల నిరూపించునప్పుడు చారుతాతిశయమునే ప్రమాణముగా సహృదయశిరోమణులు స్వీకరించి నిశ్చయించుటచే భిన్నమతములు ప్రబలఁజొచ్చెను.

ఉపమానోపమేయ వాక్యములలో నొకసామాన్యధర్మమునే రెండుసారు లుపయోగించినచో "ప్రతివస్తూపమాలంకారము"

క॥ దొరకెను దేవీభావము
పరివారపదంబు నేల వాంఛింపవలెన్

పరిభోగయోగ్యమగునా?
ధా త్రైపత్రరూపచిహ్నితము రత్నమహా!

ఇచటఁ బరిహారసహము సామాన్యశాస్త్రము. పరిభోగయోగ్యమనుటఁ బర్యాయవాచకము, పరిహారపదత్వ పరిభోగయోగ్యత్వము లేకార్థత్వము గల్గి పలుకఁబడుటచేఁ బ్రతివస్తూపమాలంకారము. క్రిందిపద్యమునందు నిదర్శనాలంకారము గలదందురు.

గీ॥ విమలుఁడీనుఁడా చకోరేఁడు విశదమూర్తి
శివగిరికీశహాస సుశ్రీలకేలు
ధరణి సజ్జనుల్ స్వజనుందరులు గారె?
ప్రకృతిశోభనమఱయ దర్పణముసుమ్మ.

ఇందు విమల విశదాను లేకార్థబోధకము లగుటవలన నీపద్యమున మాలారూపకమై ప్రతివస్తూపమ చెలంగును.

గీ॥ హరిణశాబాక్షిలోలాలకావృతంపు
ముఖవికాసము వీక్షణముం బొనర్చ
భ్రమరసంభారసంభ్రమ భరితమైన
జలజలక్ష్మి విలాసముం దలఁచువాఁడ.

ఇచట నౌపమ్యము పదార్థగతమై ప్రకాశించుటవలన దీనిని స్మరణాలంకారముగా [illegible]
నీపద్యమునఁ బ[illegible]
లందురు.

గీ|| పండువెన్నెలరుచుల నేర్పఱచుపలుకుల
సత్యముగ వెన్నెలపులుంగు చతురురాలు
లలితరతికేళి నర్మవిలాసములను
నిజముగాఁగ నవంతిజ నిపుణురాలు.

ఈపద్యమున 'చతురురాలు నిపుణురాల'ని పలుకుటచే సాధర్మ్యమూలకమైన ప్రతివస్తూపమ గన్పట్టును. ఇందలి నాల్గవ పాదమును మార్చి, "వేరనిపుణులవంతిజమీఱరేర" యని చదివినచో దీనిని వైధర్మ్యమూలక ప్రతివస్తూపమగాఁ జెప్పుదురు.

ఉపమాన ముపమేయ సాధారణ ధర్మము
లన్నింటికిని బ్రతిబింబకల్పనమే "దృష్టాంతము"

గీ|| కవులపలుకులు గుణములఁ దవులకున్నఁ
జెవులఁ దియ్యని చవులను జిలుకుచుండు
మాలతీమాలవలపుల మఱయకున్నఁ
జూపరుల కన్నుదోయికి సొంపునింపు.

క|| నినుగాంచినంత రమణికి
మనమున సంతాపభరము మటుమాయమగున్
గనినంతఁ జంద్రుఁ గుసుమం
బును గైరవిణీధూటి పూచునుజుమ్మా.

పైపద్యముల సాధర్మ్యమూలకమై బింబప్రతిబింబభావయోగమున దృష్టాంతముగలదు. ఇటులనే వైధర్మ్యముఁ గూడఁగాననగును.

ప్రకృతాప్రకృతము లనఁగా నుపమానోపమేయ
ముల ధర్మముల నొకేతఱవ నుపయోగించుట
కాని లేక వానిక్రియల పెక్కింటి నటుల నే
ప్రయోగించుటకాని "దీపకము" గాఁజెలంగును.
ఇందు మొదటఁజెప్పఁబడినది పిదపఁ జేర్పఁబడ
బడుదానికి గుణానపూర్వ్యంబో 'మాలాదీప
కము" గా వచింతురు.

గీ॥ కృపణులధనంబు, మృగరాజకేసరములఁ
గులవధూటిజనంబుల కుచయుగంబు,
ఫణిఫణాగ్రముల వెలుంగుమణులనెవఁడు
బ్రతికియుండఁగఁ జేచాచి పట్టఁగలఁడు?

ప్రాకరణికా ప్రాకరణికముల ధర్మములు ప్రయోగరూప
మున నేకవారము న నుపపాదింపఁబడెను. ఈ క్రియఁ దుద నుప
యోగింపఁబడుటచే దీని నంతదీపకమందురు.

గీ॥ చంద్రకిరణంబుల నిశలు సాసిజముల
వలనఁ గొలఁకులు పూవుగుత్తులను లతలు
రాజహంసల శారదారమయుఁ గావ్య
కథలచే సజ్జనులు శోభగాంచుచుండు.

ఇచటఁగావ్యకథలసజ్జనులు పెంపుగాంచుట ప్రకృత
ము తక్కినవన్నియు నప్రకృతములునై చెలంగును. ఒక
సారి చేర్పఁబడిన క్రియయే వాక్యములనెల్ల వెలిగించుటచే
దీపకమని చెప్పఁబడును. ఇదియుఁగూడ నంతక్రియాదీపకమే.

గీ॥ వార్ధులు మండె పయోనిధి భాస్కరుండు
సరసిరుహాగ్రముల భృంగసంచయంబు
వృక్షవాటికాసీమల విహగకులము
మానవతులందు మెండెల్ల మన్మథుండు.

దీనిని నాదిదీపకమందురు. క్రియ మొదటనుపయో
గింపఁబడెను.

క॥ గురుశుక్రాశ్రితను బుధయు
సురసేవింపఁబను సురత సుఖసంపదయుఁ
దగ చంద్రోదయమున సా
గరమును బెంపొందె సొంపుఁ గాంచు లతాంగీ!

ఈ పద్యమునఁగూడ నంతదీపకమే కన్పట్టును.

గీ॥ సానకెక్కిన మణికెంపు సన్నగిలిన
నెఱియు ననిమొనఁ దలఁబడి నిలుచునతఁడు
కేళిదూలిన బాలిక వేలకిచ్చి
పేదపడిన రాజుమఱికిక్కు వెలుఁగుఁగాదె.

ఇచట రాజవర్ణనము ప్రస్తుతమై చెప్పఁబడుటచే నిదియు
నంతదీపకమే.

గీ॥ కలిమిగాంచఁగ మింటషికారుబోవ
గొప్పవారలకథలను గోరివినఁగ
మంచివారికి మేల్జేయనెంచినంత
మోదమెవరికి మదిలోన బొదలకుండు.

క॥ చలియించును, చెమరించును,
తలవంచును, మారుమోముదాల్చుచుఁ, తమి ము
గ్ధులనొసఁగగోరిమదిలోఁ
దొలితలిమమునేసుబాల తొట్రిల్లుచుండుఁ.

ఈ పద్యములరెంటియందును కారకదీపకము గ్రాలు చున్నది.

నియమితములయినవాని లేక ప్రాకరణికా ప్రాకరణికములయినవాని నొకానొక ధర్మము నుపయోగించినచోఁ "తుల్యయోగితాలంకారము"

360 క॥ అనులేపనముల సుమముల
వనితారత్నములు సంజపడినంత ధగిం
చి నిగూఢనిద్రజెందిన
మనసిజు మేల్కొలుపుచుండ్రి మానససీమన్.

ఇచట సంధ్యావర్ణనము ప్రస్తుతమగుటంజేసి ప్రస్తుతములైన యనులేపనాదుల కేకబోధక్రియా సంబంధము గూర్పఁబడెను.

క॥ ధనమున్ ధర్మము కౌచము
ఘనతయుఁ గీర్తియుఁ బరోపకరణంబైనన్

గన, సారహీనజీవిత
మును ధనిఁ జేసె సారవంతముగ నొనరించుచున్.

ఈపద్యమున కర్మభూతములైన దానాదులకు సారతారూపమైన యేకగుణసంబంధము సంఘటితమయ్యెను.

గీ॥ పాకశాసనసమ! ధరావలయమెల్ల
నీవు పరిపాలనంబున నెగడుచుండ
వైరి లలనావిలోచనద్వయికిఁ బిన
ముల దినంబు వర్షంబయి చెలఁగెఁజుమ్మ.

ఇందు గుణక్రియ లభావమగుటచే శబ్దమాత్రసంపాదకమై శ్లేషరూపముననే యభేదాధ్యవసాయమూలకమై యర్థము పిండీకృతమై చెలంగుచుఁ దుల్యయోగితాలంకారము దీపించుచున్నది.

ఉపమానముకన్న నుపమేయ మాధిక్యమును
వహించినచో "వ్యతిరేకాలంకారము"

గీ॥ నిండునెల రోజురోజు క్షీణించె నేని
మఱలమఱలఁగ నభివృద్ధి మహిని గాంచుఁ
జాలుఁ గోపము; తరుణి! ప్రసన్నవగుము
సడలెనేని జవ్వనమింకఁ బడయలేము.

ఇచటనుపమేయమునకన్న నుపమానమధికమని కొంద అందురు. వారి పలుకులు యుక్తియుక్తములుగావని ప్రకాశ

కాయని మతము. రుద్రటాదుల మతమున జంద్రునికన్న
జవ్వనము న్యూనగుణమును గలిగియున్నది. కాన నుపమాన
మున కాధిక్యము గానవచ్చును. ఇంక మమ్మటాచార్యుని
మతమున 'జవ్వనము చంద్రునివలె మరలమరల రానిది' కాన
యౌవనమునకే యాధిక్యము గన్పట్టుచున్నది.

364 క॥ పలినతఁ గోశనిష్ణాత
ములఁ జన దృఢతలనిబద్ధ ముష్టిగుణములన్
దలపన్ గృపాణగృపణుల
కిలలో నాకారభేదమే కలదుసుమీ.

ఇచట శ్లేషరూపకమై యుపమానమునకన్న నుత్కర్షతవహించి వ్యతిరేకాలంకారము చెలంగునని కొందఱందురు

గీ॥ లలితబిబ్బోక లీలావిలాసములను
సతము నవ్యతిరంగిత గతులఁ జెలఁగి
సస్మితస్నిగ్ధముగ్ధతఁ జానమోము
సరసిజవికాసమెంతయుఁ బరిహసించు,

ఇచట నుపమేయ ముత్కర్షతఁ గలిగియున్నది. ఈ పద్యమునందలి మూఁడు నాలుగు పాదములకు మాఱుగా

366 "కలికివదనంబు యామినీకాంతవోలె
వికసితాంబుజ సంపద 'పెంపడంచు'"

నని చదివినచో నుపమానమున కపకర్షత చేకూరును.

« విమలసంపద వెలుఁగొందు వెలఁదిపెంపు
కందుఁబొందిన చందురుఁ గించఁజేయు"

ననిచదివినచో రెంటికి నుత్ప్రేక్షాపక్షలు గానవచ్చును.

« చెలియవదనంబు నేనని చెప్పవచ్చు
నహహా! నలినవికాసంబు నపహసించు"

నని మార్చి పఠించినచో నుత్ప్రేక్షాపక్షతలకు గారణ ముక్తమై విలసిల్లుచుండును.

వక్ష్యమాణ విషయమునుగాని యుక్తవిషయ మునగాని నిషేధించినచో నాక్షేపాలంకారము'

క॥ దూతిక నేఁ గానుస్వామీ!
ప్రీతుండవు నీవుగావు వేరేమనఁగా
నీతరి నాకెగ్గొంచిన
పాతకమని ధర్మములను బలికెద దానన్. 35

ఈ పద్యమున వస్తునిషేధము గానవచ్చును.

« పోవలసిన కాంతుఁడా! పొమ్ము పొమ్ము" నుపద్యమునందు ననిష్టమైన గమనవిధి యత్యంతపరిహార్యమని స్ఫురించుచున్నది.

గీ॥ శ్వాస మణఁగె నవేద్యంబు చల్లబడియె
నంగకంబులు నిశ్చలనయ్యెచూపు

నా మెకధనటులుంచి యోయుంద గాడ!
వేగనుడుపుము నీకధ వినఁగవలతు.

కొందఱిమతమున నీపద్యమున నాక్షేపాలంకారము గలఁదు. ఈ పద్యమునందలి ద్వితీయార్ధమునకు బదులుగా "నామెకోనిర్దయుండ! నీవేమటంచు పలికెదటులుంచు మిఁన్నా డాపాడువార్త" యని చదివినచో వక్ష్యమాణ మరణవార్తా విషయము పెదవినుంచి బయటకు వెలువడకయే నిలచి పోయెను.

హేతురూపమైన క్రియకుఁబ్రతిషేధముఁగలుగు చున్నను ఫలముసంభవించినచో ,,విభావనా లంకార"మనఁగా కారణములేకయే కార్యము గలిగెనంటయే ,,విభావనము"

గీ॥ శస్త్రములుండాల్పక వివేక శాలులైన
తరుణులమదులుగూడ విదారణంబు
నల్పకమలలోచనల యనల్పకపట
చారులీలా విలాస మింపారు గాత.

ఇచట దారణమునకు శస్త్రము కారణము. అట్టి హేతువులేకయే కార్యము గలుగుచున్నది.

370 గీ॥ ఎంతయుండియు సొంపులకిక్కయైన
జవ్వనము ముద్దరాండ్రకు నివ్వటిల్లు

వంతనుండియు నుంత నిప్పైనలేక
నీటుగాంద్ర మనంబుల నీఱుసేయు,

పైపద్యమున ననుక్తనిమిత్తమైన విభావనయు నీపద్యమునందుక్తనిమిత్తమైన విభావనయుఁ జెలంగును.

కారణములన్నియు గుమిగూడియున్నను కార్యమును వచింపకుంటయే "విశేషోక్త్యలంకారము"

క॥ తనువు హరింపంబడి సి౯
గన శంభుని చేహృతంబుగాదు బలంబె
వ్వనికాఁపూవిల్తుఁడొకం
డనయము ముల్లోకముల జయంబు వహించు౯

క॥ కాలియు కర్పూరమువలె
వాలాయము జనుల శక్తివంతుం డగునా
మేలిపరాక్రమశాలికిఁ
జాల నమస్కృతులు సేతుస్మరవీరునకు౯

ఇచట మొదటిపద్యమునఁ దనుహరణకారణమయిన బలహారణము చెప్పఁబడలేదు. కావునదీని నచింత్యనిమిత్త మందురు. రెండవదానియందుఁ గాలిపోవుటయను కారణము గనఁబట్టుచున్నను శక్తిమంతుఁడై స్మరవీరుఁడు వెలుఁగుచున్నాఁడని వచింపఁబడెను. కావున వీనిలో విశేషోక్త్యలంకారము గలదు. కొందఱు మొదటిపద్యమును రూపకభేదమనను

లక్ష్యముగను మఱికొందఱిమతమున నీరెంటుపద్యములును విరోధాలంకారభేదములుగను జెలంగును.

373 కం॥ మనసిజ శరాగ్ని తరుణీ
మణిమానస సీమ దహ్యమానం బైనన్
బెనుపొందుచుండు స్నేహము
కనుఁగొనఁగా నిట్టి వింత గలదే ధరణిన్

ఈపద్యమునఁగూడ కొందఱు విశేషోక్తిని వచింతురు.

గీ॥ సిరులఁబొరలిన మత్తతఁ జేరరాక
జవ్వనముపయిఁగొన్నఁ జంచలతలేక
దొరతనంబున్నగర్వంబు దొరయనీక
ధరణిలోనమహాత్ములు దనరుచుందు.

ఇచ్చట మహాత్ములనుటవలన నిమిత్త ముక్తమై కన్పటును. ఈపద్యమునందలి నాల్గవపాదమునుమార్చి "భూతలంబునఁ గొందఱు పొదలుచుంద్రు" ని చదివినచో నిమిత్తమనుక్తమై విశేషోక్త్యలంకారము వెలుఁగును.

గీ॥ చాలఁగోరితి నుపనిషత్సారమెల్ల
మతిపథంబున గీతయు మననమయ్యె
నిట్టులైనను హా! శారదేందువదన
హృదయసదనంబునందుండి యేగదకట!

ఇచట నుపనిషదర్థ విమర్శనమున సకలలోకానిత్యత్వజ్ఞానముదయించి వైషయికసుఖముల విరతిజనించుట సహజము,

గీతాపఠనమువలనఁ గలుగవలసిన ఫలమునుగూడ నిదియే. కాని విరతిహేతువులు ప్రసిద్ధములై కన్పట్టగా విరతి గలుగకుండుట వలన రాగాధిక్యరూపమైన ప్రతిబంధకమునకు ప్రతీతి గలుగుచున్నది. అందుచే నీపద్య మనుక్త నిమిత్త విశేషోక్తికి లక్ష్యము. ఇంక నీ పద్యమునం దుత్తరార్థము “ఎట్టులైనను హా! శారదేందువదన! చిత్తమెల్ల రాగాంధమై చెలగుచుండె”నని పఠించినచో నుక్తనిమిత్తమై మాఱ్పు నొందును.

పదార్థముల యన్వయమునందుఁ గ్రమము నతి
క్రమింపకున్నచో “యథాసంఖ్యాలంకారము”

గీ॥ ఓమహీపాల! నీదుశౌర్యోగ్రవృత్తిచేత
వినయసంపదలీలచే విద్విషులకు
విబుధులకుఁ గాంతలకుఁ జిత్తవీథులందుఁ
దాపము ముదంబు రతియుఁ జిత్రముగఁ దనరు.

ఇచట ససమస్తమై క్రమము వచింపఁబడుటచే నిది శాబ్దము. మఱియు నీక్రమాలంకారము సమాసనిర్మితమై యర్థానుగతమై కొన్నిచోట్లఁ జెలంగుచుండును.

గీ॥ శారదాంబుదహాయతేక్షణములలర
పీతనీలాంబరంబుల వేడ్కఁ దాల్చి
వ్రజకులంబునగోవుల పాలుపిదుకు
కృష్ణరాములఁగాంచఁగా నింపునింపు. ౩౭౪

గీ॥ మొలక లెత్తెను, చిగిరించె, మొగ్గదొడగెఁ
బూవుపూచెనుఁ దివ్యనిమావిగున్న
మొలక లెత్తెను చిగిరించె మొగ్గదొడగెఁ
బూవుపూచెను మదిలోన భావభవుఁడు.

ఈ పద్యములలోఁగూడ యథాసంఖ్యాలంకారమే దీపించును.

సామాన్యమున విశేషమునుగాని విశేషమున సామాన్యమునుగాని సాధర్మ్యవైధర్మ్యములసమర్థించినచో "నర్థాంతరన్యాసము"

గీ॥ అపరదిక్కామినీ సంగమానురక్త
చిత్తుఁడగు దిననాథుని చెలువుగాంచి
కలుషతవహించెఁ బూర్వదిక్కాంతముఖము
తెరుగా! యీర్ష్యఁ బూననివారలెందు?

ప్రశ్న గీ॥ సుస్థిరుండయి సూర్యుండు సూచుచున్న
మధుపములఁగూడి పద్మిని ముదమునొందు
నస్తమించిన వర్ణింప నలవియగునె
యవనిలో స్త్రీలకున్ బ్రీత్యయములుఁగలవె?

గీ॥ ఉత్తమోత్తములఁచు పేరొందియున్న
మత్తకాశినులకు పేరిమ రిత్తకాదె?

రాజదేవేరియయ్యెఁ గైరవిణి సతము
మధుపములఁగూడి రమియించి ముదము గాంచు.

ఈ మూడుపద్యములను గొందఱు సమాసోక్తికి దృష్టాంతములుగఁ గైకొందురు. ఈపద్యములలో మొదటి దానియందు నాల్గవపాదమున నర్థాంతరన్యాసము గాన వచ్చును. ఇంక రెండవ మూడవ పద్యములలోఁగూడనర్థాంతర న్యాసమున్నది. కాని వీనిలో నది దృష్టాంతముచే సమర్థింపఁ బడినది. మఱియు రెండవపద్యమున నర్థాంతరన్యాసముత్తరార్థమునను, మూడవపద్యమున బూర్వార్థమునను గవిచే నెలకొల్పఁబడెను. అనఁగా మొదటిరెండు పద్యములలో విషయము నిరూపింపఁబడినవెనుక నర్థాంతరము పొందుపరుపఁ బడెను. కడపటి పద్యమునఁ దొలుతనే యర్థాంతరము పేర్కొనఁబడిన పిదప విషయము వచింపఁబడెను.

వస్తుగతిచే విరోధము గానరాకున్నను వాని
రెండింటికిని విరుద్ధత్వము వచింపఁ బడినచో
"విరోధాలంకారము"

క॥ నలినీమృణాలమలయా
నిలశీతల వస్తువితతి నిన్నెడబాయక
లలనాలలామ యెంచఁగఁ
జెలువ్రఁడ! దవదహనరాశి చెలువునమండెన్. ౩౭౨

ఇచట నలినీత్వాది దహనత్వ జాతిరూపమున విరోధము గన్పట్టును.

౩౩౩ గీ॥ ఫలవిశేషంబువలనను సమవనతములయి
ఫలవిపత్తి మహోన్నత పదవినంది
సత్పురుష మానసంబులు సంతతంబు
ధరణిరుహశిఖరంబులకరణి వెలయు.

ఫలవిశేషమునందు సమవనతముగ నుండుటకును, విపత్తి నున్నతముగ నుండుటకును విరోధము సెలగుచున్నది.

క॥ పుట్టించును పాలించును
గిట్టించును లీల నొక్కత్రుటిలో జగముల్
మిట్టిపడు చిట్టిమీనం
బెట్టు జనార్దనపదంబు నెలమింగనెనో?

ఇచట మీనత్వజాతికిని జనార్దనద్రవ్యమునకును విరోధము.

క॥ ఖలవచనము పేశలమై
చెలువాఱిన(గాల్చుచుండు చిత్తంబెల్లన్
మలయజముంబలె సుజనుల
పలుకులు మోదంబుగూర్చు పరుషంబైనన్.

ఇందు పేశలత్వ పరుషత్వగుణములకును గాల్చుట కూర్చుటలను క్రియలకును విరోధము దెగానవచ్చును.

గీ॥ రాజమార్తండ! నీవు తీరంబుసేర
సమద గజమద సలిల నిష్యందనిమ్న

గాపరిష్వంగ భాగ్యంబు గల్గు కతన
శివుజటాపగ కాళిందిగిరివహించె.

ఇచట గంగా యమునా రూప ద్రవ్యములకు విరోధము సెలంగును.

కం॥ హారిణులు గాకయున్నను
హారిణులు తెమంత నీ యొయ్యారపు జను లె
వ్వారల మనములఁ గొలఁదికి
మీరిన విస్మయము ప్రియము మేకొనకుండుగ

ఇందు 'హారిణులు గాకయున్నను హారిణు' లనుటచే విరోధము.

గీ॥ కోమలములు శీతలములై గూడియున్న
ఖలుల పలుకులు కటకటా! తలచినంత
సాధుజనముల మనముల సంతతంబు
చీల్చుచుండును మఱిమఱి కాల్చుచుండు.

ఈపద్యమున 'గోమలములై చీల్చుటయు' 'శీతలములై కాల్చుటయుఁ' బేర్కొనఁబడుటచే విరోధము స్పష్టముగఁ గానవచ్చును.

డింభాదుల స్వక్రియా రూపవర్ణనమే 'స్వభావోక్త్య లంకారము.'"

౩౪౧ గీ॥ కరసరోజంబుచేఁ బదసరసిజమును
వదన సరసిజమందునఁ బదిలపఱచి
మఱ్ఱియాకునఁ బన్నుండు కఱ్ఱనికి ము
కుందునికి మనసారనేఁ గొలుచుచుందు.

గీ॥ ఆరయఁగడు నెఱ్ఱనై వంపు దిరుగుముక్కు
మూడు తెఱఁగుల రంగులతోడి మెడయు
మివుల మెత్తనై పచ్చగా మెఱయు నెక్క
లెలమి నింపెడు పలుకులఁ జిలుక చెలఁగు.

సీ॥ వాలంబుచేకొది వసుధాతలంబును
ముందఱికాళుల ముమ్మరమ్ము
గాఁ జిమ్మి; మేనెల్లఁగడుఁ జిన్నదగురీతి
తనలోనికిందాని ముణుచుకొంచు;
వెనువెంటనే బంటుతనము చేవలుదేర
జవమున జదలంటఁ జౌకళించి
నలుదెసలను జూరు మలయునట్టులు గాఁగ
గడువడి గొంతెత్తి గాండ్రుమందు

గీ॥ నిదుర జెందిన మృగముల నెమ్మనముల
బెదరుపుట్టించి; వానినిఁ జెదరగొట్టి
కెంపులంబోలు కందోయి కినుకచెనక
కాఱడవులందు బెబ్బులి సారెఁ దిరుగు.

సీ॥ వెనుకకాళులసాచి; వెన్నుముకను గడుం
గడు వెడల్పగునట్లుగాఁగ వంచి
మింపులనెత్తుగనున్న మేనెల్లనిడివిగాఁ
బొడిగించి వంపుగా మెడను వంచి
మోమున మలంచి రొమ్మునుజేర్చి జూలునం
గలదుమ్ము విదలించి గడ్డితినఁగఁ

గోఁకమదినిఁ జేసూరటచేఁ దన
మూతిని ముకుపుటంబులనుగూడ

సీ॥ నెఱనెడంగదలించుచు నిటులవటుల
మెల్లమెల్లన సకిలించి తెల్లవాఱ
నిదురలేచిన గుఱ్ఱముఁ బొదవసుందు
కాలుడెక్కను పలుమాఱు నేలగీసి.

ఈపద్యములలో మొదటిదానియందు బాలకుని క్రియావర్ణనము రెండవదానియందుఁ జిలుకయొక్క రూపవర్ణనముసుగలవు. ఇచట డింభాదులనుటవలన వ్యాఘ్రతురంగాది మృగముల క్రియావర్ణనముగూడఁ జేయనొప్పును. కావున మూఁడవపద్యమున బెబ్బులియొక్క క్రియావర్ణనము నాల్గవపద్యమునందుఁ దురంగక్రియా సంస్థానవర్ణనము సల్పఁబడినవి.

పైపై నింద గన్పట్టుచు, లోలోన స్తుతిగాఁ బరిణమించినను, స్తుతి గానవచ్చుచు నిందగా ఫలించినను, దీనిని "వ్యాజస్తుతి" గా వచింతురు. ఇందు మొదటిది నిందాపూర్వకమైన నుతియు రెండవది నుతిరూపకమైన నిందయునై చెలంగును.

సీ॥ ప్రచుర కుచయుగ ముక్తాభరణము తోడ 393
నమిత కంటక కలితాంగ యష్టితోడ

నీవు కుపితుండవైనను దేవ! వెనుక
కలెనె విశ్వస్తలై రిపువనిత లుండ్రు॥

ఈ పద్యమున రిపు స్త్రీలకుఁ బీడ గలుగుననుటవలన నిందపైపైఁ గానవచ్చి, పదములలోని విశేషార్థమును గమనించిన వెంటనే రాజు శత్రునాశకుఁడను భావముగల్గి స్తుతిగా పర్యవసానము బొందును. ముక్తాభరణలనఁగా ముత్యాల హారములనియు, నాభరణములు త్యజించినవనియు కంటకకలితాంగయష్టి యనఁగా రోమాంచముతోఁ గూడిన శరీరమనియుఁ గరకుముండ్లతో నిండిన మేననియు; "విశ్వస్తలై" యనఁగా విశ్వాసాశ్రయులై యనియు, విధవలై యనియు నర్థము గలదు. ఈ రెండర్థములలో నొకటి నిందను, రెండవది నుతిని సూచించును.

గీ॥ జీవనంబు పయోద! సంజీవనం బ
టంచుఁ బల్కు వ్యాజస్తుతి యగును గాని
ఘనుఁడ! సాయంబు ధర్మరాజునకుఁ జేతు
వధిక వధన నస్తోత్రమై వన్నె గాంచు॥

ఇందు ధర్మరాజునకు సాయ మొనరింతువనుటచే మొదట స్తుతిగాఁ గన్పట్టుచున్నను, వధిక వధ నాచరింతువనుటవలనఁ దుదకు నిందగాఁ బరిణామము నొందుచున్నది.

395 గీ॥ ఆరయఁ బరోపసర్పణానంత దుఃఖ
పావక శిఖాశతంబులవలన సతము

చుంబితాంతఃకరణులై వసుధరాత
లంబునఁ జరింతురుగా పాదపంబులెల్ల॥

ఈ పద్యమునందుఁగూడ స్తుతిరూపకమై నింద గన్పట్టుచున్నదని కొందఱు వచించిరి. కాని నవీనులలో మఱికొంద ఱీపద్యమును వ్యాజస్తుతిగా నంగీకరింపరైరి. ఇచట సాంసారిక జననింద పర్యవసానమైనను బాధపస్తుతి వ్యాజ స్తుతికాదు. ఇందు మొదట ప్రతీతమైన స్తుతికి బాధ కన్పట్టుటలేదు కాన దీనిని వ్యాజస్తుతిగాఁ దలంపరాదు.

గీ॥ నీదు గుణ పక్షపాతంబు నీదు బుద్ధి
నిపుణత ఖిలంబె! నేను వర్ణింపఁగలనె?
సాధుజనములలో గుణశాలియైన
వాని రేబవళ్ళను మఱవంగలేము॥

ఇచట దుశ్చరితుని కీర్తనమున స్తుతియున్నఁ దుడకది వానివిషయమున నిందగానే చెలంగుచున్నది.

ఒకే యర్థమును జెప్పుచున్నను, దానితోఁ
బాటు వేరొకదానిని గూడ, కూడగట్టుకొని
రెంటిని దెలియఁ జేయుచో „ సహోక్తి ”

గీ॥ అనఘ! నినుబాయఁగ నతాంగి కకట! పవలు 394
రేలతోపాటు నిట్టూర్పు గూడ హెచ్చె

వలయములతోడ బాష్పధారలను జాఱ
జీవితాశయు మేనితోఁ జిక్కుచుండె॥

ఇందు రేఁబవళ్లతోఁ బాటు నిట్టూర్పులు హెచ్చుటయు మొదలుగాఁగల వానిని బేర్కొనుటచే సహోక్త్యలంకారము.

గీ॥ పలుదెసల చందురుఁడు వెన్నలలఁ గాయ
కలువపూవులతోఁగూడ వలపు విచ్చె
చీఁకటులతోడ ధైర్యము చెదరిపోయె
తమ్మిపువ్వులతోడఁ జిత్తమ్ము గుందె॥

పై పద్యమున సామ్యరూపమున సహోక్తి వెలుఁగుచుండ నీపద్యమునందు సంబంధభేదమున భేదముతోఁ గూడిన సహోక్తి గానవచ్చును. ఇందు కలువపూవులతో వలపు విరియఁబాఱుటయుఁ గమలములతోడఁగూడ డెందము డిందుటయు వర్ణింపఁ బడుటవలన భేదమున్నది.

గీ॥ వైరిమండల ఖండన వైదుషీ వి
భూషణా! నీవు కోపముఁ బూనినంత
నరి వధూలోచనములకు నిర్గమనము
లేదు దినములు వర్షములయ్యె సుమ్ము॥

ఇచట రాజు కినుకఁబూనుటయు, వైరి వధూలోచనములు వర్షమ్ములగుటయు జోడుగా వర్ణింపఁబడుట సహో

క్తియు, వస్త్రమ్ములయ్యొననటచే నిందు సహోక్తి శ్లేష మూలమున సభేదాధ్యవసితమై చెలువారుచున్నది.

వేరొకటి లేకయే యొకటి కొన్నిచోట్ల శోభించునో, మఱికొన్నిచోట్ల శోభింపదో దానిని "వినోక్త్యలంకార" మందురు. అనఁగా నొకవస్తువు కొన్నిపట్టుల నొకదానితోఁ గూడినచో సొంపు నింపును. మఱికొన్ని పట్టుల నొకదానితోఁ గూడకుండినచో సొంపుల నింపునని భావము.

క॥ నెల రేలఁ బాసినంతట
వెలుఁగఁడు; రే యతనిఁబాయఁ జెనుచీఁకటిలో
మునుఁగు; నివి రెండు గలిసిన
వెలుఁగుఁ బ్రక ముకుల కెందు చిత్తజ సుఖముల్॥

గీ॥ వినయ భావము లేకున్న విభవమేల?
శశి వికాసము లేకున్న నిశ యదేల?
సరసకవితా విలాసంబు కొరత పడిన
వాగ్విదగ్ధత గల్గిన ఫలితమేమి?

ఈ పద్యముల చంద్రుని బాసిన రాత్రియు, రాత్రి నెడబాసిన చంద్రుఁడును సొంపు సంపాదింపరని భావము అటులనే వినయములేని విభవమును రసకవిత్వము లేని వైదగ్ధ్యమును రాణింపవు. ఈ రెండుపద్యములలోను

చేర్కొనఁబడిన వస్తువులు గనఁగూడినప్పుడే మోదముఁగూర్చునని తాత్పర్యము. ఇటులనే 'ఫలరహితమయ్యె జన్మము, నళినము తుహినాంశుఁడు గనఁగ లేమి' అను పద్యమునందుఁ గూడ వినోక్త్యలంకారమే చెలంగుచున్నది.

క॥ జలదాగమంబు వెలిగాఁ
గలువలచెలి కాఁడు మింట కాంతులఁ జిమ్మెన్
అలి గ్రీష్మర్తువు వెలిగా
జలజంబులు నీటఁ బలపుఁ జవులన్ జల్లున్॥

ఈ పద్యమున జలదాగమ చంద్రులును, గ్రీష్మర్తు కమలములును జోడు గూడనప్పుడే చమత్కారాతిశయము గూర్చునని కవిభావము.

గీ॥ మందపవన మృణాళేందు చందనములు
శీరహార శైవాల కుశేశయములు
ప్రబల విరహార్తచేతనా నళికి శైత్య
రహితమయ్యెఁ బ్రతీతిమాత్రంబు గాదె?

ఇందు శైత్యమున్నను లేనట్లు చెప్పఁబడెను. ఇదియు వినోక్తియే.

సమానములచే సర్థముల కెచట వినిమయము
గలుగు నచట "పరివృత్త్యలంకారము"
ఇచట వినిమయమనఁగా నొకదాని నొసఁగి
వేరొకదానిని గైకొనుటయే.

క॥ కొనఁబడె నా ప్రాణంబులు
వనజానన! దర్శనంపు ఫలముగ నీచే
రణ రణక దానముననే
మనసేల హరింతు మంచిపనిగాదు సుమా!

ఈ పద్యమున ప్రథమార్థమున సమముగను, ద్వితీయార్థమున న్యూనముగను వినిమయము విలసిల్లుచున్నది.

గీ॥ రాజ! నానావిధ ప్రహరణములవలన
దారుణ నినాదయుక్త ప్రహారములను
సంప్రహారంబునం బొంది శత్రువీర
విసరమునకు వసుంధర విప్రలంభ
శూన్యగాఢ పరీరంభ సుఖము నొసగె॥ 405

ఈ పద్యమున వసుంధరకు వైరివీర విసరము సమరమున నానావిధాయుధ ప్రహారముల నిచ్చి గాఢపరీరంభ సుఖమును బొందిరనుటచే న్యూనము నొసఁగి యధికమును గ్రహించిరి. మఱియు భూదేవిపక్షమున వీక్షించినచో నామె తక్కువదాని బుచ్చుకొని వారి కెక్కువదాని నొసఁగెను. పై పద్యమునందు దర్శనమొసఁగి ప్రాణములఁ గైకొనెననుటచే రెంటికిని సామ్యమున్నది. ఆ పద్యముననే రణరణక దానముననే మానసమును హరించె ననునప్పుడు తక్కువదాని నిచ్చి హెచ్చుదానిని బుచ్చుకొనుట సంభవించెను. ఈ ద్వితీయార్థమును మార్చి మనమును నీకిచ్చి వెస గొనినాఁడ వియోగబాధ కోమలి నినుమాయని చదివినచో నీకు నే నెక్కువదాని నిచ్చి తక్కువదాని నన్నఁగా నుత్తమమైన మానసము

నొసఁగి యధనమైన వియోగబాధను గైకొంటివని బోధ
పడును. అప్పుడీ విరిమతమునఁగల మాన్యతామాన్యతలు
స్పష్టమగును.

గీ॥ అరయఁ గా నస్థిమాలాముఖంబు నొసగి
ముండమాలాముఖంబగుచుండు తనువు
గైకొనుచుంటివి దీన నో కాలకంఠ!
వచ్చు లాభ మదెట్టిదో పలుకరాదె?

ఇచట ధర్మిధర్మభావ వ్యత్యాసరూపమగు విపర్యయము సెలఁగును.

క॥ మణిరాజటంచు రాజే
మణిఁ గొందఱు దలంత్రు; మఱికొందఱు రా
జును రాజాగ్రమణినే
మణిఁ దలపోయు బుద్ధిమంతులు సుమ్మా

ఇందు మొదట రాజుయొక్క ధర్మిత్వమును మణియొక్క ధర్మత్వమును జెప్పఁబడి, పిదప మణియొక్క ధర్మిత్వమును రాజుయొక్క ధర్మత్వమును పలుకఁబడుటచే ధర్మభావ విపర్యాసము గానవచ్చును. మఱియు 'చలపుప్రియురాలి బాసిన వానికెన్నఁ దుహినదీధితియే దవదహనమరయ' నను పద్యమునందుఁగూడ పూర్వార్ధమునఁ దుహినదీధితియందు దవదహనత్వమును నుత్తరార్ధమున దవదహనమునందుఁదుహినదీధితత్వమును బలుకఁబడుటచే విపర్యాసము గానవచ్చును. పై పద్యమునందువలె దీనిలో ధర్మధర్మిభావ

వ్యత్యాసముగాదు. ఇందు ప్రేయసీ విరహబాధచేఁ బరస్పరధర్మ విపర్యాసము వివక్షితమగుచున్నది.

భూత భావిభావములు ప్రత్యక్షములగునట్లు చేయఁబడినచో "భావికాలంకారము." ఇచట కవిభావము చదువరులకుఁ బ్రతిబింబ రూపమునఁ బొడఁగట్టునని తాత్పర్యము.

గీ॥ ఒక్కపుడిసిలిచేఁ గడునక్కజముగ
దివ్యమత్స్యకచ్ఛపముల దృష్టిగాంచు
ముని, మహాత్ముఁడు, కుంభజన్ముండు, యోగి
చంద్రుఁడాతఁడు సర్వదా జయముగాంచు.

ఈ పద్యమునందలి యగస్త్యుని వర్ణనా విశేషమును వినువారికి విష్ణుని మత్స్య కూర్మావతారములు ప్రత్యక్షములైనట్లు దోచుటచే నిది భావికాలంకారము.

కం॥ కనుఁగవ కాటుక రేఖలు
వనితామణి! మున్ను మిఫులవన్నె వహించెన్
గననీ చెలువం బికమీ
దను జెలగల నగలఁదాల్చి తళ్కుల నించున్. 409

ఇందుఁ బూర్వార్ధమున భూతవర్ణనమును, బరార్ధమున భావివర్ణనమును దెలంగుచు దీనివినువారి మానసముల బాలికామణియొక్క నయన శోభావిశేషమును, సౌందర్యాతిశయ

మును బ్రతిబింబించునటుల భూతభావి సంబంధములైన యంజన భూషణ సంభారము వర్ణింపఁబడెను.

వాక్యపదార్థ గతులచే హేతువు నెలంగినచో
„ కావ్యలింగము ."

410 గీ॥ వసుమతీతలనాథ! నీ వాజిరాజి
పాదఘాత నిర్గత ధూళి పటలపంక్తి
లంబు గంగను భారభయంబు చేత
శిరమున ధరింప నోపఁడా గరళగళుఁడు.

ఈ పద్యమునందు కవిప్రౌఢోక్తిసిద్ధమై గంగానదికి సంభవించిన పంకిలత్వమూలమున శివునకు భారభయము గలిగెను. ఈ భారభయమే గంగాత్యాగమునకుఁ గారణమయ్యెను. అందుచే నిచట నేకపదగతమై కావ్యలింగము దనరారుచున్నది.

కం॥ ధర పున్నమ చందురునిన్
బరిహాసము సేయు నీదు వదనాంబుజమున్
బరికించు తరుణుఁ డెవ్వఁడు
మరునకు కింకరుఁడు గాఁడు మానిని చెప్పుమా

ఇందు నేకపదార్థగతమై వాస్తవ మూలకమై పూర్వార్థము పద్యమునందలి పరార్థమునకు హేతువై చెలువారును.

గీ॥ ధారుణి నసంఖ్యపక్షగమై తనరు నీదు
దాన జలవాహినిం గాంచి ధరణినాథ

గం..గా! త్రిపథగ దాను శివునిమూర్ధ
న... సిగ్గిలి తలఁదాచుకొనుచునుండె.

ఇచట ననేక పదఘటితమైన పూర్వార్ధమునందలి వాక్యార్థము పదార్థమునకు హేతువగుచున్నది. ఇందు హేతువు కవిప్రౌఢోక్తి సిద్ధము.

కం॥ తళుకులవెదఁ జల్లెడి కను
గొలకుంజూపులను జిలికి దనుమాయుథు నె
చ్చెలులు లతాంగులు జగతీ
స్థలి నొక తృటిలో హరింత్రు తరుణుల మనముల్.

ఇందు ననేక పదఘటితమైన వాస్తవహేతువు వెలుంగుచున్నది.

వాచ్యవాచకత్వముల మూలమునఁ గాక భిన్న
ముగ వచింపఁబడినచో "పర్యాయోక్తి."
కావున భంగ్యంతరమునఁ దాత్పర్యకథనమునే
"పర్యాయోక్త్యలంకార"మందురు.

గీ॥ రావణునిఁ గనినంత నైరావణ ముఖ
మందు మదమును, హరి హృదయంబు నందు
మానసంపద, చిరరూఢమైన స్వర్గ
వాసవాంఛయు విడువఁగాఁ బడియె నకట.

ఇచట శబ్దమూలమునకే యైరావత దేవేంద్రులు మదమానములఁ ద్యజించి రనుటచేఁ బ్రకారాంతరమున

శత్రుని పరాజయమును, రావణుని బరాక్రమమును వచింపఁబడెను.

415 గీ॥ అలఘ చీకశపాశ విహారకేళిఁ
బొందె నందన మందు నానందమొందు
పారిజాత మంజరులకుఁ బంక్తిరదను
సైన్యముల భంగపాటిప్డు సంభవించె.

ఈ పద్యమునందు రావణునిచే స్వర్గము జయింపఁ బడె నను ప్రస్తుతార్థము, వైచిత్ర్య విశేష ప్రతిపత్తికొఱకు పంక్తిముఖుని సైన్యములవలనఁ బారిజాత మంజరులకు భంగపాటు చేకూరెనను కార్య ద్వారమున వర్ణింపఁబడెను, గాన పర్యాయోక్తము.

గీ॥ తెరకసుంగవ వెంబడి వెలికివెడలి
వలుదచందోయి పైజారి వన్నెలొలుక
నీటిబొట్టులు వగతుర నెలతు కలకు
డారమేలేని ముత్యాల పేరులయ్యె.

పై పద్యమునందుఁ గార్యము ప్రస్తుతమున వర్ణనీయ మయ్యెను. ఇంక నీపద్యమున వర్ణనీయుఁడైన వసుమతీ నాథుని శత్రుమారణ రూపకారణము వ్రాలెనే కార్యభూతమైన శత్రుస్త్రీజనాక్రందన జలముగూడ ప్రభావాతిశయ బోధకమై వర్ణనార్హ మగుటచే నిదియును పర్యాయోక్త్యలంకారమే.

గీ॥ ఇరుగడల పేటిదెబ్బల గురుతులుండెఁ
జిగురు కెమ్మోవి వరవుల చిన్నెలుండె

వని సౌవర్ణ్యఁగఁ దగియుంటి వంతె కాని
తరుణిరో! దూతకర్మతఁ దగవు నీవు.

ఇచట నాయకునిఁ బిలువఁబోయిన దూతికయే, నాయికకు సవతియై మరలివచ్చెను. అప్పుడా ప్రౌఢనాయక భంగ్యంతరమున తన మనోగతి భావమును దూతికకు పై విధమున వెల్లడించెను. కావున నిది పర్యాయోక్తము.

గీ॥ సరస పరిరంభ ణోద్దామ సౌఖ్యవంధ్య
మై రతంబు చుంబనమాత్రమై రహింప
రాహుభార్యకు తీక్ష్ణచక్రప్రయోగ
మహిమ నెవఁడు విధించె నా మహితుఁ గొలుతు.

ఈ పద్యమున 'రాహుశిరచ్ఛేద మొనరించిన వానిని సేవింతు' ననుభావము ప్రకారాంతరమున వచింపఁబడెను.

వస్తుసంపద్వర్ణనముగాని, మహాత్ములచరిత్ర కథనముగాని చేయఁబడినచో "నుదాత్తాలంకారము."

గీ॥ వీట నెలకాలఁ గట్టిన మేటికట్ట
డములు మబ్బుల క్రిందుపడంగఁజేయ
వెన్నెలలవేడిమిఁ గరంగి జాలికి వడలు
వెల్లువలఁ బూలదోటలు పెంపు గాంచు 419

ఈ పద్యమునందలి వర్ణనము పురజనుల సంపదలు మేర మీరి విలసిల్లుచున్నవని వ్యక్తమొనరించుచు. కాన

నిందు పౌరుల లోకాతిశయ సంపత్తి వర్ణనము చెలంగుటచే నుదాత్తము!

గీ॥ బొడ్డునందుండి పుట్టుకఁబొందినట్టి
తమ్మిమీఁదచూలి నుతింప జగమ్ములెల్ల
నడఁచియున్నట్టి సెజ్జ కల్పాంతసమయ
మున కపటనిద్రఁ బురుషుండు మునుగుచుండె.

ఇందు ప్రస్తుతమున సముద్రుని మహాత్మ్యమును సర్వలోక సంహారకుండైన హరి చరిత్రమును గానవచ్చుట "నుదాత్తము."

గీ॥ ఈమహాటవిలోన శ్రీరామమూర్తి
లీల దశరథ వచనాను పాలనావి
చారుఁడై నివసించి యసాధ్యబలన
హాయమున రాక్షస క్షయ మాచరించె.

ఇచట రాముని వీరచరిత ముపలక్షణములేక యంగమై దండకారణ్య వర్ణన మంగీభూతమై వెలుఁగుట చే 'నుదాత్తము.'

ప్రస్తుత కార్యమున కొక కారణము గల్పట్టు చుండఁగాఁ గారణాంతరములుఁగూడ సంభవించి నచో "సముచ్చయము." మఱియు గుణక్రియల నొక్కె పరి వచించినపుడుగూడ "సముచ్చయాలంకారమే"

సీ॥ వారింపఁగారాదు పంచశరుం డేయు
మార్గణవితతి; నిర్మలము సలము
కూరిమి చెలికాఁడు దూరంబు నందుండె
మానస మంతయు గ్రమ్ముచుండె
దుఃఖావ మదిలోన నిక్కుటమగుచుండె
భోగయోగ్యంబైన పూపప్రాయు
మతికోమలంబులు ప్రాణముల్; స్త్రీత్వంబు
ధైర్యవిరోధియై తనరుచుండు
గీ॥ కాలము వసంత మదయుండు కాలుఁడకట
చతురలైన సఖీమణుల్ సరసలేరు
గుట్టుమట్టుల నన్నిటి గ్రుచ్చివచ్చు
విరహభారము నింక నేవిధి సహింతు.

ఈ పద్యమునందు వారింపరానిదగుటచే నశోభనము లైన పంచశర మార్గణము లాదిగాఁ గల కారణాంతరముల వలన విరహభారము సహింప శక్యముగాదని పర్యవసించుచున్నది. మఱియు భోగయోగ్యంబైన పూపప్రాయము శోభావహమైనను గూరిమి చెలికానికి దూరమున నుంటచే విరహభారమును బెంపొందించి దానిని దాటరాదను కార్యముసంపుఁ బరిణమించుటంజేసి, యదిగూడ నశోభనముగానే చెలంగుచున్నది. కాన నిం దసద్యోగమూలకమై సముచ్చయాలంకారము భాసిల్లును.

చ॥ విమలకులంబు; కన్గవకు విందొనరించెడు రూపముల్; పరా
క్రమమతులంబు; వైభవమఖండము; వేదపురాణసమ్మతం
బుమతి; భుజాబలంబు సరిపోల్పఁగరాదిక వీనిచేత, గ
ర్వమును వహించువారికి నృపాలక! శృంఖల మీవె ధారుణిన్. 423

ఇచట విమలకులము మొదలైన శోభనకారణము లన్నియు గర్వమును గూర్చుటయందుఁ బర్యవసించుటచే, సద్యోగసంభవమై సముచ్చయాలంకారము గన్పట్టును.

మ॥ అరరే! ధీరసమీర! చందనమహీజాళిం దగన్ బుట్టి ఁ గ్ర
మ్మర, దాక్షిణ్యమునం జగత్ప్రియుఁడవై, మందాకినీవారిపై
త్రి రహిం బర్తిలినం దహించెదవు నా దేహంబు దావాగ్నివై
మఱి, మత్తుం మలినాత్మకుం బికమునుం మాటాడఁగా నేటికిన్.

చ॥ పగలు కళల్ మడుంగు నెల; పద్మము లేనికొలంకు; ప్రాయపుం
జిగి సెరిదూలు కామినియు; శ్రీ ఁదొరంగిన సజ్జనుండు; సె
మ్మొగమున విద్య లేని నరుమూర్తియు; లోభినృపుండు; ఱేనిచెం
త గల ఖలుండుఁ నామదికి ధారుణిలోనివి సప్తశల్యముల్.

ఈ రెండు పద్యములందును సదసద్యోగము గానవచ్చును. వీనిలో శోభనపదార్థములు నశోభనపదార్థములును రెండునుగూడ కలసి మెలసి కారణములై కార్యము గల్పించును. మొదటిపద్యమున దహించుటకు చందన మహీజాళి జన్మమే చాలియుండఁగా దాక్షిణ్యాది హేత్వంతరములు గూడ చేర్పఁబడెను; ఇందు పైమూఁడుపాదములుమాత్రమే గ్రహించినచో సద్యోగమును, నింక నాల్గవపాదమును మాత్రమే గణించినచో మాలిన్యాదులచే నసద్యోగమును పద్యమంతయు స్వీకరించినచో శోభనాశోభన యోగమును చదువరులకుఁ గన్పించును. ఇఁక రెండవపద్యమునఁ జందుఁడు మొదలైన మంచివస్తువులును, ఖలుఁడు మొదలైన చెడువస్తువులును గూడుటచే సదసద్యోగమని కొందఱు పల్కుదురు;

దీని నంగీకరింపక ప్రకాశకారుఁడు సహజముగఁ జంద్రుఁడు మొదలైనవే శోభన వస్తువులనియు, వానికిఁ జేకూరునట్టి కళలు తగ్గుట మొదలైనవే యశోభనములనియుఁ గావున నీపద్యమున శోభనాశోభన యోగము లభించుననియు వచించెను.

కం॥ సకలారికులముఁ బోరిఁ గొన
నౌకకృటిలో విమలమయ్యె నో మానవ నా
యక! నీబలములు; ప్రఖ్యాల
ముఖములు మలినంబు లగుచుఁ బొడఁగట్టె నుమా.

ఇందు వైమల్య మాలిన్య గుణముల సముచ్చయము గలదు.

క॥ అరుణిమ కనుఁ గవఁ జెలఁగఁగ
తరుణీ! ప్రియమోము మలినతం జెలరేగఁగ
జిరునగవు మొగము వాంచఁగ
మరువహ్ని వెలింగె వాని మానససీమన్

ఇచటఁ బ్రథమార్థమున గుణయోగ పద్యమును, ద్వితీయార్థమునఁ గ్రియా సముచ్చయమును గానవచ్చును.

కం॥ వెలిదమ్మి సిరుల చెలువై
చెలువారెడి కనులు కినుకచేఁ గలుషంబై
చెలఁగన్ విపక్షకటాక్షం
బులు సగతుర నొడలఁబడును భువనాధీశా. 428

ఈ పద్యమున గుణక్రియా సముచ్చయము గన్పట్టును. భువనాధీశుని కనుల కాలుష్యగుణమును, పగతురనాడల విపత్కటాక్ష పతనక్రియయు సంభవించుటచే గుణక్రియా సముచ్చయము.

కం॥ జలదములో దవకఁ గటుక
వలెనే నలుపెక్కె మిన్ను; వనితల నునుఁజె
క్కులు తెలుపు గాంచె, మఱి పాం
థుల డెందము లెఱుపుమీరి తోఁచును సుమ్మా

కం॥ ఉదితముగా శశిబింబము
రుదితము గావించుచుందరుఁ వియోగిజనుల్
ముదితుండగు మదనుండుఁ
మదవతు లౌదల ధరించు మర్యాదలచేఁ.

వీని రెంటిలో మొదటి పద్యమున బహుగుణ సముచ్చయమును, రెండవదానియందు బహుక్రియా సముచ్చయమును గలదు. మొదటిదానిలో నలుపు, తెలుపు, ఎఱుపులు కలిసి మెలసియున్నవి. రెండవదానిలో నుదిత, రుదిత, ముదిత, క్రియలు కూడి యున్నవి.

ఒకవస్తువునే క్రమముగా నొక్కొక్కచో నున్నట్లు పలికినఁగాని యనేక వస్తువులు క్రమముగా నొక్కచో నున్నట్లు వచించినఁగాని "పర్యాయాలంకార" మందురు.

గీ॥ మొదట సాగరు నదిలోనఁ బిదపశివుని
కంఠపీఠికఁ దుది మహాఖలులజిహ్వఁ
గ్రమముగా నిట్టు లభివృద్ధిఁగాంచినావు
కాలకూటమ! నీస్థితి చాలమేలు

ఇచట నొకదానినే (కాలకూటమును) వరుసగా పెక్కు చోట్ల నున్నట్లు వర్ణించుటచే నిది పర్యాయాలంకారము.

కం॥ లలనామణి! బింబోష్ఠము
తొలుతన్ రాగమువహించి తోఁచెను; నీకో
జలజాక్షి! నేఁడు నటులే
చెలువారుచు నుండె హృదయసీమయుఁ గాంచన్.

అధరమందలి రాగము లేక లౌహిత్యము సహజముగాని తాంబూలజముగాని కావచ్చును; హృదయమందలి రాగము ప్రేమాఖ్యము. ఇచట శ్లేషవలన నభేదాధ్యవసాయమునను రాగపదార్థము క్రమముగా ననేకముగఁ జెప్పఁబడుటచేఁ బర్యాయము.

గీ॥ దైత్యవీరలు శ్రీసహోదరత వెలుఁగు
సురల రత్నాహరణకేళి జూపినట్టి
లలితహృదయైక రసమును వలపుఁ జెలుల
పల్లవాధరముల సుమబాణుఁడునిచె. 433

ఈ పద్యమున సుమబాణుఁడు లలితహృదయైకరసమును బ్రియాధరముల నునిచెననుటచేఁ బ్రయోజక నిర్దేశభేదము గన్పట్టుటచేఁ బర్యాయము. బింబాధరను సకలరత్నముల

కన్న నధికమనుటచే వ్యతిరేకముగూడ వ్యంగమగుచున్నదని కొందఱు పల్కుదురు. సకల రత్నసారసదృశ మధర మనుటచే నతిశయ గర్భితమై యుపమాలంకారము ప్రతీయమానమగునని యభినవగుప్తాదుల మతము.

ప్రే॥ కం॥ ఎఱ్ఱప్రియతముండు నానెకుఁ
బెదవుల రాగంబు రాత్రి పేర్మినొసఁగె న
య్యదియే సవతుల కన్నుల
నుదయమునం గానవచ్చె నొక్కుమ్మడిగన్

ఇందు తాంబూలాది జనితరాగమునకును, మానకోప జనితరాగమునకును నభేదోపచారము గన్పట్టును. నిజమున కీరెంటికిని భేదమున్నను నభేదము కల్పింపఁబడుటచే నొకేరాగమునకు ననేక స్థలముల స్థితి వచింపఁబడెను. కాన నిదియుఁ బర్యాయమే.

కం॥ ఖలుల వచనములు మధురిమఁ
జిలుకుచు మిత్రుల నమృతంబు చిందును మొదలన్
బలుకంగ నేల మోహము
గలిగించు హాలాహలంబు గాంచఁగ నదియే

ఈ పద్యమున ననేకములైన విషామృతము లొక్క చోటనే [ఖలులవచనములలో] కలవని చెప్పఁబడుటచేఁ బర్యాయము.

కం॥ ఇల నే పగతుర మగువల
వలఁదచనుంగవ పెలంగి పన్నెలు మీరన్

జెలువారె తారహారము
లలరెఁ గన్నీటి బొట్టు లచ్చట నకటా!

ఇచటఁగూడ నొకచోటనే క్రమముగా ననేకము లున్నట్లు పలుకఁబడెను. ఒకటియై చెలంగిన పగతురమగువల వలుదచనుంగవ, వారి పతులు సజీవులుగా నున్నప్పుడు తారహారములఁ జెలువారెను; వారి పతులు విగతజీవులైనపుడు, బాష్పబిందు సందోహ మందే వెలుఁగొందుననుటచేఁ బర్యాయము.

సాధ్య సాధనముల మూలమున దేనినైన
సమర్థించి పలికినచో "ననుమానాలంకారము."

కం॥ మనుజెక్కులు తెలుపెక్కుట
కనుదమ్ములు మూతపడుట కమలాక్షిమనం
బున ననుపుకొని మోము నె
ల నెలకొని వెలుంగునని తలంపఁగవచ్చున్ [illegible]

ఈ పద్యమునఁగల విరహవర్ణనమునఁ జెక్కులు తెలుపెక్కుటయుఁ గనుదమ్ములు మూతపడుటయు సంభవించిన కతమునఁ గమలాక్షి మనమున ననుపుకొనిమోము నెల నెలకొని వెలుంగుచున్నదని యూహింపఁబడినది. చంద్రుని కిరణములు సోకినంతనే వస్తువులు తెలుపెక్కుటయు, పద్మములు ముకుళించుటయుఁ బ్రకృతి సిద్ధము. ఇచటఁ బ్రియునిఁ బాయుట వలనఁ గలిగిన కపోలపాండిమయు, నేత్రనిమీలనమును

రూపకవశమున విచ్ఛిత్తి సంపాదకమై యనుమానాలంకార ముగా భాసించుచున్నది. మరియు 'నాల్గుదెసలను ధార్మికా నమ్మకమున సంచరింపు'మను పద్యమునఁ గూడ యనుమానా లంకారమే చెలంగునని కొండఱి మతమని మున్నే వ్రాసి యుంటిమి. ఈ పద్యమునకు బ్రతిగా 'లలిత జలకేళి తరళ కరతల ముక్తపిహితరాధికావదన' మను పద్యమున రూప కాలంకార మూలమున ననుమానాలంకారమునకుఁ బ్రతీతి కలదనియు నీ వరలో వచించితిమి. అటులనే పైపద్యమున ననుమానాలంకారము రూపకోత్ప్రేక్షాదుల మహిమచే వైచిత్ర్య పుష్టిఁ గలిగియున్నది.

438 క॥ తెరవలచూపులు పడుసెటఁ
గరకుం దూపులును నచటఁ గ్రిమ్మెచు నుండుఙ్
శరముల వింటఙ్ దొడి ముం
దర మదనుం డేగు నంచుఁ దలతున్మదిలో.

ఇందు విచ్ఛిత్తి విలసనము కవిప్రౌఢోక్తి జన్యమై చెలం గుచున్నది.

క॥ కలధ్వంచు నోనితంబిని
పలుకందగు నీదు మధ్యభాగం బదియుఙ్
జెలువార కుండు సేనిఙ్
సెలత! పయోధరభరంబు నిలువదు సుమ్మీ.

ఈ పద్యమున స్తననితంబముల మధ్య మధ్యభాగము గానరాదు; కాని స్తనభారము మాత్రము చూచువారికిఁ

గానవచ్చును. అందుచేత మధ్యభాగము లేనన్నచోఁ బయోధరభారమున కాధారమే లేకుండును. దాని యునికి కన్పట్టుటచే మధ్యభాగము గలదని యూహించుట కవకాశమున్నది. ఇటుల నొకదానినుంచి వేరొకదాని నూహించుటచే నిందు ననుమానాలంకారము.

క॥ శీలము, శౌర్యము, రూపము
కాలీనత విద్య గాంచి కమలాసనుఁడుఙ్
బాలికను నభాగ్యంబుఙ్
భావింప నొసంగునంచు భావింతుమదిఙ్. (?)

లోకమునఁ గన్యాదానమునకు బూర్వము తలిదండ్రులు వరుని కులశీలరూపాదులఁ బరిశీలించి తమ తనయల నిచ్చి వివాహ మొనరించుట సామాన్యముగ సంభవించును. అటులనే ప్రజాపతియు తన ముద్దు కొమరితె ననఁగా నభాగ్య బాలికను వివాహ మొనరించుటకై కులశీలాది సంపన్నుఁడైన వానిని వెదకి వానికి సహధర్మచారిణిగా నుండుటకై కన్యాప్రదాన మొనరించెనని పద్యమునందలి భావము. జగమున సాధారణముగ సత్పురుషులే దారిద్ర్య పీడితులగుటయు, జననీ జనకులు సత్పురుషులైనవారికే తమ కుమార్తెల నను గ్రహించుటయును, సంభవించుటచే నీపద్యమున వీని రెంటికిని సాధ్య సాధన సంబంధము గూర్పఁబడుటచే నిచటఁ గూడ ననుమానాలంకారమే కానవచ్చును.

విశేషణములచే విశేష్యము సాకూతముగా
వచింపఁబడినచోఁ "పరికరాలంకారము".

గీ॥ మానధనులు, ధనార్చితుల్, మహితతేజు
లాజి సంప్రాప్తకీర్తులు నై వెలుంగు
వీరవరుల సంహతులు సభేదవృత్తు
లసువులనొసంగి పోర నాయత్తులైరి.

ఈ పద్యమున వీరవరుల కుపయోగింపఁబడిన విశేషణములు సాకూతములు లేక సాభిప్రాయములునై ప్రకాశించుచున్నవి. 'వీరులు ప్రాణముల నొసంగి యుద్ధ మొనరింప సిద్ధమైరి' యనునపుడా వీరు లెట్టివారని ప్రశ్నించినచో వారికిఁ జెప్పఁబడిన విశేషణములన్నియు విశేషార్థ ద్యోతకములై కన్పట్టుచు విశేషణమునకు వైచిత్ర్యపుష్టిఁ గలిగించుటచేఁ బరికరాలంకారము. మానధను లనుటచే సంగ్రామరంగమునుండి పలాయమానులు గారనియు; ధనార్చితు లనుటవలన నుపేక్షారహితులనియు; నాజిసంప్రాప్త కీర్తులనుటచే మహాత్మ్యవంతులు ప్రతాపశాలులనియు; మహితతేజులనుటవలనఁ బరులచే దుర్జయులనియు; ససంహతులనుటచే సహాయము నపేక్షించువారు కారనియు; సభేదవృత్తులనుటవలన నితరప్రయోజనానిరపేక్షులనియు; విశేషార్థము సంభవించి విశేష్యమును సాకూతముగాఁ జేయును.

గీ॥ విశ్వతాపనివారణ! ద్విజనృపాల!
యోగశాధార! నీవేల యూరకిప్పు

డబల నగునన్ను దయమాలి యక్కటకట!
క్రూరకరముల దహియించె దోరి చెపుము.

గీ॥ ఖర్వమొనరించితి మహేంద్రు గర్వభరము
లీలఁగ్రోలి రూపంబు దాల్చితివి తొల్లి
నక్రముఖము చక్రమున భిన్నంబుసేసి
తీవు నన్నుఁగాపాడఁగాలేవె? దేవ!

రెండుపద్యములందును బరికరాలంకారమే. మొదటి దానిలోఁ జంద్రునకుఁ గలపి శేషణములు విశేషార్థద్యోతకములై విరహిణీ సంతాప కార్యము న్యాయముగాదని బోధించును. ఇంక రెండవదానిలోని దాత్పర్యముచే ‘గోవర్ధన వసుంధరా గజేంద్రుల నుద్ధరించినవాఁడు భక్తుల నుద్ధరింపఁజాలఁడా’ యను విశేషార్థము వ్యక్తపడుచున్నది. కాన పరికరాలంకారము.

క॥ అమృతమయ! గగనశేఖర!
రమణీయాకార! చంద్ర! రజనీసఖుఁడా
సుముఖత ప్రియతము నంటిన
సమకరముల నన్నుఁగూడ సాకుము దేవా!

ఈ పద్యమునఁ బ్రోషితపతికాప్రార్థనమునఁ జంద్రున కుపయోగింపఁబడి విశేషణములన్నియు సాకూతము గానే చెలువారును.

సీ॥ కోరికల్ కొనసాగఁ గూరిమి మతి నిచ్చి
చెలువారఁ బెండిలి సేయువేళఁ
గన్యకామణి కరకమలంబు వరు పాణి
వారిజంబునఁ దండ్రి పదిలపఱచఁ

గేలుకేలఁగదించు మేలిసుఖంబునఁ
బులకలు మేయినిండ మొలకలెత్తఁ
దత్తరపాటు చిత్తమ్మున విధులెల్లఁ
దబ్బిబ్బులగురీతిఁ దానొనర్చి
గీ॥ "అహహా! శైత్యము హిమవంతు హస్తమం"చుఁ
బలుక శుద్ధాంత మాతృమండలగణంబు
చిరునగవ్వుఁ జూపులం జూడ శిర మొకింత
వంచెడు శివుండు మిమ్మోఁ గాపాడుఁగాత!

ఈ పద్యమున వర్ణింపఁబడిన వధూవరుల పాణిగ్రహణ మహోత్సవమున, వరుఁడైన శంకరున కొదవిన రోమాంచాది సాత్త్విక భావరూపమున, నిగూఢమై చెలంగిన ప్రమోదాతిశయము ప్రకటీకృతముగా, దానిని తుహినాచలకర సంస్పర్శ సంభూత శైత్య కారణతాసంజనిత చిహ్నములుగాఁ బ్రకాశిత మొనరించుటచే, నిందు వ్యాజోక్త్యలంకారము వెలుఁగొందుచున్నది.

ప్రమాణాంతరావగత మగుచున్నను, వస్తువు శబ్దముచేఁ బ్రతిపాదితమై, వేరొక ప్రయోజనము లేకయే, పోలికగల వేరొక వస్తువునందుఁ బర్యవసించినచో "పరిసంఖ్యాలంకారమ" నఁగాఁ గొంచెముకొంచెముగఁ బ్రశ్నరూపమున నడుగఁబడియు, వేరువిధముగఁ జెప్పఁబడియు, నది మఱొక్క దానిని వర్ణించినచోఁ "పరిసంఖ్యాలంకారముగాఁ" బ్రసిద్ధి వహించును.

చ॥ నరులకు సేవ్యనీయ మెది తారకనాశని గాంగతీరమే
స్మరణ మొనర్చుచుండు రెది? మాధవు దివ్యపదాంబుజమ్ముల్
ధర నెది కొల్వనౌను? సుకృతంబును; దేనిని గోరగా దగున్?
గిరిజను; ముక్తికాంత నెదఁ గైవశముం బొనరించువారికిన్.

గీ॥ నరుల కెది నగ? కీర్తి; రత్నంబు గాదు
చేయదగు నేది? సుకృతంబు; చెడుగు గాదు
కాంచు నన్నిటి నెది? బుద్ధి; కన్ను గాదు
పరఁగ డెలియంగు నెది నీకన్న బాగ నోగు.

గీ॥ కచనిచయమందు కౌటిల్య కలిమిగలుగు
కరచరణరదములను రాగంబు నిలచుఁ
గుచయుగళమందుఁ గాఠిన్య గుణముగలుగుఁ
గలికి క్రేగన్నులందు చంచలతనిలచు.

గీ॥ భవుని పై భక్తి; కాదు వైభవమునందు
శాస్త్రమునరుచి; కాదు కౌమాస్త్రమందు
యశమునం జింత; కాదు దేహంబుకొఱకుఁ
గాన వచ్చు మహాత్ముల కథలనిట్లు

ఈ పై పద్యములు నాలుగును బరిసంఖ్యాలంకారమున కుదాహరణములు. అందు మొదటివి రెండును బ్రశ్నపూర్వకములై చెలంగ చివరవి రెండును నప్రశ్నరూపకములై చెలంగుచున్నవి. మఱియు నీనాల్గు పద్యములలో వస్తుకథనమున నొకటవ మూఁడవ పద్యములలోఁ బ్రతీయమానము వ్యవచ్ఛేద్యమై భాసిల్లగా, రెండవ నాల్గవ పద్యములలో వాచ్యము వ్యవచ్ఛేద్యమై ప్రకాశించును.

వెనుకఁ జెప్పఁబడినది ముందు చెప్పఁబడుదానికిఁ
గారణమైనచోఁ "గారణ మాలాలంకారము."
ఈయలంకారమునఁ దొలుతఁ బేర్కొనఁబడినది
దాని పిఱుందవర్ణింపఁబడు దానికి హేతు
పై వెలఁగుచు దండ వలె నుండును.

450 క॥ వినయము జితేంద్రియత్వం
బునఁ గల్గుఁ బినయగరిమ బుట్టు గుణములౌ
గుణముల జనానురాగము
జనానురాగంబుచేత సంపదలొదవున్.

గీ॥ కలుగును శ్రుతంబు సాధుసంగతిని; శ్రుతము
వలన వినయంబు; వినయంబువలన నరుఁడు
వడయును జనానురాగము; వసుధలో జ
నానురాగముచేఁ బొందరానిదేది.

ఈ పద్యములో నొకమంచిగుణము వలన నింకొక
సుగుణము గలుగుటచే, మొదటిది రెండవదానికిఁ గారణమై
కన్పట్టును. జితేంద్రియత్వముచే వినయము, దానివలన గుణ
ములు, వానిచే జనానురాగము, దాని కారణమున సంపదలు
గల్గుచున్నవి. ఈ రీతిగానే రెండవపద్యమునఁ గూడ మొదటిది
రెండవదానికిని, రెండవది మూఁడవదానికిని హేతువులై విల
సిల్లు చున్నవి.

ఒక క్రియవలననే వస్తువులు తా మొండొంటికిఁ గారణము లయినచో "అన్యోన్యాలంకారము."

క॥ పరసుల సిరులకు నంచలు
సరసులచే నంచకొలను సారీకృతమై
తిరముగఁ జమలోఁ దా మొం
డొరులను సొంపులు ముదంబు నొదవించు ధరణ్.

క॥ ధనమునఁ బ్రజ్ఞ జనించును
ధనమా ప్రజ్ఞకు జనించు ధరణీస్థలిలో
ననయఁ బిటులా ప్రజ్ఞా
ధనముల కన్యోన్యమైత్రి తనరుచు నుండున్.

గీ॥ నిన్నుగూడిన వాలేమ వన్నెగాంచు
వాలె పొందిన పేర్మిని నందదీవు
రజనిఁగూడిన చంద్రుండు రాణకెందు
చంద్రుఁబొంది నిశీధిని చాలవెల్గు.

ప్రతివచనమును వినినవెంటనే ప్రశ్నవాక్యము మానసమున కవగమన మైనప్పుడును కొన్ని సమయముల ప్రశ్నానంతరమున నసంభావ్య రూపము లోకాతిక్రాంతగోచరము నైన సమాధానము వెలువడినప్పుడును "ఉత్తరాలంకారము."

గీ॥ ఎంతవరకును నాతోడ యింటిలోన
నకట! లలితాంగకోమలాంగి యుండుచు మెలఁగు
నా స్నిగ్ధతము పులితోలు నంతదనుక
వర్తకా! నాకు నేరీతి వచ్చుఁ జెపుమ?

ఈ పద్యమునందలి భావ మొకానొక వర్తకుఁ డొక ముదుసలి బోయకాంతను 'మీయింట నమ్ముటకు నేనుఁగు దంతములును పులిచర్మములను గలవా' యని ప్రశ్నించి నట్లు చదువరులమదికిఁ బొడకట్టఁ జేయును.

గీ॥ అబల నేకాకిఁ దరుణియు నగుచు నుంటి
నింటి యాతండు పరదేశ మేగె నకట!
యేని సాయ ముపేక్షింతు దీనురాల
నంధయుం జెవిటియును నాయత్త పాంథ!

ఈపద్యము 'పాంథుఁడు రేయి పరుండుటకుఁ దావడిగె' నను పగిది చదువరులకుఁ దోఁపఁజేయుటచే నాప్రశ్నమున కిది ప్రతివచనముగాఁ గన్పట్టును.

గీ॥ ధరణిలో నేదివిషమంబు? దైవగతియె
ప్రాప్త మెయ్యది? గుణగణగ్రాహి మైత్రి
సౌఖ్య మన నేది? సద్వంశ జాతజాయ
దుఃఖ మెయ్యది? కుజనుల తోడి పొందె.

ఈపద్యము ద్వితీయభేదమైన యుత్తరాలంకారమునకు లక్ష్యము.

ఇంగితాకారాదులలో దేనిచేనైనఁగాని లేక
యాకారాక ధర్మముచేఁగాని సూక్ష్మమైన
యర్థ మితరులఁవలన వెలిబుచ్చఁబడినచో
సూక్ష్మాలంకారము."

ఇచట సూక్ష్మమైన యర్థ మనఁగా తీక్ష్ణమతులకు లేక కుశాగ్రబుద్ధులకు మాత్రమే గోచరించునది యని భావము.

క॥ నగు మొగమునుండి విరివిగ
దిగజారెడు చెమట మొదను తిలకము సెలఁగన్
మగువ మగనేత సూచిం
పఁగ చేఁ జెలికత్తె కత్తిపటమున్ వ్రాసెన్.

ఇచట నాకృతి నవలోకించి విరివిగ దిగజారుచెమటఁ గరఁగి కుంకుమబొట్టు నాయికామణి కంఠసీమ నలంకరించుట వలనఁ బురుషాయితకేళి నూహించి చతురురాలైన సఖిమణి తానాపె హస్తమున ఖడ్గలేఖను రచించుటచే వైదగ్ధ్యము ప్రకాశించుచున్నది. ఏలనన పురుషులకు మాత్రమే పాణితలమున కృపాణము యోగ్యమై చెలఁవారును, అట్టి యసిలతాలేఖన మిచటఁ గన్పట్టునటుజేసి నాయకామణి వీరవిహారము సూక్ష్మభంగి సూచింపఁబడెను.

గీ॥ కలసికొను వేళఁ దెలియంగఁ దలఁపుపుట్టి
చాల తహతహపడు విటు జాణగాంచి

చిరునగవు గనుఁగొలఁకులఁ దొరఁగలింపఁ
గరమునందలి కమలంబు గప్పివైచె.

ఇచట నేత్రోత్రాన్తహారూపమున నింగితమును గురుతించి సంకేత కాలాభిలాషియైన కాముకునకుఁ గామినీమణి చేష్టావ్యంగ్యమూలకమున సమాధాన మొసంగుచున్నది. కరకమల నిమీలనమున నిశాసమయము సంకేతసమయమను సూచనము గలదు.

ఒకదానికన్న నింకొకటి తుదిదనుక వన్నె
గాంచుచున్నచో «సారాలంకారము.»

౫౭౨ క॥ పరిపాలనకున్ సారము
ధరయే, దానికిఁ బురంబు, దాన గృహము, మం
దిరమునఁ దల్పం బందున
సరసిజముఖియే రతీశసర్వస్వముగన్.

కార్యకారణ భూతములైన రెండుధర్మములెచట
భిన్న దేశ మూలకముగ నత్యంతము వివరింపఁ
బడునో యచట «నసంగత్యలంకారము»

క॥ వెలయుం దరుణకటా నటనే
పలుం బెత్తునటన్న నుడి యసత్యమనుమాత్ర

చెలిచెక్కిట పలుగాటులు
పాలుపారఁగ నవతులకును బోటెత్తు గదా!

క॥ మును విని కని యెఱుఁగము గద
కనకాంగిరో! యిట్టిదింత గలదంచు విషం
బును విషధరములు గ్రోలఁగ
మునిగిరి పెనుమూర్ఛ పథిక పూర్ణేందుముఖుల్.

గీ॥ ఆమె తన సుకుమార తరాంగకములఁ
బూల మురిపెంపు సోయగముల హరించె
వనినిఁ దిరుగాడు కోమలుఁ బ్రాయంపు వారి
నలరువిల్తుండు ప్రహరించె నక్కటకట!

గీ॥ జఘనభరమున నడువీధి జనుచు నామె
వనటపాల్జేసెఁ గోమల పాదములను
నట్టి రూపవిలోకనాయాసమునను
వనటపాలైరి కటకటా! వయసువారు

ఈపద్యములనెల్లఁ గారణ మొకచో నుండ కార్య మింకొకచోఁ గానవచ్చును.

కారణాంతరయోగమునఁ గార్యము సుకర
ముగా సంభవించినచో “సమాధ్యలంకారము.”

క॥ తరుణికిఁ గోపముపోవఁగఁ
జరణద్వయమునకు నేను సాగిలి మ్రొక్కన్ 465

దరితో ఘనగర్జా డం
బర మపకారంబు సేసె భాగ్యంబది రా;

ఇచట కోపశాంతికొఱకు నాయకుఁడు మానినీమణికి నతిరూపక సాంత్వనోపచార మొనరించుచుండెను. అందుచేఁ బాదపతన హేతువు మానాపనయన కార్యమును బుట్టింపఁజాలి యుండఁగా ఘనగర్జిత మను కారణాంతర యోగముగూడ సమకూడెను. దానివలన లేశమేనియు క్లేశము లేకుండఁగనే నాయకుని బ్రయత్నము సఫలమాయెను. కావున దీనిని సమాధ్యలంకారమందురు.

ఎచట యోగ్యతామూలకమై వస్తువు లొం
డొంటికిఁగూడిక సర్వసమ్మతముగా జతపడునో
యచట ‟సమాలంకారము.”

౪౬౬ గీ॥ ధాతృశిల్పాతిశయ కష్టస్థాన మీవు
రూపమున నోడిపోయె స్మరుండు నీకుఁ
గలిగెఁ గూటమి దైవసంఘటన మీవు
రమణరాజ్య మేకాతపత్రముఁ గాఁగ

గీ॥ ఖలులు భువిఁగూడఁబెట్టిన కలిమి నెల్ల
ననుభవించెద రవరే దుర్జనులె యమ్మ

పరువు మీఱిన యా వేపపండ్లనెల్ల
చెనరుమెయి కోకిలోకము దినుటలేదె.

ఇచట మొదటిపద్యమున సద్యోగమూలకమును రెండవ దానిలో నసద్యోగ ఘటితమునై సమాలంకారము గాన వచ్చును.

ఎచట నత్యంతము విలక్షణమైన వస్తువులకు సంఘటనము సముచితము కాదో, యెచటఁ గ్రియా ఫలావాప్తి కర్తకుఁ జేకూరక దానికిమాఱుగ ననర్థము సంభవించునో, యెచటఁ గార్యకారణముల గుణక్రియలు క్రమముగా విరుద్ధములై సమకూడునో యచటనెల్ల 'విషమాలంకారము'

క॥ అలిత శిరీషమృదుత్వము
దలదన్నెడు నాయతాక్షి తనువున కెనయే?
తలపఁ గుమారాగ్ని సమం
బలఘుకఠోరంబు మన్మథానల మకటా!

గీ॥ సింహికాసుతసంత్రస్త చిత్తయగుచు
శశము శీతమయూఖు నాశ్రయము గాంచెఁ
జోద్యమరయంగ సింహికా సుతుఁడు బల్మి
సాశ్రయంబుగఁ బట్టి తా నాఁగించె.

గీ॥ ప్రతిరణంబున నీకర స్పర్శనంబు
వడయఁగ తమాలనీల కృపాణరేఖ

త్రిజగదాభరణము శరదిందుపాండు
యశమును విచిత్రముగఁ గను నవనినాథ!

క॥ జలజాక్షి నీవు నాకన్
గొలఁదికి మీఱిన ముదంబు గూర్తువు; మఱి నీ
వలనన్ బుట్టిన విరహం
బొడలికి తాపంబు మిగుల నొదవించుఁగదా.

క॥ రణరణకము పరితాపము
తనుకార్శ్యము జాగరంబు తహతహయే నా
కనుభూత సుఖము లయ్యెను
వనజాయతనయనఁ గనిన ఫలమున కకటా!

గీ॥ ఎవఁడు కల్పాంతమున నెల్ల భువనములను
విపుల జఠరంబులోనికిఁ బీల్చుకొనియె
నతని మదవిభ్రమాలస యైన పౌర
విద్రుమాధరి క్రీఁగంటఁ బీల్చుకొనియె.

ఇందు మొదటిపద్యమున శిరీషమృదు శరీరమునకును కుకూలాగ్నితుల్య మన్మథానలమునకును వైషమ్యము గాన వచ్చును. రెండవపద్యమున సింహికాసుతుఁడనుటచే సింగపు గొదమకును రాహువునకును స్పర్ధముగలదు. కావున శశమునకు నాధారము లేకుంటయే కాక మహానర్థముగూడ సంభవించెను. మూఁడవపద్యమున నల్లనికత్తికిఁ దెల్లనికీర్తి పుట్టుటచేఁ గార్యకారణములకు విరోధము. ఇంక నాలుగవ, యైదవపద్యములలో మోదమునకు మాఱుగ ఖేదమును సౌఖ్యమునకు బదులుగ దుఃఖమును గలిగెను. ఇంక నారవపద్యమున పానకర్త్ర

కన్మృతారూపమైన వైషమ్యమున్నది. ఇటుల లెక్కకు మించిన భేదముల నెన్నిటినో బుద్ధిమంతులు గ్రంథాంతరమున నూహింపఁజాలుదురు.

వర్ణనీయోత్కర్షాపేక్షకొఱకై కొలఁదిగానున్న యాధారాధేయముల గొప్పగా నుతించినచో నధికాలంకారము."

సీ॥ తోడఁవిస్తీర్ణ నిర్మలోత్తుంగములగఁ
బెరుగు హృదయగగన పయోధరము లరయ
నోమహీపాలశేఖరా! భూమి వీనిఁ
గప్పుటకు నేరి కైనను గలదె శక్తి?

క॥ తనకన్న విపులఁ బెద్దగఁ
దనరెడి నీకీర్తి నెల్ల ధరియించుటచేఁ
గన భువనత్రితయోదర
ము నృపా! కడుగొప్పదగుచుఁ బొలుపొందు నహో.

గీ॥ సర్వజగములఁ గల్పాంత సమయమునను
సంహరించి లోఁదాపఁగాఁ జాలు కైట
భారి తనలో నడంప లేదయ్యె నహహా!
వారదాగమనమునను జేకూరు ముదము.

ప్రతిపక్షునకు బ్రతీకారమొనరింపలేక వాని నాశ్రయించినవానిని దిరస్కరించినట్లు వివరించుచు నుతించినచోఁ "ప్రత్యనీకము."

క॥ విను నిర్జిత మన్మథ రూ
పుని యందనురక్తయయ్యెఁ బూఁబోఁడి కటా;
కినుకం గాముఁ డొకే వరి
వనితం బీడించు పంచబాణంబుల చేఁన్.

క॥ తనుమధ్యా! నీమధ్యము
తననడుమున్ గెలిచెనంచు ధర కేసరి నీ
స్తనకుంభ నిభంబగు వా
రణకుంభములన్ శతంబు వ్రియ్య లొనర్చున్.

క॥ తనతలఁద్రుంచిన వైరం
బును దీర్పం దరముగామి మురరిపువదనం
బును బోలిన రాకాచం
ద్రుని రాహువు బాధసేయుఁ గ్రోధంబు మెయిన్.

ఆగంతుకము లేక స్వాభావికము నైన సమానమైన చిహ్నముగల వస్తువుచే నింకొక వస్తువును మఱుగుపఱచినచో "మీలితము."

గీ॥ అధిప! నీదాడికోడి హిమాద్రిగుహల
పొలయు పగతురు వణఁకుచుఁ బులకములను
వివశులై మేనఁదాల్చిరి; భీతి నకట!
ఋషులు గూడ నభిజ్ఞులై పొదల రహహా?

చ॥ ఒడిమడిపాటు జంకెనల చెల్వముచిమ్మెడు వాలుఁజూపులన్
గడుఁకడి ముద్దులొల్కు నుడికారము సొంపుల నీటుమాటలన్

దడఁబడుచుండు నెన్నడల నైపుణియుఁ మొదలైన సాత్త్వికో
త్కలికలు స్త్రీలకుఁ మదవికారముగాదు తనూవిలాసముల్

ఇచట మొదటిపద్యమున పథికులకుఁ గలిగిన వణకు పులకములు హిమాలయకందరముల నివసించుటవలన నచటి చలివలన వచ్చినవిగా బుద్ధిమంతులు దలంతురు. కాని పులకకంపములు భీతివలనఁ గలిగినవికాని మఱివేరు కాదు. బుధులుగూడ పొరపడుచుందురనుటచే నిట నాగంతుకమై మీలితాలంకారమున్నది. ఇంక రెండవపద్యమునఁ దరళాపాంగములు, మధురవక్రవచనములు, విలాసమంధరగమనములు మొదలైన చిహ్నములు మధుపానజన్యములుగావు; కేవల సాత్త్వికలీలలనుటచే నిట స్వాభావికమై మీలితాలంకారము సిలంగును.

మొదట వచింపఁబడిన వస్తువు పిదపఁబేర్కొన బడిన వస్తువుచే బహుళముగ విధింపఁబడినపుడును నిషేధింపఁబడినపుడును “ఏకావళ్యలంకారము.”

క॥ పురమునకుఁ దరుణీమణి,
తరుణీమణికిన్ సురూపతయును సురూప
స్ఫురణంబునకు విలాసం
బరయఁగ మరునకు విలాస మస్త్రముసుమ్మా.

గీ॥ తమ్మిపువ్వు లేకున్న జలమ్ముగాదు
తుమ్మెద మెలంగకున్న నెత్తమ్మి గాదు 483

మించి రొదసేయునన్న తుమ్మెదయుగాదు
చిత్తమువారించునన్న గుంజితముగాదు.

ఇందు మొదటిపద్యమునఁ బురమునకుఁ దరుణీము నామెకు రూపమును, దానికి విలాసమును, నదియేమనకు కరకుటమ్మనియుఁ గ్రమక్రమముగా విశేషణము విధింపఁ బడెను. ఇంక రెండవపద్యమునందుఁ బైవిధముననే క్రమక్రమముగా నిషేధము వచింపఁబడెను.

పోలికగలవస్తువు నొకదానిని గాంచినంతనే
తానీవరలో ననుభవించిన యర్థములు తలంపు
వచ్చినచో "స్మరణాలంకారము"

గీ॥ చంచలాక్షులు జలకేళి సల్పువేళ
నిమ్ననాభిబిలంబుల నీరుసారఁగఁ
బుట్టు మహాసుహారుతములు ముద్దియొకు
సురతకంఠరుతంబుల స్మరణ గొల్పె

485 క॥ కాటుకపిట్టల రవతో
సిటారెను తమ్మిపువ్వు శేఁగనుఁగొనఁగా
బోటి నిగనిగని కన్నుల
తోటి మురిపెంపు నగుమొగము గోచుక మదికిన్.

ఈరెండుపద్యములలోఁ బ్రస్తుత జన్మమునఁ దానుభవించిన సౌఖ్యములు స్మృతికిఁదగిలెను. అందు మొదటిపద్య

మున నాయికానుభూతసుఖమును, రెండవదానిలో నాయకుం డనుభవించిన సౌఖ్యమును లక్ష్యములుగా నొసంగఁబడెను.

గీ॥ చిన్ని చేతులతోఁ దల్లి చన్ను బట్టి
చిగురుఁ బెదవులఁ జను మొనఁ జేర్చినపుడు
పాంచజన్యము తలపోయు బాలకృష్ణు
మేనిపులకల కంజలి నేనొనర్తు.

ఈపద్యమున జన్మాంతరానుభూత సౌఖ్యము స్మరణకు వచ్చెను.

పోలికగలవస్తువు నొకదానిని గాంచినంతనే దానిని వేరొకవస్తువుగాఁ దలంచినచో ‘‘భ్రాంతిమదలంకారము.’’

క॥ పలుమారు జారుదారికి
వలపుల చెలికొని వెంటఁబడు ముద్దియ దా
నిలువరగా వర్షపు ధా
రల నే చేయూతకొనఁ గరంబులఁ జాచున్.

క॥ విరహము సంగమములలో
విరహము సంగమము కన్నఁ బ్రియము గాద్వ్యక్
వరుఁడొకఁడే సంగమమున
విరహమునం ద్రిభువనమెల్ల వల్లభుఁడే.

చ॥ కలవయి పిల్లి పాలనుచుఁ ద్రావఁగ నాలుకసాచు; చెట్టుతో
జ్జల వెలివచ్చు [illegible] గజఁబు; కాముకే [illegible] 489

ళులఁ దమిదీరినట్టి సతులుఁ దమపుట్టములంచు వెన్నెలల్
దలిమము లాగుచుందురు; సుధానిధిలోకము భ్రాంతి గొల్పెడిన్.

ఈ మూఁడుపద్యములలోను భ్రాంతిమదలంకారమే భాసించును. మొదటిపద్యమున నభిసారిక కామోద్రేకమున వర్షపుధారలనే చేయూతగా గ్రహించెను. రెండవపద్యమున విరహోత్కంఠితకు నేదిక్కునఁగాంచిన నాదిక్కుననే వలపుఁజెలికాఁడు కన్నులకుఁ గట్టినట్లు కానవచ్చుటచే విరహమే సంగమముకన్నఁ బ్రియతరముగ వర్ణింపఁబడెను. ఇంక కడపటి పద్యమున పండువెన్నెలలు గాయుచుండ నాతళతళలఁ గాంచినంతనే మారాల మాతంగ మానినీమణులుగూడ భ్రమకు లోనైరి.

ఉపమానమును బ్రయోజనాశూన్యమని యాక్షేపించినపుడును లేక తిరస్కారనిబంధనార్థమై ప్రసిద్ధోపమానమునకు నుపమేయభావమును గల్పించినపుడును ప్రతీపాలంకారము.”

౪౧౦ క॥ వనితాలలామ! దయతో
వినఁదగు పలుకుల రవంత విని పోఁగదవే!
యణుమధ్యా! నీమోమును
జనములు చంద్రునకు సాటి సల్పుదురు సుమా!

క॥ తలకుల మీరిన గర్వం
బిల నీకన్నుల వహింతు వేలా? బాలా!

కలవీ చెలువపు నీలో
త్పలములు జలజాకరమున పందలువేలుగా.

క॥ ఆరయ నేనేగురుఁడను
దారుణత కటంచుఁ దుర్లక్ష్మిఁ దగదు గరళమా!
ఘోరతరంబై కాలుచు
ధారుణి దుర్జనుల నుడులు తనరారు సుమీ.

వీనిలో మొదటిపద్యమున నుపమానమున క్షపమేయ త్వము కల్పింపఁబడెను; రెండవదానియందు లోచనములకుఁ దిరస్కారముగూర్పఁబడెను. మూఁడవపద్యమున హాలాహలము నకు ఖల వచనోపమానత్వ మసంభవమైనను సంఘటత మగుటచే నీ పద్యముల ప్రతీపాలంకారము ప్రకాశించు చున్నది.

ప్రస్తుతమునకు నితరమునకుఁగల గుణసామ్య వివక్షచేతను లేక యైకాత్మ్యముచేతను యోగ మునుగూర్పఁబడినచో “సామాన్యాలంకారము”

గీ॥ చారుమల్లికామాలికాధారిణులును
సరవి సర్వాంగ సంలిప్త చందనలును
క్షౌమవతులైన యభిసారికలను పాంద్రి
చంద్రికారాత్రులంబోల్ప శక్యమగునె?   ౪౯౩

కొందఱిందతిశయోక్తియు మఱికొందఱు మీలితముగల దందురు. కాని దీన సామాన్యాలంకారమే చెలువారుచున్నదని తలంపవలయు.

క॥ మిఱుమిట్లుగొలుపు రూపము
మెఱయు ప్రతాపము వెలుంగు మేటికళలతో
ధరణీశ! నినుసృజింపక౯
మరుని౯ రవిని౯ గురుని౯ విధాత మఱల సృజించె౯

౫౦౦ గీ॥ సఖియు, నెచ్చెలి; బంటును, జంట నేర్చు
లలితకళలను బ్రియశిష్యురాలునైన
ముద్దుగుమ్మను దయలేక మోసగింప
మృత్యువింక నెద్దాని మారింపకుండు?

ఈ పద్యముల రెండింటను నొకపనిని జేయఁబూని యశక్యకార్యాంతరమునుగూడ చేయుటచే నిదియు విశేషాలంకారభేదమే. ఇందు మొదటిపద్యమున శాబ్దముగ రెండవదానిలో వ్యంగ్యమునై యలంకారము సెలంగును.

ఈ విశేషాలంకారభేదములనెల్ల సవిమర్శదృష్టిఁవిలకించినచో నతిశయోక్తియే ప్రాణప్రాయమై ప్రకాశించునని చెప్పక తప్పదు. కాన నతిశయోక్తి లేనిచో నలంకారము లేదనియే చెప్పనొప్పును. అందుచేతనే కాఁబోలు భామహాచార్యులీక్రింది శాసనమును విధించెను. "ఈ వక్రోక్తియే యన్నిచోట్లను జెలఁగును. దీనివలననే యర్థము విశేషముగ భావింపఁబడును. కావున కవీశ్వరుఁడు దీనికై ప్రయత్నింపవలయు. ఇది లేనిచో వేఱుగ నలంకారమేదిగలదు?"

ఈభామహాచార్యుల శాసనమునొవలంబించియే నవీనాలంకారికులు ప్రాయశముగ వక్రోక్తియే లేక యతిశయోక్తియే

కావ్యజీవమనియు సర్వాలంకార బీజ భూతమనియు వచించిరి.

ఒకానొకవస్తువు వేఱొకదానితోఁగూడి దాని వన్నెలొల్కు గుణమువలనఁ దనగుణమును వీడి రెండవదానిగుణమును గైకొనినచోఁ "తద్గుణము."

గీ॥ అరుణుచే భిన్న వర్ణంబులై వెలుంగు
భానురథఘోటకములు రైవతకగిరి సె
లంగు వంశకకీరనిలంబులైన
మణుల దీప్తిని దమకాంతి మఱలదాల్చె.

క॥ తొలుతన్ వానర మదియున్
గలఁదాఁ బ్రుట మత్తక్రిమ్మి కడలఁజరించెన్
లలి తేలుగుట్టై భూతం
బలమె నికన్ దాని గంతు లలవియె పొగడన్?

ఇందు మొదటిపద్యమునఁ దద్గుణద్వయము గలదు. తొలుత నరుణుని యెఱ్ఱఁదనమును బిదప వెదురు మొలకలవంటి మణుల పచ్చదనమును సూర్యుని గుఱ్ఱములకుఁ గలిగెను. ఇఁక రెండవపద్యమునందుఁ బుట్టినప్పటినుండియుఁ దనకున్న గుణము మఱికొన్నిటి పొందువలన నంతును బంతును మాఱి పెంపొందెననుటచే నిచటఁగూడ తద్గుణాలంకార విశేషముగనే యలంకారికులు పల్కుదురు.

దానిరూపమును జేకొనకున్నచోఁ నతద్గుణము."

౨౦౩ క॥ డెందమురంజించితివో
సుందర! ధవళుండవైన; నుచిరము నిను నా
డెందమునం దుంచిననో
సుందర! రక్తుండవగుచుఁ జూపట్టవయో!

క॥ తేటతెలినీటి గంగన్
గాటుకనీలులఁ జెలంగు కాళిందినదిన్
మాటికి మున్గిన నీకిఁక
నీటులు రా వింకఁ బోవు నిజమో హంసా!

ఇందు మొదటిపద్యమునఁ బూర్వార్ధమున విరోధము గన్పట్టును. ఉత్తరార్థమున భిన్నాధారత్వమున రక్తారక్తత్వ ప్రతీతిగలదు. రక్తమైన నా హృదయమున నిను చిరముగ నుంచినను నీవురక్తుఁడవు గానైతివనుటచే 'నతద్గుణాలంకారము' గలదు. నీవు ధవళుఁడవైనను డెందము రంజించితివనుటచే మొదటి సగమున విరుద్ధరాగ జనకత్వముచే విషమాలంకారముగూడఁ గానవచ్చును. ఇంక రెండవపద్యమునందు నన్యాపదేశపక్షమున రాజహంస మప్రాకరణికమై సత్పురుషప్రశంస ప్రాకరణికమై చెలంగుచున్నది. మఱియు నీపద్యమునఁ బ్రకృతమున హంసమునకు నప్రకృతజలయోగమున్నను మేని తళుకుబెళుకులు గంగాజలములఁ దేలియాడుటచే హెచ్చలేదు. యమునాంబువుల నడయాడుటవలనఁ దగ్గిపోలేదు. కావున నతద్గుణాలంకారము గానవచ్చును.

ఒకరిచే నొకవిధమున సాధింపఁబడిన కార్య
మింకొకరిచే నటులనే తారుమారొనరింపఁ
బడినచో "వ్యాఘాతము."

క॥ కన్నులఁగాల్చెను మన్మథుఁ
గన్నులు వెస జీవమిచ్చి కాపాడెను; చే
రెన్నిక ముక్కంటిఁ గెలుచు
కన్నుల మనుసోగవాలుకనుల నుతింతున్

గీ॥ చిత్తమందున దారిద్ర్య చింతనూని
విడువఁగాలేఁడు లోభి దా విత్తమెపుడు
గాఢముగ మది నా చింత నాటుకొంట
విడువఁగా నోపు దాత దా విత్తమెపుడు 506

ఇచట ముక్కంటికంటిమంటఁ గాలి నీఱైన మనసిజుఁడు మఱల మానినుల నునుసోగవాలుఁగనుల జీవముదాల్చి చెలంగె ననుటచే మొదటిపద్యమునఁ గనులకు దాహహేతుఘాతత్వమును దాని విపరీతకార్యమైన జీవనసంపాదనావ్యాపారమును రెండునుగూడ కల్పింపఁబడెను. అందుచే వ్యాఘాతాలంకారముగలదు. ఇంక రెండవపద్యమున దారిద్ర్యచింతచే విత్తమును లోభి విడువఁడు. దాత విడుచుననుటచే నిచట తాత్కాలిక జన్మాంతరీయదారిద్ర్యశంక వారివారి మనంబులఁ గలదని గ్రహింపవలెను. అందుచే నిచటఁగూడ వ్యాఘాతమే చెలంగును.

ఇవియే వేరువేరుగ నొక్కచోటనే కలసిమెలసి చరించినచో "సంసృష్ట్యలంకారము." అనఁగా పైనరచించిన యలంకారములే యొండొంటి కంటువడక యొకచోటనే శబ్దమూలమునఁ గాని యర్థవిషయమున నైన నుభయముగనేని కూడిమాడి చెలంగినచో "సంసృష్ట్యలంకార" మని పేర్కొందురు.

507 గీ॥ వన్నెచిన్నెల నీకన్నె మిన్న మించి
మెఱపుకరణిఁ గనుల్ మిఱుమిట్లుగొల్పి
యువమనోల్లసనంబయి యొప్పులొలుక
లేమ లీగ్రామమున జేర లేరు సుమ్ము.

ఈ పద్యమున ననుప్రాసరూపకంబుల సంసృష్టి గానవచ్చును.

గీ॥ పొలుపుగా మేన చీకటి పూసెననఁగ
గొప్పగా మిన్ను కౌఁటుక గురిసె ననఁగ
క్షితితలంబునఁ జెనటుల సేవవోలెఁ
జూపు విఫలతచెందునో సుందరాంగి

ఇందుత్ప్రేక్ష యు నుపమానము ను వేరువేరఁ గన్పట్టు

విశ్రాంతిలేకుండుటవలనఁ దామంగాంగిత్వమున వెలుంగు చున్నచో "సంకరాలంకారము"

అనఁగా నలంకారములకు స్వతంత్రశక్తి చాలక పోవుటచేఁ నొకటి వేరొకదానిపై నాధారపడియున్నచో 'సంకరము' ని వచింతురు.

క॥ నయనానందప్రదమై
ప్రియమూపాదించె నిందుబింబం బదుగో
వియదంతర విశుద్ధం
బయినం దిమిరము విశీర్ణ మయ్యెడుఁ గంటే?

క॥ కలువలుగన్నులు మన్నెల
పలువరుసగ నిండునెలను వదనంబుగ నీ
జలమున స్థలమునఁ జదలన్
గల చెలువముజేర్చి బ్రహ్మ కాంత సృజించెన్ 510

ఇచట మొదటిపద్యమున ననేకాలంకార సంశయము గోచరించును. ఇందు మొగముతోటిపాటుగా నభేదమారోపింపఁబడుటచే నిది యతిశయోక్తియా? లేక మోమును లక్షించి చంద్రుని సమారోపణము సంభవించుటచే నిది రూపకమా? కానిచో ముఖనైర్మల్యప్రస్తావమూలకమున నప్రస్తుత ప్రశంసయా? ఇచట సముచ్చయమున కూడ సంకలితమైన దీపకముగలదా? పరిదోషవర్ణనమున విశేషణసామ్యము విలసిల్లుటచే నీపద్యమున సమాసోక్తి చెలువారుచున్నదా? అట్లుగాక మదనోద్దీపకమైన కాలము సమీపించుచున్నదను తాత్పర్యము సంభవించుటచే నిందు పర్యాయోక్త్యలంకారము ప్రకాశించనా? అను సంశయము చదువరులకుదయించును, కాన దీనిలో ననేకాలంకార

సంకరము చూపట్టెను. ఇంక రెండవపద్యమునందు ఉపమా రూపకాలంకారములకు సంశయము పొడగట్టెను.

ఇటులనే తఱచినకొలందియు మహాకవుల సాహిత్య సాగరమునుండి కావ్యామృతసారమును విబుధవతంసులు వడసి మనసారఁ గ్రోలి మైమఱచి పరబ్రహ్మాస్వాదానంద సబ్రహ్మచారి సౌఖ్యము ననుభవింపఁగలరు.

అలంకారమంజరి.

అనుబంధము 1

శబ్దము

అభిధ

శబ్దమునకు మూఁడు శక్తులుగలవు. అభిదాశక్తి; లక్షణాశక్తి; వ్యంజనాశక్తి. ఆయాశక్తులవలన నాయా వృత్తులు పుట్టును. ఈశక్తుల ననుసరించి వ్యాపారములు జనించును. ఆయా వ్యాపారములవలన నాయా అర్థములు కలుగునని వైయాకరణుల సిద్ధాంతము. ఇట్లు శబ్దమునకు శక్తియు, దానిచేవృత్తియు, దానివలన వ్యాపారమును, దాని ననుసరించి యర్థమును వచ్చుచుండును. అందుచే వాచక, లక్షక, వ్యంజకములని శబ్దసముదాయము త్రిమూర్త్యాత్మకమై వెలువారును. కావున అభిధ, లక్షణ, ధ్వననమని వ్యాపారము గూడ మూఁడని నేత్రములవలె జగమును ప్రకాశింపఁ జేయును. ఇంక సరస్వతి గంగానదివలె పరమపావనమై త్రిపథగామినియై వాచ్య, లక్ష్య, వ్యంగ్యార్థముల నొసఁగుటచే సహృదయులచే నుపాసింపఁబడుచున్నది.

ఈ మూఁడువిధములలో, అభిధ, లేక వాచకమెట్టిదనగా "శక్తిచే ప్రతిపాదితము అభిధ"నాబడును.

ఈశక్తి; ఈశ్వరేచ్ఛ; వక్త్రిచ్ఛావిశేషము లేక ఇచ్ఛామాత్రము. ఈ రెండవదానిని వృద్ధవ్యవహారమని కొందఱందురు. దీనినే సంజ్ఞ లేక సంకేతమని పిలుతురు. ఈసంకేతము చిరంతనము లేక ప్రాచీనము; ఉదా- హరి; హరుఁడు; ఆధునికము లేక నవీనము ఉదా- ఋద్ధి; కుద్రి, అని పేరొందెను. అందుచే "సంకేతితార్థ గోచర శబ్ద వ్యాపారము అభిధ" యనఁబడును.

ఈ అభిధ; రూఢిపూర్వము; యోగ పూర్వమని ద్వివిధమని విద్యానాథుఁడు రచించెను. అప్పయదీక్షితుఁడు రూఢి; యోగము; యోగరూఢమని రచించెను. ఇచట అఖండశక్తిలేక సముదాయశక్తిని, రూఢియనియు; అవయవ శక్తిని, యోగమనియు; రెంటి సంకరమును యోగరూఢి యనియునందురు. ఉదా-కుశలుఁడు; పాచకుఁడు; పంకజాదులు.

నైయాయికులు శబ్దమును ముఖ్యము; గౌణమనియు, వీనిలో మొదటిది, యౌగికము; రూఢము; యోగరూఢము యౌగికరూఢమనియు విభజించిరి. ఉ॥ పాచకుఁడు; గోమండపము పంకజము; ఉద్భిదము.

వైయాకరణ మహాభాష్యకారులు జాతి; గుణ; క్రియ; యదృచ్ఛాభేదముల శబ్దములు నాలుగువిధములుగా వచించిరి. ఉ- ఆవు; తెలుపు; వంట; బుద్ధి; అలంకారమంజరియందీమత మనుసరింపఁబడెను.

జయ దేవాములు ధర్మిను షడ్విధము; దాని ననుస రించి శబ్దమూరువిధము లందురు. ఎట్లన- జాతి; ఉ॥ ఘటము; గుణము; ఉ॥ శుక్లము; క్రియా; ఉ॥ పాకము; యోగము; ఉ॥ దండి; యదృచ్ఛా; ఉ॥ డిత్థ; నిర్దేశము; ఉ॥ కంసుఁడు.

ఇట్టుల "సమయాపేక్షచే వాచ్యమును బోధించు శక్తిని అభిదాశక్తి"యందురు. దానిమూలమున వచ్చునదియే అభిధార్థము. ఇది నిరంతరార్థనిష్టము. ఇందు అభిధ, వాచ్యము ముఖ్యములను పదములొకే యర్థమును సూచించు నామాంతరములు.

లక్షణ

ఈ లక్షణను,అభిధాపుచ్ఛభూతమందురు. ఇది సాంత రార్థనిష్టము. అభిధాశక్తివలన శబ్దము నుచ్చరించిన వెంటనే అర్థావగమనము కలుగును. ఉచ్చారణకును, అర్థబోధకును అంతరముండదు; ఎడము లేకయే ఉచ్చారణను వెంటనంటి అర్థము అభిధ వలన బోధపడును. ఇక లక్షణయందు నంతర ముండును. ముఖ్యార్థబాధ, అనగా అభిధార్థమునకు బాధలేక అన్వయానుపపత్తి; రూఢి; ప్రయోజనము లీమూడును లక్షణకు బీజములు. ఇవి కలిగినప్పుడే లక్షణవర్తించు. అభిధకువలెనే, లక్షణకుగూడ శక్తి, వృత్తి, వ్యాపారము, అర్థమును క్రమ ముగ సంభవించును.

"ముఖ్యార్థ సంబంధముచే శబ్దప్రతిపాదకత్వము లక్షణ" యనఁబడును. ఈ లక్షణ; సంబంధము; సాదృశ్యము;

సమవాయము; వైపరీత్యము; క్రియాయోగమని ముకుళాదులచేఁ బంచవిధములుగా విభజింపఁబడెను.

అప్పయ్యదీక్షితులు సాదృశ్యగర్భ మైనచో, గౌణి యనియు; తదన్యసంబంధ నిమిత్తము వలన శుద్ధమనియు, రెండువిధముల వచించిరి. ఈగౌణి, శుద్ధములను రెండు లక్షణా విధములును, ప్రత్యేకముగ; నిరూఢ లక్షణ; ఫలలక్షణయని రెండు తెఱఁగులఁ బేర్కొనఁబడెను. రూఢితుల్యతచే, నిరూఢి లక్షణయు, వివక్షితార్థాంతరద్యోతన ఫలమగుటచే, ఫలలక్షణ యనియు వచింపఁబడును.

ఇట్టుల జహల్లక్షణ [విడిచే లక్షణ]; అజహల్లక్షణ [విడవని లక్షణ]; జహదజహల్లక్షణ [విడిచీ విడవని లక్షణ]; సారోపము; సాధ్యవసాయము; శుద్ధము; గౌణముయను ఫల లక్షణ సప్తవిధములుగ అప్పయ్యదీక్షితులవారురచించిరి. ఇచట శుద్ధము పంచవిధము, గౌణము ద్వివిధము గలసి సప్త విధమయ్యెను. “విషయ విషయి వాచక ద్వయ నిర్దేశము ఆరోపము”. „విషయి పదమాత్రమునకు విషయలాక్షణికముచే నిర్దేశము అధ్యవసాయము” అని వచింపఁబడెను. అలంకార శాస్త్రమున ఉపమానమునకు; విషయి; అప్రకృతము; అవర్ణ్యము; ఆరోప్యమాణమనియు; ఉపమేయమునకు విషయము ప్రకృతము; వర్ణ్యము; ఆరోప్య విషయమనియు నామాంతరములు గలవు. అందుచే „లక్ష్యవాచక పదసత్వమున సారోపము”నియు; ‘లక్ష్యవాచక పద అసత్వమాత్రమున సాధ్యవసానమ’నియు ప్రసిద్ధము.

"వాచ్యార్థానుపపత్తిచే దాని సంబంధమువలన నారోపితశబ్ద వ్యాపారమును లక్షణ"యని విద్యానాథుడు వ్రాసెను. ఇతఁడు జహత్; అజహత్; సారోప; సాధ్యవసాయములను భేదచతుష్టయమునంగీకరించెను, 'ఉపమేయోపమానములకు భేదము లేక పలికినప్పుడు ఆరోపము'నియు; ఉపమేయమును గప్పిపుచ్చుటచే భేదము లేక పలుకుట అధ్యవసాయము'నియు విద్యానాథుఁడు విధించెను.

లక్షణను, శుద్ధము; గౌణము' అని కావ్యప్రకాశ కారులు విభజించిరి. సంబంధాంతరముగలది శుద్ధము; సాదృశ్య హేతుకము గౌణము. ఇందు మొదటి భేదమైన శుద్ధము మరల ఉపాదాన లక్షణ, లక్షణ లక్షణ యను పలుకఁబడెను. "ఒక పదము తన కర్థము గలుగుటకొఱకింకొకపదమును లాగుకొనినచో ఉపాదానమనియు; ఇంకొక మాటకర్థము గలుగ జేయుటకే తన్నొసంగుకొనినచో లక్షణ లక్షణ" యనియు మమ్మటాచార్యుఁడు వచించెను.

ఉపాదాన లక్షణకు అజహల్లక్షణ యనియు; లక్షణ లక్షణకు జహల్లక్షణయనియుఁ బేరులుగలవు. ఈ శుద్ధలక్షణా భేదములు రెండును ప్రత్యేకముగ సారోపము; సాధ్యవసాన మని విభజింపఁబడి నాలుగు విధములయ్యెను. ఇంక రెండవ భేదమైన గౌణమును ఉపచారమిశ్రమని వచింతురు. ఇదికూడ సారోపము, సాధ్యవసానములని రెండు విధములు. ఇటుల శుద్ధము నాలుగు విధములును, గౌణము రెండువిధములును

గలసి లక్షణ ప్రకాశకారుని మతమున షడ్విధము. అలంకార మంజరి యందీ విభాగమే పాటింపఁబడెను.

"ఉపమానోపమేయములకున్న భేదము గప్పబడక, రెండునునొకదానియందుఁ జెప్పఁబడినచో సారోపము; అటుగాక ఉపమానమునందుపమేయము గప్పబడి, ఉపమానము మాత్రమే చెప్పబడినచో సాధ్యవసానము"- సారోపమున భేదము గానవచ్చును. సాధ్యవసానమున భేదము గానరాదు.

లక్షణ. రూఢి. ప్రయోజనములపై నాధారపడి యుండు నని సాహిత్య దర్పణమున విశ్వనాథ కవిరాజు వచించెను. వ్యంగరహితమై రూఢి లక్షణ వెలుఁగును; వ్యంగ సహితమై ప్రయోజన లక్షణ లేక ఫలలక్షణ వెలుంగును. ఇది మరల ఉపాదానలక్షణ లేక అజహత్స్వార్థము; లక్షణ లక్షణ లేక జహత్స్వార్థ మనియు ప్రత్యేకముగ ద్వివిధము. వీనిలో ఉపాదానము; ఇతరాక్షేపము; లక్షణ లక్షణ, ఉపలక్షణా హేతుకము. ఇవి తిరుగ ఆరోపము; అధ్యవసానమని రెండువిధములు. ఇందు సాదృశ్య హేతుకము, ఆరోపము. ఇచట విషయమునకు [ఉపమేయమునకు] అనిగీర్ణములేక అన్యతాదాత్మ్య ప్రతీతి గలదు. ఇంక ఉపమానతిరోహితోపమేయము, అధ్యవసానము. ఇటులరూఢి, ప్రయోజనలక్షణలు ప్రత్యేకముగ అష్ట భేదములయ్యెను. ఈ ఎనిమిది విధములును, శుద్ధము, గౌణ మని మరల రెండురీతులఁ జెలఁగును. ఇచట, ఉపచారామిశ్రమై సాదృశ్యేతర సంబంధయుతము, అనగా కార్య కారణ భావ

సంయుక్తమై శుద్ధము చెలంగును, గుణయోగయుక్తమై, ఉపచారమిశ్రమై, గౌణము చేఁబాఱును. అందుచే సాదృశ్య సంబంధ నిబంధముగలది, గౌణము; సాదృశ్యాతిరిక్త సంబంధ నిబంధముగలది శుద్ధమని తెలియనగును. అత్యంత విశకలిత శబ్దములకు సాదృశ్యాతిశయ మహిమచే భేదప్రతీతస్థగనమే, ఉపచారము.

ఇటుల రూఢి లక్షణ ఎనిమిది విధములయ్యెను (శుద్ధము; గౌణము)

రూఢి సారోప ఉపాదానలక్షణ-

రూఢి సారోప లక్షణ లక్షణ

రూఢి సాధ్యవసాన ఉపాదాన లక్షణ

రూఢి సాధ్యవసాన లక్షణ లక్షణ

రూఢి గౌణి సారోప ఉపాదాన లక్షణ

రూఢి గౌణి సారోప లక్షణ లక్షణ

రూఢి గౌణి సాధ్యవసాన ఉపాదాన లక్షణ

రూఢి గౌణి సాధ్యవసాన లక్షణ లక్షణ

ఇటులనే ఫల లక్షణలేక ప్రయోజన లక్షణకూడ శుద్ధ గౌణభేదముల ఎనిమిది విధములయ్యెను. ఈ ఫలలక్షణ మరల గూఢము అగూఢమని రెండు తెఱఁగులగుటచే, ఫలలక్షణ పదియాఱు రీతులఁజెలంగును, వాక్యార్థభావనాపరిపక్వబుద్ధి విభవమాత్ర వేద్యములేక సహృదయ హృదయసంవేద్యము,

గూఢము సర్వజనవేద్యము లేక అతిస్ఫుటము, అగూఢము. ఈ షోడశభేదముల ఫలలక్షణ యందలి ఫలము లేక ప్రయోజనము, ధర్మిగతము, ధర్మగతమని ద్వాత్రింశద్భేదము. రూఢి లక్షణా భేదములు ఎనిమిదియు, ఫలలక్షణాభేదములు ముప్పదిరెండును గలసి లక్షణ చత్వారింశతి భేదములు. ఈ నలువది భేదములను పదగతము, వాక్యగతమని రెండు తెఱఁగు లగుటచే మొత్తము అశీతి లేక ఎనుబది విధముల లక్షణ వెలుఁగునని విశ్వనాథుఁడు రచించెను.

అలంకారమంజరి.

అనుబంధము 2

రసము

"విభావానుభావ వ్యభిచారి సంయోగమువలన రస నిష్పత్తి" సంభవించునని నాట్యాచార్యుండైన భరత మునీం ద్రుండు పఠించెను. ఈ సూత్రమునకర్థమును విప్పి చెప్పునపుడు కొన్ని ప్రశ్నలు కలుగును, ఇచట విభావాదు లెవరవి? విభావాదుల సంయోగము [కూడిక] ఎటుల? విభావాదుల మేళనము సంభవించినచో సహృదయులకును, సామాజికుల కును రసోదయ మెట్లు చేకూరును? ఆయా శాస్త్రముల నాధా రముగ నాయా గ్రంధకారులు భరతముని సూత్రమునకు వ్యాఖ్యానముల రచించిరి. వీనిలో భట్టలొల్లట, శ్రీ శంకుక, భట్టనాయక, అభినవగుప్తపాదుల మతము లొకదాని వెనుక నొకటి వెలువడినవి.

భట్టలొల్లటుండు.

ఇతని రసమతవిచారము మీమాంసశాస్త్రము ననుస రించును. దీనిని ఉత్పత్తి వాదమందురు.

ఇందు విభావము కారణము; రసము కార్యము. అందుచే రసము, అనుకార్యము లేక ఉత్పాద్యముగ వచింపఁబడెను. వీనికి కార్యకారణసంబంధము గలదందురు. ఇచట రత్యాదులు స్థాయిభావములు [స్థిరమైన భావము] లలనాదులు, ఆలంబన విభావములు (ఆశ్రయించునవి; అనగా వారిని చెట్టబట్టి యుండును.) ఉద్యానాదులు, ఉద్దీపన విభావములు వీనిచేఁ బెంపొందును. కటాక్షాదులు, అనుభావములు నెంటనంటు భావములు [వీనిచే ప్రతీతి యోగ్యమగును] ఉత్కంఠాదులు, వ్యభిచారి లేక సంచారి భావములు [అటు నిటు తిరుగు భావములు] వీనిచే పరిపోషితము. ఈ మతమున, రామాదుల ననుకరించునటులచే, అభినేయమై [అభినయింపబడినదై] శృంగారాది రసములు పుట్టువోందును. నటులచే తుల్యరూపాను సంధానవశమున నారోప్యమాణమై ఆరోపింపఁ బడినదై అనగా లేకపోయినను ఉన్నటుల భావింపఁబడినదై సామాజికులకు చమత్కార హేతువగును. అనఁగా నటుఁడు రామునివలె వేషముధరించి, భావములప్రకటించి. నటించుటచే, చూచువారికి సంతోషము పుట్టునని భావము.

ఈమతవివరణము, రజ్జు సర్పన్యాయమునఁ జెలంగును. పాముగాకున్నను, త్రాటినిజూచి, పామని తలంచినవెంటనే మనకు భయముకలుగును. అటులనే, సీతాదివిషయానురాగ రూపకమైన రామాది రతి గానరాకున్నను, నర్తకుని అభినయ నైపుణ్యమున, అతనియందున్నటులనే కానఁబడుచు, సహృ

దయు హృదయములయందు చమత్కారమును పుట్టించి, రసపదవి నధిరోహించును.

ఇది హృదయ గ్రాహకముగాదు. సామాజికులయందు రసనిష్పత్తి లేకున్నచో చమత్కారానుభవ ముండదు. లౌకిక శృంగారాది దర్శనమున, ఆనందము జనింపదు; కావున అజ్ఞానము చమత్కారకారణము గానేరదు. చందనసరో బంధరీతి, చందనారోపము చమత్కారహేతువుగాదు. అటు లనే సుఖముగూడ ఆరోప్యమాణముగాదు; అది విద్య మానము. ఈమతమున సామాజికులకు స్థానము గానరాదు. మరియు కార్య కారణములు లోకమున సమకాలమున సంభ వింపవు. విభావాదులును రసాదులును సమకాలీనములు గానే రవు. చందనలేపము, దానివలన సౌఖ్యము నొకేసారి కలుగుటలేదు.

శ్రీ శంకుకుఁడు.

ఇతని విచారణ, న్యాయము లేక తర్కశాస్త్రముపై నాధారపడియున్నది. దీనిని అనుమితవాదమందురు.

మొదటి మతమునందువలె నిందు విభావములు ఉత్పాదకములు లేక కారణములుగావు. అవి అనుమాపకములు లేక గమకములు. అందుచే భట్టలొల్లటుడు పలికినటుల ఉత్పా ద్యము లేక కార్యములుగాక, శ్రీ శంకుకుని మతమున రసాదులు

అనుమాప్యములు లేక గమ్యములై చెలంగును. సత్య బుద్ధి, మిథ్యాబుద్ధి, సంశయబుద్ధి, సాదృశ్యబుద్ధి యని బుద్ధి నాలుగు విధములు.

1. మొదట నటుని జూడగనే 'అతడు రాముడు' అను బుద్ధి కల్గును.

2. పిదప 'అతడు రాముడు గాడు' అని తోచును.

3. తరువాత 'అతడు రాముడు కావచ్చును; కాక పోవచ్చును' అను సందియము ముదయించును.

4. కడకు 'అతడు రామునివలె నున్నాడు' అని చూపరులు తలంతురు.

ఈ మతవిచారము చిత్రతురగ న్యాయమందురు. పటమునందలి గుఱ్ఱమును గాంచి దానిని గుఱ్ఱమని పలుకుదురు. అటులనే నటుని నర్తనా కౌశల్యమును గాంచ రసాదు లాతని యందున్నట్లే చూపరు లనుమానింతురు-ఊహింతురు - లేక తలంతురు ఇచట అనుమితి, 'నిప్పులేనిచో పొగలేదు' అను లోకోక్తి ననుసరించును. అనగా, ఒక చోట పొగను జూడగనే, అచట నిప్పు కలదని మనము తలంతుము. అరీతినే నటుడు ప్రకటించు విభావాదులచేత సామాజికులకు రసానుమితి కలుగు నందురు.

ఇది మనోరంజకము గాదు నిలనవ లోకమున ప్రత్యక్ష జ్ఞానమే చమత్కార జనకము; అంతియేకాని, అనుమిత్యాది

మూలక జ్ఞానము సంతోషదాయకము గాదు. మరియు లోక ప్రసిద్ధిని త్రోసిపుచ్చి, వేరొక రీతిని కల్పించుట మానాభావము [ప్రమాణదూరము] ఈ మతమున సామాజికులకు స్థానము లభించెను. ఇందుగల విశేషమిదియే.

భట్టనాయకుఁడు.

ఇతని విమర్శనము సాంఖ్యశాస్త్రసమ్మతము దీనిని భుక్తివాదమని వచింతురు. శ్రీశంకుకుని అనుమితివాదము నంగీకరింపక భట్టనాయకుడు దానిని క్రిందివిధమున విమర్శించి, నూతన మతమును నెలకొల్పెను.

నటుని యందున్నదని తలంచుట తప్పు. రామాదులు లేనప్పుడు, వారి రత్యాదులుంగూడ నుండవు. అట్టిచో సామాజికుల యందవి కలుగుటెట్లు? కావున కలుగనేరవు. రసము అన్యనిష్ఠమైనచో [ఇతరులయందున్నచో] నది తాటస్థ్యము వహించును. అందుచే రామాదుల కార్యములు మనకు మోదము గూర్పలేవు అట్లుగాక రసము, స్వనిష్ఠమనినచో (మనయందున్నదన్నచో) దానికి మనలో ననగా సామాజికులలో విభావాదులులేవు. ఇంక నదియెట్లు కలుగును? అనినచో, విభావాదులు భోజకములును, రసాదులు భోజ్యములునై సంభవించును. ఈ భోగము అలౌకికము. రసము అసిద్ధమగునపుడు భోగమెట్లు కలుగును? ఇతరులయందున్న రత్యాదులు

పరులయందున్న విభావాదు లేరీతి వే గ్రాకరిచే భోక్తృవ్య మగును? అను సంశయము లుద్భయించును.

పైన పేర్కొనఁబడిన సందియముల కీ సమాధానమును భట్టనాయకుడు వచించెను. శబ్దాత్మకమైన కావ్యము నకు మూడు వ్యాపారములు గలవు. 1 అభిధాయకత్వము; ఇది వాచ్య విషయము. 2 భావకత్వము; ఇది రసాది విష యము. 3 భోజకత్వము; ఇది సహృదయ విషయము. వీనిలో భావకత్వమును సాధారణీ కరణమందురు. ఈ వ్యాపారము వలన స్థాయి, విభావాదులు సాధారణీకృతము లగును. అనగా సీతాది విశేషణములు సామాన్య కామినీత్వాదులగును. వారి విభావాదులు సామాన్యము లేక సాధారణములైనవి భావాదు లగును. ఇటుల భావకత్వ వ్యాపారమువలన సాధారణీ కృత ములైన విభావాదులు, తృతీయమైన భోజకత్వ వ్యాపారసాహి త్యమువలన నభ్లానరింపఁబడిన రత్యాది స్థాయిభావములు భుజిం పఁబడును. దీనినే ఆస్వాదము, భుక్తిచర్వణము, భోగమను పేరులఁబిలుతురు. సత్వగుణో ద్రేకమువలన ప్రకాశించునదియే భోగము. ఆనందమే దాని స్వరూపము. ఆనంవిత్స్వరూప మనన్యాలంబనమై లౌకిక సుఖానుభవవిలక్షణమై ప్రకాశిం చును.

ఇది హృదయావర్జకముగాదు. అభిధా, లక్షణా, వ్యంజ నా వ్యాపారమువలననే రసాభివ్యక్తి కల్గుచున్నపుడు, వీనికి మిం చిన వ్యాపారద్వయ కల్పనము ప్రమాణాభావము. వ్యంజనా

స్థానమున, తాదృశమైన భోగవ్యాపారమును సృష్టించుట అనావశ్యకము. మరియు భావకత్వరూపమైన అధిక వ్యాపారాంత ప్రతిపాదన మనౌచిత్య సూచకము.

ఆచార్యాభినవగుప్తపాదులు.

ఇతని వ్యాఖ్యానము వేదాంతశాస్త్ర సరణిని వెలయించుచున్నది. దీనిని వ్యక్తివాదమందురు. ఇతనిమతము నేకల ముత్యాలసేసవోలె అలంకారికులందరు తాల్చిరి.

ఈమతమున ప్రమదాదులు, ఆలంబన కారణములును; చంద్రికాదులు, ఉద్దీపన కారణములును; అశ్రుపాతాదులు, కార్యములును, చింతాదులు, సహకారులు నగును. పూర్వవాసనారూపమున సామాజికుల హృదయములలో నిద్రించుచున్న రత్యాది స్థాయిభావములు మేల్కొలుపబడును. ఇందులకు వారి పరిశీలనాబలమే కారణము. అంతట రసాభివ్యక్తి చేకూరును. కావ్యమునందు గుణాలంకార యోగముచేతను, నాట్యమునందు కాయిక, వాచిక, సాత్త్విక, ఆహార్యరూపములైన అభినయముచేతను, విభావానుభావ సంచారిరూప వ్యాపారముల చేతను, అలౌకిక విభావానుభావ సంచారి పదవ్యవహారము కలుగును. ఇచట కావ్యార్థములను భావింపజేయుటచే భావములనియు, విశేషముగ భావింపజేయుటచే విభావములనియు తాత్పర్యము. ఇంక అనుసరించి యుండునవి

అనుభావములు'ను సంచరించుచుండునవి సంచారిభావము లనియు వచింతురు. ఈ సంచారి భావములను వ్యభిచారి' భావములనియును పల్కుదురు. వివిధముగ నభిముఖ ములై చరించుటచే వ్యభిచారములయ్యెను. ఈ మతమున విభావాదులు వ్యంజకములు; రసాదులు వ్యంగ్యములు. ఇందు సీతారాములయందలి విశేషాంశము పోయి, కామినీ త్వాది ప్రతీతి వ్యక్తమగును. అంతట ఆత్మనిష్ఠము లేక స్వనిష్ఠ ములైన రత్యాదుల ప్రతీతి సంభవించును. పిదప రసాస్వా దము లభించి సహృదయు లానందింతురు.

ఈ మత నిరూపణము పానకరసన్యాయమ్ము బోలి యున్నది. మొదట నెమటనుండి, పిదప లోనికేగి, తరువాత నంతటనిండి, తుదకుం గానరాక మదికి ముద మొసవించును. అటులనే రసాభివ్యక్తి సామాజికులకుం గలుగును. ఇచట క్రమ మెట్లన 1 కావ్యమందలి పదములకు నర్థము కలుగును, 2 అచ టనున్న విభావాదులకు కనబడుచున్న వాక్యార్థము దోచును. 3 అంతట గుణాలంకారాభినయాదులు దీపించును. 4 తరు వాత నా రత్యాదులు సహృదయుల, సామాజికుల, వాసనా వశమున సాధారణ విభావాదులై బోధ జనించును. అపుడు చిదానందావరణ భంగములు నశించి, రత్యాదిస్థాయి భావ ములు శృంగారాది రసములై, బ్రహ్మాస్వాదసదృశసౌఖ్య మును సహృదయ సామాజికు లనుభవింతురు.

ఈ మతము సరసజనసమ్మతము. ఇందు పూర్వమతము లలో గల లోపములు, దోషములు, కల్పనములును లేవు.

ఇచట భట్టనాయకుని భుక్తివాదము, అభినవగుప్తుని వ్యక్తివాదమయ్యెను. అందుచే నందలి భావకత్వమిందు వ్యంజనయు, భోగమిందు రసప్రతీతియు నై పరిణమించెను.

జగన్నాథపండితుడు.

V. రసగంగాధరమునందు పండితరాయలు నవ్యమతము నిట్లు నిరూపించెను.

i. కావ్యమున కవిచే, నాట్యమున నటునిచే, విభావాదులు ప్రకాశితములు. వ్యంజనా వ్యాపారముచే నీ విభావాదుల రామాది విషయిక సీతాది రతి గ్రహింపబడును. అనంతరమున "శుక్తికా శకలమువలె రజతఖండమున్నదని తమలోనున్న కల్పిత రామత్వావె అజ్ఞానము తొలంగును. ఇది సహృదయులయందున్న భావనా విశేషరూపదోషమహిమచే సంభవించును. అంతట అనిర్వచనీయ సాక్షికమైన సీతాదివిషయక రత్యాదులే రసాదులై సహృదయులగు సామాజికుల హృదయములలో వెలుంగును.

ii. ఇది దోషవిశేషము. నాశముయొక్క కార్యము. ఈ నాశము సంభవించిన పిదప భేదము తొలంగును. అంత లోకోత్తరాహ్లాదముచే సుఖ పద వ్యవహారము గల్గును. ఏకత్వ అధ్యవసానములేక వ్యంగ్యమువలన నెదుట గానవచ్చు రత్యాదులు వర్ణనీయములై వెలుంగును.